تفہیم السنۃ

تعليم الاسلام

# ఇస్లామ్ జీవన విధానం

## (తాలీముల్ ఇస్లామ్)

సంకలనం

**మౌలానా ముఖ్తార్ అహ్మద్ నద్వీ (రహ్మల్లై)**

అనువాదం

**ముహమ్మద్ జాకిర్ ఉమరీ**

ప్రకాశకులు

**హదీస్ పబ్లికేషన్స్**

**హైదరాబాద్**



**Taleemul Islam** تعليم الاسلام

Islam Jeevana Vidhanam (Telugu)

Writer : Moulana Muqtar Ahmed Nadvi (R.A.)

Translator : Mohd. Zakir Umari

Edited by : Hafiz MD. Abdul Rawoof Umari

***All Rights Reserved with Publishers***

First Edition : January 2011

Copies : 3000

**Price : Rs. 60/-**

**<u>Published by</u>**

**HADITH PUBLICATIONS**

**Ashfaq Waheed**

H.No. 10-2-318/1/87, Vijaya Nagar Colony,
Hyderabad-57 (A.P.) India. Phone: 9440354945

***Copies can be had from*** పుస్తకాలు లభించు చిరునామా:

**AZIZUR RAHMAN YUNUS**
S/o. **H.Md. Abdur Rawoof Umari**
# 80-11/129E-17, Abbas
Nagar, Karnool-2
Phone: 9849492445 Cell: 8121217938

**ANWAR BASHA**
H.No. 11-1-25, B.R.P. Road,
Islampet, Vijayawada -520001
Phone: 9849378668

**NIZAM MOHIUDDIN**
H.No. 51-987A, Plot. No.17
SBI Colony, Near Water Works
Kurnool -3 Phone: 251525

**MD. ABDUL MASTAN**
H.No. 19-428/30, Z.P. Colony
Chilkalpudi, Machilipatnam
Krishna Dist.-521002
Phone: 250027

**DECCAN TRADERS**
Moghalpura, Near Water Tank
Hyderabad

**SYED NOOR**
Al-Ahasaa- Al Afoo, KSA
Cell: 00966507947212

**HAFIZ FAROOQ MADANI**
Islamic Guidence Centre,
Haill, KSA.
Cell: 00966502985504

**MOHD. ALI & SON'S**
Moter Parts, RS Road, Nandyal
Kurnool Dist.

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | పాఠాలు | పేజీ |
|---|---|---|
| 1. | తొలిపలుకు | 07 |
| 2. | ఇస్లామ్ ప్రత్యేకతలు (మహాసినుల్ ఇస్లామ్) | 09 |
| 3. | ఇస్లామీయ విశ్వాసాలు (కలిమయె తయ్యిబహ్ అర్థం) | 14 |
| 4. | ఉత్తమ వచనాన్ని విశ్వసించే విధానం | 14 |
| 5. | ముహమ్మదుర్రసూలుల్లాహ్ యొక్క భావం | 16 |
| 6. | ఈమాన్ విధులు | 19 |
| 7. | అత్తౌహీద్ | 23 |
| 8. | ముస్లిముల నమ్మకాలు | 25 |
| 9. | అల్‌వసీలహ్ | 27 |
| 10. | ధర్మసమ్మతమైన వసీలహ్ మూడు రకాలు | 28 |
| 11. | ఇస్లాం విధులు, పరిశుభ్రత | 30 |
| 12. | ఆహారపదార్థాల పానీయాల ఎంగిలి | 31 |
| 13. | శరీర, దుస్తుల పరిశుభ్రత | 32 |
| 14. | స్థల పరిశుభ్రత | 32 |
| 15. | నజాసత్ వివరణ | 32 |
| 16. | మల మూత్ర విసర్జనా నియమాలు | 33 |
| 17. | పరిశుద్ధతను పొందే స్నానం (గుసులె జనాబత్) | 34 |
| 18. | తయ్యమ్ముమ్ | 35 |
| 19. | తయ్యమ్ముమ్ పద్ధతి | 36 |
| 20. | వుజూ | 36 |
| 21. | మసహ్ | 37 |
| 22. | అజాన్ | 39 |
| 23. | నమాజ్ | 41 |
| 24. | నమాజ్‌లోని సాంప్రదాయక విషయాలు | 43 |
| 25. | నమాజ్ సంపూర్ణ స్వరూపం | 44 |
| 26. | తషహ్హుద్ లేదా అత్తహియ్యాత్ - దరూద్ | 47 |
| 27. | జుమ (శుక్రవారం) నమాజ్ | 49 |
| 28. | రెండు నమాజ్‌లను కలిపి ఆచరించడం | 50 |
| 29. | ప్రయాణీకుని నమాజ్ | 51 |
| 30. | పండుగల నమాజ్ | 52 |
| 31. | మస్జిదుల్లో స్త్రీల ప్రవేశం | 54 |
| 32. | నఫిల్ నమాజ్‌లు, తహజ్జుద్, తరావీహ్ | 55 |
| 33. | చాష్త్ నమాజ్ | 56 |
| 34. | సలాతుల్ ఇస్తిఖారహ్ | 56 |
| 35. | సలాతుత్తస్‌బీహ్ | 57 |
| 36. | గ్రహణ నమాజ్‌లు | 58 |
| 37. | ఇస్‌తిస్‌ఖా నమాజ్ | 59 |
| 38. | జనాజా నమాజ్ | 60 |





| | | |
|---|---|---|
| 39. | సమాధులను సందర్శించుట | 63 |
| 40. | జకాత్ | 64 |
| 41. | జకాత్ చెల్లించని వారికి కఠిన హెచ్చరికలు | 65 |
| 42. | అవ్‌ఖాఫ్ ఆదాయంపై జకాత్ | 67 |
| 43. | పశుసంపదలో జకాత్ | 69 |
| 44. | ఒంటెల్లో జకాత్ | 69 |
| 45. | ఆవు గెదెల జకాత్, గొర్రెల మేకల్లో జకాత్ | 70 |
| 46. | జకాత్‌ను పొందేవారు | 73 |
| 47. | జకాత్‌కు చెందిన వివిధ సమస్యలు | 74 |
| 48. | సదఖతుల్ ఫిత్ర్ | 74 |
| 49. | నఫిల్ (అదనపు) సదఖాలు | 75 |
| 50. | రోజా (ఉపవాసం) | 76 |
| 51. | రోజా విధులు | 78 |
| 52. | నఫిల్ రోజాలు | 79 |
| 53. | రోజా నియమాలు | 79 |
| 54. | రోజా స్థితిలో ధర్మసమ్మతమైన విషయాలు | 80 |
| 55. | రోజాను భంగపరిచే విషయాలు | 81 |
| 56. | హజ్ ,హజ్ రకాలు | 83 |
| 57. | హజ్ విధులు, హజ్‌లోని తప్పనిసరి విధులు | 84 |
| 58. | ఉమ్‌రహ్ | 85 |
| 59. | మృతుని తరపున హజ్ నిర్వర్తించటం | 85 |
| 60. | ఉమ్‌రహ్ బదల్ | 86 |
| 61. | మీఖాత్ | 86 |
| 62. | ఇహ్‌రామ్ | 87 |
| 63. | తవాఫ్ మరియు సయీ | 89 |
| 64. | సఫా మర్వాల సయీ | 91 |
| 65. | హజ్ పద్ధతి | 92 |
| 66. | తలగీయించుట లేదా వెంట్రుకలు కత్తిరించుట | 93 |
| 67. | మూడు జమరాత్ (షైతాన్)పై కంకరాళ్ళు విసురుట | 94 |
| 68. | నికాహ్ మరియు మంచి సమాజం | 95 |
| 69. | నికాహ్ | 96 |
| 70. | నికాహ్ కార్యక్రమం పూర్తయ్యే విషయాలు | 98 |
| 71. | నికాహ్‌లో మహ్ర్ తప్పనిసరి | 99 |
| 72. | కట్నకానుకలు, వరకట్నం | 99 |
| 73. | వలీమా | 100 |
| 74. | వివాహ నిషిద్ధ స్త్రీలు | 100 |
| 75. | బాల్యంలో పాలవల్ల నిషిద్ధమయ్యే స్త్రీలు | 102 |
| 76. | తాత్కాలిక నిషిద్ధం | 102 |
| 77. | లిఆన్ చేయబడిన స్త్రీతో నికాహ్ | 103 |
| 78. | ముష్రిక్ స్త్రీతో నికాహ్ | 104 |

| | | |
|---|---|---|
| 79. | భార్యభర్తల హక్కులు | 105 |
| 80. | భర్త హక్కులు | 109 |
| 81. | భర్త రెండో హక్కు | 110 |
| 82. | భర్త మూడవ హక్కు | 110 |
| 83. | అల్ హిజాబ్ (పర్దా) | 112 |
| 84. | తలాఖ్ | 114 |
| 85. | తలాఖ్ సున్నీ, తలాఖ్ బిద్‌యీా | 115 |
| 86. | రజ్అత్ | 116 |
| 87. | ఖుల | 116 |
| 88. | జిహార్ | 117 |
| 89. | ఫిస్క్ (నికాహ్ భంగపరుచుట) | 117 |
| 90. | ఈలా | 118 |
| 91. | లిఆన్ | 119 |
| 92. | ఇద్దత్ | 120 |
| 93. | ఇద్దత్ రకాలు | 120 |
| 94. | హరామ్ నికాహ్ | 121 |
| 95. | నేరాలు శిక్షలు | 122 |
| 96. | వ్యభిచారం | 124 |
| 97. | స్వలింగసంపర్కము(లివాతత్) | 125 |
| 98. | ఖజఫ్ (వ్యభిచార నింద మోపటం) | 125 |
| 99. | మురతద్ (ఇస్లామ్‌పరిధి నుండి తొలగిపోవుట) | 127 |
| 100. | అల్ హిరాబహ్ (ఉగ్రవాదం) | 128 |
| 101. | దొంగతనం | 129 |
| 102. | హత్య | 130 |
| 103. | హత్యలు మూడు రకాలు | 130 |
| 104. | ఉద్దేశ్యపూర్వకంగా చేసే హత్యకు శిక్ష | 131 |
| 105. | ఉద్దేశ్యపూర్వకంగా హత్యచేసేవాడు అల్లాహ్ అనుగ్రహానికి అనర్హుడు | 131 |
| 106. | వ్యాపారం | 132 |
| 107. | వ్యాపార విశిష్టత | 132 |
| 108. | వ్యాపారనియమాలు | 133 |
| 109. | దొంగసరుకు కొనడం నిషిద్ధం | 134 |
| 110. | ప్రమాణాలు చేసి సరుకును అమ్మడం నిషిద్ధం | 135 |
| 111. | మస్జిద్‌లో వ్యాపారం చేయకూడదు | 135 |
| 112. | వడ్డీ | 136 |
| 113. | వడ్డీ నిషేధం | 137 |
| 114 | మొక్కుబడి ,వ్యర్ధమైన మొక్కుబడి | 138 |
| 115. | షరతులతో కూడిన మొక్కుబడి | 139 |
| 116. | సాధారణమైన మొక్కుబడి | 139 |
| 117. | సృష్టితాల మొక్కుబడి నిషిద్ధం | 139 |
| 118. | మొక్కుబడి పరిహారం | 139 |





| | | |
|---|---|---|
| 119. | మొక్కుబడి ఉపవాసాలు | 139 |
| 120. | ప్రమాణం చేయుట | 140 |
| 121. | ప్రమాణాలలో రకాలు | 140 |
| 122. | ధృడమైన ప్రమాణం భంగం చేస్తే పరిహారం | 141 |
| 123. | గట్టి ప్రమాణం భంగపరిస్తే పరిహారం | 141 |
| 124. | అవ్‌లియా అల్లాహ్ (అల్లాహ్ భక్తులు వారి మహిమలు) | 143 |
| 125. | హక్కులు | 144 |
| 126. | తల్లిదండ్రులపై సంతాన హక్కులు | 145 |
| 127. | సంరక్షణ | 00 |
| 128. | బంధువుల హక్కులు | 146 |
| 129. | పొరుగువారి హక్కులు | 147 |
| 130. | అతిథి మర్యాదలు | 148 |
| 131. | అనాధల హక్కులు | 148 |
| 132. | ముస్లిముల పరస్పర హక్కులు | 149 |
| 133. | మానవ హక్కులు | 150 |
| 134. | న్యాయం ధర్మం | 150 |
| 135. | సుగుణాలు | 151 |
| 136. | సత్యం, సత్యం పలుకుట | 151 |
| 137. | క్షమాపణ మన్నింపు, వినయ విధేయతలు | 151 |
| 138. | సత్యశీలత పరిశుద్ధత | 151 |
| 139. | ఇహ్సాన్, ధైర్యం, పర ప్రాధాన్యత | 152 |
| 140. | న్యాయం ధర్మం | 152 |
| 141. | అమానత్ | 152 |
| 142. | ఇస్లామీయ జీవిత విధానం | 153 |
| 143. | ప్రత్యేక సత్కార్యాలు | 156 |
| 144. | ఉదయం సాయంత్రం  చేసే దుఆలు | 156 |
| 145. | పడుకున్నప్పుడు, మేల్కొన్నప్పుడు పఠించే దుఆలు | 156 |
| 146. | మరుగుదొడ్డిలో ప్రవేశించినపుడు పఠించే దుఆ | 156 |
| 147. | బయటకు వచ్చిన తరువాత పఠించే దుఆ | 157 |
| 148. | కొత్త బట్టలు ధరించేటప్పుడు పఠించే దుఆ | 157 |
| 149. | ఇంటి నుండి బయటకు బయలుదేరేప్పుడు దుఆ | 157 |
| 150. | మస్జిద్‌లో ప్రవేశించినప్పుడు పఠించే దుఆ | 157 |
| 151. | మస్జిద్ నుండి బయటకు వచ్చేటప్పుడు పఠించే దుఆ | 157 |
| 152. | భోజనానికి ముందు పఠించేదుఆ | 158 |
| 153. | భోజనం తరువాత పఠించే దూఆ | 158 |
| 154. | అతిధేయుని కొరకు దూఆ | 158 |
| 155. | భార్యతో సంభోగానికి ముందు పఠించే దుఆ | 159 |
| 156. | ప్రయాణం సంకల్పించినప్పుడు  చేసే దుఆ | 159 |
| 157. | వాహనముపై ఎక్కినప్పుడు పఠించే దుఆ | 159 |
| 158. | ఆయతుల్ కుర్సీ | 160 |
| 159. | దైవానుగ్రహం పూర్తయిన పిదప పఠించే దుఆ | 160 |

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

# తొలి పలుకు

ఇస్లామీయ ప్రాథమిక విద్యను అభ్యసించడం ప్రతి ముస్లిమ్ స్త్రీ పురుషుల విధి. ఇస్లామ్ ఈ ప్రపంచంలో ఏకైక మార్గ దర్శకధర్మం దీని బోధనలు మానవ ప్రకృతికి అనుగుణంగా ఉన్నాయి. ఒకవేళ ఇస్లామ్‌ను జీవితరంగాలన్నిటిలో పూర్తిగా అవలంభిస్తే, జీవితమంతా సుఖశాంతులతో, శాంతి భద్రతలతో, సంతోషాలతో విలసిల్లుతుంది. ప్రతిముస్లిమ్ స్త్రీ పురుషులు వాస్తవపరిశుద్ధ జీవితపు అనుభూతిని పొందగలరు. దీన్ని ఎంతోమంది అనుభవించి చూచిఉన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

ఇస్లామీయ ఆదేశాలు జీవితపు అన్ని రంగాలకు వర్తిస్తాయి. అందువల్ల వాటిని పొందేందుకు బుద్ధి జ్ఞానాలు గల వయస్సు ఎంతైనా అవసరం మరీ చిన్న వయస్కులు దీన్ని అర్థం చేసుకోలేరు. అందువల్లే దీని పాఠ్య ప్రణాళిక ఈ విధంగా తయారు చేయ బడింది. దీని శిక్షణ ఇచ్చిన పొందిన యువకుల క్లాసులు ఏర్పాటు చేయాలి. కనీసం వారానికి ఒక రోజయినా యువకులందరూ ఇందులో పాల్గొనాలి.

నమాజుకు వచ్చే యువకుల్లో శ్రామికులు, విద్యార్థులు, వ్యాపారులు మొదలైన అనేక వృత్తులకు చెందిన వారుంటారు వీరి వయస్సు 15 నుండి 35 వరకు ఉండాలి. ఇందులోని అధ్యాయాలను స్పష్టంగా బోధించాలి పశ్నల ద్వారా వాటిని కంఠస్తం చేయిం చాలి. మస్జిదుల ఇమాములు, నిర్వాహకులు, వారానికి ఒక అధ్యాయాన్నే బోధించాలి. దాన్ని ఇతర వివరాలతో స్పష్టంగా అర్థమయ్యేటట్లు అధ్యయనం చేయించాలి.

శనివారం వరకు విద్యార్థులు తమ ఇళ్ళలోనే పాఠాన్ని కంఠస్థం చేయాలి. శనివారం నాడు గతవారం పాఠాన్ని ప్రతి ఒక్కరూ అప్పజెప్పాలి. విద్యార్థులు పరస్పరం ప్రశ్నలు అడగాలి. సమాధానాలు చెప్పాలి. దీనివల్ల పుస్తకంలోని పాఠాలన్నీ గుర్తుంటాయి.

ఇవి తప్ప ఇతర అనవసర ప్రశ్నలు వేయటంగాని సమాధానాలు చెప్పటంగానీ చేయరాదు. పుస్తకంలోని పాఠాలను నిర్మలమైన హృదయంతో, భక్తి శ్రద్ధలతో అభ్యసించాలి. దీనివల్ల అప్పటివరకు చదివిన పాఠాలన్నీ గుర్తుంటాయి.

ఈ పాఠ్యప్రణాళిక శ్రద్ధా భక్తులతో చదివి కంఠస్తం చేసుకోవాలి. కేవల పుణ్యం లభిస్తుందని, శుభం కలుగుతుందని భావించి ఖుర్‌ఆన్‌లా పఠించి ఊరుకుంటే ఎటువంటి లాభమూ కలుగదు. తాలీముల్ ఇస్లామ్ తబ్లీగీ నిసాబ్ కాదు. వీటి అధ్యాయాలను పాఠాలను భక్తిశ్రద్ధలతో చదవాలి.



తాలీముల్ ఇస్లామ్‌ని బోధించే అధ్యాపకులు, బోధకులు, ఉపాధ్యాయులు నిర్వాహకులు ఈ పాఠ్య ప్రణాళికను బోధించే, స్పష్టంగా విశదపరిచే, కంఠస్తం చేయించే ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలి. ప్రతివారం ఒక్కొక్క పాఠాన్ని కంఠస్తం చేయించాలి వెనుకటి పాఠాల్లో నుండి పరీక్షలు పెట్టాలి.

ఈ పాఠ్య ప్రణాళిక పూర్తిగా కంఠస్తం చేసి పరీక్షల్లో మంచి మార్పులు పొందిన వారికి 'అద్దారుస్సఫియ్యహ్' తరపున కొన్ని ఉర్దూ పుస్తకాలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది. అందువల్ల పురుషులతో పాటు స్త్రీలు కూడా ఈ కృషిలో ముందుకు రావాలి.

అల్లాహ్ (తఆలా)ను ముస్లిమ్ స్త్రీ పురుషుల్లో ఈ ప్రాథమిక విద్యాజ్ఞానాన్ని వ్యాపింప జేయమని ముస్లిముల ఇళ్ల నుండి ధార్మిక అజ్ఞానాన్ని తొలగించమని, ముస్లిములందరికి ధార్మిక విద్యను అభ్యసించే భాగ్యం ప్రసాదించమని ప్రార్థిస్తున్నాను. (ఆమీన్)

ఇన్‌షా అల్లాహ్ బాధ్యతాయుతంగా దీన్ని అభ్యసించేవారు ధార్మిక విద్యా శుభాలను పొంది, పరలోకంలో గొప్ప సాఫల్యాన్ని పొందగలరు. ఇహపరలోకాల్లో వీరిపై అల్లాహ్ శుభాలు, అనుగ్రహాలు కురుస్తాయి.

అల్‌హమ్దు లిల్లాహ్ ముస్లిం సమాజంలోని అన్ని వర్గాల్లోనూ తాలిముల్ ఇస్లామ్‌ను ఆదరించటం జరిగింది. అంతేకాక పాఠశాలల్లో, మద్రసాల్లో కూడా దీన్ని తమ పాఠ్య పుస్తాకాల్లో చేర్చుకోవటం జరిగింది. క్రమంగా తాలీముల్ ఇస్లామ్ కేంద్రాలు దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ వ్యాపించి ఉన్నాయి.

తాలీముల్ ఇస్లామ్‌ను భారీ సంఖ్యలో ప్రచురించడం జరిగింది. రోజురోజుకు ప్రజల్లో దీని ఆదరణ పెరుగుతూ పోతుంది. అల్లాహ్ (త) ఈ పుస్తకం రచయితకు, ప్రకాశకులకు, అనువాదలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రుజుమార్గం, సత్కా ర్యాలు చేసే భాగ్యం ప్రసాదించుగాక, ఇంకా దీన్ని వారి ఉభయలోకాల సాఫల్యానికి సాధనంగా రూపొందించు గాక. ఆమీన్.

**- ముఖ్తార్ అహ్మద్ నద్వీ,** R.A.
ప్రధానాచార్యులు
అద్దారుస్సల ఫియ్యహ్, ముంబై
10-5-1996

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

# ఇస్లామ్ ప్రత్యేకతలు

**ఇస్లామ్ విశ్వ మానవ ధర్మం :** ఇస్లామ్ బోధనలు ఏ ఒక్క ప్రాంతానికీ, ఏ ఒక్క వర్గానికి, ఏ ఒక్క సంతతికి, ఏ ఒక్క కాలానికి పరిమితం కావు. ఇస్లామ్ విశ్వ మానవధర్మం. దీన్ని ప్రపంచ ప్రజల మార్గ దర్శకం కొరకు, తీర్పుదినం వరకు స్థాపించడం జరిగింది.

تَبَارَکَ الَّذِیْ نَزَّلَ الْفُرْقَانَ عَلٰی عَبْدِهٖ لِیَکُوْنَ لِلْعَالَمِیْنَ نَذِیْراً (الفرقان: ۱)

తబారకల్లజీ నజ్జలల్ఫుర్ఖాన అలా అబ్దిహీ లియకూన లిల్ ఆలమీన నజీరా

ప్రపంచ ప్రజలందరిని హెచ్చరించే నిమిత్తం ఫుర్ఖాన్ను తన దాసునిపై అవతరింప జేసిన వాడు ఎంతో శుభసాగరుడు. (ఫుర్ఖాన్-1)

وَمَا اَرْسَلْنَاکَ اِلَّا کَافَّةً لِّلنَّاسِ بَشِیْراً وَنَذِیْراً (سبا: ۲۸)

వమా అర్సల్నాక ఇల్లా కాఫ్ఫతన్ లిన్నాసి బషీరన్వ నజీరా.

మేము సర్వమానవాళి కోసం నిన్ను శుభవార్త అందజేసేవానిగా, హెచ్చరించేవానిగా చేసి పంపాము. (సబా-28)

قُلْ یَا أَیُّهَا النَّاسُ اِنِّیْ رَسُوْلُ اللّٰهِ اِلَیْکُمْ جَمِیْعا (الاعراف: ۱۵۸)

ఖు ల్ యా అయ్యుహన్నాసు ఇన్నీ రసూలుల్లాహి ఇలైకుమ్ జమీఆ

ఇలా పలుకు. ఓ ప్రజలారా ! నేను మీ అందరికోసం వచ్చిన దైవప్రవక్తను.
(అల్ ఆరాఫ్ - 158)

**ప్రవక్త (స) ఉపదేశం:**

کَانَ کُلُّ نَبِیٍّ یُبْعَثُ فِیْ قَوْمِهٖ خَاصَّةً وَ بُعِثْتُ اِلٰی کُلِّ اَحْمَرٍ وَ اَسْوَدٍ (مسلم، احمد، دارمی)

ప్రతి ప్రవక్త ప్రత్యేకంగా తన జాతి వైపుకే పంపబడేవాడు. నేను మీ అందరివైపునకు పంపబడ్డాను. (ముస్లిమ్, అహ్మద్, దార్మీ) ఇస్లామ్ ఎంతో సులభమైనది. ఆచరణరిత్యా చాలా సులువైనది.

یُرِیْدُ اللّٰهُ بِکُمُ الْیُسْرَ وَلاَ یُرِیْدُ بِکُمُ الْعُسْرَ (البقرة: ۱۸۵)



యురీదుల్లాహు బికుముల్ యుస్ర వలా యురీదు బికుముల్ ఉస్ర అల్లాహ్ మీకు సౌలభ్యం చేకూర్చ గోరుతున్నాడు. కాని మిమ్మల్ని ఇబ్బందుల పాలు చేయాలని కోరటం లేదు. (అల్బఖరహ్ - 185)

**ప్రవక్త (స) ఉపదేశం:**

ఇన్న హాజద్దీన యుస్రున్ (بخاری) اِنَّ هٰذَا الدِّیْنَ یُسْرٌ

నిస్సందేహంగా ఈ ధర్మం చాలా సులువైనది (బఖారీ)

**ప్రవక్త (స) ఉపదేశం :** అల్లాహ్ వద్ద అన్నింటికంటే ప్రియమైన ధర్మం షిర్క్కు అతీతమైన సత్కార్యాలు, సౌలభ్యం గల ధర్మం ఇస్లామ్ మాత్రమే.

**7. ప్రాంతాల, కాలాల వ్యత్యాసం వల్ల ఇస్లాం ఎంత మాత్రం మారదు :** అంటే విశ్వాసాలు, ఆరాధనలు, అనుమతించబడినవి, నిషేధించబడినవి. హక్కులు,విధులు ప్రధాన అంశాలు.

**అల్లాహ్ (త) ఆదేశం :** لاَ تَبْدِیْلَ لِکَلِمَاتِ اللّٰهِ ذٰلِکَ هُوَ الْفَوْزُ الْعَظِیْمُ (یونس: ٦٤)

లాతబ్దీల లికలిమాతిల్లాహి జాలిక హువల్ ఫౌజుల్ అజీమ్
అల్లాహ్ ఆదేశాలు ఎన్నిటికీ మార్చబడవు. ఇదే గొప్ప సాఫల్యం.
(యూనుస్ - 64)

**8. ఇస్లామీయ ఆదేశాలన్ని మానవ కళ్యాణం సాఫల్యాల కొరకే :** వీటివల్ల ధన మాన, ప్రాణాలకు, ధార్మికతకు, గౌరవాభిమానాలకు రక్షణ లభిస్తుంది.

**ప్రవక్త (స) ఉపదేశం :-**

کُلُّ الْمُسْلِمِ حَرَامٌ عَلَیْهِ مَالُهٗ وَدَمُهٗ وَ عِرْضُهٗ (مسلم ۲۵٦٤/، ابوداؤد ۴۸۸۲، ابن ماجه ۳۹۳۳ ص)

ఒక ముస్లిమ్ మరొక ముస్లిమ్ను అవమానపరుచుట, వధించుట మరియు అతని ధనాన్ని కాజేయుట నిషిద్ధం. (ముస్లిమ్, అబూదావూద్, ఇబ్నెమాజ)

**9. ఇస్లామీయ సోదర భావం:** ఇస్లామీయ ఆదేశాలను పాటించటం వల్ల ఆత్మలో పరిశుద్ధత, హృదయంలో స్వచ్ఛత మానవసమాజంలో క్రమశిక్షణ, ప్రేమ, కరుణ, సమానత్వం, న్యాయం ధర్మం జనిస్తాయి.

**అల్లాహ్ ఆదేశం :** اِنَّمَا الْمُؤْمِنُوْنَ اِخْوَةٌ فَاَصْلِحُوْا بَیْنَ اَخَوَیْکُمْ وَاتَّقُوا اللّٰهَ (الحجرات: ۱۰)
ఇన్నమల్ మూమినూన ఇఖ్వతున్, ఫఅస్లిహూ బైన అఖవైకుమ్ వత్తఖుల్లాహ్ విశ్వాసులు పరస్పరం సోదరులవంటి వారు. కనుక మీ సోదరుల మధ్య సంబంధాలు

నెలకొల్పండి. అల్లాహ్‌కు భయపడండి. (అల్‌హుజురాత్ - 10)

**10. ధార్మిక విద్య అభ్యసించడం ప్రతి ముస్లిం స్త్రీ పురుషుల విధి :**

ప్రవక్త (స) ఉపదేశం : طَلَبُ الْعِلْمِ فَرِيْضَةٌ عَلَى كُلِّ مُسْلِمٍ (ابن ماجه صحيح ۲۲۴ ، بيهقى)

విద్యాభ్యాసం ప్రతిముస్లిం యొక్క విధి (ఇబ్నెమాజ, 224 సహి, బైహఖీ)

అంటే ధార్మిక ప్రాథమిక విద్య విశ్వాసాలు, ఆరాధనలు, అనుమతులు, నిషిద్ధాలు, హక్కులు, విధులు.

**11. ధార్మిక విద్య ప్రత్యేకతలు:**

మహాప్రవక్త (స) ఒకసారి ఇలా బోధించారు:- ఎవరు ధర్మ జ్ఞానసముపార్జన కొరకు దూరప్రయాణం చేస్తారో అల్లాహ్ వారి కొరకు స్వర్గమార్గాన్ని సుగమం చేస్తాడు. ఎవరు అల్లాహ్ గృహాల్లోని ఒక గృహంలో చేరి దైవ గ్రంథాన్ని అధ్యయనం చేస్తారో, దాన్ని గురించి చర్చిస్తారో వారిపై అల్లాహ్ సన్నిధి నుండి విశ్వాస ప్రశాంతత ఆవరిస్తుంది. ఆయన కారుణ్యం వారిని కప్పివేస్తుంది. దైవ దూతల మధ్య అల్లాహ్ వారిని ప్రశంసిస్తాడు. (మిష్కాత్)

**12. ధార్మిక పండితులు దైవ ప్రవక్తల వారసులు:**

ప్రవక్త (స) ఉపదేశం : اِنَّ الْعُلَمَاءَ وَرَثَةُ الْاَنْبِيَاءِ ( ترمذى، ابوداؤد صحيح: ۳۶۴۱)

నిస్సందేహంగా ధర్మజ్ఞానులు సందేశహరుల వారసులు. (తిర్‌మిజి, అబూదావూద్ 3641 సహిహ్)

**13. జ్ఞానికి అజ్ఞానికి బేధం :**

ప్రవక్త (స) ఉపదేశం : فَضْلُ الْعَالِمِ عَلَى الْعَابِدِ كَفَضْلِى عَلَى اَدْنَا كُمْ ثُمَّ تلا اِنَّمَا يَخْشَى اللّٰهَ مِنْ عِبَادِهِ الْعُلَمٰٓؤُا (ترمذى صحيح ۲۶۸۵)

ఒక ధర్మజ్ఞానికి ఒక భక్తుని పైగల ప్రాముఖ్యత నాకు మీపై గల ప్రాముఖ్యత వంటిది. ఆ తరువాత ఇలా పఠించారు. అల్లాహ్ దాసులలో జ్ఞానులు మాత్రమే దైవ భీతి కలిగి ఉంటారు. (తిర్‌మిజి 2685 సహి)

**14. ఇస్లామ్ పరిపూర్ణ దైవధర్మం :** అల్లాహ్ (త) ఇస్లామ్‌ను పరిపూర్ణమైన ధర్మంగా అవతరింపజేశాడు. ఇప్పుడు ఇందులో ఎటువంటి హెచ్చుతగ్గులకు తావులేదు.

اَلْيَوْمَ اَكْمَلْتُ لَكُمْ دِيْنَكُمْ وَاَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِىْ وَرَضِيْتُ لَكُمُ الْاِسْلَامَ دِيْنًا (المائدة:۳)

అల్‌యోమ అక్‌మల్‌తు లకుమ్ దీనకుమ్ వ అత్‌మమ్‌తు అలైకుమ్ నేమతీ రజీతు లకుముల్ ఇస్లామ దీనా



నేను ఈ నాడు మీ కోసం మీ ధర్మాన్ని పరిపూర్ణం చేసాను. మీ కోసం నా అనుగ్రహాన్ని పూర్తిగా నెరవేర్చాను. ఇంకా మీ కోసం ఇస్లామ్‌ను జీవన వ్యవస్థగా ఆమోదించాను. (అల్ మాయిదహ్ - 3)

ప్రవక్త (స) ప్రవచనం : مَنْ اَحْدَثَ فِىْ اَمْرِنَا هٰذَا مَا لَيْسَ مِنْهُ فَهُوَ رَدٌّ ( متفق عليه)

మేము ఆదేశించని దాన్ని ఎవరైనా కల్పిస్తే అది రద్దు చేయబడుతుంది. (ముత్తఫకున్ అలైహి)

**15. ధార్మికంగా అందరూ ఏకం కావాలి :** ఏకత్వం, దైవదౌత్యం పట్ల ఏకాభిప్రాయం కలిగి ధర్మంపై నిలకడగా ఉండటం ముస్లింలందరి విధి.

**అల్లాహ్ (త) ఆదేశం :** وَاعْتَصِمُوْا بِحَبْلِ اللّٰهِ جَمِيْعاً وَلَا تَفَرَّقُوْا (اٰل عمران: ۱۰۳)

వాతసిమూ బిహబ్‌లిల్లాహి జమీఅన్ వలా తఫర్రఖూ

మీరంతా కలిసి దైవత్రాడును ధృడంగా పట్టుకోండి. వర్గాలుగా విడిపోకండి. (ఆలి ఇమ్రాన్ - 103)

**16. ముస్లిములు ఒక వర్గం కాదు ఒక సమాజం :** అల్లాహ్ ఏకత్వం, ప్రవక్త (స) దైవదూతల పట్ల విశ్వాసం కలిగి ఉన్నందువల్ల ముస్లిములందరూ ఒక సమాజంగా పరిగణించబడతారు. ఈ సంబంధమే వారిని అల్లాహ్ త్రాటిపై ఐకమత్యంగా ఉండేలా చేస్తుంది. అందువల్లే అల్లాహ్ (త) ముస్లిములకు ఉత్తమ సమాజం అనే బిరుదు ఇచ్చి సత్కరించారు.

**అల్లాహ్ ఆదేశం :** كُنتُمْ خَيْرَ اُمَّةٍ اُخْرِجَتْ لِلنَّاسِ ( ال عمران: ۱۱۰)

కున్‌తుమ్ ఖైర ఉమ్మతిన్ ఉఖ్‌రిజత్ లిన్నాస్

ప్రజల కోసం తీసుకురాబడిన ఉత్తమ సమాజం మీరే (ఆలి ఇమ్రాన్ - 110)

**మరో ఆదేశం :** اِنَّ هٰذِهٖٓ اُمَّتُكُمْ اُمَّةً وَّاحِدَةً وَّاَنَا رَبُّكُمْ فَاعْبُدُوْنِ ( الانبياء ۹۲)

**ఇన్నహాజిహీ ఉమ్మతుకుమ్ ఉమ్మతన్ వాహిదతన్ వ అనా రబ్బుకుమ్ ఫాబుదూన్**

నిస్సందేహంగా మీ సమాజం వాస్తవానికి ఒకే సమాజం నేనే మీ ప్రభువును. కనుక మీరు నన్నే ఆరాధించండి. (అల్‌అంబియా-92)

**17. ఇస్లామ్‌లో వర్గ విభజన నిషిద్ధం :** వ్యక్తిత్వాల పేర్లతో వర్గాలుగా చీల్చి ధర్మంలో వర్గ విబేధాలను, అభిప్రాయ బేధాలను సృష్టించటం నిషిద్ధం.

**అల్లాహ్ ఆదేశం :-** وَاَقِيْمُوا الصَّلٰوةَ وَلَا تَكُوْنُوْا مِنَ الْمُشْرِكِيْنَ .مِنَ الَّذِيْنَ فَرَّقُوْا دِيْنَهُمْ وَكَانُوْا شِيَعاً كُلُّ حِزْبٍ بِمَا لَدَيْهِمْ فَرِحُوْنَ (الروم: ۳۱،۳۲)

వఅఖీముస్సలాత వలా తకూనూ మినల్‌ముష్‌రికీన మినల్లజీన ఫర్రఖూ దీనహుమ్ వకానూ షియఅన్ కుల్లుహిజ్ బిన్ బిమా లదైహిమ్ ఫరిహూన్.

నమాజును స్థాపించండి. విగ్రహారాధకులలో కలిసిపోకండి. వారు తమ ధర్మాన్ని చీల్చుకొని వివిధ వర్గాలుగా విడిపోయారు. వారిలో ప్రతివర్గం తమ వద్ద ఉన్న వాటితో సంతృప్తికరంగా ఉన్నారు. (అర్రూమ్ - 31, 32)

**మరో ఆదేశం :** إِنَّ الَّذِيْنَ فَرَّقُوْا دِيْنَهُمْ وَكَانُوْا شِيَعاً لَّسْتَ مِنْهُمْ فِيْ شَيْءٍ (الانعام: ۱۵۹)

ఇన్నల్లజీన ఫర్రఖూ దీన హుమ్ వకానూ షియఅన్ లస్‌త మిన్‌హుమ్ ఫీషైఇన్.

తమ ధర్మాన్ని వర్గాలుగా చీల్చుకొని, విభిన్న వర్గాలుగా విడిపోయిన వారితో నీకు ఎలాంటి సంబంధం లేదు. (అల్అన్ఆమ్ - 159)

ఈ నాడు ముస్లిముల్లోనూ రుషుల పేరుతో, మహర్షుల పేరుతో విభిన్న వర్గాలు ఉనికిలోకి వచ్చాయి. ధార్మికంగా వీటి స్థాపనకు ఎటువంటి ఆధారాలు లేవు.

**18. ఖుర్ఆన్ హదీసులు ముస్లిముల ఉమ్మడి ఆస్తులు :** మన ప్రవక్త ముహమ్మద్ (స) హజ్జతుల్ విదా సందర్భంగా తన అనుచర సమాజానికి ఈ చివరి వాగ్మూలం అందజేశారు. تَرَكْتُ فِيْكُمْ اَمْرَيْنِ لَنْ تَضِلُّوْا مَا تَمَسَّكْتُمْ بِهِمَا كِتَابَ اللّٰهِ وَسُنَّتِيْ (رواه مالك، مشكوة)

నేను మీ మధ్య రెండు విషయాలను వదిలాను. మీరు ఆ రెండింటినీ గట్టిగా పట్టుకొని ఉన్నంతవరకు మీరు ఎంతమాత్రం మార్గ భ్రష్టత్వానికి గురికారు. అవి అల్లాహ్ గ్రంథం నా సాంప్రదాయం. (హకీమ్, అల్బానిగారి అసీహిహ్ 761)

**19. ఇది విశ్వాసి యొక్క గొప్పతనం :**

**అల్లాహ్ ఆదేశం :** إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِيْنَ اِذَا دُعُوْٓا اِلَى اللّٰهِ وَرَسُوْلِهٖ لِيَحْكُمَ بَيْنَهُمْ اَنْ يَقُوْلُوْا سَمِعْنَا وَاَطَعْنَا وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ (النور: ۵۱)

**ఇన్నమా కాన ఖౌలల్ మూమినీన - ఇజా దుఊ ఇలల్లాహి వరసూలిహీ లియహ్కుమ బైనహుమ్ అన్‌యఖూలూ సమీనా వఅతానా - వ - ఉలాయిక హుముల్ ముఫ్‌లిహూన్**

నిజమైన విశ్వాసులు వారి వివాదాలను పరిష్కరించడానికి అల్లాహ్ వైపు. ఆయన ప్రవక్త వైపు పిలిచినప్పుడు వెంటనే స్పందించి మేము విన్నాం విధేయత చూపాము అని అనాలి ఇటువంటి వారే సాఫల్యం పొందేవారు. (అన్నూర్ - 51)



# ఇస్లామీయ విశ్వాసాలు
# కలిమయె తయ్యిబహ్ అర్థం

## لَآ اِلٰـهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَسُوْلُ اللّٰهِ

**లాయిలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్ రసూలుల్లాహ్**

అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు. ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త.

ఈ రెండు వాక్యాలను ఉత్తమవచనం అంటారు. ఈ ఉత్తమ వచనాన్ని పఠించి, దాన్ని అర్థాన్ని, భావాన్ని అంగీకరించిన తరువాతనే ఒక వ్యక్తి ముస్లిమ్ అవుతాడు. ఈ ఉత్తమ వచనం యొక్క అర్థం, కేవలం అల్లాహ్ మాత్రమే సత్య ఆరాధ్యుడు. ఆయన తప్ప ఇతరులందరూ అసత్య కల్పిత ఆరాధ్యులు. అవన్నీ వాస్తవం లేనివి. వాటిని ఆరాధ్యులుగా భావించడం మహాపాపం.

"లాయిలాహ" అంటే ఆరాధ్యులెవరూ లేరు అని పలికి ఒక వ్యక్తి కల్పిత ఆరాధ్యులు పట్ల తిరస్కారభావం కలిగి ఉంటాడు. దీనికి తోడు ఇల్లల్లాహ్ కేవలం అల్లాహ్ మాత్రమే సత్య ఆరాధ్యుడు అని పలికి దాని పట్ల అంగీకార భావం కలిగి ఉంటాడు. ఇది సాక్ష్య వచనంలోని మొదటి భాగం దీన్ని తౌహీద్ వచనం అని కూడా అంటారు.

## ఉత్తమ వచనాన్ని విశ్వసించే విధానం

**1.** జ్ఞానం : పవిత్ర వచనాన్ని పఠించు వ్యక్తి ఆ వచనం యొక్క అర్థాన్ని తప్పక తెలుసుకోవాలి. పవిత్రవచనం యొక్క అర్థం తెలియని వారు, చిలుకలా వల్లించేవారు, తమ నోటితో పలికిన దాని అర్థం ఏమిటో గ్రహించని వారు. దేన్ని తిరస్కరించాము మరిదేన్ని స్వీకరించాము అన్న ది గ్రహించని వారు వాస్తవంగా సత్యవిశ్వాసులు కాలేరు. వారిని ముస్లిములని అనలేము.

కలిమహ్ తయ్యిబహ్ యొక్క అర్థం ఏమిటంటే ఒక వ్యక్తి అల్లాహ్ తప్ప ఇతర అసత్య ఆరాధ్యులందరి ఆరాధనను తిరస్కరిస్తాడు అంతే కాక ఆరాధనకు కేవలం అల్లాహ్‌యే అర్హుడని, అందరూ ఆయన్నే ఆరాధించాలని, ఇతరులను ఆరాధించరాదని ధృఢనమ్మకం కలిగి ఉంటాడు.

**2. నమ్మకం :** ఈ కలిమ తయ్యిబహ్ ఉత్తమ వచనం పట్ల దృఢనమ్మకం కలిగి ఉండాలి. దానిపట్ల ఎటువంటి సందేహాలకు అనుమానాలకు గురికారాదు. అల్లాహ్ మరియు ఆయన ఉనికి, గుణగణాల పట్ల పూర్తి నమ్మకం కలిగి ఉండాలి.

**3. చిత్తశుద్ధి :** పవిత్ర వచనం ప్రకారం ఆచరిస్తూ ఒక్క అల్లాహ్‌నే చిత్తశుద్ధితో ఆరాధించాలి. బహుదైవారాధనకు రవ్వంతయినా అవకాశమివ్వరాదు. మనందరి ఆరాధనలు స్వచ్ఛత కలిగి అల్లాహ్‌కే అంకితం కావాలి.

**అల్లాహ్ ఆదేశం :** قُلْ اِنِّیْ اُمِرْتُ اَنْ اَعْبُدَ اللّٰهَ مُخْلِصاً لَّهُ الدِّیْن (الزمر: ١١)

ఖుల్ ఇన్నీ ఉమిర్‌తు అన్ ఆబుదల్లాహ ముఖ్‌లిసన్ లహుద్దీన

ఇలా పలుకు ధర్మాన్ని అల్లాహ్‌కే అంకితం చేస్తూ ఆయన్నే ఆరాధించాలని నాకు ఆదేశించబడింది. (అజ్జుమర్ - 11)

**4. సత్య సంధత :** పవిత్ర వచనం అతి సత్యమైన వచనమని దృఢ విశ్వాసం కలిగి ఉండాలి. కేవలం అల్లాహ్‌నే ఆరాధ్యునిగా భావించి ఆయన్నే ఆరాధిస్తూ ఉండాలి. హృదయ కాపట్యానికి గురి కారాదు. ఎందుకంటే కపటాకారులు కూడా లాయిలాహ ఇల్లల్లాహ్ అని పలికేవారు కాని వారి హృదయాలు అది సత్య వచనమని భావించేవి కావు. వారి గురించి అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు.

يَقُولُونَ بِاَلْسِنَتِهِمْ مَّا لَيْسَ فِیْ قُلُوبِهِمْ (الفتح: ١١)

యఖూలూన - బిఅల్‌సినతి హిమ్ - మాలైస - ఫీ ఖులూబిహిమ్

వారు తమ హృదయాల్లో లేని విషయాల్ని వెల్లడిస్తున్నారు (అల్‌ఫత్‌హ్ - 11)

**5. స్వీకరణ :** పవిత్ర వచనాన్ని నిస్సంకోచంగా స్వీకరించాలి. కొందరు పవిత్ర వచనాన్ని నోటితో ఉచ్చరిస్తూ, దాని అర్థం తెలిసి ఉండి కూడా అహంకారాం, అహంభావం, ఈర్ష్యాద్వేషాల వల్ల ఈ వచనాన్ని అంగీకరించరు.

**6. విధేయత:** పవిత్ర వచనాన్ని అంగీకరించిన తర్వాత అల్లాహ్ ఆదేశాలకు పూర్తిగా విధేయులు కావాలి. అంటే అల్లాహ్ ఆదేశాల ప్రకారం ఆచరిస్తూ, ఆయన నిషేధించిన వాటికి అతిదూరంగా ఉన్నప్పుడే పరిపూర్ణ విధేయత అవుతుంది. ఇస్లామ్ అంటే మానవుడు మనోవాక్కర్మల అల్లాహ్ పట్ల విధేయత కలిగి ఉండాలి. ఏకదైవారాధన మరియు దైవప్రవక్త గారి అనుసరణ ద్వారా అల్లాహ్‌ను సంతృప్తి పరచాలి.

**అల్లాహ్ ఆదేశం :** وَمَنْ يُّسْلِمْ وَجْهَهٗۤ اِلَى اللّٰهِ وَهُوَ مُحْسِنٌ فَقَدِ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقٰى (لقمان:٢٢)



వమయ్యుస్‌లిమ్ వజ్‌హహూ ఇలల్లాహి వహువ ముహ్‌సినున్ ఫఖదిస్తమ్‌సక బిల్‌ఉర్‌వతిల్‌వుస్‌ఖా

తనను తాను అల్లాహ్‌కు అంకితం చేసుకున్న సజ్జనుడు వాస్తవంగా దృఢమైన ఆధారం పట్టుకున్నట్టే . (లుఖ్మాన్ - 22)

**7. ప్రేమ :** పవిత్ర వచనం పట్ల విశ్వాసం కలిగి ఉండటమే కాక దాని పట్ల ప్రేమ కూడా కలిగి ఉండాలి. ఎందుకంటే అల్లాహ్‌ను ప్రేమించేవాడు అల్లాహ్ ధర్మమైన ఇస్లామ్‌ను తప్పకుండా ప్రేమిస్తాడు. అల్లాహ్‌ను ప్రేమించని వాడికి అల్లాహ్ ధర్మం పట్ల కూడా ప్రేమ ఉండదు.

## ముహమ్మదుర్రసూలుల్లాహ్ యొక్క భావం

ఉత్తమ వచనం యొక్క రెండవ భాగం ముహమ్మదుర్రసూలు ల్లాహ్ అంటే ముహమ్మద్ (స) అల్లాహ్ చివరి సత్య ప్రవక్త అని అర్థం. ఆయన్ని ప్రవక్తగా భావించడమంటే ముస్లిములు ఆయన ఆదేశాలన్నీటినీ పాటించడం. ఆయన బోధనలను సత్యమైనవిగా భావించడం, ఆయన నిషేధించిన వాటికి, స్వయం కల్పితాలకు, మూఢాచారాలకు దూరంగా ఉండటం అని అర్థం. ప్రవక్త (స) యొక్క సాంప్రదాయాన్ని అనుసరించి అల్లాహ్‌ను ఆరాధించాలి. ఆయన ఆదేశాలను, ఆచరణలను అల్లాహ్ తప్ప ఇతరులందరి ఆదేశాల, ఆచరణలకంటే శ్రేష్టమైనవిగా భావించాలి.

ప్రవక్త (స) యొక్క సాంప్రదాయానికి సంబంధించిన ప్రామాణిక హదీసు లభించిన వెంటనే ఇతరుల ఆదేశాలను, ఆచరణలను గురించి ఆలోచించడం అనవసరంగా భావించాలి ప్రవక్త (స) యొక్క దైవదౌత్యం పట్ల విశ్వాసం, ఆయన ఆదేశాల పట్ల విధేయతా భావం గురించి ఈ క్రింది వాక్యాలను ఎల్లప్పుడు దృష్టిలో ఉంచుకోవాలి.

**అల్లాహ్ ఆదేశం :** وَمَا آتَاكُمُ الرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَاكُمْ عَنْهُ فَانْتَهُوا ( الحشر:٧)

వమా ఆతాకుముర్రసూలు ఫఖుజూహు వమా నహాకుమ్ ఆన్‌హు ఫన్‌తహూ

1. అల్లాహ్ ప్రవక్త మీకు ఆదేశించిన వాటిని తీసుకోండి నిషేధించిన వాటికి దూరంగా ఉండండి. (అల్ హష్ర్ - 7)

إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِينَ إِذَا دُعُوا اِلَى اللّٰهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ اَن
يَقُولُوا سَمِعْنَا وَاَطَعْنَا وَاُولَئِكَ هُمُ الْمُفْلِحُونَ (النور: ٥١)

ఇన్నమాకాన ఖౌలల్ మూమినీన ఇజా దుఊ ఇలల్లాహి వరసూలిహీ లియహ్కుమ బైనహుమ్ అయ్యఖూలూ సమీనా వ అతానా వ ఉలాయిక హుముల్ ముఫ్లిహూన్

2. సత్యవిశ్వాసులు వారి వివాదాలను పరిష్కరించడానికి అల్లాహ్ వైపు ఆయన ప్రవక్త వైపు పిలిచినప్పుడు మేము విన్నాం విధేయుల మయ్యాం అని అనాలి. ఇటువంటి వారే సాఫల్యం పొందేవారు. (అన్నూర్ - 51)

فَلاَ وَرَبِّکَ لاَ یُؤْمِنُوْنَ حَتَّیَ یُحَکِّمُوکَ فِیْمَا شَجَرَ بَیْنَهُمْ ثُمَّ لاَ

یَجِدُواْ فِیْ اَنْفُسِهِمْ حَرَجاً مِّمَّا قَضَیْتَ وَیُسَلِّمُوْا تَسْلِیْماً (النساء:٦٥)

ఫలావరబ్బిక లాయూమినూన హత్తా యుహక్కిమూక ఫీమా షజర బైనహుమ్ సుమ్మ లా యజిదూ ఫీ అన్ఫుసిహిమ్ హరజన్ మిమ్మా ఖజైత వ యుసల్లిమూ తస్లీమా

3. నీ ప్రభువు సాక్షి ! వారు తమ వివాదాల పరిష్కార విషయంలో నిన్ను న్యాయ నిర్ణేతగా అంగీకరించి, వాటిపై నీవు ఇచ్చే తీర్పులపట్ల ఏమాత్రం సంకోచించకుండా పూర్తిగా స్వీకరించినంత వరకూ వారు అసలైన విశ్వాసులు కాలేరు. (అన్నిసా - 65)

قُلْ اِنْ کُنْتُمْ تُحِبُّونَ اللّٰهَ فَاتَّبِعُونِیْ یُحْبِبْکُمُ اللّٰهُ وَیَغْفِرْ لَکُمْ ذُنُوبَکُمْ وَاللّٰهُ غَفُورٌ رَّحِیْم☆

قُلْ اَطِیْعُواْ اللّٰهَ وَالرَّسُولَ فِاِنْ تَوَلَّوْاْ فَاِنَّ اللّٰهَ لاَ یُحِبُّ الْکَافِرِیْنَ (ال عمران: ٣١‘٣٢)

4. ఖుల్ఇన్ కున్ తుమ్ తుహిబ్బూనల్లాహ ఫత్తబి ఊనీ యుహ్ బిబ్ కుముల్లాహు వయగ్ఫిర్లకుమ్ జునూబకుమ్ వల్లాహు గఫూరుర్ రహీమ్ ఖుల్ అతీ ఉల్లాహ వర్రసూల ఫయిన్ తవల్లౌవ్ ఫయిన్నల్లాహలా యుహిబ్బుల్ కాఫిరీన్

ఇలా పలుకు ! మీరు నిజంగా అల్లాహ్‌ను ప్రేమించేవారే అయితే నన్ను అనుసరించండి అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ అపరాధలు మన్నిస్తాడు. ఎందుకంటే అల్లాహ్ ఎంతో క్షమించేవాడూ, కరుణించేవాడూను. ఇంకా ఇలా పలుకు. అల్లాహ్‌కు, ప్రవక్తకు విధేయత చూపండి. ఒక వేళ మీరు తిరస్కరిస్తే గుర్తుంచుకోండి. నిస్సందేహంగా అల్లాహ్ సత్యతిరస్కారుల్ని ఎంత మాత్రం ప్రేమించడు. (ఆలిఇమ్రాన్ - 31,32)

فَلْیَحْذَرِ الَّذِیْنَ یُخَالِفُونَ عَنْ اَمْرِهِ اَنْ تُصِیْبَهُمْ فِتْنَةٌ اَوْ یُصِیْبَهُمْ عَذَابٌ اَلِیْمٌ (النور:٦٣)

ఫల్యహ్జరిల్లజీన యుఖాలిఫూన అన్అమ్రిహీ అన్తుసీబహుమ్ ఫిత్నతున్ అవ్ యుసీ బహుమ్ అజాబున్ అలీమ్



ప్రవక్త ఆజ్ఞల్ని వ్యతిరేకించేవారు తాము ఏదైనా ప్రమాదంలో చిక్కుకు పోతామేమోనని లేదా దుర్భర దైవ శిక్షకు గురవుతామేమోనని తలచి భయపడాలి. (అన్నూర్ - 63)

ప్రవక్త (స) ఆదేశం : مَنْ عَمِلَ عَمَلاً لَیْسَ عَلَیْهِ اَمْرُنَا فَهُوَ رَدٌّ (متفق علیه)

మా ఆదేశానికి వ్యతిరేకంగా ఆచరించిన వాని ఆచరణ రద్దవుతుంది. (ముత్తఫకున్ అలైహి)

عَلَیْکُمْ بِسُنَّتِیْ وَ سُنَّةِ الْخُلَفَاءِ الرَّاشِدِیْنَ الْمَهْدِیِّیْنَ مِنْ بَعْدِیْ

(ابوداؤد٤٦٠٧‘ ترمذی٢٦٧٦‘ ابن ماجه٤٢صحیح)

నా తరువాత నా సాంప్రదాయాన్ని, సజ్జనులైన ప్రతినిధుల సాంప్రదాయాన్నేను సరించండి. (అబూదావూద్ -4607, తిర్మిజి-2676, ఇబ్నేమాజ) ★

### ★ ముఖ్య గమనిక

అల్లాహ్ కృపవలన ఎన్నో అమూల్య విషయాల మణిహారమైన ఈ పుస్తకాన్ని ఆంధ్రావనికి అందిస్తూ ఎంతో సంతోషిస్తున్నాము. ఇందులో ప్రతి హదీసుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని హదీసు ప్రామాణికతను, నెంబరును అందించాము. కావున ప్రామాణిక మైన (సహీహ్) హదీసులను మాత్రమే ఆచరించాలని, బలహీన (జయీఫ్) హదీసులను ఆచరించకూడదని పాఠకులు గమనించగలరు. జయీఫ్ (బలహీన) హదీసులు ప్రామాణిక మైనవి కావు. వాటిని ఆధారంగా పరిగణలోనికి తీసుకోకూడదు. **-అబ్దుర్రవూఫ్ ఉమరీ**

# ఈమాన్ విధులు

ఈమాన్‌లో ఆరు విధులు ఉన్నాయి. ప్రతి ఒక్క విశ్వాసి వీటిపట్ల దృఢ విశ్వాసం కలిగి ఉండాలి.

1. అల్లాహ్ పట్ల విశ్వాసం 2. అల్లాహ్ దూతల పట్ల విశ్వాసం. 3. అల్లాహ్ (త) గ్రంధాలన్నిటిపట్ల విశ్వాసం 4. అల్లాహ్ ప్రవక్తల పట్ల విశ్వాసం 5. పరలోకం పట్ల విశ్వాసం 6. జాతకంపై విశ్వాసం. (సహిహ్ ముస్లిమ్)

1. అల్లాహ్‌పై విశ్వాసం అంటే ఆయన ఉనికి పట్ల దృఢ విశ్వాసం కలిగి ఉండాలి. ఆయన ఉత్తమ గుణాలన్ని ఆయనకే సొంతంగా భావించాలి. ఆయన తన నామముల రిత్యా గుణాల రిత్యా ఒకే ఒక్కడని భావించాలి.

2. దైవ దూతలను విశ్వసించడమంటే దైవ దూతలు జ్యోతితో సృష్టించబడిన అల్లాహ్ సృష్టితాలని, వారు మన కళ్లకు కనబడరని కాని వారు అల్లాహ్ సన్నిహిత దాసులని, వారు అల్లాహ్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తారని ఇంకా ఎల్లప్పుడూ ఆయన గొప్పతనాన్ని పరిశుద్ధతను కొనియాడుతూ ఉంటారని దృఢవిశ్వాసం కలిగి ఉండాలి.

వీరిలో ప్రముఖులు నలుగురు 1. జిబ్రయీల్ (2) మీకాయీల్ (3) ఇస్రాఫీల్ (4) ఇజ్‌రాయీల్(మల్‌కుల్ మౌత్) వీరే కాక అల్లాహ్ సింహాసనాన్ని ఎత్తే దైవదూతలు స్వర్గానికి చెందిన రిజ్వాన్, స్వర్గంలోని సేవకులు, నరకదైవదూతలు కిరామన్ కాతిబీన్, రక్షక దైవదూతలు, జాతక దైవదూతలు కొండల, పర్వతాల పర్యవేక్షక దైవదూతలు, సంచరించే దైవ దూతలు ప్రార్థించే దైవదూతలు, ఆత్మలను తీసుకొని ఎక్కేదైవదూతలు. మున్కర్ నకీర్‌లు వీరే కాక ఇంకా చాలా మంది దైవదూతలు ఉన్నారు.

3. దైవ గ్రంధాలను విశ్వసించడమంటే అల్లాహ్ (త) దైవ ప్రవక్తలందరినీ విశ్వసించమని ఆదేశించినట్లు దైవ గ్రంధాలన్నిటినీ విశ్వసించమని ఆదేశించాడు. వీటిని మానవుల మార్గ దర్శకత్వం కొరకు అవతరింపజేయటం జరిగింది. ఇవన్ని సత్యమైనవి, అల్లాహ్ ఆదేశాలు గలవి. కొన్ని ప్రముఖ దైవ గ్రంధాలు

**ఖుర్ ఆనె మజీద్** : అల్లాహ్ అంతిమ దైవప్రవక్తపై అవతరించబడిన గ్రంధం పేరు ఖుర్ ఆన్ మజీద్. ఇది అల్లాహ్ చివరి దైవ గ్రంధం దీని ఒక్కొక్క అక్షరం సురక్షితంగా ఉంది. ప్రళయం వరకు సురక్షితంగా ఉంటుంది. ఇందులో ఎలాంటి సందేహానికి, అనుమానానికి తావులేదు. ఇది దైవవాక్కు ఇది ఆది అంతం లేనిది. ఇది సృష్టితమూ కాదు.





**తౌరాతు** : మూసా (అ) పై అవతరించబడిన దైవ గ్రంథం పేరు తౌరాతు. ఈ గ్రంథం నిండు మార్గ దర్శకత్వం, వెలుగులతో అవతరించబడింది. ఇప్పుడు మూసా (అ) తర్వాత దీని ఆచరణ రద్దయిపోయింది. ఈ గ్రంథం యొక్క ఆచరణ యోగ్యత మూసాతో పాటు అంతమైపోయింది. ఇప్పుడు కేవలం దీన్నీ దైవ గ్రంథంగా విశ్వసించడం మాత్రమే తప్పనిసరి దీని ఆజ్ఞలు, ఆదేశాలు పాటించడం ముస్లిమ్ సంఘానికి ఎంత మాత్రం ధర్మ సమ్మతం కాదు.

**జబూరు** : దావూద్ (అ) అవతరించబడిన దైవ గ్రంథం పేరు జబూరు. ఇప్పుడు ఈ గ్రంథం కూడా రద్దు చేయబడింది. అయితే దీన్ని దైవ గ్రంథంగా దృఢవిశ్వాసం కలిగి ఉండాలి, ఇంకా దీన్ని అనుసరించడం కూడా ధర్మ సమ్మతం కాదు.

**ఇంజీలు** : ఈసా (అ) పై అవతరించబడిన గ్రంథం పేరు ఇంజీలు. ఈ గ్రంథం కూడా తౌరాతు, జబూరులా ఈసా(అ) తర్వాత రద్దు చేయబడింది ఇప్పుడు దీన్ని కేవలం దైవ గ్రంథంగా మాత్రమే భావించాలి. దీన్ని అనుసరించడం ఎంతమాత్రం ధర్మసమ్మతం కాదు.

**ఇతర గ్రంథాలు** : పైన పేర్కొనబడిన గ్రంథాలే కాక కొన్ని చిన్న చిన్న దైవ గ్రంథాలు ఇబ్రాహీమ్ (అ) పై అవతరించబడ్డాయి. కాని ఇప్పుడు ఖుర్‌ఆన్ గ్రంథం తప్ప ఇతర గ్రంథాలన్ని తమ ఆదేశాల పాలనను కోల్పోయాయి. ఇప్పుడు మానవులందరి మార్గ దర్శకత్వానికి, సాఫల్యానికి ఒకే ఒక్క దైవ గ్రంథం తీర్పు దినం వరకు మిగిలి ఉంది. దాని పేరే ఖుర్ ఆన్ మజీద్.

**4. అల్లాహ్ ప్రవక్తల పట్ల విశ్వాసం** : ప్రవక్తలంటే అల్లాహ్ దాసులలోని సజ్జనులు. అల్లాహ్ (త) తన ఆదేశాలను దైవవాణి ద్వారా వీరికి అందజేస్తాడు.

ప్రతి సమాజంలో అల్లాహ్ (త) ఒక ప్రవక్తను పంపాడు. అందరి కంటే మొదటి ప్రవక్త ఆదమ్ (అ) ఇంకా అందరికంటే చిట్ట చివరి ప్రవక్త ముహమ్మద్ (స) ఖుర్‌ఆన్ మజీద్, ప్రామాణిక హదీసుల్లో ప్రస్తావించబడిన ప్రవక్తలందరినీ విశ్వసించడం ముస్లిములందరికీ తప్పనిసరి

**5. తీర్పుదినం పట్ల విశ్వాసం** : ఈ ప్రపంచానికి ఒక రోజు తప్పకుండా వస్తుంది. ఆ రోజు శంఖం ఊదబడుతుంది. విశ్వమంతా చిన్నా భిన్నమైన పోతుంది. ఆ తరువాత అల్లాహ్ ఆదేశానుసారం మరో క్రొత్త ప్రపంచం ఉనికిలోనికి వస్తుంది. శవాలు సజీవులుగా చేయబడతారు. మానవులందరూ తీర్పు మైదానంలో హాజరవుతారు. అక్కడ అల్లాహ్ సింహాసనం నీడ తప్పమరేది ఉండదు. ప్రజల కర్మలు న్యాయంగా ధర్మంగా తూనికలో తూయబడతాయి. కర్మ పత్రాలు పంచిపెట్టడం జరుగుతుంది. స్వర్గ నరకాల మధ్య ఒక

వంతెన ఉంటుంది. అందరూ దాన్ని దాటడం జరుగుతుంది. స్వర్గవాసులు స్వర్గంలో ప్రవేశిస్తారు. నరకవాసులు నరకంలో ప్రవేశిస్తారు. స్వర్గ వాసులకు అల్లాహ్ దర్శన భాగ్యం కలుగుతుంది. ముహమ్మద్ (స) ప్రవక్త అనుచర సంఘానికి చెందిన ఏకదైవారాధకులకు అల్లాహ్ అనుజ్ఞమేరకు ప్రవక్త (స) సిఫారసులభిస్తుంది.

**6. జాతకం పట్ల విశ్వాసం :** అల్లాహ్ (త) సృష్టితాల జాతకాలను కూడా వ్రాసి పెట్టి ఉంచాడు. ప్రపంచంలో సంభవించే సంఘటనలు పరిస్థితులను అల్లాహ్ సరైన విధంగా లౌహెమహ్‌ఫూజ్‌లో వ్రాసి పెట్టి ఉంచాడు. ఇప్పుడు జరుగుతున్నదంతా అల్లాహ్ (త) వ్రాసి ఉంచిన విధంగానే జరుగుతూ ఉంది ఇందులో ఎంత మాత్రం వ్యత్యాసం లేదు. రూపంలో గాని, పరిమాణంలో గాని కాలం, ప్రదేశం, కారణం, ఫలితం అన్నింటిలో అల్లాహ్ జ్ఞానం విశ్వాన్నంతటినీ ఆవరించి ఉంది. అల్లాహ్ నిర్ణయంలో ఎటువంటి పొరపాటు సాధ్యం కాదు. జరిగింది జరుగుతున్నది, ఇక ముందు జరిగేది మంచి అయినా చెడు అయినా అంతా అల్లాహ్ జ్ఞానానికి అనుగుణంగానే జరుగుతుంది. దీన్నే జాతకం లేదా అదృష్టం, దురదృష్టం అని అంటారు.

**అల్లాహ్ ఆదేశం :** إِنَّا كُلَّ شَىْءٍ خَلَقْنَاهُ بِقَدَرٍ (القمر: ٤٩)

ఇన్నా కుల్లషయ్ ఇన్ ఖలఖ్‌నాహు బిఖదరిన్

మేము ప్రతి వస్తువునూ ఒక ప్రత్యేక అంచనాతో సృష్టించాము (అల్ ఖమర్-49)

**మరో ఆదేశం :** وَخَلَقَ كُلَّ شَيْءٍ فَقَدَّرَهُ تَقْدِيراً (الفرقان:٢)

వఖలఖ కుల్ల షయ్ఇన్ ఫఖద్దరహూతఖ్‌దీరా

ఆయన ప్రతి వస్తువును సృష్టించి, దాని విధినీ నిర్ణయించాడు. (అల్ ఫుర్‌ఖాన్-2)

**మరో ఆదేశం :**

مَا اَصَابَ مِن مُّصِيبَةٍ فِى الْاَرْضِ وَلَا فِىْ اَنفُسِكُمْ إِلَّا فِىْ كِتَابٍ مِّنْ
قَبْلِ اَن نَّبْرَاَهَا إِنَّ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ (الحديد: ٢٢)

మా అసాబ మిన్ ముసీబతిన్ ఫిల్అర్జి వలా ఫీఅన్ ఫుసికుమ్ ఇల్లా ఫీ కితాబిమ్ మిన్ ఖబ్‌లి అన్‌నబ్‌రఅహా ఇన్న జాలిక అలల్లాహి యసీర్

భూమిపైగానీ, లేదా మీ పై గానీ అవతరించే ఏ ఆపద అయినా, దానిని మేము ఉనికి లోనికి తీసుకువచ్చేముందు ఒక దివ్య గ్రంథంలో వ్రాసి పెట్టకుండా ఉండదు. నిస్సందేహంగా ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం. (అల్‌హదీద్-22)



ప్రవక్త ముహమ్మద్ (స) అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్‌ను ఉద్దేశించి ఇలా అన్నారు:- “గుర్తుంచుకో! ప్రజలందరూ కలిసి నిన్ను రవ్వంత లాభం చేకూర్చాలనుకున్నా చేకూర్చలేరు. కాని నీ జాతకంలో అల్లాహ్ వ్రాసి పెట్టింది తప్ప. అదే విధంగా ప్రజలందరూ కలిసి నీకు రవ్వంత నష్టం కలిగించాలనుకున్నా కలిగించలేరు. అయితే అల్లాహ్ (త) నీ జాతకంలో వ్రాసి పెట్టింది తప్ప కలములు ఎత్తుకోబడ్డాయి. రికార్డులు వ్రాయబడి ఉన్నాయి. (తిర్‌మిజి 4 - 67)

అల్లాహ్ జాతకం పట్ల సంతృప్తి చెందటం ప్రతి విశ్వాసి యొక్క విశ్వాస బాధ్యత. లాభనష్టాలన్ని అల్లాహ్ తరపు నుండేనని భావించి జీవిత ఎత్తుపల్లాల్లో సహనం పాటిస్తూ నిలకడగా ఉంటూ అల్లాహ్‌కు విధేయులై జీవించడమే గొప్ప సాఫల్యం.

ఈ ఆరు విధులను భక్తి శ్రద్ధలతో స్వీకరించాలి. జీవితాంతం వీటి పట్ల విశ్వాసం, నమ్మకం కలిగిఉండాలి. వీటిలో ఏ ఒక్కదాన్ని తిరస్కరించినా ఇస్లామ్ పరిధినుండి తొలగిపోవటం జరుగుతుంది.

# అత్తౌహీద్

**తౌహీద్ మూడు రకాలు :**

1. తౌహీదె ఉలాహియత్ 2. తౌహీదె రుబూబియత్ 3. తౌహీదె అస్మావసిఫాత్

**తౌహీద్** : అంటే అల్లాహ్ ఒకే ఒక్కడని విశ్వసించాలి. ఒకటి కంటే ఎక్కువ ఉన్నారనే భావనను తిరస్కరించాలి.

**అల్లాహ్ ఆదేశం** : قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ( الاخلاص : ١ )

ఇలా పలుకు ఆ అల్లాహ్ అద్వితీయుడు (అల్ఇఖ్లాస్ - 1)

అల్లాహ్ (త) తన ఉనికిలో, గుణగణాలలో ఒకే ఒక్కడు.

**1. తౌహీదె ఉలూహియత్ (దైవత్వం)** : అల్లాహ్ ఒక్కడే అని విశ్వసించాలి కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలి. ఆరాధనకు, సహాయం అర్థించడానికి ఆయన ఒక్కడే అర్హుడు. ఆయన తప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులు కారు. వారు ప్రవక్తలయినా, దైవదూతలైనా, జిన్నులైనా, దైవ భక్తులైనా సరే.

**2. తౌహీదె రుబూబియత్** : అంటే అల్లాహ్ మాత్రమే ఏకైక ప్రభువు. ఆయన ఒక్కడే అల్లాహ్ ఒంటరిగా సమస్తం నిర్వహిస్తున్నాడు. అంటే సృష్టించడం, ఉపాధి కల్పించడం, జీవన్మరణాలను ప్రసాదించడం అన్నీ ఆయన చేతుల్లోనే ఉన్నాయి. విశ్వానికి ప్రభువు ఆయన ఒక్కడే. ఆయనే యజమాని. ఆయనే అందరిపై ఆదిపత్యం కలవాడు.

**3. తౌహీదె అస్మావసిఫాత్** : అల్లాహ్ (త) తన గ్రంథములో పేర్కొన్న తన పేర్లు, గుణగణాలు ఆయనకే చెందుతాయి. ఇతర సృష్టితాలకు వాటిలో ఎటువంటి స్థానం లేదు. ఖుర్ఆన్, హదీసులు సూచించిన ఈ గుణగణాలను వాటి స్థాయికన్నా తగ్గించడం గానీ, వాటిలో మార్పులు చేయడం గానీ, వాటిని అర్థరహితంగా మార్చడం, వర్ణించడం, ఉపమానాలు ఇవ్వడం మొదలైనవన్ని నిషిద్ధం యధాతథంగా విశ్వసించాలి.

**షిర్క్** : షిర్క్ తౌహీద్‌కి విరుద్ధం షిర్క్ అంటే అల్లాహ్ ఉనికిలో లేదా ఏ ఒక్క గుణంలో ఏ మాత్రం అల్లాహ్‌కు సాటి కల్పించడం. షిర్క్ అల్లాహ్ వద్ద అన్నిటికంటే మహాపాపం.

**షిర్క్ మూడు రకాలు :-** 1. షిర్క్ అక్బర్ 2. షిర్క్ అస్గర్ 3. షిర్క్ ఖఫీ

**1. షిర్క్ అక్బర్ :-** అంటే ఇతరుల్ని అల్లాహ్‌కు సాటి కల్పించుట షిర్క్ అక్బర్‌కు



పాల్పడిన వాడి స్వర్గం నిషేధించబడింది. ఇంకా వాడు శాశ్వతంగా నరకంలో ఉంటాడు. ఉదా: ఒక వ్యక్తి అల్లాహ్‌ను వదిలి ఇతరుల్ని సజ్దాచేయుట. ఇతరుల్ని సంతానం ఇచ్చేవారుగా భావించుట. ఇతరుల్ని ఆహారం ప్రసాదించేవాడుగా భావించుట మొదలైనవి. వారు ప్రవక్తలైనా భక్తులైనా అమరులైనా, విగ్రహాలైనా కావచ్చు.

**షిర్క్ అస్గర్ :-** అంటే అల్లాహ్‌ను వదలి ఇతరుల ప్రీతి కొరకు లేదా భయం వల్ల సత్కార్యాలు చేయుట షిర్క్ అస్గర్ ని షిర్క్ ఖఫీ అని కూడా అంటారు.

అబూసయీద్ ఖుద్రీ (ర) ఉల్లేఖన ప్రకారం : ఒకసారి ప్రవక్త (స) విచ్చేసి మసీహుద్దజ్జాల్ కన్నా భయంకరమైన విషయం తెలుపనా? అని అన్నారు దానికి మేము తప్పకుండా అని విన్నవించుకున్నాము. అప్పుడు ప్రవక్త (స) షిర్క్ ఖఫీ అంటే ఒక వ్యక్తి చూసినవారు నన్ను మెచ్చుకోవాలని అలంకరిస్తూ ఎన్నలతో నమాజు చేస్తాడు. (ఇబ్నెమాజ - 4204)

**షిర్క్ ఖఫీ :-** షిర్క్ ఖఫీని షిర్క్ అస్గర్ అని కూడా అంటారు. అప నమ్మకం వల్ల ఊహించని విధంగా ఇది జరిగిపోతుంది. ఉదా : తల్లిదండ్రులపై ప్రమాణం చేయుట మొదలైనవి. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. షిర్కె ఖఫీ నుండి దూరంగా ఉండండి ఎందుకంటే ఇది చీమకంటే మెల్లగా ప్రాకుతుంది. అప్పుడు మరింత మెల్లగా ప్రాకితే దాన్నుండి ఎలా తప్పించుకోగలం అని ప్రశ్నించడం జరిగింది. అప్పుడు ప్రవక్త (స) ఇలా ప్రార్థించమని ఉపదేశించారు. ఓ అల్లాహ్ మేము తెలిసిచేసే, తెలియక చేసే ఇంకా మేము పసిగట్టలేని షిర్క్‌లనుండి నీ శరణు కోరుతున్నాము. (ముస్నద్ అహ్మద్, తబ్‌రానీ)

షిర్క్ చేసే వాడు షిర్క్ పట్ల పశ్చాత్తాపం చెందకుండా మరణిస్తే అతడు శాశ్వతంగా నరకంలో ఉంటాడు. అతడి సత్కార్యాలన్ని వ్యర్థం అవుతాయి. అల్లాహ్ (త) సాటి కల్పించేవారికి స్వర్గాన్ని నిషేధించాడు.

**అల్లాహ్ ఆదేశం :-** إِنَّهُ مَن يُشْرِكْ بِاللَّهِ فَقَدْ حَرَّمَ اللَّهُ عَلَيْهِ الْجَنَّةَ وَمَاوَاهُ النَّار (المائدة: ٧٢)

ఇన్నహూ ముయ్యుష్‌రిక్ బిల్లాహి ఫఖద్ హుర్రమల్లాహు అలైహిల్ జన్నత వ మావా హున్నార్

అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టేవారికి అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడు వారి నివాసం నరకం . (అల్‌మాయిదహ్ - 72)

**మరో ఆదేశం:** إِنَّ اللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِ وَيَغْفِرُ مَا دُونَ ذَٰلِكَ لِمَن يَشَاءُ (النساء: ٤٨)

ఇన్నల్లాహ లా యగ్ ఫిరు అయ్యుష్‌రక బిహీ వయగ్ఫిరు మా దూన జాలిక లిమయ్యషాఉ

నిస్సందేహంగా అల్లాహ్ సాటి కల్పించటాన్ని క్షమించడు. అవి తప్ప ఏ పాపాన్ని అయినా తాను ఇష్టపడిన వారికి క్షమిస్తాడు. (అన్నిసా - 48)

# ముస్లిముల నమ్మకాలు

అల్లాహ్ ఒక్కడు ఒంటరివాడు అక్కరలేని వాడు. ఆయనకు ఎవరూ సాటిలేరు. ఆయన వంటి వారు ఎవ్వరూ లేరు. ఆయనకు మంత్రులు లేరు, సలహాదారులు లేరు, ఆయనకు భార్యలు లేరు సంతానం లేదు. ఆయన సర్వజ్ఞాని జరిగినది, జరుగబోయేదీ, ఇంకా జరుగనున్నది ఇంకా జరగనిది ఒకవేళ జరిగితే ఎలా జరుగుతుంది అన్నీ తెలిసినవాడు. ఆయన సర్వశక్తులూ గలవాడు. ఆయనను ఎవ్వరూ నిస్సహాయతకు గురిచేయలేరు. ఆయన తాను కోరింది చేస్తాడు.

అల్లాహ్ యొక్క గుణాలను, ఆయన శుభనామములను సత్యమైనవిగా భావించాలి. ఎందుకంటే అవి అల్లాహ్ గ్రంథం, ప్రామాణిక హదీసుల ద్వారా నిరూపితమై ఉన్నాయి. ఉదా :- జ్ఞానం, వినుట, చూచుట, శక్తి, సంకల్పం, మాట్లాడుట, సింహాసనాన్ని అలంకరించుట మొదలైనవి, ఇంకా ఆయన ప్రతి రాత్రి ప్రాపంచిక ఆకాశంపై అవతరిస్తాడు. విశ్వాసులు తీర్పుదినం నాడు తమ ప్రభువును తమ కళ్లతో చూస్తారు. ఇంకా అల్లాహ్ (త) గుణాలనినంటిని పేర్కొన్న విధంగానే విశ్వసించాలి, అదే విధంగా వాటిలో మార్పులు, చేర్పులకు వాటిని అర్ధరహితం చేయటానికి గానీ, వర్ణించడానికి గానీ, ఉపమానాలు ఇవ్వటానికి గానీ ఇతరులతో పొల్చడానికి గాని ప్రయత్నించరాదు. అల్లాహ్‌నే ఆరాధించాలి ఇతరులేవ్వరినీ ఆయనకు సాటికల్పించరాదు. ఆయన తప్ప ఇతరులెవ్వరినీ ఆపద్బాంధవులుగా భావించరాదు. ఇతరులెవ్వరీకి సజ్దా చేయరాదు ఇతరులకు మొక్కు బడులు చెల్లించరాదు. అల్లాహ్ ఒక్కడే గొప్ప ధనవంతుడు. మిగతా వారందరూ ఆయన అక్కరగలవారే. అల్లాహ్ ప్రవక్తలందరూ సత్యవంతులు. ప్రవక్త ముహమ్మద్ (స) ప్రవక్తలందరిలో కెల్లా గొప్పవారు, చివరివారు. ఆయన ద్వారా దైవదౌత్యం అంతమయ్యింది. తీర్పు దినం నాడు ఏకదైవరాధకులు, ఆయన సిఫారసు పొందుతారు ప్రవక్త (స) కు హమ్‌ద్ జండా ఇవ్వబడుతుంది. ఆయన హౌజెకౌసర్ నుండి ఏకదైవారాధకులకు త్రాపించబడును.

ప్రళయం వాస్తవం, మరణానంతరం ప్రజలందరూ లేపబడతారు. తప్పకుండా విచారించడం జరుగుతుంది. న్యాయమైన ధర్మమైన తూనిక, పుల్‌సిరాత్ వంతెన, స్వర్గ నరకాలు సత్యమైనవి వీటిని విశ్వసించడం తప్పనిసరి విధి.

జాతకంలోని మంచి చెడులు వాస్తవమైనవి. ఏ వస్తువూ అల్లాహ్ జాతకాన్ని దాటి పోజాలదు, లేదా ఆయన అనుమతిలేకుండా జన్మించజాలదు ప్రవక్త (స) యొక్క అనుచర సంఘంలోని అందరికంటే ఉన్నతులు అబూబకర్ సిద్దీఖ్ (ర), ఆయన తరువాత ఉమర్

ఫారూఖ్ (ర), ఆయన తర్వాత ఉస్మాన్ జున్నూరైన్ (ర) ఆయన తర్వాత అలీ ముర్తజా (ర) ఆ తరువాత అషర ముబష్షరహ్, ఆ తరువాత బద్ర్ వారు, ఆ తరువాత బైఅతెరిజ్వాన్ వారు, ఆ తరువాత ప్రవక్త (స) అనుచరులు. ప్రవక్త (స) అనుచరులందరూ న్యాయశీలురు. ప్రవక్త (స) భార్యలందరూ పతీవ్రతలు అల్లాహ్ భక్తుల మహిమలు సత్యమైనవి. కాని ఆవరు అల్లాహ్ ఆరాధనల్లో దేనికీ అర్హులు కారు. అంటే వాఉర అల్లాహ్ అక్కరగలవారు, వారు లాభం చేకూర్చ లేరు, నష్టం కలింగించనూ లేరు.

ఇమామ్ అబూహనీఫ, ఇమామ్మాలిక్, ఇమామ్ షాఫయీ, ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ మొదలైన వారందరూ రుజుమార్గం పైనే ఉండేవారు వీరి అభిప్రాయాలన్నీ ఖుర్ఆన్, హదీసుల పరిధిలోనే ఉండేవి. వీరికి అనుసరించడం ముస్లిములకు తప్పనిసరి కాదు. నాలుగు విధానాల్లో దేన్నో ఒక దాన్ని అనుసరించడం ఏ ముస్లిమ్‌కీ తప్పనిసరికాదు.

ప్రవక్త (స) **ఆదేశం** : تَرَكْتُ فِيْكُمْ اَمْرَيْنِ لَنْ تَضِلُّوْا مَا تَمَسَّكْتُمْ بِهِمَا كِتَابَ اللّٰهِ وَ سُنَّتِىْ (رواه مالک 'مشکوة)

నేను మీ మధ్య రెండు విషయాలను ఉంచాను మీరు ఆరెంటినీ దృఢంగా పట్టుకొని ఉన్నంత వరకు మీరు ఎంత మాత్రం మార్గ భ్రష్టులు కాలేరు. అవి దైవ గ్రంథం, నా సాంప్రదాయం. (హాకిమ్)

ఈహదీసు ముస్లిములందరికీ ఇస్లామీయ చట్టం లాంటిది.



# అల్‌వసీలహ్

వసీలహ్ అంటే లక్ష్యాన్ని పొందుట, ఉత్సాహంగా దాని కొరకు ప్రయత్నించుట, ధార్మిక అర్థం ఏమిటంటే సత్కార్యాల ద్వారా అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందుట దైవసన్నిధికి చేరుకొనుట.

**అల్లాహ్ ఆదేశం.**

يَآ اَيُّهَا الَّذِيْنَ آمَنُوْا اتَّقُوْا اللّٰهَ وَابْتَغُوْآ إِلَيْهِ الْوَسِيْلَةَ وَجَاهِدُوْا فِىْ سَبِيْلِهٖ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ( المائدة : ٣٥)

**యా అయ్యుహల్లజీన ఆమనుత్తఖుల్లాహ వబ్‌తగూ ఇలైహిల్ వసీలత జాహిదూ ఫీసబీలిహీ ల అల్లకుమ్ తుఫ్‌లిహూన్**

ఓ విశ్వాసులారా ! అల్లాహ్‌కే భయపడండి. ఆయన సన్నిధికి చేరే మార్గాన్ని అన్వేషించండి. మరియు ఆయన మార్గంలో నిరంతరం కృషి చేయండి దాని వల్ల మీకు సాఫల్య భాగ్యం లభిస్తుంది. (అల్‌మాయిదహ్ - 35)

ఈ వాక్యాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ ప్రముఖ వ్యాఖ్యానకర్త హాఫిఇజ్ ఇబ్నె జరీర్ "అల్‌వసీలహ్" గురించి ఇలా అన్నారు. اُطْلُبُوْا الْقُرْبَةَ اِلَيْه بِالْعَمَلِ بِمَا يُرْضَاهُ (تفسیر ابن جریر ۲۲۶/۶)

అల్లాహ్‌కు ప్రీతికరమైన సత్కార్యాలు చేసి ఆయన సాన్నిహిత్యాన్ని పొందండి. (తఫ్‌సీర్ ఇబ్నె జరీర్ 226/6)

వ్యాఖ్యాన కర్తలందరి ఏకాభిప్రాయం ప్రకారం వసీలహ్ అంటే అల్లాహ్ విధేయత ఆయనకు ప్రీతకరమైన సత్కార్యాల ద్వారా అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందండి.

ఉదా:-1. ఏకత్వం, దైవదౌత్యం పట్ల సాక్షం పలుకుట స్వర్గానికి చేరే ఒక మార్గం.

2. పాపం తరువాత పుణ్యం చేయటం పాప ప్రక్షాళనకు ఒక మార్గం

3. అజాన్ వచనాలకు సమాధానం పలికి ఆ తరువాత ప్రవక్త (స) నిర్దేశించిన దుఆ పఠించడం ప్రవక్త (స) సిఫారసుపొందే ఒక మార్గం.

4. బంధువులను ఆదరించుట దీర్ఘాయుష్షు. పుష్కలమైన ఆహారాన్ని పొందే ఒక మార్గం . (ముత్తుఫకున్ అలైహి)

**వసీలహ్ రెండు రకాలు :-** 1. ధర్మ సమ్మతమైన వసీలహ్ 2. నిషిద్ధమైన వసీలహ్ ధర్మసమ్మతమైన వసీలహ్:- సత్కార్యాల ద్వారా అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందుట. నిషిద్ధవసీలహ్ :- ధర్మ నిషిద్ధ కార్యాల ద్వారా అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందుట.

## ధర్మసమ్మతమైన వసీలహ్ మూడు రకాలు

**1. అల్లాహ్ పవిత్ర నామముల ద్వారా వసీలహ్ :-**

وَلِلّٰهِ الاَسْمَاءُ الْحُسْنَى فَادْعُوهُ بِهَا (الاعراف: ١٨٠)

పవిత్ర నామములన్నీ అలాహ్ కొరకే, ఆయనను పవిత్ర నామముల తోనే ప్రార్థించండి. (అల్ ఆరాఫ్ - 180)

అంటే అల్లాహ్‌ను ఆయనను పవిత్ర నామముల ద్వారా ప్రార్థించండి. ఇలా ప్రార్థించాలి:- اَللّٰهُمَّ اِنِّی اَسْئَلُکَ بِاَنَّکَ اَنْتَ الرَّحْمٰنُ الرَّحِيْمُ اللَّطِيْفُ الْخَبِيْرُ اَنْ تُعَافِيَنِی

ఓ అల్లాహ్ నేను నిన్ను ఆరార్థిస్తున్నాను. నిస్సందేహంగా నీవు అనంతకరుణామయుడవు అపారకృపామయుడవు సాక్ష్య గ్రాహిని, సర్వం ఎరిగినవాడవు. నాకు క్షేమాన్ని ప్రసాదించు.(అల్బాని గారి అత్తవసుల్ సంపుట -1, పేజి 29)

**2. సత్కార్యాల ద్వారా వసీలహ్ :-** అంటే దాసుడు తన సత్కార్యాలను పేర్కొంటూ అల్లాహ్ సన్నిధిలో తన ప్రార్థనను స్వీకరించమని అర్థించుట, ఉదా :- బనీ ఇస్రాయిల్‌కి చెందిన ముగ్గురు పుణ్యాత్ములు ఒక గుహలో చిక్కుకున్నప్పుడు తమ తమ సత్కార్యాలను పేర్కొని అల్లాహ్‌ను ప్రార్థించారు. అల్లాహ్ వారి ప్రార్థనలను అప్పటికప్పుడే స్వీకరించాడు.

**3. విశ్వాసి యొక్క ప్రార్థన ద్వారా వసీలహ్ :-** అంటే ఒక వ్యక్తి తన అవసరం తీరటానికి దైవ భక్తులను తన గురించి ప్రార్థించమని విన్నవించుకొనుట. ఉదా :- కరువుకాటకాల్లో వర్షం కొరకు దుఆ చేయమని కోరుట, ప్రవక్త (స) అనుచరులు ఆయన కాలంలో ఆయనను దుఆ చేయమని కోరేవారు. ఆయన మరణానంతరం అబ్బాస్ (ర) ద్వారా దుఆ చేయించేవారు. (ఇది ప్రామాణిక హదీసు)

వసీలహ్‌కు చెందిన ఈ మూడు మార్గాలు తప్ప ఇతర మార్గాలన్ని నిషిద్ధమైనవి అధర్మమైనవి.

**నిషిద్ధవసీలహ్ :- 1.** నిషిద్ధ వసీలహ్‌లో మొదటి రకం ఏమిటంటే మహా పురుషుల్ని దైవసాన్నిధ్యాన్ని పొందేందుకు. ప్రార్థనలు ఫలించేందుకు కారకులుగా భావించడం ఇటువంటి వసీలహ్ నిషిద్ధం, మహాపాపం. మక్కా అవిశ్వాసులు ఇలా చేసే వారు వారి గురించి అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు:-



అలా లిల్లాహిద్దీనుల్ ఖాలిసు వల్లజీనత్తఖజూ మిన్‌దూనిహీ అవ్‌లియాఅ మానాబుదుహుమ్ ఇల్లా లియఖ్రిబూనా ఇలల్లాహి జుల్‌ఫా, ఇన్నల్లాహ యహ్‌కుము బైనహుమ్ ఫీమాహుమ్ ఫీహి యఖ్‌తరిఫూన్ ఇన్నల్లాహ లాయహ్‌దీ మన్‌హువ కాజిబున్ కఫ్ఫార్

గుర్తుంచుకో ! సత్యధర్మం కేవలం అల్లాహ్‌కే చెందుతుంది. ఆయన్ను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకున్నవారు “వారు మమ్మల్ని అల్లాహ్ వద్దకు చేర్చుతారని మాత్రమే మేము వారిని ఆరాధిస్తున్నాము” అని అంటారు. నిస్సందేహంగా అల్లాహ్ వారి పరస్పరవిభేదాలకు గురిచేసిన విషయాలను గురించి తీర్పు ఇస్తాడు. అసత్యవాది, సత్యధిక్కారి అయిన ప్రతి వ్యక్తికీ అల్లాహ్ రుజుమార్గం చూపడు. (అజ్జుమర్ - 3)

ఈ వాక్యంలో అల్లాహ్ (త) సృష్టితాల ద్వారా దైవసాన్నిధ్యాన్ని పొందే ప్రయత్నం చేసే వారిని విమర్శఇంచాడు, వారిని అసత్యవాదులుగా, సత్య ధిక్కారులుగా పరిగణించాడు.

**2.** నిషిద్ధ వసీలహ్ లోని రెండవ రకం ఏమిటంటే అల్లాహ్ వద్ద ఇతరులకు ఉన్న గొప్ప స్థానాల ద్వారా అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందే ప్రయత్నం చేయడం, ఇటువంటి వసీలహ్ నిషిద్ధమైనది. ఎందుకంటే అల్లాహ్ పై ఎవరి ఆధిపత్యం లేదు. అల్లాహ్ వద్ద గౌరవం కేవలం విశ్వాసం, సత్కార్యాల వల్లే లభిస్తుంది. వాటి ఫలితాలు కూడా అతడికే లభిస్తాయి. ఇతురులకు ఏమీ లభించవు అలాంటప్పుడు ఇతరుల గొప్పతనాలను అల్లాహ్ పై రుద్దుట ఎంతమాత్రం సమంజసం కాదు.

**3.** నిషిద్ధ వసీలహ్‌లోని మూడవరకం ఏమిటంటే పుణ్యాత్ముల పేర ప్రమాణం చేసి అల్లాహ్ సాన్నిహిత్యాన్ని కోరటం.

ఉదా:- ఓ అల్లాహ్ నేను నీ ఫలానా ప్రియభక్తుని పై ప్రమాణం చేసి చెప్తున్నాను నీవు నా అర్థింపును నెరవేర్చు. ఇటువంటి వసీలహ్ కూడా నిషిద్ధమే, ఎందుకంటే అల్లాహ్‌ను వదిలి ఇతరులపై ప్రమాణం చేయటం కూడా నిషిద్ధం. ప్రవక్త (స) ఇతురలపై ప్రమాణం చేసిన వారు అల్లాహ్‌కు సాటి కల్పించినట్టే అని హెచ్చరించారు. (తిర్‌మిజి ,సహిహ్ 1535)

# ఇస్లామ్ విధులు

విధి అంటే మూల స్తంభం దానిపైనే భవనం నిలబడుతుంది. ఇస్లామ్‌లో ఐదు విధులు ఉన్నాయి.

1. అల్లాహ్ తప్ప ఇతర ఆరాధ్యులెవ్వరూ లేరని, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం పలుకుట విశ్వసించటం.
2. నమాజు స్థాపించుట.
3. జకాత్ చెల్లించుట
4. రమజాన్ ఉపవాసాలు పాటించాలి
5. శక్తిగల వారు హజ్ చేయడానికి బైతుల్లాహ్ వెళ్లాలి (బుఖారీ, ముస్లిమ్)

ఏకత్వం, దైవదౌత్యం గురించి ఇస్లామ్ విధుల్లో ముందుగానే పేర్కొనడం జరిగింది. వీటిని బాగా గుర్తుంచుకోవాలి. ఇతర విధులను గురించి క్రమంగా పేర్కొనడం జరుగు తుంది.

## పరిశుభ్రత

పరిశుభ్రత, ఇస్లామ్‌లోని గొప్ప అనుగ్రహం ఒక విశ్వాసికి విశ్వాసంతో పాటు లభిస్తుంది.

**అల్లాహ్ ఆదేశం :-** إِنَّ اللَّهَ يُحِبُّ التَّوَّابِينَ وَيُحِبُّ الْمُتَطَهِّرِينَ ( البقرة: ٢٢٢)

ఇన్నల్లాహ యుహిబ్బుత్తవ్వాబీన వయుహిబ్బుల్ ముతతహ్హిరీన్

నిస్సందేహంగా అల్లాహ్ పశ్చాత్తాపం చెందేవారిని, పరిశుద్ధతను పాటించేవారిని ప్రేమిస్తాడు. (అల్‌బఖరహ్ - 222)

**ప్రవక్త (స) ఉపదేశం :-**

అత్ తహూరు నిస్ఫుల్ ఈమాన్ اَلطُّهُوْرُ نِصْفُ الاِيْمَانِ ( ترمذی )

పరిశుభ్రత ఈమాన్‌లోని సగభాగం. (తిర్మిజి 3519 జయీఫ్)

అత్తహూరు షత్రుల్ ఈమాన్.(ముస్లిం) పరిశుభ్రత విశ్వాసంలో(ఈమాన్)అంతర్భాగం.

**1. నీటి పరిశుభ్రత :-** వర్షపు నీరు, మంచు, వడగళ్లు ద్వారా లభించే నీళ్లన్ని పరిశుభ్రమైనవి.

**అల్లాహ్ ఆదేశం:** وَاَنزَلْنَا مِنَ السَّمَاءِ مَاءً طَهُوراً ( الفرقان:٤٨)

వఅన్‌జల్‌నా మినస్సమాయి మా అన్ తహూరా

మేము ఆకాశం నుండి పరిశుభ్రమైన జలాన్ని అవతరింపజేసాము.
(అల్ పుర్ఖాన్ - 48)

**2.** సముద్రపు నీరు :- సముద్రపు నీటి గురించి ప్రవక్త (స) ఆదేశం :-

هُوَ الطُّهُورَ مَاء هُ وَ الْحِلُّ مَيَتَةَ (ابو داؤدصحيح۸۳‘ نسائی ترمذی‘صحيح۹٦)

సముద్రపు నీరు పరిశుభ్రమైనది. దాని నిర్జీవ కళేబరం ధర్మసమ్మతమైనవి.
(అబూదావూద్, సహీ-83,నసాయి, తిర్మిజి)

3. జమ్‌జమ్ జలం, బావుల, నదుల, చెరువుల నీరు పరిశుభ్రమైనవి.

4. రెండు కుండల కంటే అధికంగా ఉండి దాని రంగు, రుచి, వాసన మారని నీళ్ళు పరిశుభ్రమైనవి.

اِذَا كَانَ الْمَاءُ قُلَّتَيْنِ لَمْ يَحْمِلُ الْخُبُثَ (نسائی صحيح۶۳‘ ابو داود‘ صحيح ۶۳ ترمذی٦٧)

నీరు రెండు కుండలకు సమానంగా ఉంటే దాన్ని మాలిన్యం అపరిశుభ్రం చేయజాలదు. (అబూదావూద్ సహీ-63, నసాయి. తిర్మిజి-67, ఇబ్నెమాజ)

వివరణ :- హదీసులో రెండు కుండలు అని ఉంది అంటే అవి అయిదు చేదలకు సమానం అన్నమాట.

## ఆహార పదార్థాల, పానీయాల ఎంగిలి

మనిషి ఎంగిలి పరిశుభ్రమైనది. అతడు ముస్లిమైనా, ముస్లిమేతరుడైనా అపరిశుభ్రంగా ఉన్నా, బహిష్టుస్థితిలో ఉన్నా సరే ఏ జంతువు యొక్క మాంసం ధర్మసమ్మతం చేయబడిందో దాని ఎంగిలి కూడా ధర్మసమ్మతమే. గాడిదలు కంచర గాడిదలు క్రూర జంతువులు పంజాలతో పీక్కు తినే పక్షుల ఎంగిలి ధర్మసమ్మతమే.

سُئِلَ النَّبِیُّ صَلَّى اللّٰه عَليه وَسَلَّمَ أَنتوَضَا بِمَا اَفْضَلِتَ الْحُمُرُ وَ بِمَا اَفْضَلَتِ السِّبَاعُ كُلُّهَا قَالَ نَعُم (البيهقى)

గాడిదలు, క్రూరజంతువులు, పక్షులు త్రాగిన నీటితో మేము వుజూ చేయవచ్చునా అని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త (స) జవాబుగా 'అవునని' సమాధానం ఇచ్చారు. (బైహఖీ)

పిల్లి ఎంగిలి పరిశుభ్రమైనదని జాబిర్(ర) హదీసులో ఉంది. పిల్లి త్రాగి మిగిల్చిన నీరు పరిశుభ్రమైనది. హజ్రత్ కబ్‌షాబిన్‌తె కఅబ్ (రజిఅ) ఉల్లేఖనం: అబూఖతాద (రజిఅ) ఇంట్లోకి వచ్చారు. ఆయన కొరకు నీళ్ళు పెట్టారు. ఆ వెంటనే ఒక పిల్లి వచ్చి ఆ నీరు త్రాగసాగింది. నేను చూడసాగాను. అప్పుడు అబూ ఖతాద (రజి) నాతో ఆశ్చర్యపోతున్నావెందుకు? అని అన్నారు. ప్రవక్త (స) పిల్లి ఎంగిలి అపరిశుభ్రం కాదు అని అన్నారు. ఎందుకంటే, పిల్లి ఇంట్లో ఎల్లప్పుడూ వచ్చిపోయే జంతువన్నారు. (తిర్మిజి 92 సహిహ్)



## శరీర, దుస్తుల పరిశుభ్రత

1. విశ్వాసియొక్క శరీరం, దుస్తులు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండాలి. ఏ విధంగానైనా అపరిశుభ్రతకు గురయితే వెంటనే శుభ్ర పరుచుకోవాలి.

2. మూత్ర తుంపరలు పడకుండా చాలా జాగ్రత్తగా ఉండాలి. దీని పట్ల అశ్రద్ధ సమాధి శిక్షకు గురిచేస్తుంది. (బుఖారీ, ముస్లిమ్)

## స్థల పరిశుభ్రత

సహజంగా భూమి పరిశుభ్రంగా ఉంటుంది. బాహ్య కారణాల వల్ల అపరిశుభ్రంగా మారుతుంది. నేలపై మలినాలు పడితే వాటిపై నీళ్ళు పోసి పరిశుభ్ర పరచాలి ఒకవేళ తొలగించబడేవి అయితే వాటిని అక్కడి నుండి తొలగించి ఆ ప్రదేశం నీటితో శుభ్రపరచాలి.
(బుఖారీ, ముస్లిమ్, అబూదావూద్)

ఒకవేళ వ్యర్థ పదార్థం ద్రవరూపంలో ఉంటే ఆ ప్రదేశం ఎండిపోవటం వల్ల పరిశుభ్రమైపోతుంది. (ఇబ్నె అబీషీబ)

సిద్ధాంతం:- ధర్మ సమ్మతమైన జంతువు యొక్క చర్మం ఉప్పు ద్వారా ఊరబెడితే పరిశుభ్రమగును. (బుఖారీ, ముస్లిమ్)

## నజాసత్ వివరణ

శరీరానికి, దుస్తులకు మురికి తగలకుండా జాగ్రత్త పడటం ప్రతి ముస్లిమ్ యొక్క విధి. దుస్తుల పరిశుభ్రత గురించి అల్లాహ్ ఆదేశం:-

నీ దుస్తులను పరిశుభ్రంగా ఉంచుకో. (అల్‌ముద్దస్సిర్ - 4)

**సజాసత్ రకాలు:-**

1. కలేబరం ఏ ప్రాణికి చెందినదైనా, అయితే చేపలు, ఊరపిచ్చుకలు తమంతట తాము మరణించినా వాటిని తినటం ధర్మసమ్మతం చేయబడింది.
(ఇబ్నెమాజ, అబూదావూద్, మువత్తా)

2. ప్రవహించే రక్తం, బహిష్టు, ప్రసవదశలలో ప్రవహించే రక్తం. (ఖుర్ఆన్)

3. పంది మాంసం.

**అల్లాహ్ ఆదేశం :** إِلَّا اَنْ يَّكُونَ مَيْتَةً اَوْ دَماً مَّسْفُوحاً اَوْ لَحْمَ خِنزِيْرٍ فَاِنَّهُ رِجْسٌ (الانعام:۱۴۵)

ఇల్లా అయ్యకూన మైతతన్ అవ్ దమన్ మస్ ఫూహన్ అవ్ లహ్మ ఖిన్ జీరిన్ ఫిన్నహూ రిజ్‌సున్.

చచ్చిన జంతువు, ప్రవహించే రక్తం, పంది మాంసం నిస్సందేహంగా ఇవన్నీ అపరిశుద్ధములే. (అల్అన్ ఆమ్ - 145)

4.మనిషి యొక్క వాంతు, 5. మూత్రం 6. మలం :- ఇవన్ని ఏకగ్రీవంగా అపరిశుద్ధములే అయితే పాలుత్రాగే మగ బిడ్డ మూత్రం అపరిశుద్ధం కాదు. దానిపై నీళ్ళు చిలకరిస్తే సరిపోతుంది. (అబూదావూద్, సహీ 374 నసాయి, ఇబ్నెమాజ)

7. వదీ :- మూత్ర విసర్జన సమయంలో తెల్లని ద్రవం వెలువడుతుంది. ఇది ఏకగ్రీవంగా అపరిశుద్ధమే దీనివల్ల వూజూ భంగమౌతుంది. అయితే దీన్ని శుభ్రపరచడం తప్పని సరికాదు. (ముసన్నిఫ్ అబ్దుర్రజ్జాఖ్)

8. మజీ:- తెల్లని చిక్కని ద్రవం. పరస్పర హాస్యం, ఎగతాళి చేసుకున్నప్పుడు, లేదా లైంగి విషయాలను తలచుకున్నప్పుడు స్త్రీ పురుష మర్మాంగాల ద్వారా వెలువడుతుంది. ఇది వెలువడిన తర్వాత మర్మాంగాల్ని పరిశుభ్రపరచుకోవాలి. వుజూ కూడా చేసుకోవాలి. (బుఖారీ)

9. మణీ:- తెల్లని చిక్కని ద్రవాన్ని లైంగిక సంబంధ సమయాల్లో వెలువడుతుంది. దీనివల్ల తలంటు స్నానం తప్పని సరి అవుతుంది. ఒకవేళ బట్టలకు అంటుకుంటే వెంటనే దాన్ని శుభ్రపరచుకోవాలి. ఒకవేళ అది ఎండి ఉంటే దాన్ని గీకివేయడమే సరిపోతుంది. (బుఖారీ)

10. కుక్క :- కుక్క చాలా అపరిశుభ్రమైనది అది తాకిన ప్లేటు అపరిశుద్ధమైపోతుంది. దాన్ని ఏడుసార్లు నీటితో శుభ్రపరచాలి మొదటిసారి లేదా చివరిసారి మట్టితో లేదా సబ్బుతో శుభ్రం చేయాలి. (బుఖారీ, ముస్లిమ్)

11. మానవుల మలమూత్రాలు, జంతువుల పేడ ముత్రాలు అపరిశుద్ధమైనవి.

## మల మూత్ర విసర్జనా నియమాలు

1. ఖుర్ఆన్ వాక్యాలు, అల్లాహ్ పేర్లు వ్రాసి ఉన్న కాగితాలను మరుగుదొడ్డిలోనికి తీసుకొని వెళ్ళరాదు. (అబూదావూద్, సహీ 19, ఇబ్నె మాజ)
2. మల మూత్ర విసర్జనా సమయంలో తెరచాటుగా ఉండాలి. ఇతరుల దృష్టి తమపై పడకుండా జాగ్రత్త వహించాలి. (అబూదావూద్, ఇబ్నేమాజ, సహీ 332)
3. మరుగుదొడ్డిలోనికి ప్రవేశించేముందు లేదా అడవిలో మలమూత్ర విసర్జనకు వెళ్ళేముందు దాని ప్రత్యేక దుఆను పఠించాలి. (బుఖారీ, ముస్లిమ్)
4. ఈ సమయాల్లో మాట్లాడరాదు. (అహ్మద్, అబూదావూద్, జయిఫ్ 15)
5. ఖిబ్లాకు అభిముఖంగా కూర్చోరాదు. (బుఖారీ, ముస్లిమ్)





6. ప్రజలు వచ్చిపోయే మార్గాల్లో మల మూత్ర విసర్జన చేయరాదు. (అబూదావూద్)
7. నిలబడి మల మూత్ర విసర్జన చేయరాదు. (అహ్మద్ తిర్మిజి, నసాయి)

అపరిశుభ్ర వ్యక్తి పై ఇవి నిషిద్ధం :- తవాఫ్ చేయుట, ఖుర్ ఆన్ను ముట్టుకొనుట, లేదా పట్టు కొనుట, మస్జిద్లో ప్రవేశించుట. (తిర్మిజి, అబూదావూద్)

## పరిశుద్ధతను పొందే స్నానం గుసులె జనాబత్

గుసుల్ అంటే శరీర భాగాలన్నిటినీ నీటితో శుభ్రపరచడం ఇది ధార్మిక సిద్ధాంతం

**అల్లాహ్ ఆదేశం**

వఇన్ కున్ తుమ్ జున్బన్ ఫత్తహ్హరూ (المائده: ٦) وَاِنْ كُنتُمْ جُنُباً فَاطَّهَّرُواْ

ఒక వేళ మీరు అపరిశుద్ధంగా ఉంటే స్నానం చేసి పరిశుద్ధులుకండి.

(అల్ మాయిదహ్ - 6)

స్నానం అయిదు విషయాలవల్ల తప్పని సరి అవుతుంది :-

1. నిద్రలో లేదా మేల్కొని ఉన్నప్పుడు లైంగిక ఆకాంక్షతో వీర్యం వెలువడుట వల్ల స్త్రీ పురుషులిద్దరికీ ఇది వర్తిస్తుంది ప్రవక్త (స) ఆదేశం:- اَلْمَاءُ مِنَ الْمَاءِ ( مسلم) వీర్యము వెలువడితే స్నానం తప్పనిసరి (ముస్లిమ్)

2. స్త్రీ మర్మాంగంలో పురుష మర్మాంగం ప్రవేశించి,వీర్యం వెలువడినా వెలువడకపోయినా.

ప్రవక్త (స) ఆదేశం:- اِذَا اَصَابَ الخِتَانَ الْخِتَان فَقَدْ وَجَبَ الْغُسْل (احمد) మర్మాంగం మర్మాంగంలో ప్రవేశిస్తే స్నానం తప్పని సరి (అహ్మద్).

3. స్త్రీల బహిష్టు దశ, ప్రసవ దశ ముగిసిన పిదప

4. మరణం శవాన్ని స్నానం చేయించడం ముఖ్యవిధి

5. అవిశ్వాసి ఇస్లామ్ స్వీకరించినపుడు

**అభిలషనీయ స్నానం :-**

1. శుక్రవారం నాడు స్నానం చేయుట (బుఖారీ ముస్లిమ్) 2. పండుగల స్నానం (ఇబ్నెమాజ) 3. ఇహ్ రామ్ కొరకు స్నానం (ముస్లిమ్, తిర్మిజి)

**పరిశుద్ధత పొందే స్నానం యొక్క పద్ధతి :-**

1. ముందు రెండు చేతులు మూడు సార్లు కడగాలి 2. ఆ తర్వాత మర్మాంగాన్ని కడుక్కోవాలి. 3. ఆ తర్వాత నమాజు కొరకు చేసినట్లు వుజా చేయాలి. 4. ఆ తరువాత తలపై మూడుసార్లు నీళ్ళు పోసుకోవాలి. 5. ఆ తరువాత శరీరమంతటిపై నీళ్ళు పోసుకోవాలి. (సిహాసిత్త)

# తయమ్ముమ్

తయమ్ముమ్ అంటే సంకల్పించుట ఇస్లామ్‌లో దీన్ని తయమ్ముమ్ అంటారు. పరిశుభ్రతను పొందే ఉద్దేశ్యంతో పరిశుభ్రమైన మట్టిని వినియోగించుట. తన స్వగ్రామంలో ఉన్నా, ప్రయాణంలో ఉన్నా వుజా మరియు గుసుల్ (స్నానం) కొరకు ఈ క్రింది పరిస్థితుల్లో తయమ్ముమ్ చేయవచ్చును.

1. నీరు ఏ మాత్రం లేనప్పుడు, లేదా చాలా తక్కువగా ఉన్నప్పుడు తయమ్మమ్ చేయవచ్చును. ప్రవక్త (స) ఉపదేశం :-

اِنَّ الصَّعِيدَ الطَّيِّبَ طُهُوْرُ الْمُسْلِمِ وَ اِنْ لَمْ يَجِدُ المَاءُ عَشَرَسِنِيْنَ
(ترمذی صحیح ۱۲۴ ، ابو داؤ صحیح ۳۳۳)

పరిశుభ్రమైన మట్టిని వూజూ, స్నానాలకు బదలుగా ఉపయోగించవచ్చును. పది సంవత్సరాల వరకు నీరు లభించక పోయినా సరే. (తిర్‌మిజి సహి 124)

2. గాయం, వ్యాధి వల్ల నీటిని ఉపయోగించటం వల్ల నష్టం కలుగుతుందని భయం ఉన్నప్పుడు జాబిర్ (ర) ఉల్లేఖన :- ప్రయాణంలో మా మిత్రుడికి రాయి తగిలి గాయం అయింది. అతనికి జానాబత్ స్నానం చేసే పరిస్థితి ఏర్పడింది. అయితే అతని మిత్రులు నీటితో స్నానం చేయమని పట్టుపట్టారు దాని వల్ల ఆయన మరణించాడు ప్రవక్త (స)కు ఈ విషయం తెలిసి ఆయన (స) ఇలా అన్నారు.

قَتَلُوهُ قَتَلَهُمُ اللّٰهُ اِنَّمَا كَانَ يَكْفِيهِ اَنْ يَتَيَمَّمَ وَ يَعْصِرُ وَ يَعْصَبُ عَلَى
جِرْحُهُ خُرْقَةَ ثُمَ يَمَسَحُ عَلَيْهِ وَ يَغْسِلُ سَائِرَ جَسَدِهِ(ابوداؤدصحیح: ۳۳۶)

వారు అతన్ని చంపివేశారు అల్లాహ్ వారిని చంపుగాక అతను తయమ్ముమ్ చేసుకుంటే సరిపోయేది. గాయంపై కట్టు కట్టి మిగతా శరీరాన్నంతా కడుక్కుంటే బాగున్ను (అబూదావూద్ సహి 336)

3. తీవ్రమైన చలిలో, వేడి నీళ్లు లేనప్పుడు, చల్లని నీరు వినియోగించటం వల్ల హాని కలిగే భయం ఉంటే తయమ్ముమ్ చేసుకుంటే సరిపోతుంది. అమ్రిబిన్ ఆస్ (ర) ఇలా అంటున్నారు:- జాతుస్సలాసిల్ యుద్ధంలో తీవ్రమైన చలివల్ల నాకు నిద్రలో వీర్య స్కలనం అయింది ఇంత తీవ్రమైన చలిలో స్నానం చేస్తే నేను చనిపోతానేమో అని భయమేసింది. అందువల్ల తయమ్ముమ్ చేసి నమాజు చదివాను ఈ విషయం (స) కు తెలిసి ఆయన నవ్వారు కాని ఏమీ అనలేదు. (అబూదావూద్)



4. నీరు సమీపంగా ఉన్నా, పరిసరాల్లో ఉన్నా, దాన్ని పొందలేని పరిస్థితుల్లో అంటే బావినుంచి తోడలేకపోవుట, టాంకీ నుండి తీసేందుకు కరెంటు లేకపోవుట చాలీ చాలని నీళ్ళు ఉన్నప్పుడు, జైల్లో ఉన్నప్పుడు మొదలైన పరిస్థితుల్లో తయమ్ముమ్ చేయ వచ్చును. తయమ్ముమ్ కొరకు మట్టి పరిశుభ్రంగా ఉంటే చాలు. వారు మట్టికి బదులు బూడిద రాయిచు, సున్నం ద్వారా కూడా తయమ్ముమ్ చేసుకోవచ్చు. (బుఖారీ, ముస్లిమ్)

## తయమ్ముమ్ పద్ధతి

పరిశుభ్రమైన మట్టిపై రెండు అరచేతులతో కొట్టాలి. ఆ తరువాత వాటిని ఊదాలి. వాటితో ముఖాన్నీ, రెండు చేతులను మణికట్ల వరకు తుడుచుకోవాలి.

తయమ్ముమ్ గుస్ల్ స్నానానికి బదులు అవుతుంది స్నానం చేసిన తరువాత ఒక ముస్లిమ్ పరిశుభ్రత పొందినట్లు, తయమ్ముమ్ ద్వారా కూడా పరిశుభ్రత పొందుతాడు. ఏ విషయాల్లో వుజూ, స్నానం తప్పని సరి అవుతాయో ఆ విషయాల్లో తయమ్ముమ్ తప్పనిసరి అవుతుంది. తయమ్ముమ్‌కి ముందు మనస్సులో సంకల్పించుకోవాలి. బిస్మిల్లాహ్ పఠించాలి. (అబూదావూద్) తయమ్ముమ్ తర్వాత వుజూ తర్వాత పఠించబడే దుఆను పఠించాలి. (ముస్లిమ్) తయమ్ముమ్ కొరకు మట్టిని, ఒకేసారి తాకాలి రెండు సార్లు కాదు.

(అబూదావూద్ సహీహ్:327)

## వుజూ

**వుజూ భావం :-** వుజూ అంటే ముఖం, రెండు చేతులు, తల, రెండు కాళ్ళను నీటితో శుభ్రపరచుకొనుట.

**వుజూ ధార్మిక స్థానం :-** నమాజు కోసం వుజూ ముఖ్యవిధి.

**అల్లాహ్ (త) ఆదేశం :-**

يَا اَيُّهَا الَّذِيْنَ آمَنُواْ إِذَا قُمْتُمْ اِلَى الصَّلاةِ فَاغْسِلُواْ وُجُوهَكُمْ وَاَيْدِيَكُمْ اِلَى الْمَرَافِقِ
وَامْسَحُواْ بِرُؤُوسِكُمْ وَاَرْجُلَكُمْ اِلَى الْكَعْبَيْنِ ( المائدة: ٦ )

యా అయ్యుహల్లజీన ఆమనూ ఇజా ఖుమ్ తుమ్ ఇలస్సలాతి ఫగ్‌సిలూ
వజూ హకుమ్ వ అయ్ దియకుమ్ ఇలల్ మరా ఫిఖి వమ్‌సహూ
బిఊసికుమ్ వ అర్ జులకుమ్ ఇలల్‌క అబైన్

ఓ విశ్వాసులారా ! నమాజు కొరకు మీరు సిద్ధమయినపుడు, మీ ముఖాలను, మీ చేతులను మొచేతులవరకు శుభ్రపరచుకోండి. తలపై చేతులతో నిమరండి. కాళ్ళను చీలమండలవరకు కడుక్కోండి. (అల్‌మాయిదహ్-6)

**ప్రవక్త (స) ఉపదేశం :- لاَ يَقْبَلُ اللّٰهُ صلٰوةَ احدِكُمْ اِذَا اَحْدَثَ حتّٰى يَتَوَضَّأ( الشيخان)**

వుజూ చేయనంత వరకు మీలో ఎవరి నమాజునూ అల్లాహ్ (త) స్వీకరించడు. (బుఖారీ, ముస్లిమ్)

**వుజులోని సాంప్రదాయ విషయాలు:-** 1. వుజుకు ముందు సంకల్పించుకోవాలి. 2. మిశ్వాక్ చేయాలి. 3. గడ్డాన్ని నీటితో తడపాలి. 4. వ్రేళ్ల మధ్య నీటితో తడపాలి. 5. వుజు లోని భాగాలను మూడు సార్లు కడగాలి. 6. కుడివైపు నుండి ప్రారంభించాలి. 7. క్రమం తప్పకుండా వుజూ చేయాలి. 8. అవసరానికి మించి నీటిని వినియోగించరాదు. 9. వుజు తర్వాత దూ పఠించాలి. 10. వుజు తర్వాత రెండు రకాతులు నఫిల్ చదవాలి (బుఖారీ, అబూ దావూద్, ఇబ్నె మాజ,తిర్మిజి,నసాయి)

**వుజులోని విధులు :-** 1. సంకల్పం చేయుట 2. ముఖం కడగాలి 3. పుక్కలించాలి, నీటితో ముక్కు శుభ్రం చేయాలి. 4. చేతులను మొచేతుల వరకు శుభ్రపరచుకోవాలి. 5. తల, చెవుల మసహ్ చేయాలి. 6. కాళ్ళను క్రమంగా (కుడికాలు, ఎడమ కాలు) చీల మండల వరకు కడగాలి. (ఉబఖారీ, అబూదావూద్, దారుఖతుని)

**వుజూను భంగ పరిచే విషయాలు :-** నాలుగు విషయాల వల్ల వుజూ భంగమువు తుంది.

1. మల మూత్ర ద్వారాల ద్వారా ఏదైన వెలువడటం వల్ల.
2. మతి స్థిమితం లేకుండుట, నిద్రద్వారా లేక మూర్ఛవల్ల మరే కారణం వల్ల నయినా.
3. మర్మాంగాన్ని బట్ట చాటులేకుండా ముట్టు కొనుట.
4. ఇస్లామ్‌ను త్యజించుట.

# మసహ్

సాక్సులపై మసహ్ చేయడం ఇస్లామీయ సాంప్రదాయం.దీనికి ప్రాచీన పరంపర ఉంది. సాక్సులు అంటే కాళ్ళను కప్పి ఉంచేవి.

**ముగీర బిన్ షోబ (ర) హదీసు :- تَوَضأ وَ مَسَحَ عَلَى الْجَوْرَبَيْنِ وَالنَّعْلَيْنِ ( ترمذى صحيح ٩٩)**

ప్రవక్త (స) వుజూ చేసారు. సాక్సులపై, బూట్లపై మసహ్ చేసారు. (తిర్మిజి సహిహ్ 99)

ఇవే కాకుండా చలి నుండి కాపాడుకునేందుకు ఉన్న సాక్సులు ధరించినా వాటిపై కూడా మసహ్ చేయాలి.

**సాక్సులపై మసహ్‌కు నిబంధన:-**

1 సాక్సులు పరిశుభ్రంగా ఉండి వుజూ స్థితిలో ధరించి ఉండాలి. ప్రవక్త (స)



ముగీరహ్‌ను ఇలా ఉపదేశించారు :-

دَعْهُمَا فَاِنِّىْ اَدْخَلْتُهُمَا طَاهِرَتَيْنِ فَمَسَحَ عَلَيْهِمَا( بخارى و مسلم)

నా సాక్సులను తొలగించకండి, నేను వాటిని వుజూ స్థితిలో ధరించాను ప్రవక్త (స) వాటిపై మసహ్ చేశారు. (బుఖారీ, ముస్లిమ్)

ప్రవక్త (స)ను ఇలా ప్రశ్నించడం జరిగింది.

يَا رَسُوْلَ اللّٰه اَيَمْسَحُ اَحَدُنَا عَلىَ الْخُفَّيْنِ قَالَ نَعَمْ اِذَا اَدْخَلَتَهُمَا وَهُمَا طَاهِرَتَانِ ( مسند الحميدى)

మేము సాక్సులపై మసహ్ చేయవచ్చా? దానికి ప్రవక్త (స) అవును, అయితే అవి వుజూ స్థితిలో ధరించి ఉంటే అవి సమాధానం ఇచ్చారు. (ముస్నదుల్ హుమైదీ)

2. సాక్సులపై భాగం మీద మసహ్ చేయాలి క్రింది భాగాన కాదు అలీ (ర) ఇలా అన్నారు :- لَقَدْ رَاَيْتُ رَسُوْلَ اللّٰه صَلى اللّٰه عَلَيْهِ وَسَلَّمَ يَمْسَحُ عَلٰى ظَاهِرِ خُفَّيْهِ ( ابو داؤدصحيح ١٦٢)

ప్రవక్త (స) సాక్సుపై భాగం మీద మసహ్ చేయటం నేను చూశాను. (అబూదావూద్ సహిహ్ 162)

మసహ్ గడువు :- స్థానికులకు ఒక దినం ఒక రాత్రి ప్రయాణీకులకు మూడు దినాలు, మూడు రాత్రులు, ప్రవక్త (స) ఆదేశం:-

لِلْمُسَافِرِ ثَلٰثَةُ اَيَّامٍ وَ لَيَالِيْهِنَّ وَ لِلْمُقِيْمِ يَوْمٌ وَ لَيْلَةٌ ( مسلم٩٥' و ترمذى' ابوداؤد: ١٥٧)

ప్రయాణీకులకు మూడు దినాలు, మూడు రాత్రులు స్థానికులకు ఒక దినం ఒక రాత్రి. (ముస్లిమ్, తిర్మిజి, అబూదావూద్ సహి 157)

**సిద్ధాంతం :-** స్థానికుడు ఒక వేళ ఉదయం ఉజూ చేసి సాక్సులు ధరిస్తే రాత్రి వరకు వాటిపై మసహ్ చేసుకోవచ్చు సాక్సులు తీసి కాళ్ళు కడిగే అవసరం లేదు. రోజు ఇలాగే చేయవచ్చును ఎందుకంటే గడువు ఒక్క రోజు మాత్రమే అంతకంటే ఎక్కువ గడువులేదు.

క్రింద పేర్కొన్న విషయాల వల్ల మసహ్ భంగమౌతుంది :-

1. గడువు ముగిసిన వెంటనే 2. జనాబత్ వల్ల 3. సాక్సులు తొలగించడం వల్ల

సాక్సులతో పాటు పరిశుభ్రమైన బూట్లపై కూడా మసహ్ చేయవచ్చును. ప్రవక్త (స) సాక్సులతో పాటు బూట్లపై కూడా మసహ్ చేశారు. (తిర్మిజి సహిహ్ 99)

# అజాన్

అజాన్ - అంటే ప్రత్యేక వచనాల ద్వారా ప్రజలను నమాజు కొరకు బిగ్గరగా పిలుచుట. కనీసం ముగ్గురు నమాజ్ చదివే వారు ఒక చోట చేరితే అజాన్ ఇవ్వటం తప్పనిసరి దీని ప్రత్యేకత ఏమిటంటే ముఆవియహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) "తీర్పు దినం నాడు అజాన్ ఇచ్చేవారి మెడలు అందరికంటే పొడవుగా ఉంటాయి అని సెలవిచ్చారు. (ముస్నద్ అహ్మద్)

**అజాన్ విధులు :-**

1. అజాన్‌లో అల్లాహ్ గొప్ప తనం ప్రకటించబడుతుంది. ఈ శ్రమకు ప్రతిఫలం తీసుకోవటం మంచిది కాదు. (అబూదావూద్ సహిహ్ 531, తిర్మిజి 209 సహిహ్)
2. అజాన్ అల్లాహ్ ప్రార్థన వంటిది దీన్ని వుజూ చేసి ఇవ్వాలి. (తిర్మిజి జయీఫ్ 200)
3. ఖిబ్లావైపు అభిముఖంగా నిలబడి అజాన్ ఇవ్వాలి.
4. "హయ్యలస్సలాహ్", "హయ్యలల్‌ఫలాహ్" అని పలికినప్పుడు తలను, మెడను, ఛాతీకి కుడి, ఎడమలవైపు త్రిప్పాలి. (బుఖారీ, ముస్లిమ్)
5. తన రెండు చేతుల చూపుడు వేళ్లను చెవుల్లో ఉంచి అజాన్ ఇవ్వాలి.(ఇబ్నే మాజ)
6. అజాన్ బిగ్గరగా ఇవ్వాలి. (అబూదావూద్ సహిహ్ 515)
7. అజాన్ వచనాలను ఆగి ఆగి విడివిడిగా పలకాలి. (తిర్‌మిజి జయీఫ్ 195)
8. అజాన్ ఇచ్చిన వ్యక్తి ఇఖామత్ కూడా ఇవ్వాలి. (తిర్‌మిజి 199 జయీఫ్, అబూదావూద్ 512 జయీఫ్)
9. తగిన కారణం లేకుండా అజాన్ తరువాత మస్జిద్ నుండి నమాజు చదవకుండా బయటికి వెళ్లడం మంచిది కాదు.

**అజాన్ వచనాలు :- అజాన్‌లో 19 వచనాలు ఉన్నాయి.**

١ . اَللّٰهُ اَكْبَرُ ٢ . اَللّٰهُ اَكْبَرُ ٣. اَللّٰهُ اَكْبَرُ ٤. اَللّٰهُ اَكْبَرُ
٥ . اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ ٦ . اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰه
٧. اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ ٨. اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ
٩ . اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ ١٠ . اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ
١١ . اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ ١٢ . اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ





١٣ . حَيَّ عَلَى الصَّلٰوةِ ١٤ . حَيَّ عَلَى الصَّلٰوةِ
١٥ . حَيَّ عَلَى الفَلَاحِ ١٦ . حَيَّ عَلَى الفَلَاحِ
١٧ . اللّٰهُ اَكْبَرُ ١٨ . اللّٰهُ اَكْبَرُ ١٩ . لَا اِلَهَ اِلَّا اللّٰهُ

**అబూ మహ్‌జూరహ్ (ర) ఉల్లేఖన :-**

عَلَّمَهُ الاَذَانَ تِسْعَ عَشَرَةَ كَلِمَةً وَالْاَقَامَة سَبْعَ عَشرة كَلِمَةً
( رواه الخمسة‘ترمذى ١٩٢‘ ابو داؤد ٥٠٢‘حسن‘

ప్రవక్త (స) అనుచరులు అబూమహ్ జూరహ్‌కు 19 అజాన్ వచనాలు నేర్పారు . (రవాహుల్ ఖమ్సు తిర్మిజి సహిహ్ 192, అబూదావూద్ 502)

**తస్‌వీబ్ :-** ఫజ్ర్ అజాన్‌లో తస్‌వీబ్ ఇస్లామీయ సాంప్రదాయం. (తిర్‌మిజి, ఇబ్నేమాజ అబూదావుద్ హసన్ 500)

తస్ వీబ్ అంటే కేవలం ఫజ్ర్ అజాన్‌లో الصَّلٰوةُ خَيْرٌ مِّنَ النَّوْمِ حَيَّ عَلَى الصَّلٰوةِ حَيَّ عَلَى الفَلَاحِ హయ్యు అలస్సలాహ్ హయ్యు అలల్ ఫలాహ్‌ల తరువాత "**అస్సలాతు ఖైరుమ్ మిన న్నౌమ్**" అని రెండు సార్లు పలకటం.

**ఇఖామత్ :-** మహ్‌జూరహ్ (ర) హదీసులో ఇఖామత్ వచనాలు 11 ఉన్నాయి. (అబూదావూద్ 502 సహిహ్, తిర్మిజి 193)

١ . اَللّٰهُ اَكْبَرُ ٢ . اَللّٰهُ اَكْبَرُ ٣. اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ
٤. اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ ٥. حَيَّ عَلَى الصَّلٰوةِ
٦ . حَيَّ عَلَى الفَلَاحِ ٧. قَدْ قَامَتِ الصَّلٰوةُ
٨. قَدْ قَامَتِ الصَّلٰوةُ ٩ . اللّٰهُ اَكْبَرُ ١٠ . اللّٰهُ اَكْبَرُ
١١ . لَا اِلَهَ اِلَّا اللّٰهُ ( ابوداو؟ ترمذى صحيح ١٩٣ )

**అజాన్ తరువాతి దుఆ:-**

اَللّٰهُمَّ رَبَّ هٰذِهِ الدَّعْوَةِ التَّامَّةِ وَ الصَّلٰوةِ الْقَائِمَةِ اٰتِ مُحَمَّدِ الْوَسِيْلَةَ
وَ الْفَضِيْلَةَ وَ ابْعَثْهُ مَقَاماً مَّحْمُوْدَ الَّذِىْ وَعَدْتَّهُ ( بخارى )

ఓ ఈ పరిపూర్ణ ఆహ్వానానికి స్థిరమయిన నమాజుకు ప్రభువు వైన ఓ దేవా ! ముహమ్మద్ (స) సాన్నిహిత్యాన్ని, విశిష్టతను ప్రసాదించు ఇంకా నీవు వాగ్దానం చేసినన్నత స్థానానికి ఆయన్ను చేర్చు. (బుఖారి)

# నమాజ్

**నమాజ్ ఆదేశం మరియు వాటి రకాతులు సంఖ్య :**

నమాజ్ ఇస్లామ్ యొక్క రెండవ ముఖ్యమైన విధి యుక్తవయస్సుకు చేరిన ప్రతి స్త్రీ పురుషులపై విధించబడింది. "నమాజ్ ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించబడదు. అవిశ్వాసం మరియు ఇస్లామ్‌లను నమాజ్ చదవక పోవటం వల్లే గ్రహించటం జరుగుతుంది. రాత్రీ పగలులో 5 పూటలు నమాజ్ విధించడం జరిగింది. ఈ అయిదు పూటల నమాజులు పేర్లు :- **ఫజ్ర్, జొహ్ర్ అస్ర్, మగ్ రిబ్, ఇషా**

**ఫజ్ర్ :-** రెండు సున్నత్ రకాతులతో పాటు నాలుగు రకాతులు. ముందు రెండు రకాతులు సున్నతెముఅక్కద, ఆ తరువాత రెండు రకాతుల ఫర్జ్. ఫజ్ర్ యొక్క రెండు ఫర్జ్ రకాతులు సామూహికంగా ఆచరించబడతాయి. ఇమామ్ బిగ్గరగా పఠిస్తాడు. ఒంటరిగా ఆచరించినా బిగ్గరగా పఠించాలి. ప్రవక్త (స) కు ఫజ్ర్ యొక్క రెండు రకాతులు సున్నత్ ఇహలోకంలోని వస్తువులన్నిటి కంటే ఎంతో ప్రియమైనవి. (ముస్లిమ్)

ఒక వేళ ఫజ్ర్ యొక్క సున్నత్ రెండు రకాతులు జమాఅత్‌కు ముందు చదవక పోతే, జమాఅత్ తర్వాత వెంటనే సూర్యోదయానికి ముందు చదువు కోవాలి. (అస్‌హాబుస్సునన్ తిర్మిజి సహిహ్ 422)

**జోహ్ర్ :-** జోహ్ర్‌లో నాలుగు ఫర్జ్ రకాతులు మరియు ఆరురకాతులు సున్నత్, ఇవన్ని మౌనంగా ఆచరించాలి. ఫర్జ్ కంటే ముందు నాలుగు లేదా రెండు రకాతులు సున్నత్ ఫర్జ్ తర్వాత రెండు రకాతుల సున్నత్ అన్నీ కలిపి పది రకాతులు అవుతాయి.

**అస్ర్ :-** కేవలం నాలుగు రకాతులు మాత్రమే విధించబడ్డాయి.

**మగ్‌రిబ్ :-** కేవలం మూడు రకాతులు మాత్రం విధించబడ్డాయి. రెండు రకాతులు బిగ్గరగా చదివి తషహ్హుద్ చేయాలి. ఇంకా మూడవ రకాతు మౌనంగా చదవాలి. ప్రవక్త (స) మగ్‌రిబ్ ఫర్జ్ తర్వాత రెండు రకాతుల సున్నత్ ఏనాడూ విడిచి పెట్టలేదు. మగ్‌రిబ్ అజాన్ తర్వాత రెండు రకాతుల నఫిల్ చదవడం ప్రామాణిక హదీసులలో పేర్కొనబడింది.

**ఇషా :-** నాలుగు రకాతుల ఫర్జ్, తషహ్హుద్‌కి ముందు రెండు రకాతులు బిగ్గరగా, తషహ్హుద్ తర్వాత రెండు రకాతులు మౌనంగా, ఇషా తర్వాత రెండు రకాతులు సున్నత్ ప్రామాణిక హదీసులలో పేర్కొనడం జరిగింది.

**విత్ర్ :-** విత్ర్ నమాజ్ ఒక రకాతు లేదా మూడు రకాతులు లేదా అయుదు రకాతులు చదవటం ప్రవక్త (స) సాంప్రదాయం. మూడు మరియు అయిదు రకాతులు ఒక ఖఅదహ్ మరియు ఒక సలామ్‌తో చదవాలి.



రాత్రీ పగలులో మొత్తం ఫర్జ్ నమాజ్ రకాతుల సంఖ్య 17. జొహ్ర్‌లో నాలుగు రకాతులు, అసర్‌లో నాలుగు రకాతులు, మగ్‌రిబ్‌లో మూడు రకాతులు, ఫజర్‌లో రెండు రకాతులు, మరియు 12 రకాతులు సున్నత్. ఫజ్ర్‌కి ముందు రెండు, జొహ్ర్‌కి ముందు నాలుగు తర్వాత రెండు, మగ్‌రిబ్ తర్వాత రెండు, ఇషా తర్వాత రెండు, విత్ర్‌ఒకటి లేక మూడు.

**నమాజు షరతులు :-** నమాజ్ స్వీకరించబడటానికి ఈ క్రింద షరతులు తప్పనిసరి. 1. ఇస్లామ్ అంటే ఒక వ్యక్తి ప్రామాణిక ధార్మిక నమ్మకాలు కలిగి ఉండాలి. 2. బుద్ధి జ్ఞానాలు అంటే మతి స్థిమితం కలిగి ఉండాలి. 3. బుద్ధి జ్ఞానాలు అంటే మతి స్థిమితం కలిగి ఉండాలి. 3. పరికించే, సిగ్గు బిడియం, పరిశుభ్రతను గ్రహించే వయస్సుకు చేరాలి. 4. అపరిశుద్ధత నుండి పరిశుభ్రంగా ఉండి వుజూ చేసి ఉండాలి. 5. శరీరంపై ఏదైనా అపరిశుద్ధం ఉంటే దాన్ని తొలగించాలి. 6. మర్మాంగాలను కప్పి ఉంచాలి. 7. నిర్ణీత సమయం 8. ఖిబ్లాకి అభిముఖంగా ఉండుట. 9. సంకల్పించుకొనుట.

**నమాజ్ ముఖ్య విధులు :-** నమాజ్‌లో 13 ముఖ్య విధులు ఉన్నాయి.

1. ఖియామ్ :- అంటే నమాజ్ నిలబడి ఆచరించాలి. అయితే అస్వస్థతగా ఉన్న వారు, అంగవైకల్యం కలిగి ఉన్నవారు తప్ప
2. తక్‌బీరె తహ్రీమ :- అంటే అల్లాహ్ అక్బర్ అని పలికి నమాజ్ ప్రారంభించాలి. దాని అర్థం, అనువాదం ద్వారా నమాజ్ అవదు.
3. సూరహ్ ఫాతిహా పఠించటం :- సూరహ్ ఫాతిహా అందరూ అన్ని నమాజ్‌లలో పఠించడం తప్పనిసరి. ఇమామ్ అయినా ముఖ్‌తదీ అయినా, నమాజ్ బిగ్గరగా చదివినా, మౌనంగా చదివినా, ఫర్జ్ అయినా సున్నత్ అయినా సూరే ఫాతిహా చదవనిదే నమాజ్ కాదు.
4. రుకూ:- అంటే రెండు చేతులను మొకాళ్ళపై ఉంచాలి. వీపు బల్లపరుపుగా ఉండాలి.
5. ఖౌమహ్ :- రుకూ నుండి లేచి నిటారుగా నిలబడాలి.
6. తాదీల్:- అంటే రుకూ, సజ్దాలు ప్రశాంతంగా చేయాలి.
7. ఏడు అవయవాలపై సజ్దా చేయాలి. రెండు చేతులు, రెండు పాదాలు, రెండు మొకాళ్ళు, నొసలు, ముక్కులపై సజ్దా చేయాలి.
8. సజ్దా నుండి లేచుట.
9. రెండు సజ్దాల మధ్య ప్రశాంతంగా కూర్చోవాలి.

10. విధులన్నింటినీ ప్రశాంతంగా ఆచరించాలి.
11. మూడు, నాలుగు రకాతుల నమాజ్‌లలో చివరి జల్సాలో కూర్చొనుట.
12. చివరి జల్సాలో అత్తహియ్యాతు తర్వాత ప్రవక్త (స) పై దరూద్ పఠించాలి.
13. కుడి, ఎడమ ఇరువైపుల అస్సలాము అలైకుమ్ అంటూ ముఖం త్రిప్పాలి. (సిహా సిత్త)

**నమాజ్‌లోని వాజిబ్ (తప్పనిసరి) అంశాలు :-**

1. తక్ బీరె తహ్రీమ కాకుండా ఇతర తక్బీర్లూ పలకాలి.
2. రుకూ నుండి తల ఎత్తుతూ "సమిఅల్లాహులిమన్ హమిదహ్" అని పలకాలి.
3. బిగ్గరగా పఠించే నమాజులలో సూరహ్ ఫాతిహా తర్వాత అందరూ కలిసి ఆమీన్ అని బిగ్గరగా పలకాలి.
4. నమాజు చేసే వారందరూ రబ్బనా వలకల్ హమ్ద్ అని పలకాలి.
5. రుకూలో," సుబ్ హాన రబ్బియల్ ఆలా" అని పలకాలి.
6. రెండు సజ్దాల మధ్య అల్లాహుమ్మగ్ ఫిర్‌లీ - వర్ హమ్‌నీ - వహ్‌దినీ - వఆఫినీ-వర్ జుఖ్‌నీ అని పలకాలి. (ముస్లిమ్)

اَللّٰهُمَّ اغْفِرْلِیْ وَ ارْحَمْنِیْ وَ اهْدِنِیْ وَ عَافِنِیْ وَ ارْزُقْنِی (مسلم)

8. మొదటి తషహ్హుద్ కోసం కూర్చోవటం (మొదటి జల్సా)
9. మొదటి మరియు రెండవ రకాతులలో సూరహ్‌ఫాతిహాతో పాటు ఇతర వాక్యాలను కూడా పఠించాలి. (సిహా సిత్త)

## నమాజ్‌లోని సాంప్రదాయక విషయాలు

1. సనా అంటే తక్బీరె తహ్రీమ పలికిన తర్వాత ఈ దుఆ పఠించాలి.

اَللّٰهُمَّ بَاعِدْبَيْنِیْ وَ بَيْنَ خَطَايَایَ كَمَا بَاعَدْتَ بَيْنَ الْمَشْرِقِ وَ
الْمَغْرِبِ اَللّٰهُمَّ نَقِّنِیْ مِنَ الْخَطَايَا كَمَا يُنَقَّى الثَّوْبُ الاَبْيَضُ مِنَ
الدَّنَسِ . اَللّٰهُمَّ اغْسِلْ خَطَايَایَ بِالْمَاءِ وَ الثَّلْجِ وَ الْبَرَدِ
( بخاری و مسلم ۱/ ۴۱۹)



ఓ అల్లాహ్! నాకూ, నా పాపాలకూ మధ్య తూర్పు పడమరల మధ్య ఉన్నంత దూరాన్ని సృష్టించు ఓ అల్లాహ్! తెల్లని వస్త్రాన్ని మాలిన్యం నుండి శుభ్రం చేసినట్లు నన్ను కూడా పాపాల నుండి పరిశుభ్రపరచు ఓ అల్లాహ్ ! నా పాపాలను నీటితో, మంచుతో, వడగళ్లతో శుభ్రపరుచు. (బుఖారీ, ముస్లిమ్ 1/419)

2. రొమ్ముపై చేతులుకట్టు కోవాలి:- కుడి అరచేతిని ఎడమ చేయి మణికట్టుపై ఉంచి రొమ్ముమీద కట్టుకోవాలి. (సహీహ్ ఇబ్నెఖుజైమా 1/54/2, అబూదావూద్ నసయి)
3. చేతులు పైకి ఎత్తుట:-చేతులవేళ్లు వదులుగా ఉంచి తక్బీర్ పలుకుతూ భుజాలవరకు చేతులు పైకి ఎత్తాలి. (బుఖారి)
4. తస్‌బీహ్ పఠించాలి:- రుకూ మరియుసజ్దాలో మూడు సార్లు లేదా అంతకంటే అధికంగా తస్‌బీహ్ చదవాలి.
5. రుకూలో తల, వీపు రెండూసరిసమానంగాఉండాలి.
6. సజ్దాలో భుజాలను ప్రక్కలకు, తొడలను కడుపుకు దూరంగాఉండాలి.
7. రెండు సజ్దాల మధ్య,మొదటి తషహ్హుద్, ఎడమ పిరుదుపై కూర్చోవాలి. మరియు కుడిపాదాన్ని నిలబెట్టి ఉంచాలి.
8. తవర్రుక్ :- రెండు తషహ్హుద్‌లో ఎడమ పిరుదుపై కూర్చోవాలి. మరియు కుడిపాదాన్ని నిలబెట్టి ఉంచాలి.
9. దరూద్ పఠించాలి.
10. మగ్‌రిబ్ మరియు ఇషా మరియు ఫజ్ర్ నమాజులలో పఠనం బిగ్గరగా జరగాలి. మరియు జోహ్ర్, అస్ర్ నమాజులలో మౌనంగా జరగాలి.

## నమాజ్ సంపూర్ణ స్వరూపం

శరీరం, దుస్తులు పరిశుభ్రంగా ఉండి పరిశుభ్రమైన ప్రదేశంలో ఖిబ్లావైపు తిరిగి నిలబడి నమాజ్ సంకల్పం చేసి రెండు చేతులను భుజాల వరకు ఎత్తి అల్లాహ్ అక్బర్ అని పలకాలి. ఆ తరువాత కుడి చేయి అరచేతిని ఎడమచేయి మణికట్టుపై పెట్టి రొమ్ముపై చేతులు కట్టుకోవాలి. ఆ వెంటనే సనా పఠించాలి.

اَللّٰهُمَّ بَاعِدْبَيْنِیْ وَ بَيْنَ خَطَايَایَ كَمَا بَاعَدْتَّ بَيْنَ الْمَشْرِقِ وَ
الْمَغْرِبِ اَللّٰهُمَّ نَقِّنِیْ مِنَ الْخَطَايَا كَمَا يُنَقَّى الثَّوْبُ الاَبْيَضُ مِنَ الدَّنَسِ .
اَللّٰهُمّ اغْسِلْ خَطَايَایَ بِالْمَاءِ وَ الثَّلْجِ وَ الْبَرَدِ ( بخاری ۱۶۷ )

ఓ అల్లాహ్ ! నాకూ, నాపాపాలకూ మధ్య తూర్పు పడమరల మధ్య ఉన్నంత దూరాన్ని సృష్టించు ఓ అల్లాహ్! తెల్లని వస్త్రాన్ని మలినాల నుండి శుభ్రం చేసినట్లు నన్ను కూడా పాపాల నుండి శుభ్రం చేయు. ఓ అల్లాహ్! నాపాపాలను నీటితో, మంచుతో, వడగళ్లతో శుభ్రపరచు. (బుఖారీ,ముస్లిమ్ 1/167)

ఆ తరువాత అఊజు బిల్లాహిమినష్షైతా నిర్రజీమ్ ''దీని తర్వాత **"బిస్మిల్లాహి ర్రహ్మా నిర్రహీమ్"** అని పలికి సూరహ్ ఫాతిహా పఠించాలి.

الُحَمُدُ للّٰهِ رَبِّ الُعَالَمِيُنَ☆الرَّحُمـنِ الرِّحِيُم☆مَالِکِ يَوُمِ الدِّيُن

☆إيَّاکَ نَعُبُدُ وإيَّاکَ نَسُتَعِيُنُ☆اهدِنَـــا الصِّرَاطَ المُستَقِيُمَ

☆صِرَاطَ الَّذِيُنَ انعمتَ عَلَيُهِمُ غَيُرِ المَغضُوبِ عَلَيُهِمُ وَلاَ الضَّالِّيُنَ☆ آمين

సకల స్తోత్రాలూ సకల లోకాలకు ప్రభువైన అల్లాహ్‌కే చెందినవి. ఆయన అనంత కరుణామయుడు. అపార కృపాశీలుడు, తీర్పు దినానికి స్వామి. మేము నిన్నే ఆరాధిస్తున్నాము సహాయం కొరకు నిన్నే అర్థిస్తున్నాము మాకు సన్మార్గం చూపించు నీవు అనుగ్రహించిన వారూ, నీ ఆగ్రహానికి గురి కాని వారూ, మార్గ భ్రష్టులు కాని వారూ అనుసరించిన మార్గం.

ఆ తురావత బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్ పఠించి ఏదైనా సూరహ్ పఠించాలి.

قُلُ يَا اَيُّهَا الُكَافِرُونَ ☆لَا اَعُبُدُ مَا تَعُبُدُونَ ☆ وَلَا انتُم عَابِدُون مَا اَعُبُدُ

☆ وَلَا اَنَا عَابِدٌ مَّا عَبَدتُّمُ ☆ وَلَا انتُمُ عَابِدُونَ مَا اَعُبُدُ☆ لَكُمُ دِيُنُكُمُ وَلِىَ دِيُنِ

ఇలా పలుకు: ఓ అవిశ్వాసులారా! మీరు ఆరాధించే వాటిని నేను ఆరాధించను. అదేవిధంగా నేను ఆరాధించే వానిని మీరు ఆరాధించరు. మీరు ఆరాధిస్తున్న వాటిని నేను ఆరాధించను. అలాగే నేను ఆరాధించే వానిని మీరు ఆరాధించరు. మీ ధర్మం మీకు, నా ధర్మం నాకు.

ఆ తరువాత రెండు చేతులను భుజాల వరకు ఎత్తి అల్లాహ్ అక్బర్ అని పలికి రుకూలోకి వెళ్లాలి రెండుఅరచేతులను మోకాళ్ళపై ఉంచాలి. నడుము తిన్నగా చెయ్యాలి. ఇంకా తల, వీపుకు సరిసమానంగా ఉంచాలి. నడుము, వీపు, తల సరి సమానంగా ఉండాలి. రుకూలో సుబ్‌హానరబ్బియల్ అజీమ్ కనీసం మూడు సార్లు పలకాలి ఆ తరువాత సమిఅల్లాహు లిమన్ హమిదహ్ అంటూ నిటారుగా నిలబడాలి. రెండు చేతులను భుజాల వరకు ఎత్తాలి. ఆ వెంటనే ఇలా అనాలి. రబ్బనా వలకల్ హమ్ద్. ఆ తరువాత అల్లాహు అక్బర్ అని పలుకుతూ సజ్దా కొరకు భూమివైపు వంగాలి. సజ్దా ఎలా చేయాలంటే రెండు చేతులు మోచేతులతో సహా రెండు ప్రక్కలకు దూరంగా ఉండాలి.



రెండు కాళ్ళ వ్రేళ్ళను వదులుగా విడిచి పెట్టి, అవి ఖిబ్లా వైపు ఉన్నట్లు చేయాలి నొసలు, ముక్కు భూమికి తాకాలి. కనీసం మూడు సార్లు అయిన సుబ్‌హాన రబ్బియల్ ఆలా అని పలకాలి. ఆ తరువాత అల్లాహు అక్బర్ అని పలుకుతూ సజ్దానుండి తలను ఎత్తాలి. ఎడమ కాలును నేల మీద పరచి, కుడికాలును నిలిపి తిన్నగా కూర్చోవాలి. ఆ తరువాత ఈ దుఆ పఠించాలి. اَللّٰهُمَّ اغُفِرُلِىُ وَ ارُحَمُنِىُ وَ اهُدِنِىُ وَ عَافِنِىُ وَ اَرُزُقُنِى ( مسلم)

ఓ అల్లాహ్! నన్ను క్షమించి, నన్ను కరుణించు నన్ను క్షేమంగా ఉంచు, నన్ను సన్మార్గం ప్రసాదించు, నాకు ఉపాధి ప్రసాదించు.

ఆ తరువాత అల్లాహు అక్బర్ అని పలికి సజ్దా చేయాలి. అందులో దుఆ చదవాలి. ఆ తరువాత అల్లాహు అక్బర్ అని పలికి తల ఎత్తి, ఎడమ కాలిపై కూర్చొని, కుడి కాలు నిలబెట్టి ఉంచాలి. ప్రశాంతంగా రెండవ రకాతు కొరకు పైకి లేచేటప్పుడు చేతులు నేలకు ఆనించి వాటి ఆధారంగా లేచి నిలబడాలి. ఆ తరువాత రొమ్ముపై చేతులు కట్టుకోవాలి. మొదటి సారి లా సూరహ్ ఫాతిహా పఠించాలి.

ఆ తరువాత **బిస్మిల్లాహిర్రహ్మాని ర్రహీమ్** పఠించి ఏదైనా మరో సూరహ్ పఠించాలి.

ఉదా:- قُلُ هُوَ اللّٰهُ اَحَدٌ ☆ اللّٰهُ الصَّمَدُ ☆لَمُ يَلِدُ وَلَمُ يُولَدُ ☆وَلَمُ يَكُن لَّهُ كُفُواً اَحَدٌ ☆

ఇలా పలుకు ఆయనే అల్లాహ్, అద్వితీయుడు నిరపేక్షాపరుడు అక్కరలేని వాడు. ఆయనకు సంతానం లేదు. ఆయన కూడా ఎవరి సంతానము కాదు. ఆయనకు సరిసమానులు ఎవరూ లేరు.

ఆ తరువాత అల్లాహ్ అక్బర్ అని పలికి మొదటి సారిలా రుకూ చేయాలి. రుకూలో దుఆ పఠించాలి. ఇంకా సమి అల్లాహు లిమన్ హమిదహ్ అని నిలబడాలి. రెండు చేతులు ఎత్తాలి.

**రబ్బనా వలకల్ హమ్ద్**(بخارى ' ابو داؤد ۲۲ ۷) رَبَّنَا وَلَکَ الُحَمُدُ పఠించాలి. రెండవ రకాతులోని సజ్దాలోనికి వెళ్ళాలి రెండు సజ్దాలు చేయాలి. చివరి సజ్దా తరువాత తషహ్హుద్‌లో కూర్చోవాలి అది ఎలా అంటే ఎడమ కాలు పరచి దానిపై కూర్చోవాలి. కుడి కాలు వానిలబెట్టి ఉంచాలి. ఇంకా కుడి చేతిని కుడి మోకాలిపై, ఎడమ చేతిని ఎడమ మోకాలిపై ఉంచి అతహియ్యాతు చదవాలి.

# తషహ్హుద్ లేదా అత్తహియ్యాతు మరియు దరూద్

మొదటి మరియు రెండవ ఖఅదహ్‌లో ఈ తషహ్హుద్ మరియు దరూద్ పఠించాలి.

اَلتَّحِیَّاتُ لِلّٰہِ وَالصَّلَوٰتُ وَالطَّیِبٰاتُ السَّلَامُ عَلَیْکَ اَیُّھَا النَّبِیِ
وَرَحْمَۃُ اللّٰہِ وَبَرَکَاتُہٗ اَلسَّلَامُ عَلَیْنَا وَعَلٰی عِبَادِ اللّٰہِ الصّٰلِحِیْنَ اَشْھَدُ
اَنَّ لَآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَاَشْھَدُ اَنَّ مُحَمَّداً عَبْدُہٗ وَ رَسُوْلُہٗ ( بخاری و مسلم ۱/۳۰۲)

శుభప్రదమైన దేహ పరమైన, ధనపరమైన ఆరాధనలన్ని అల్లాహ్‌కే చెందినవి. ఓ ప్రవక్తా మీపై శాంతికురియును గాక! మీకు అల్లాహ్ కారుణ్యం ఆయన శుభాలు ప్రాప్తమవు గాక! మాపై, సదాచార సంపన్నువైన దాసులందగరిపై శాంతి కురియుగాక ! అల్లాహ్ తప్పవేరే ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్ (స) అల్లాహ్ దాసులని మరియుఆయన ప్రవక్త అని నేనుసాక్ష్యమిస్తున్నాను. (బుఖారీ,ముస్లిమ్ 1/305)

اَللّٰھُمَّ صَلِّ عَلٰی مُحَمَّدٍ وَعَلٰی آلِ مُحَمَّدٍ کَمَا صَلَّیْتَ عَلٰی اِبْرَاھِیْمَ
وَ عَلٰی آلِ اِبْرَاھِیْمَ اِنَّکَ حَمِیْدٌ مَجِیْدٌ اَللّٰھُمّ بَارِکَ عَلٰی مُحَمَّدٍ وَ
عَلٰی اٰلِ مُحَمَّدٍ کَمَا بَارَکْتَ عَلٰی اِبْرَاھِیْمَ وَ عَلٰی اٰلِ ابْرَاھِیْمَ اِنَّکَ
حَمِیْدٌ مَجِیْدٌ ( بخاری‘ مسلم ۱/۳۰۵)

ఓ అల్లాహ్! ఇబ్రాహీమ్ (అ)పై ఆయన బంధుమిత్రులపై నీవు కారుణ్యం కురిపించినట్లు ముహమ్మద్ (స)పై ఆయన బంధుమిత్రులపై కారుణ్యాన్ని కురిపించు. నిస్సందేహంగా నీవే స్తుతింపదగినవాడవు. గొప్ప ఘనత గలవాడవు.

ఓ అల్లాహ్! ఇబ్రాహీమ్ (అ)కు ఆయన బంధుమిత్రులకు నీవు శుభాలు ప్రసాదించినట్లు ముహమ్మద్ (స)కు ఆయన బంధుమిత్రులకు శుభాలు ప్రసాదించు. నిశ్చయంగా నీవే స్తుతికి పాత్రుడవు. గొప్ప మహత్యం గలవాడవు.
(బుఖారీ, ముస్లిం-1/305)

మహాప్రవక్త సల్లెల్లాహు అలయ్‌హి వసల్లం తషహుద్‌లో చూపుడు వ్రేళిని పైకి లేపి మరీ మరీ కదిలిస్తూ దుఆ చేసేవారు.
(అబూదావూద్, నసయి, సహీహ్ ఇబ్నె ఖుజైమా-1/86/1-2)

మళ్ళీ ఇలా సెలవిచ్చేవారు- ఈ చూపుడు వ్రేలు షైతాన్‌పై కత్తికంటే పదునైనది.
(అహమద్, బజార్, బైహఖి) సిఫతు సలాతున్ నబి. అల్ బానీ: పే.223)



ప్రవక్త గారు చూపుడు వ్రేలుతో ఖిబ్లా వైపు సైగ చేస్తూ వ్రేలుపై దృష్టి సారించేవారు.
(ముస్లిం)

ఖఅయిదా, తషహుద్ నుండి లేచి అల్లాహుఅక్బర్ అని పలుకుతూ 3వ రకాత్ కొరకు నిలబడాలి. మొదటిసారిలా చేతులు పైకి ఎత్తి రొమ్ముపై పెట్టుకోవాలి.

ఇప్పుడు మూడవ, నాల్గవ రకాతులలో మౌనంగా సూరహ్ ఫాతిహా పఠించాలి. మరే ఇతర సూరాలు పఠించరాదు. చివరి ఖఅదహ్‌లో మొదట అత్తహియ్యాతు పఠించాలి, దాని తరువాత దరూదె షరీఫ్ దాని తరువాత ఈదుఆ పఠించాలి:-

اَللّٰھُمَّ اِنّیْ ظَلَمْتُ نَفْسِیْ ظُلْماً کَثِیْراً وَلَا یَغْفِرُ الذُّنُوْبَ اِلَّا اَنْتَ فَاغْفِرْلِیْ مَغْفِیْرَۃً
مِنْ عِنْدِکَ وَ اَرْحَمْنِیْ اِنَّکَ اَنْتَ الْغَفُوْرُ الرَّحِیْمُ ( بخاری و مسلم۳/۲۰۷۸)

ఓ అల్లాహ్ ! నన్ను నేను చాలా అన్యాయం చేసుకున్నాను. నీవు తప్పనా పాపాలను మన్నించే వారెవరూ లేరు కనుక నీవు నీ ప్రత్యేక కారుణ్యంతో నన్ను క్షమించు. నిస్సందేహంగా నీవే అధికంగా క్షమించే వాడివి అత్యంత దయామయుడివి. (బుఖారీ, ముస్లిమ్ 3/2078) ముందు కుడివైపు ముఖం త్రిప్పుతూ ఇలా పలకాలి.

اَلسَّلَامُ عَلَیْکُمْ وَ رَحْمَۃُ اللّٰہِ وَ بَرَکَاتُہٗ
( ابوداؤد ۱/۶۰۷‘ ترمذی صحیح: ۲۹۵)

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు తరువాత ఎడమవైపు ముఖం త్రిప్పుతూ ఇలాపలకాలి.

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు (అబూదావుద్-1/607,తిర్మిజి 295 సహీహ్)

సలామ్ పలికిన తరువాత బిగ్గరగా ఒకసారి అల్లాహు అక్బర్ అని పలకాలి. మరియు మూడు సార్లు అస్తగ్ ఫిరుల్లాహ్ అని పలకాలి. ఆ తరువాత ఈ దుఆ చదవాలి.

اَللّٰھُمَّ اَنْتَ السَّلَامُ وَ مِنْکَ السَّلَامُ تَبَارَکْتَ یَا ذَاالْجَلَالِ وَالْاِکْرَام (مسلم ۱/۴۱۴)

ఫర్‌జ్ నమాజు తర్వాత 33 సార్లు సుబ్‌హా నల్లాహ్, 33 సార్లు అల్ హమ్‌దులిల్లాహ్, 33 సార్లు అల్లాహు అక్బర్ అని పలకాలి. ఇంకా ఒక సారి అని పలకాలి. ఫర్‌జ్ నమాజ్ తర్వాత చేతులెత్తి దుఆ చేయడం ప్రవక్త సాంప్రదాయం. కాని దాన్ని తప్పనిసరిగా భావించరాదు. (బుఖారీ, అహ్‌మద్, ముస్లిమ్ -1/415)

# జుమ (శుక్రవారం) నమాజ్

**శుక్రవారం ప్రత్యేకతలు ప్రాముఖ్యతలు :-**

1. దినాలలోకెల్లా శుక్రవారం గొప్పది (అహ్మద్-3/430, ఇబ్నెమాజ హసన్ 1/084)
2. ఈదుల్‌ఫిత్ర్ మరియు ఈదుల్‌అజ్‌హా కంటే గొప్పది శుక్రవారం. (ముస్నద్ అహ్మద్ - 3/430)
3. అల్లాహ్ (త) ఆదమ్ (అ) ను సృష్టించింది శుక్రవారం నాడే. (ముస్నద్ అహ్మద్ - 3/430)
4. ఆదమ్ (అ) భూమిపై దింపివేయబడింది శుక్రవారం నాడే. (ముస్లిమ్ - 1/585)
5. శుక్రవారం నాడే ఆదమ్ (అ) మరణించారు. (అహ్మద్ - 3/430)
6. శుక్రవారం నాడు ఒక ప్రత్యేక సమయం ఉంది. ఆ సమయంలో అల్లాహ్‌ను ఏది కోరితే అది తప్పకుండా లభిస్తుంది (ముస్లిమ్ - 1/584)
7. శుక్రవారం నాడే ప్రళయం సంభవిస్తుంది.(ముస్లిమ్-1/585)ఇబ్నెమాజ 1084హసన్)
8. శుక్రవారం నాడు సూరహ్ కహఫ్ పఠించడం అభిలషనీయం. (నసాయి)
9. యుక్త వయస్సుకు చేరిన ప్రతి ముస్లిమ్ శుక్రవారం నాడు తప్పకుండా స్నానం చేయాలి. (బుఖారీ - 1/216)
10. శుక్రవారం నాడు పరిశుభ్రమైన మంచి దుస్తులు ధరించి బయలు దేరాలి. (బుఖారీ, ముస్లిమ్ - 1/214)
11. జుమ నమాజ్ కొరకు చాలా త్వరగా మస్జిద్‌లోనికి వెళ్ళాలి. (బుఖారీ 1/213, ముస్లిమ్ 1/587)
12. జుమనాడు ప్రజల భుజాలను దాటుతూ ముందుకు వెళ్లడం నిషిద్ధం. (అబూదావూద్ 1/668, నసాయి సహీ 1399)
13. ఇమామ్ మస్జిద్‌లో ప్రవేశించనంతవరకు సాధ్యమైనన్ని సున్నతులు చదువుతూ ఉండాలి. (అబూదావూద్)

**జుమ ఆదేశం** :-జుమ నమాజ్ విధిగా నిర్ణయించడం జరిగింది.



**అల్లాహ్ ఆదేశం :-** يَا اَيُّهَا الَّذِيْنَ آمَنُوا اِذَا نُودِىَ لِلصَّلٰوةِ مِن يَوْمِ الْجُمُعَةِ فَاسْعَوْا اِلَى ذِكْرِ اللّٰهِ وَذَرُوا الْبَيْعَ (الجمعة: ٩)

యా అయ్యుహల్లజీన ఆమనూ ఇజా నూదియ లిస్సలాతి మియ్యౌమిల్ జుము అతి ఫస్ఔ ఇలా జిక్‌రిల్లాహి వజరుల్ బైఅ

ఓ విశ్వాసులారా ! జుమ నాడు నమాజ్‌కై పిలిచినపుడు, అల్లాహ్ ధ్యానం వైపునకు పరిగెత్తండి. వ్యాపార లావాదేవీలను వదిలి పెట్టండి. (అల్‌జుముఅహ్ - 9)

తారిఖ్ బిన్ షిహాబ్ ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.

اَلْجُمُعَةُ حَقٌّ وَاجِبُ عَلَى كُلِّ مُسْلِمٍ فِى جَمَاعَةٍ اِلَّا اَرْبَعَةٍ عَبْدٌ مَمْلُوْكٌ اَوْ اِمْرَاةٌ اَوْ صَبِىٌّ اَوْ مَرِيْضٌ (ابو داؤد ١/٦٤٤ صحيح ١٠٦٧)

జుమ నమాజ్ సామూహికంగా ఆచరించడం ప్రతి ఒక్క ముస్లిమ్ విధి. సేవకులు, స్త్రీలు, వ్యాధి గ్రస్తులు, పిల్లలు తప్ప. (అబూదావూద్ సహీ 1067)

జుమ నమాజ్ స్థాపనకు కనీసం ముగ్గురు ఉంటే చాలు. జుమ నమాజ్ పల్లెల్లో, పట్టణాల్లో, నగరాల్లో, ఇళ్లల్లో, మైదానాల్లో ఎక్కడైనా ఆచరించవచ్చు అకారణంగా జుమ నమాజు చదవనివాడు మహాపాపాత్ముగా పరిగణించబడతాడు.

**ప్రవక్త (స) ఉపదేశం :-** వరుసగా మూడు జుమాలు ఆచరించని వాడి హృదయానికి అల్లాహ్ (తఆల) సీలు వేస్తాడు. (అబూదావూద్ - 1/638, నసాయి హసన్ 1369)

## రెండు నమాజ్‌లను కలిపి ఆచరించటం

రెండు నమాజ్‌లను కలిపి చదవవచ్చును.

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) మదీనా మునవ్వరలో జొహ్ర్, అస్ర్ నమాజ్‌లను కలిపి ఆచరించారు. ఇంకా మగ్‌రిబ్, ఇషాలను కలిపి ఆచరించారు. (ముస్లిమ్ 1/491)

ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని నమాజ్‌లను ముందు, వెనుక చేసుకోవచ్చును ప్రవక్త (స) అరఫా నాడు అసర్ నమాజ్‌ను జోహ్ర్‌తో కలిపి ఒక అజాన్ మరియు రెండు ఇఖామత్‌లతో ఆచరించారు రాత్రి ముజ్ దలిఫ విచ్చేసారు. ఆలస్యం అయినందువల్ల మగ్‌రిబ్‌ని ఇషాతో కలిపి ఆచరించారు. (ముస్లిమ్ 1/937)

ప్రయాణీకులు ప్రయాణంలో వాహనం ఎలాంటిదైనా ఖిబ్లాకి అభిముఖంగా నమాజు ప్రారంభించాలి. ఆ తరువాత వాహనం ఎటు తిరిగినా నమాజ్‌కు ఎటువంటి అంతరాయం కలుగదు. (బుఖారీ 1/36, ముస్లిమ్ 1/488, 489)

# ప్రయాణీకుని నమాజు

అల్లాహ్ (త) ప్రయాణీకునికి ప్రయాణంలో ఉన్నంత వరకు నమాజును తగ్గించి ఆచరించే అవకాశాన్ని కల్పించాడు అల్లాహ్ ఆదేశం :-

وَإِذَا ضَرَبْتُمْ فِى الْأَرْضِ فَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَن تَقْصُرُواْ مِنَ الصَّلٰوةِ (النساء : ١٠١)

వఇజా జరబ్‌తుమ్ ఫిల్ అర్‌జి ఫలైస అలై కుమ్ జునా హున్ అన్‌తఖ్‌సురూ మినస్సలాతి

మీరు ప్రయాణంలో ఉన్నప్పుడు నమాజ్‌ను తగ్గించి ఆచరిస్తే అది అవరాధం కాదు. (అన్నిసా - 101)

**ప్రవక్త (స) ఉపదేశం :-**

ఇది అల్లాహ్ తరపున మీకు బహుమానం ఆయన బహుమానాన్ని స్వీకరించండి. (ముస్లిమ్ 1/478) ప్రవక్త (స) ఎల్లప్పుడు ప్రయాణంలో నమాజును తగ్గించి ఆచరించే వారు ఆయనతో పాటు అనుచరులు కూడా తగ్గించి ఆచరించేవారు.

**నిర్ణీత దూరం** :- ఒక వ్యక్తి 48 మైళ్ళు లేదా 61 కిలో మీటర్లు ప్రయాణం చేయ దలచుకున్నప్పుడు ప్రయాణంలో నమాజ్‌ను తగ్గించి ఆచరించాలి. అంటే నాలుగు రకాతులకు బదులు రెండు రకాతులు మాత్రమే అయితే విత్‌ర్ ఎల్లప్పుడు ఆచరిస్తూ ఉండాలి. ఎందుకంటే ప్రవక్త (స) విత్‌ర్ ఎల్లప్పుడూ ఆచరించేవారు. ఖస్‌ర్ నమాజ్‌ను తన పట్టణం నుండి బయలుదేరిన తరువాత ఆచరించవచ్చును 48 మైళ్ళు ప్రయాణం చేయనవసరం లేదు. ఒక వ్యక్తి ప్రయాణం మొదలెడితే, పట్టణం వెలుపలకు పోయిన తరువాత నమాజ్‌ను తగ్గించి ఆచరించటం ప్రారంభించాలి.

ఎంత దూర ప్రయాణం అయినా ఇంటికి తిరిగి వచ్చే వరకు తగ్గించి ఆచరించ వచ్చును. అయితే ఒక వేళ ఏ పట్టణంలోనైనా నాలుగు రోజులకంటే అధికంగా ఉండదలచు కుంటే తగ్గించి చదవరాదు. నమాజును పూర్తిగా చదవాలి ఎన్ని రోజులు ఉండగలమో నిర్ధారించలేని స్థితిలో ప్రయాణమంతా నమాజును తగ్గించి ఆచరించాలి. (ముస్నద్ అహ్మద్) అయితే ప్రయాణీకులు ఖస్‌ర్ చేయటమే ఉత్తమం, ఒక వేళ అని వార్య కారణాల వల్ల పూర్తిగా ఆచరించినా అభ్యంతరం ఏమీ లేదు.



# పండుగల నమాజ్

1. పండుగల నమాజ్ సున్నతె ముఅక్కద ప్రవక్త (స) మదీనా వలసపోయిన తరువాత జీవితాంతం ఆచరించారు. స్త్రీ పురుషులను ఇందులో పాల్గొనమని ఆదేశించారు.
2. ప్రవక్త (స) మనకు ఈదైన్‌లలో మంచి దుస్తులు ధరించి బయలు దేరమని, సుగంధ ద్రవ్యాలు పులుముకోమని, ఖరీదైన జంతువును ఈ దుల్ అజ్‌హాల్ జబహ్ చేయమని ఆదేశించారు. (ముస్నద్, అహ్మద్ హాకిమ్ 4/430)
3. ఈదుల్ ఫిత్ర్‌నాడు ఈద్గాకు వెళ్లేముందు ఏదైనా తిని వెళ్ళాలి. ఈదుల్ అజ్‌హానాడు ఖుర్‌బానీ మాంసం ద్వారా తినటం ప్రారంభించాలి. (బుఖారీ - 2/3)
4. ఒకవేళ వర్షం, హింసా దౌర్జన్యాలభయం లేకుండా ఉంటే ఈదైన్‌ల నమాజ్ పట్టణానికి వెలుపల విశాల మైదానంలో ఆచరించడం చాలా ఉత్తమం. (అబూదావూద్ - 2/3)
5. ఈదైన్‌ల నమాజ్‌లలో చిన్న పెద్ద, ఆడ, మగ, పరిశుద్ధ, అపరిశుద్ధ స్థితులలో ఉన్న స్త్రీలు అందరూ ఈద్గాహ్‌కు బయలు దేరాలి. అయితే బహిష్టులో ఉన్న స్త్రీలు నమాజ్‌కు దూరంగా ఉంటారు. కేవలం దుఆలో పాల్గొంటారు. (బుఖారీ 2/8, ముస్లిమ్ 1/606)
6. ఈదైన్ నమాజ్‌ల కొరకు వెళ్ళేటప్పుడు ఒక మార్గం ద్వారా వెళ్ళి వచ్చేటప్పుడు మరో మార్గం ద్వారా రావాలి. (బుఖారీ 2/11)
7. ఈదైన్ నమాజ్‌లు సూర్యోదయం అయిన కొన్ని నిమిషాల తర్వాత ప్రారంభించ వచ్చు. (అబూదావూద్ 1/675, ఇబ్నెమాజ సహిహ్ 1317)
8. ఈదైన్‌ల నమాజ్‌ల కొరకు అజాన్, ఇఖామత్‌లు పలుకబడవు. (తిర్‌మిజి హసన్ 532, ఇబ్నెమాజ1/406, బుఖారీ-2/5, ముస్లిమ్-1/604)
9. ఈదైన్ నమాజ్‌లు పన్నెండు అదనపు తక్బీర్లతో ఆచరించటం మస్నూన్ పద్ధతి. మొదటి రకాతులో ఖిరాఅత్‌కు ముందు ఏడు తక్బీర్లు, రెండవ రకాతులో ఖిరా అత్‌కు ముందు ఐదు తక్బీర్లు పలకాలి. అయితే ప్రతి తక్బీర్‌తో పాటు చేతులు ఎత్తడం మస్నూన్ పద్ధతి. (ఇబ్నెమాజ సహి 1277, తిర్‌మిజి సహి 536, అబూదావూద్ సహి 1150)
10. ఈదైన్ నమాజ్‌లకు ముందు గానీ, వెనుకగానీ ఎలాంటి సున్నత్, నఫిల్ నమాజ్‌లు లేవు. (బుఖారీ 2/12, ముస్లిమ్ 1/606, తిర్‌మిజి సహి 537)

11. ఈదైన్‌ల నమాజ్ పద్ధతి ఏమిటంటే అన్నిటికంటే ముందు అజాన్, తక్బీర్‌లు లేకుండా రెండు రకాతులు నమాజ్ ఆచరించాలి. మొదటి రకాతులో తక్బీరె తహ్రీమ తర్వాత ఖిరాఅత్‌కి ముందు ఏడు అదనపు తక్బీర్లు పలకాలి ప్రతి తక్బీర్‌తో పాటు అందరూ చేతులు ఎత్తాలి. మరియు రెండవ రకాతులో ఖిరాఅత్‌కి ముందు ఐదు తక్బీర్లు పలుకుతూ చేతులు ఎత్తాలి.

12. ఈదైన్ నమాజ్‌ల తర్వాత అందరూ తమ స్థానాల్లో కూర్చొని ఖుత్బా (ప్రసంగం) వినాలి. (ఇబ్నెమాజ 1290)

13. పండుగ నాడు ధర్మసమ్మతమైన క్రీడలు, ఆటలు, సంతోషానందాలలో పాల్గొన వచ్చును. (బుఖారీ 2/3,2, ముస్లిమ్ 1/607, 608, 609)

14. పండుగ దినాల్లో ఈ తక్‌బీర్లను అత్యధికంగా పలుకుతూ ఉండాలి.

అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్‌ద్.

ఈదుల్ ఫిత్ర్‌నాడు ఇంటి నుండి బయలు దేరినప్పటి నుండి ఖుత్బా మొదలయ్యే వరకు తక్బీర్లు పలుకుతూ ఉండాలి. ఈదుల్ అజ్‌హాలో 9 వ తేదీ ఉదయం నుండి 13 వ తేదీ అస్ర్ వరకు తక్బీర్లు పలుకుతూ ఉండాలి.



# మస్జిదుల్లో స్త్రీల ప్రవేశం

మస్జిదుల్లో నమాజ్‌ల్లో, జుమ ఖుత్బాల్లో, ఈదైన్‌లలో సామూహికంగా స్త్రీలు పాల్గొనడం ప్రవక్త (స) సాంప్రదాయం ప్రవక్త (స) కాలంలో స్త్రీ మస్జిదులకు వచ్చేవారు. (బుఖారీ 1/210). అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) ఉల్లేఖన ప్రకారం ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. మీ స్త్రీలు మస్జిదుకు వెళ్ళడానికి మిమ్మల్ని అనుమతి కోరితే వారిని వారించకండి. (బుఖారీ 1/211, ముస్లిమ్ 1/327, 328). స్త్రీల పంక్తులు పురుషుల పంక్తుల వెనుక ఉండాలి. ప్రవక్త (స) ఇలా ఆదేశించారు. పురుషుల్లో ఉత్తమమైనది మొదటి పంక్తి వారిలో అన్నిటికంటే చెడ్డది చివరి పంక్తి. అదే విధంగా స్త్రీల పంక్తుల్లో అన్నిటి కంటే ఉత్తమమైనది చివరి పంక్తి. (ముస్లిమ్ 1/326)

అనస్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) కంటే తేలికైన, పరిపూర్ణమైన నమాజ్ నేను ఏ ఇతర ఇమాము వెనుక చదవలేదు. ప్రవక్త (స) ఒకవేళ పిల్లల ఏడుపులు వింటే, నమాజ్‌ను చాలా తేలిక చేసి వేస్తారు. ఎందుకంటే దానివల్ల తల్లులు ఆందోళనకు గురికాకూడదని. (ముత్తఫకున్ అలైహి, బుఖారీ 1/173, ముస్లిమ్ 1/342)

స్త్రీలు సాధారణ దుస్తులు ధరించి, సువాసనలు వినియోగించకుండా మస్జిదులలో ప్రవేశించాలి. అబ్దుల్లాహ్ బిన్‌మస్ ఊద్(ర) భార్యజైనబహ్ (ర) స్త్రీలు మస్జిదుకు వచ్చేటప్పుడు సువాసనలు ఉపయోగించరాదని ప్రవక్త (స) మమ్మల్ని ఆదేశించారని అన్నారు. (ముస్లిమ్ 1/328)

అదే విధంగా ఈదైన్ నమాజ్‌లలో పాల్గొనవలసిందిగా స్త్రీలను ఆదేశించడం జరిగింది. ఉమ్మె అతియ (ర) ఉల్లేఖన :- కన్యలను, బహిష్టు స్థితిలో ఉన్న స్త్రీలను మస్జిదుకు తీసుకురావలసిందిగా మమ్మల్ని ఆదేశించడం జరిగింది వారు సామూహిక ఆరాధనల్లో దుఆల్లో పాల్గొంటారు. బహిష్టు స్త్రీలు మాత్రం ముసల్లాకు దూరంగా ఉంటారు ఒక స్త్రీ ప్రవక్త (స) ను ఒక వేళ ఎవరి వద్దనైనా కప్పుకునేందుకు దుప్పటి లేకపోతే అని ప్రశ్నించింది. అప్పుడు ప్రవక్త (స) దుప్పటి ఉన్న స్త్రీ ఆమెను తన దుప్పటిలో కొంత భాగం కప్పి ఈద్గాహ్ తీసుకురావాలి. అని సమాధానం ఇచ్చారు.

(ముత్తఫకున్ అలైహి, బుఖారీ 2/10, ముస్లిమ్ 1/605-606)

# నఫిల్ నమాజ్‌లు

## తహజ్జుద్

1. తహజ్జుద్ నమాజ్ కోసం అల్లాహ్ ఆదేశం :-(الاسراء: ٧٩) وَمِنَ الَّيْلِ فَتَهَجَّدْ بِهٖ نَافِلَةً لَّكَ
వమినల్‌లైలి ఫతహజ్జద్ బిహీ నాఫిలతల్ లక.
రాత్రివేళ తహజ్జుద్ నమాజ్ ఆచరించు ఇది నీకు అదనపు నమాజు. (అల్‌ఇస్రా-79)

2. అబూ ఉమామ ఉల్లేఖన:- ప్రవక్త (స) ఉపదేశం :- తహజ్జుద్ చదవండి, ఇది మీ పూర్వీకుల అలవాటు. ఇంకా ఇది అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందే మార్గం, పాప పరిహారం, పాపాల నుండి రక్షణ పొందే మార్గం శారీరక వ్యాధి నివారిణి.
(తిర్‌మిజి 5/552, 553, సునన్ బైహఖీ 2/502)

3. రాత్రి చివరి జాము దీనికి సరైన సమయం. (తిర్‌మిజి సహీహ్-446)

4. ఇందులో నిర్ణీత 11 రకాతులు ఉన్నాయి. (బుఖారీ)

## తరావీహ్

1. రమజాన్ రాత్రులలో సామూహికంగా లేదా ఒంటరిగా ఆచరించడం ప్రవక్త(స)గారి సాంప్రదాయం. కాని మస్జిద్‌లో సామూహికంగా ఆచరించడమే ఉత్తమం.
2. ప్రవక్త (స) తన అనుచరులకు తరావీహ్ నమాజ్ 8 రకాతులు చదివించారు. 8 రకాతులకంటే అధికంగా చదవడం ప్రవక్త సాంప్రదాయానికి విరుద్ధం. (అబూయాలా 3/336, తబ్‌రానీ 1/190., ఖియాములైల్ లిల్ మురూజీ-155)
3. తరావీహ్‌లో ఖుర్‌ఆన్ పూర్తిగా పఠించడం తప్పనిసరి కాదు.
4. తరావీహ్ నమాజ్‌లలో స్త్రీలు పాల్గొనడం కూడా ప్రవక్త (స) సాంప్రదాయమే.
5. సాయిబ్ బిన్‌యజీద్ (ర) ఉల్లేఖన :- ఉమర్ (ర) రంజానులో 11 రకాతులు తరావీహ్ చదివించమని ఉబయ్ బిన్ కఅబ్, తమీమ్ దారీలను ఆదేశించారు.
(ముఅత్తా ఇమామ్ మాలిక్ 1/115/4)

# చాష్త్ నమాజ్

1. ఇది అభిలషనీయమైన నఫిల్ నమాజ్, అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందే ఉద్దేశ్యంతో చదవటం ప్రవక్త (స) సాంప్రదాయం, సాధారణంగా ప్రవక్త (స) దీన్ని చదివే వారు. ఇది మూడువందల అరవైదాన ధర్మాలకు సమానం. (ముస్లిమ్ 1/499)
2. దీని సమయం సూర్యోదయం తరువాత నుండి పొద్దువాలే వరకు ఉంది. సరైన అభిప్రాయం ఏమిటంటే ఎండవేడెక్కిన వెంటనే చదువుకోవాలి. (ముస్లిమ్)
3. అతి తక్కువ అంటే రెండు రకాతులు అతి ఎక్కువ అంటే 8 రకాతులు చదవవచ్చును. (తిర్మిజి, సహి 474)

నమాజుకు చాలా ప్రాముఖ్యత ఉంది ప్రవక్త (స) ఆదేశం:- అల్లాహ్ ఇలా ఆదేశిస్తాడు ఓ ఆదమ్ కుమారా ! దిన ప్రారంభంలో నా కొరకు నాలుగు రకాతులు చదువు సాయంత్రం వరకు నేను నీ సమస్యలన్నిటికి పరిష్కారంగా ఉంటాను (తిర్మిజి-475)

చాష్త్ నమాజును సూర్యోదయం అయిన గంట తరువాత చదవటమే ఉత్తమం.

# సలాతుల్ ఇస్తిఖారహ్

ఒకవేళ ఎవరైనా ఏదైనా ముఖ్య విషయంలో సందిగ్ధంలో పడి ఉంటే మేలైనదేదో స్పష్టం కాకపోతే వాటి విషయంలో తప్పకుండా ఇస్తిఖారా చేయాలి రెండు రకాతులు నఫిల్ నమాజులు చేసి ఈ దుఆ పఠించాలి :-

اَللّٰهُمَّ اِنِّیۡ اَسۡتَخِیۡرُکَ بِعِلۡمِکَ وَاَسۡتَقۡدِرُکَ بِقُدۡرَتِکَ وَاَسۡئَلُکَ
مِنۡ فَضۡلِکَ الۡعَظِیۡمِ فَاِنَّکَ تَقۡدِرُ وَلَا اَقۡدِرُ وَ تَعۡلَمُ وَلَا اَعۡلَمُ وَاَنۡتَ
عَلَّامُ الۡغُیُوۡبِ . اَللّٰهُمَّ اِنۡ کُنۡتَ تَعۡلَمُ اَنَّ هٰذَا الۡاَمۡرُ خَیۡرٌ لِّیۡ فِیۡ دِیۡنِیۡ
وَ مَعَاشِیۡ وَ عَاقِبَةِ اَمۡرِیۡ اَوۡ عَاجِلِ اَمۡرِیۡ وَاٰجِلِهٖ فَاقۡدِرۡهُ لِیۡ وَ یَسِّرۡهُ
لِیۡ ثُمَّ بَارِکۡ لِیۡ فِیۡهِ وَاِنۡ کُنۡتَ تَعۡلَمُ اَنَّ هٰذَا الۡاَمۡرَ شَرٌّ لِّیۡ فِیۡ دِیۡنِیۡ
وَ مَعَاشِیۡ وَ عَاقِبَةِ اَمۡرِیۡ اَوۡ عَاجِلِ اَمۡرِیۡ وَ اٰجِلِهٖ فَاصۡرِفۡهُ عَنِّیۡ وَ
اصۡرِفۡنِیۡ عَنۡهُ وَ اقۡدُرۡلِیَ الۡخَیۡرَ حَیۡثُ کَانَ ثُمَّ رَضِّنِیۡ بِهٖ (بخاری)

ఓ అల్లాహ్ ! నేను నీజ్ఞానం ద్వారా మేలును అర్థిస్తున్నాను. నీ దివ్య శక్తి ద్వారా శక్తిని అర్థిస్తున్నాను ఇంకా నిన్ను విశాల ఉపాధిని అర్థిస్తున్నాను. నిస్సందేహంగా నీవే సర్వశక్తివంతుడవు. నేను ఏ మాత్రం శక్తిలేని వాడిని. నీవు సర్వజ్ఞుడివి, నేను ఏ మాత్రం జ్ఞానం లేనివాడిని, ఇంకా అగోచర విషయాలన్ని తెలిసినవాడవు నీవే.



ఓ అల్లాహ్! నీ దృష్టిలో ఈ కార్యం నా ఇహపరాల రిత్యా పరిణామాల రిత్యా నాకు శ్రేయస్కరమయినదైతే దాన్ని నాకు ప్రసాదించుదానిని నాకు సులభసాధ్యమైనదిగా. శుభకరమైనదిగా చెయ్యి ఒకవేళ నీ దృష్టిలో కార్యం నా ఇహపరాల రీత్యా, పరిణామాల రిత్యా కీడు చేకూర్చేదైతే, ఆ కార్యాన్ని నాకు దూరం చెయ్యి. దాన్నుండి నన్ను కాపాడు. నా శ్రేయోశుభాలు ఉన్నదాని నాకు ప్రసాదించు తరువాత దాన్ని నాకు లాభకరమైనదిగా చేయి, ఇంకా దాని పట్ల నాలో తృప్తిని జనింపజేయ్యి. (బుఖారీ 2382)

ఇస్తిఖారహ్ తరువాత దేని పట్ల సంతృప్తి కలిగితే దాన్నే అనుసరించాలి. మొదటి నుండి ఒక నిర్ణయం కలిగి ఉండి ఇస్తిఖారా తర్వాత కూడా దాన్నే అనుసరిస్తే అది ఇస్తిఖారాఅవదు. ఇస్తిఖారహ్ అంటే మొదటి నిర్ణయించుకున్న దానికి వ్యతిరేకంగా మరొకటి మనసులో మెదిలితే, పాత నిర్ణయాలన్నింటిని మార్చుకోవాలి.

# సలాతుత్తస్‌బీహ్

సలాతుత్తస్‌బీహ్ గురించి ప్రామాణిక హదీసుల్లో పేర్కొనడం జరిగింది. ఒకసారి ప్రవక్త (స) అబ్బాస్ (ర)తో ఇలా అన్నారు. చిన్నాన్నగారూ ! నేను మీకు ఒక ముఖ్య ఆరాధనను గురించి బోధిస్తాను. దాన్ని ఆచరిస్తే అల్లాహ్ (త) మీ పాపాలన్నింటినీ అంటే చేసినవి, ఇంకా చేయనివి, పాతవి, కొత్తవి, పొరపాటున చేసినవి, కోరిచేసినవి, పెద్దవి చిన్నవి, రహస్యంగా, బహిరంగంగా చేసినవి మొదలైన వాటన్నింటినీ క్షమించివేస్తాడు.

**సలాతుత్తస్ బీహ్ చదివే పద్ధతి** :- నాలుగు రకాతులు చదవాలి ప్రతి రకాతులో సూరహ్ ఫాతిహా పఠించాలి. సూరహ్ ఫాతిహా తరువాత ఏదైనా సూరహ్ పఠించాలి.

ఆ తరువాత - سُبۡحَانَ اللّٰهِ وَالۡحَمۡدُلِلّٰهِ وَلَآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَاللّٰهُ اَکۡبَرُ (ابوداؤد صحیح' ۱۲۹۷)

సుబ్‌హానల్లాహ్, వల్ హమ్‌దు లిల్లాహ్, వలాయిలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అని 15 సార్లు పఠించండి. ఆ తరువాత రుకూలోకి వెళ్లండి. రుకూలో ఈ నాలుగు పదాలనే 10 సార్లు పఠించండి. ఆ తరువాత రుకూ నుండి తల ఎత్తి వీటినే 10 సార్లు పఠించండి. ఆ తరువాత సజ్దాలో వెళ్లి 10 సార్లు పఠించండి. ఆ తరువాత సజ్దా నుండి తల ఎత్తి 10 సార్లు పఠించండి. ఆ తరువాత సజ్దాలోకి వెళ్ళి 10 సార్లు పఠించండి. ఆ తరువాత సజ్దా నుండి తల ఎత్తి 10 సార్లు పఠించండి. ఇవన్ని ఒక రకాతులో పఠించబడే తస్బీహ్‌లు మొత్తం 75 అవుతాయి ఇదే విధంగా 4 రకాతుల్లోనూ పఠించండి. మీకు సాధ్యమైతే రోజుకు ఒకసారైనా చదవండి. రోజు చదివే తీరికలేకపోతే ప్రతి శుక్రవారం చదవండి. ప్రతి శుక్రవారం కూడా వీలు లేకపోతే సంవత్సరానికి ఒక్క సారైనా చదవండి. సంవత్సరానికి ఒక్క సారైనా వీలు కాకపోతే జీవితంలో ఒక్క సారైనా చదవండి.

(అబూదావూద్ సహి 1297, తిర్మిజ సహిహ్ 481, 482)

# గ్రహణ నమాజ్‌లు

సూర్య చంద్రులకు గ్రహణం పట్టినపుడు పురుషులూ, స్త్రీలూ అందరూ గ్రహణ నమాజ్‌లను సామూహికంగా అచరించటం. సున్న తెముఅక్కదా అంటే ప్రవక్త (స) ప్రత్యేక సాంప్రదాయం, ఈ నమాజ్ కొరకు ప్రజల్లో ప్రత్యేకంగా ప్రకటించాలి.

**గ్రహణ నమాజ్‌ల పద్ధతి** :- రెండు రకాతులు చదవాలి ప్రతి రకాతులో కనీసం రెండు లేదా మూడు రుకూలు పఠించాలి. ఇతర వివరాలన్ని ఆయిషహ్ (ర) హదీసు ద్వారా తెలుస్తాయి.

ఆయిషహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) కాలంలో సూర్య గ్రహణం సంభవిస్తే ప్రవక్త (స) మస్జిదుకు వచ్చారు. ప్రజలు ఆయన వెనుక పంక్తులుగా నిలబడ్డారు. ప్రవక్త (స) నమాజ్ కొరకు నిలబడి అల్లాహు అక్బర్ అని అన్నారు. చాలా దీర్ఘంగా ఖిరాఅత్ చేశారు. ఆ తరువాత అల్లాహు అక్బర్ అని అన్నారు. చాలా దీర్ఘమైన ఖిరా అత్ చేశారు. ఆ తరువాత అల్లాహు అక్బర్ అని అన్నారు చాలా దీర్ఘమైన రుకూ చేశారు. ఆయన ఖిరాఅత్ కంటే కొంత తక్కువగా ఉండేది. ఆ తరువాత రుకూ నుండి తల ఎత్తారు సమి అల్లాహులిమన్ హమిదహ్ రబ్బనా వలకల్ హమ్ద్ అని నిటారుగా నిల్చున్నారు. మళ్లీ చాలా దీర్ఘమైన ఖిరాఅత్ చేశారు. అది మొదటి ఖిరాఅత్ కంటే కొంత తక్కువగా ఉండేది. మరల అల్లాహు అక్బర్ అని పలికి రుకూలోనికి వెళ్ళారు. ఇది మొదటి రుకూ కంటే చిన్నదిగా ఉండేది. మరల సమిఅల్లాహు లిమన్ హమిదహ్ రబ్బనా వలకల్ హమ్ద్ అన్న తరువాత సజ్దా చేశారు. చివరి రకాత్‌లో ఇదే విధంగా చేశారు. ఈ విధంగా 2 రకాతులలో 4 రుకూలు, 4 సజ్దాలు చేశారు.

సలామ్ పలకడానికి ముందే సూర్య గ్రహణం తొలగిపోయింది. ఆ తరువాత ప్రవక్త (స) నిలబడి ఖుత్బా (ప్రసంగం) ఇచ్చారు. అల్లాహ్ స్తోత్రం తర్వాత ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.

సూర్యుడు, చంద్రుడు అల్లాహ్ చిహ్నాలలోని రెండు చిహ్నాలు, ఇతరుల జీవ న్మరణాల వల్ల వాటికి గ్రహణం పట్టదు. వాటికి గ్రహణం పట్టినప్పుడు త్వరగా వెళ్లి నమాజ్ చదవడం ప్రారంభించండి. (బుఖారీ, ముస్లిమ్)

గ్రహణం పట్టినప్పుడు దుఆ, తక్‌బీర్, ఇస్ తిగ్‌ఫార్, దాన ధర్మఆలు చేయాలి. (బుఖారీ)



# ఇస్‌తిస్‌ఖా నమాజ్

1. కరువు కాటకాలు సంభవించినపుడు, వర్షం కోరుతూ ప్రార్థించేందుకు ఇస్‌తిస్‌ఖా నమాజ్ చదవడం ప్రవక్త (స) సాంప్రదాయం.
2. పట్టణం వెలుపల మైదానంలో దీన్ని చదవాలి.
3. సాధారణ దుస్తుల్లో ఈ నమాజ్ కొరకు బయలుదేరాలి.
4. ఈ నమాజ్‌లో అజాన్, ఇఖామతు రెండూ పలుకరాదు.
5. రెండు రకాతుల్లోనూ ఖిరాఅత్ బిగ్గరగా చేయాలి. (ముస్నద్ అహ్మద్, ఇబ్నెమాజ హసన్ 1266)
6. ఇస్‌తిస్‌ఖా నమాజ్‌ను ప్రొద్దెక్కిన తర్వాత ఆచరించాలి.
7. ముందు రెండు రకాతులు ఆచరించాలి. ఆ తరువాత ఖుత్బా ఇవ్వాలి. (బుఖారీ, ముస్లిమ్)
8. చివరగా సామూహికంగా దుఆ చేయాలి. ఇమాము దుఆ చేస్తూ ఉండాలి. ప్రజలు ఆమీన్ అని పలుకుతూ ఉండాలి. (బుఖారీ, ముస్లిమ్)
9. దుఆలో చేతులు చాచి ఎత్తాలి. అరచేతులు పైకి ఉండాలి. (అబూదావూద్ సహి 1167, 1168, 1171)
10. దుప్పటిని తిరగవెయ్యాలి అంటే కుడి మూల ఎడమవైపుకు, ఎడమమూల కుడివైపుకు మార్చాలి. (అబూదావూద్ సహిహ్ 1166, 1167 అహ్మద్)
11. ఇస్ తిస్ ఖా నమాజ్ సందర్భంగా దాన ధర్మాలు, దుఆలు, క్షమాపణ కోరటం మొదలైనవి చేస్తూ ఉండాలి. (అబూదావూద్ సహిహ్ 1170)

**ఇస్‌తిస్‌ఖా దుఆ**:- ఇస్‌తిస్‌ఖా దుఆ ఇమామ్‌తో పాటు సామూహికంగా కూడా చేయవచ్చును. ఇతర సమయాల్లో ఒంటరిగా లేదా జుమ ఖుత్బాలో లేదా ఇతర నమాజ్‌ల తర్వాత కూడా చేసుకోవచ్చును.

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ☆الرَّحْمٰنِ الرَّحِيْمِ☆مَالِكِ يَوْمِ الدِّيْنِ☆
لَا اِلٰهَ اِلَّا اللّٰهُ يَفْعَلُ مَا يُرِيْدُ اَللّٰهُمَّ لَا اِلٰهَ اِلَّا اَنْتَ اَنْتَ الْغَنِىُّ وَ نَحْنُ الْفُقَرَآءُ
اَنْزِلْ عَلَيْنَا الْغَيْثَ ، وَاجْعَلْ مَا اَنْزَلْتَ اِلَيْنَا قُوَّةً وَّ بَلَاغًا اِلٰى حِيْنٍ (ابو داؤد،حسن ١١٧٣)

ఇంకా ఇతర దుఆలు కూడా చాలా ఉన్నాయి. (అబూదావూద్ హసన్ 1173)

# జనాజా నమాజ్

**రోగి మరియు మృతుని గురించి :-**

1. మరణావస్థలో ఉన్న రోగిని "లాయిలాహ ఇల్లల్లాహ్" పలకమని ప్రోత్సహిస్తూ ఉండాలి. (ముస్లిమ్)
2. మరణావస్థలో ఉన్న రోగి తలవద్ద సూరహ్ యాసీన్ పఠించాలి. (ముస్నద్ అహ్మద్, ఇబ్నెమాజ జయీఫ్ 1448)
3. మరణవార్త విని ఇన్నాలిల్లాహివ ఇన్నాఇలైహి రాజిఊన్ అని పలకాలి. (ముస్లిమ్)
4. మరణవార్త విని బిగ్గరగా ఏడ్వడం, వివరించడం, బట్టలు చింపుకోవడం నిషిద్ధం. (ముస్లిమ్)
5. మూడు రోజుల కంటే అధికంగా సంతాపం వ్యక్తం చేయడం నిషిద్ధం అయితే స్త్రీ తన భర్త మరణం పట్ల నాలుగు నెలల పది రోజుల వరకు శోకాన్ని వ్యక్తపరచవచ్చు. ఇందులో ఆమె ఎటువంటి ఆలంకరణకు అందచందాలకు పాల్పడరాదు. (ముస్లిమ్)
6. మరణం సంభవించిన వారి ఇంటికి ఇరుగు పొరుగు వారు అన్న పానియాలు సమకూర్చి పంపాలి. కొంత ఓ దార్చినట్టవుతుంది. (అబూదావూద్ హసన్ 3132, తిర్మిజి హసన్ 998)
7. మరణం సంభవించిన ఇంటి వారి తరపున ప్రజలకు అన్నం తినిపించటం నిషిద్ధం. (ఇబ్నెమాజ, సహి 1612)

**మృతుని స్నానం చేయించే పద్ధతి:**

1. స్నానం చేయించడానికి ముందు చేతికి గ్లౌజులు ధరించాలి. లేదా గుడ్డకట్టుకోవాలి. దానివల్ల మర్మాంగాన్ని తాకటం జరుగదు.
2. స్నానం చేయించేటప్పుడు శవాన్ని కప్పి ఉంచాలి వీలయితే శవాన్ని భూమికి కొంత ఎత్తుగా ఉంచి స్నానం చేయించాలి.
3. ముందు శరీరాన్నంతా ఒకసారి నీటితో తడపాలి.
4. శవాన్ని కొద్దిగా నొక్కితే మంచిది. దానివల్ల మలమూత్రాలు వెలువడుతాయి.
5. నమాజ్‌కు చేసినట్లు వుజూ చేయించాలి.
6. ఆ తరువాత మూడు సార్లు పరిశుభ్రమైన నీటితో స్నానం చేయించాలి. వీలయితే అయుదుసార్లు, ఏడుసార్లు కూడా చేయించవచ్చును.



7. స్త్రీ అయితే జడవిప్పి మూడు జడలుగా విభజించి వాటిని వీపుపై ఉంచాలి.
8. స్నానం చేయించిన తర్వాత ఎండుగుడ్డతో శరీరాన్ని తుడవాలి.
9. శరీరంపై సుగంధ ద్రవ్యాలు పులమాలి. కర్పూరాన్ని కూడా వెదజల్లాలి.
10. పురుషుడు తన భార్యకు స్త్రీ తన భర్తకు స్నానం చేయించవచ్చును. (అబూదావూద్, ఇబ్నెమాజహసన్ 1464, 1465)

**కఫన్ :-**

1. కఫన్ (శవవస్త్రం) మంచిదై, పరిశుభ్రంగా ఉండాలి. (తిర్‌మిజి-995)

2. కఫన్ తెల్లగా ఉండాలి. (తిర్‌మిజి సహి 994)

3. సుగంధ ద్రవ్యాలు కలిగి ఉండాలి. (ముస్నద్ అహ్మద్, హకీమ్)

4. పురుషులకు 3 వస్త్రాలు, స్త్రీలకు 5 వస్త్రాలు ఉండాలి. (బుఖారీ, ముస్లిమ్)

5. ఒకవేళ మృతుడు ఆస్తి వదిలి వెళితే అతని ధనం నుండి కఫన్, ధఫన్‌ల ఏర్పాటు చేయాలి. అనాథల కఫన్ దఫన్‌లలో స్థానిక ముస్లింలందరూ పాలు పంచుకోవాలి అది వారి బాధ్యత.

**జనాజా నమాజ్:-**

1. మృతుని పై జనాజా నమాజ్ చదవడం ఫర్‌జే కిఫాయ. (అబూదావూద్ 3/155) (ఇబ్నెమాజ 2/950)
2. జనాజా నమాజ్‌లో పాల్గొన్న వారికి ఒక ఖీరాతు పుణ్యం లభిస్తుంది. ఇంకా దఫన్ (ఖననం) లో పాల్గొనే వారికి రెండు ఖీరాతుల పుణ్యం లభిస్తుంది. (ఖీరాత్ అంటే ఒక కొండతో సమానం) (బుఖారీ 2/90, ముస్లిమ్ 1/652)
3. జనాజా నమాజ్‌కు సంకల్పం తప్పనిసరి, మనసులో సంకల్పించుకోవాలి.
4. ఇతర నమాజ్‌లకు తప్పనిసరి విషయాలన్ని జనాజా నమాజ్‌కు తప్పని సరి అంటే పరిశుభ్రత, వుజూ, ఖిబ్లాకు అభిముఖం,వస్త్రధారణ, అయితే జనాజా నమాజ్‌కు ఇతర నమాజుల్లా నిర్ణీతసమయం లేదు. కాని సూర్యోదయ, అస్తమయాలలో, మిట్ట మధ్యాహ్నం వేళ జనాజా నమాజ్ చదవడం, ఖననం చేయడం నిషిద్ధం.
5. జనాజ నమాజ్ కొరకు నాలుగు తక్‌బీర్లు తప్పనిసరి. (ముస్లిమ్ 1/655, బుఖారీ 2/91)

6. తీసుకుపోతున్న శవాన్ని చూచి నిల్చోవటం తప్పనిసరి కాదు. ఒకవేళ ఎవరైనా నిలబడితే మంచిదే, నిలబడక పోయినా ఏం ఫర్వాలేదు.
(ముస్లిమ్ 1/660, 661, బుఖారీ 2/86)

7. మస్జిద్‌లో జనాజా నమాజ్ చదవవచ్చును. అయితే మస్జిదు బయట చదవడం ఉత్తమం. (ముస్లిమ్ 1/668, బుఖారీ 2/90)

8. పరోంగా జనాజా నమాజ్ చదవటం ధర్మ సమ్మతమే.

9. జనాజా నమాజ్‌లో బేసి పంక్తులుగా నిలబడాలి.

10. స్త్రీ శవమైతే ఇమాము ఆమె మధ్య భాగంలో నిలబడతాడు. పురుష శవం అయితే ఇమాము అతని రొమ్ముకు ఎదురుగా నిలబడతాడు. (1214)

**జనాజా నమాజ్ పద్ధతి** :- మొదటి తక్‌బీర్ తరువాత చేతులేత్తి రొమ్ముపై చేతులు కట్టుకొని సూరహ్ ఫాతిహ్ దానితో పాటు ఏదైనా సూరహ్ పఠించాలి. రెండవ తక్ బీర్ తరువాత దరూదెషరీఫ్ పఠించాలి. మూడవ తక్‌బీర్ తర్వాత ఈ దుఆ పఠించాలి.

**اَللّٰهُمَّ اغْفِرْ لِحَيِّنَا وَ مَيِّتِنَا وَ شَاهِدِنَا وَ غَائِبِنَا وَ صَغِيْرِنَا وَ كَبِيْرِنَا وَ
ذَكَرِنَا وَ اُنْثَانَا اَللّٰهُمَّ مَنْ اَحْيَيْتَهُ مِنَّا فَاَحْيِهٖ عَلَى الْاِسْلَامِ وَمَنْ تَوَفَّيْتَهُ
مِنَّا فَتَوَفَّهُ عَلَى الْاِيْمَان اَللّٰهُمَّ لَا تَحْرِمْنَا اَجْرَهُ وَ لَا تَفْتِنَّا بَعْدَهُ
( ابو داودصحيح ۳۲۰۱، ترمذى صحيح۱۰۲۴ )**

ఓ అల్లాహ్ ! మాలో సజీవంగా ఉన్నవారిని, మరణించిన వారిని, ఇక్కడ ఉన్న వారిని లేనివారిని చిన్నవారినీ పెద్దవారినీ స్త్రీలనూ పురుషులనూ అందరినీ క్షమించు ఓ అల్లాహ్ మాలో సజీవంగా ఉంచిన వారిని విశ్వాసస్థితిలోనే మరణం ప్రసాదించు. ఓ అల్లాహ్ ! ఈ మృతుని పుణ్యానికి మమ్మల్ని దూరం చెయ్యకు. ఇతని తరువాత మమ్మల్ని పరీక్షకు గురిచెయ్యకు. (అబూదావూద్ సహి 3201 సహి 3201, తిర్‌మిజి)

ఇవే కాక ఇంకా అనేక దుఆలు ఉన్నాయి. వాటిని కంఠస్థం చేయాలి. నాల్గవ తక్ బీర్ తరువాత సలామ్ పలకాలి. నోట్ :- చిన్న పిల్లల జనాజా నమాజ్‌లో ఈ దుఆను కూడా పఠించాలి. **اَللّٰهُمَّ اجْعَلْهُ لَنَا سَلَفاً وَ فَرَطاً وَّ ذُخْرًا وَّ اَجْرًا ( بخارى )**

ఓ అల్లాహ్ ! ఈ పిల్లవాణ్ణి మా కంటే ముందుగా పోయే వానిగా మా పుణ్య ఫలాలకు దోహదకారిగా చేయి.



**తద్ సీన్ (ఖననం) :-**

1. మృతుని కాళ్ళవైపు నుండి సమాధిలోనికి దించాలి.(అబూదావూద్ సహి 3211)

2. సమాధిలో శవాన్ని ఖిబ్లావైపు త్రిప్పాలి, కట్టిన వస్త్రాన్ని విప్పివేయాలి. ఇంకా **"బిస్మిల్లాహి వ అలా మిల్లతి రసూలిల్లాహి"** అని పలికి నేలపై ఉంచాలి.
(అబూదావూద్ 3213, తిర్‌మిజి)

3. శవం తలవైపు నుండి ప్రజలు మూడు పిడికిళ్ల మట్టిని వేయాలి. పిడికిలి మట్టి వేసేటప్పుడు. (ఇబ్నెమాజసహి 1565)

**مِنْهَا خَلَقْنٰكُمْ وَ فِيْهَا نُعِيْدُكُمْ ، وَ مِنْهَا نُخْرِجُكُمْ تَارَةً اُخْرٰى (طٰهٰ:۵۵)**

"మిన్‌హా ఖలఖ్ నాకుమ్ వఫీహా నుయీదుకుమ్ వమిన్‌హా నుఖ్‌రిజుకుమ్ తారతన్ ఉఖ్‌రా" అని పలకడం ఏ ప్రామాణిక హదీసులోనూ పేర్కొనబడలేదు.

4. సమాధి నేలకంటే ఒక జానెడు ఎత్తుగా ఉండాలి. (అబూదావూద్ 421, ఫిల్‌మరాసిల్, సహిహ్‌ఇబ్నె హిబ్బాన్ 2160, బైహఖీ హసన్ (3/40)

5. సమాధిని గచ్చుగా చేయరాదు లేదా దానిపై శిలాఫలకాలు అమర్చడం లేదా సమాధిపై కూర్చోవడం నిషిద్ధం. (బుఖారీ)

6. శవాన్ని ఖననం చేసిన తర్వాత మృతుని క్షమాపణ కొరకు దుఆ చేయాలి.
(అబూదావూద్ 3221)

**అభ్యాసం : 1. జనాజ నమాజ్ ఆచరణ దాని దుఆలను కంఠస్తం చేయండి.**

## సమాధులను సందర్శించుట

1. పురుషులు సమాధులను సందర్శించుట అభిలషనీయం మరియు ప్రవక్త (స) సాంప్రదాయం. (ముస్లిమ్)

2. స్త్రీలు సమాధులను సందర్శించుట నిషిద్ధం, ప్రవక్త (స) సమాధులను సందర్శించే స్త్రీలను శపించారు. (అహ్‌మద్, తిర్‌మిజి 1056, ఇబ్నెమాజ హసన్ 1576)

3. శ్మశానంలో ప్రవేశించేటప్పుడు ఈ దుఆ పఠించాలి.

**اَلسَّلَامُ عَلَيْكُمْ اَهْلَ الدِّيَارِ مِنَ الْمُؤْمِنِيْنَ وَالْمُسْلِمِيْنَ وَ اِنَّا اِنْشَآءَ
اللّٰهُ بِكُمْ لَلَاحِقُوْنَ نَسْئَلُ اللّٰهَ لَنَا وَ لَكُمُ الْعَافِيَةَ( مسلم)**

ఈ ఊరిలో నివసించే దైవ విధేయులైన ఓ విశ్వాసులారా ! మీపై శాంతి నెలకొనుగాక ! దైవం తలచుకుంటే మేము కూడా అతి త్వరలో మిమ్మల్ని కలుసుకుంటాం. మేము మీ కొరకు మా కొరకు అల్లాహ్‌ను క్షేమాన్ని అర్థిస్తాము. (ముస్లిమ్)

# జకాత్

1. జకాత్ ఇస్లామ్ ముఖ్య విధుల్లోని ఒక విధి.

2. జకాత్ మదీన మునవ్వరలో 2 వ హిజ్రీలో విధి అయింది.

3. జకాత్ అంటే పెరుగుదల, పరిశుద్ధత, శుభం అని అర్థం.

4. ఇస్లామ్‌లో నిర్ణీత ధన సంపదలు గల వారు తమ ధనం నుండి అల్లాహ్ హక్కుగా భావించి పేదలకు, అగత్య పరులకు ఇవ్వటాన్ని జకాత్ అంటారు.

5. ఖుర్ఆన్ మజీద్‌లో 82 చోట్ల జకాత్‌ను నమాజ్‌తో పాటు పేర్కొనడం జరిగింది.

6. దీన్ని ఆదేశిస్తూ అల్లాహ్ (త) ఇలా ఉపదేశించాడు.

وَاَقِيُمواُ الصَّلاۃَ وَآتواُ الزَّكَاةَ وَارُكَعُوُا مَعَ الرَّاكِعِيُنَ ( البقره : ۴۳)

వ అఖీముస్సలాత వ ఆతుజ్జకాత వర్‌కఊ మఅర్రాకియీన్

నమాజును స్థాపించండి. జకాత్ చెల్లించండి వినమ్రత పాటించే వారితో పాటు మీరూ వినమ్రులై తలవంచండి. (అల్‌బఖరహ్ - 43)

7. ప్రవక్త (స) ఇలా ఆదేశించారు :-

اِنَّ اللّٰہَ قَدِ افُتَرضَ عَلَيُهِمُ صَدَقَةً توُخَذُ مِنُ اَغُنِيَائِهِمُ وَ تُرَّدُ اِلى فُقُرَائِهِمُ ( بخاری و مسلم)

నిశ్చయంగా అల్లాహ్ (త) దాన ధర్మాలను మీపై విధించాడు. అది ధనవంతుల వద్ద నుండి వసూలు చేయబడుతుంది. పేదలలో పంచివేయబడుతుంది. (బుఖారీ, ముస్లిమ్)

8. ఈహదీసులో జకాత్‌ను సద్‌ఖాగా పేర్కొనడం జరిగింది. అంటే జకాత్‌ను సద్‌ఖా అని కూడా అంటారు.

**జకాత్ చెల్లించడం వల్ల లాభాలు:-**

1. అల్లాహ్ (త) సద్‌ఖా, జకాత్ తీయబడిన ధనంలో పెరుగుదల, శుభం ప్రసాదిస్తాడు. يَمُحَقُ اللّٰهُ الُرِّبَا وَيُرُبِیُ الصَّدَقَاتِ (البقره: ۲۷۵)

యమ్‌హ ఖుల్లా హుర్రిబా వయుర్ బిస్సదఖాతి
అల్లాహ్ (త) వడ్డీని నాశనం చేస్తాడు, దాన ధర్మాలను పెంచి అధికం చేస్తాడు. (అల్‌బఖరహ్ - 275)



وَمَا آتَيُتُم مِّن رِّباً لِّيَرُبُوَ فِیٓ اَمُوَالِ النَّاسِ فَلَا يَرُبُو عِندَ اللّٰهِ وَمَا آتَيُتُم مِّن زَكَاةٍ تُرِيُدُونَ وَجُهَ اللّٰهِ فَاُوُلَئِكَ هُمُ الُمُضُعِفُونَ ( الروم: ۳۹ )

వమాఅతయ్‌తుమ్ మిర్రిబల్ లియర్‌బువా ఫీ అమ్‌వాలిన్ నాసి ఫలా యర్బు ఇన్దాల్లాహి. వమాఅతయ్‌తుమ్ మిన్ జకాతిన్ తురీదూన వజ్‌హల్లాహి ఫఉలాయిక హుముల్ ముజ్‌యిఫూన్ .

మీరు జకాతు చెల్లిస్తున్నది అల్లాహ్ ప్రసన్నతను పొందడానికే దానిని చెల్లించేవారే వాస్తవంగా తమ సంపదను వృద్ధి పరచుకుంటారు. (సూరహ్ అర్రుమ్ 39)

2. ప్రవక్త (స) ప్రమాణం చేసి ఇలా ఉపదేశించారు:-

ما نقص مال عبد من صدقة ( ترمذی صحیح ۲۴۲۵)

దాన ధర్మాలు చేయటం వల్ల ధనం తరగదు (తిర్మీజి,సహిహ్ 2325)

الز كاة قنطرة الاسلام حضوا ا امو الكم بالز كاة( بيهقی)

3. జకాత్ ఇస్లామ్ యొక్క వంతెన లాంటిది (బైహఖీ)

4. మీ ధన సంపదలను జకాత్ చెల్లించి రక్షించుకోండి.

5. జకాత్ చెల్లించబడిన ధనం సురక్షితంగా, పరిశుభ్రంగా ఉంటుంది.

6. జకాత్ చెల్లించే వాడు పిసినారి తనానికి దూరమై దాన ధర్మాలు చేసేవాడుగా మారిపోతాడు.

## జకాత్ చెల్లించనివారికి కఠిన హెచ్చరికలు

జకాత్ విధి అయిన తర్వాత కూడా పిసినారితనం వల్ల, ధన లాలస వల్ల తమ ధన సంపదల నుండి జకాత్ చెల్లించని వారికి క్రింది విధంగా శిక్షించడం జరుగుతుంది.

1. తీర్పు దినం నాడు వారి ధన సంపదలను నరకాగ్నిలో కాల్చి వారి నొసలు, ప్రక్కలు వీపులకు వాతలు పెట్టబడును అంతే కాక, మీరు కూడ బెట్టిన ధనం యొక్క రుచి చూడండి అని చీవాట్లు కూడా పెట్టటం జరుగుతుంది.
2. వారి ధన సంపదలను కంఠాహారాలుగా మార్చి వారి మెడలలో వేయడం కూడా జరుగుతుంది.
3. జకాత్ చెల్లించబడని ధనాన్ని విషసర్పంగా మార్చి ఆ పిసినారి మెడలో వేయడం జరుగుతుంది. అది అతని ముఖానికి రెండు వైపుల కాటేస్తూ ఉంటుంది. ఇంకా నేను నీ సంపదనే అని అంటూ ఉంటుంది. (బుఖారీ, ముస్లిమ్)

4. జకాత్ చెల్లించకపోవటం వల్ల వర్షం కురవటం ఆగిపోతుంది.

(బైహఖీ 6/485)

**జకాత్ చెల్లించని వారు:-**

1. జకాత్ ఇస్లాం యొక్క ముఖ్యమైనవిధి దీన్ని తిరస్కరించినవారు ఇస్లాంపరిధి నుండి తొలగిపోతారు అయితే ఇది విధి అని స్వీకరించిన తర్వాత కూడా చెల్లించడానికి నిరాకరించిన వారు శిక్షార్హులు ఇటువంటి వారి నుండి బలవంతంగా జకాత్ వసూలు చేయడం ముస్లిముల నాయకుడి బాధ్యత.

**జకాత్ చెల్లించవలసిన వారు:-**

1. నిర్ణీత ధన సంపదల్లో దేన్నయినా కలిగిఉన్న ఒక స్వతంత్ర ముస్లిమ్‌పై జకాత్ చెల్లించడం తప్పనిసరి.
2. ఒక వ్యక్తి యొక్క అవసరాలన్ని తీరి మిగిలి ఉన్న ధనం నుండి జకాత్ చెల్లించాలి. ఉదా:- అన్నపానీయాలు, వస్త్రాలు, నివాసం, వాహనం, పనిచేసే అత్యవసర సామాన్లు మొదలైనవి.
3. ఆ ధనంపై ఒక సంవత్సరం గడిచి ఉంటే అప్పుడు దానిపై జకాత్ విధి అవుతుంది.
4. ఒకవేళ ధనం అప్పుల్లో చిక్కుకొని ఉండి, అవి ఇప్పుడు వసూలు అయ్యే సూచనలు లేకపోతే, అవి వసూలు అయినప్పుడే దాని జకాత్ చెల్లించాలి. ఒకవేళ ఎప్పుడైనా తీసుకోగలస్థితిలో ఉంటే దానిపై జకాత్ విధి అవుతుంది.
5. ఒకవేళ అప్పు చెల్లించడం తప్పనిసరి అయి ఉంటే, అప్పునిర్ణీత ధనం కంటే అధికంగా ఉంటే, లేదా అప్పువల్ల ధనం నిర్ణీత ధనంకంటే తగ్గిపోతే ఇటువంటి సందర్భాల్లో జకాత్ చెల్లించడం తప్పనిసరి కాదు.
6. ఒకవేళ వెండి, బంగారాలు నిర్ణీత ధనానికి సమానంగా ఉంటే వాటిపై ప్రతి సంవత్సరం జకాత్ తప్పనిసరి అవుతుంది.

జకాత్ నిర్ణీత ధనం :-క్రింద పేర్కొనబడిన ధన సంపదలలో జకాత్ విధించబడింది.

1. బంగారం 2. వెండి 3. వ్యవసాయం, పండ్లు 4. వ్యాపార సామాగ్రి 5. మేసే జంతువు. 6. గనుల నుండి తీయబడే పదార్థాలు 7. నిధులు

**ఎంత ధనంపై ఎంత చెల్లించాలి?:-**

1. బంగారం లేదా బంగారు ఆభరణాలు 85 గ్రాములు. దీనికంటే తక్కువగా ఉన్న బంగారం, బంగారు ఆభరణాలపై జకాత్ లేదు.



2. వెండి 595 గ్రాములు.
3. వెండి బంగారాలలో $2^1/_2$ శాతం జకాత్ విధి అవుతుంది.
4. పంటల్లో 5 వసఖ్‌లు అంటే 30 సాఅలు అంటే 653 కిలో గ్రాములు ఇంతకంటే తక్కువ పంటలో జకాత్ తప్పనిసరికాదు.
5. ఒకవేళ పంటలు వర్షపు నీరు లేదా నదుల, చెరువుల ద్వారా పండితే అందులో 10 వ వంతు జకాత్ చెల్లించాలి ఒకవేళ బోర్‌వెల్ ద్వారా, మోటార్ ద్వారా, శ్రమవల్ల పండితే అందులో 20 వ వంతు జకాత్ చెల్లించాలి. (బుఖారీ, ముస్లిమ్)

## అవ్ ఖాఫ్ ఆదాయంపై జకాత్

6. సొంత ఆస్తి పైనే జకాత్ విధించబడింది. ప్రజల ఉపయోగార్థం అంకితం చేసిన వాటిపై జకాత్ విధికాదు. మస్జిదులు, అనాధ శరణాలయాలు విద్యాలయాలు మొదలైన వాటిపై జకాత్ విధికాదు.

అల్లాహ్ ఆదేశం :-

اَنفِقُواْ مِمَّا رَزَقْنَاكُم (البقرہ: ٢٥٤) అన్‌ఫిఖూ మిమ్మా రజఖ్‌నాకుమ్

మేము మీకు ప్రసాదించిన సిరి సంపదల నుండి ఖర్చు పెట్టండి.

(అల్‌బఖరహ్ - 254)

7. తమ సంతానానికి ఇచ్చిన ఆస్తిపై కూడా జకాత్ విధించబడింది చివరికి అనాధల ఆస్తిపై కూడా జకాత్ విధించబడింది.

8. నిషిద్ధధనం సినిమాలు, వడ్డీ, దొంగతనం, దోపిడీ, వ్యభిచారం, లంచం మొదలైన వాటి ద్వారా లభించే సంపదనుండి జకాత్ స్వీకరించబడదు. ఎందుకంటే ఇదంతా నిషిద్ధధనం.

అల్లాహ్ ఆదేశం :- إِنَّمَا يَتَقَبَّلُ اللّهُ مِنَ الْمُتَّقِيْنَ (المائدہ: ٢٧)

ఇన్నమా యతఖబ్బలుల్లాహు మినల్ ముత్తఖీన్

దైవభీతి గల వారి మొక్కుబడులనే అల్లాహ్ స్వీకరిస్తాడు. (అల్‌మాయిదహ్-27)

ప్రవక్త (స) ఉపదేశం :- اِنَّ اللّٰهَ طَيِّبٌ لَا يَقْبَلُ اِلَّا طَيِّباً (مسلم ، كتاب الزكاة)

నిస్సందేహంగా అల్లాహ్ పరిశుద్ధుడు పరిశుద్ధ వస్తువులనే స్వీకరిస్తాడు. (ముస్లిమ్)

**మరో ఆదేశం** **لا يَقبلُ اللّٰهُ صَدقَةً مِنْ غَلُوْلٍ ( مسلم)**

అల్లాహ్ (త) మోసపూరిత ధనం నుండి దాన ధర్మాలను స్వీకరించడు. (ముస్లిమ్)

9. అప్పుగా ఇవ్వబడిన ధనంపై జకాత్ లేదు. ఇచ్చే వాడిపై, పుచ్చుకునేవాడిపై జకాత్ లేదు. ఆయిషహ్ (ర) ఇలా అన్నారు:

రుణంలో జకాత్ లేదు. **لَيْسَ فِى الدَّيْنِ زَكَوةٌ (المحلى)**

10. ప్రావిడెంట్ ఫండ్ లేదా బోనస్‌ల ధనంపై అవి చేజిక్కి, ఒక సంవత్సరం గడిచిపోయిన తరువాత విధి అవుతుంది.

11. వ్యాపార సామగ్రి జకాత్ విధి అవుతుంది. అల్లాహ్ ఆదేశం

**يَآ اَيُّهَا الَّذِيْنَ آمَنُوا اَنفِقُوا مِن طَيِّبَاتِ مَا كَسَبْتُمْ وَمِمَّا اَخْرَجْنَا لَكُم مِّنَ الاَرْضِ ( البقرة: ٢٦٧)**

యా అయ్యుహల్లజీన అమనూ అన్‌ఫిఖూ మిన్ తయ్యిబాతి మా కసబ్‌తుమ్ వ మిమ్మా అఖ్‌రజ్ నా లకుమ్ మినల్ అర్ జి

ఓ విశ్వాసులారా ! మీరు సంపాదించిన పరిశుద్ధ ధనం నుండి, మేము మీ కొరకు నేల నుండి ఉత్పత్తి చేసిన దాని నుండి ఖర్చు చేయండి. (అల్‌బఖరహ్ - 267)

**ప్రవక్త (స) ఆదేశం -:** **كَانَ رَسُوْلُ اللّٰهِ صَلىَّ اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَاْمُرُنَا اَنْ نُّخْرِجَ الصَّدَقَةَ مِمَّا نَعُدُ لِلْبَيْعِ ( ابوداؤد‘ضعيف ١٥٦٢ )**

హజ్రత్ సమురహ్ బిన్ జున్‌దుబ్ (ర) ఉల్లేఖన : ప్రవక్త(స) మా వ్యాపార సామగ్రి నుండి కూడా జకాత్ చెల్లించమని మమ్మల్ని ఆదేశించేవారు.
(అబూదావూద్, జయిఫ్ 1562)

వ్యాపార సామగ్రి నుండి జకాత్ తీసే పద్ధతి ఏమిటంటే సంవత్సరమున స్టాకునంతా లెక్కపెట్టి, ఇవ్వవలసింది తీసివేసి మిగిలిన దాంట్లో నుంచి 2 1/2 శాతం జకాత్‌గా చెల్లించాలి.

12. కంపనీల షేర్‌లో, ప్రభుత్వ, ఇతర కంపెనీల బాండ్‌లపై జకాత్ అవి చేజిక్కిన తర్వాతనే విధి అవుతుంది.



# పశు సంపదలో జకాత్

జంతువుల్లో రెండు రకాలు 1. మేసే జంతువులు 2. పెంపుడు జంతువులు

1. మేసే జంతువులపై జకాత్ విధించబడింది.

2. అయితే ఒంటే, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు మొదలైన వాటిని వ్యాపార ఉద్దేశ్యంతో పెంచడం జరుగుతుంది వీటిపై జకాత్ విధించబడింది.

3. అవసరాలకు అంటే వాహనంగా, నీళ్ళు తోడటానికి, సామాన్లు మోయడానికి వినియోగించే జంతువులపై జకాత్ విధికాదు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.

**لَيُسَ عَلَى الْعَوامِلِ صَدَقَةٌ ( ابوداؤد صحيح١٥٩٥ )**

వినియోగించే జంతువులపై జకాత్ నిషేధించబడింది. (అబూదావూద్ సహి 1595)

# ఒంటెల్లో జకాత్

| ఒంటెల సంఖ్య | చెల్లించవలసిన జకాత్ |
|---|---|
| 5-9 | ఒక మేక |
| 10-14 | 2 మేకలు |
| 15-19 | 3 మేకలు |
| 20-24 | 4 మేకలు |
| 25-35 | ఒక సంవత్సరం నిండిన ఆడ ఒంటె |
| 36-45 | రెండు సంవత్సరాలు నిండిన ఆడ ఒంటె |
| 46-60 | మూడు సంవత్సరాలు నిండిన ఆడ ఒంటె |
| 61-75 | నాలుగు సంవత్సరాలు నిండిన ఆడ ఒంటె |
| 76-90 | రెండు సంవత్సరాలు నిండిన రెండు ఆడ ఒంటెలు. (అబూదావూద్ 2/218) |
| 91-120 | మూడు సంవత్సరాలు నిండిన రెండు ఆడ ఒంటెలు. (అబూదావూద్ 2/218) |

## ఆవు గేదెల జకాత్

జకాత్‌లో ఆవు గేదెలకు ఒకే ఆదేశం వర్తిస్తుంది. రెంటి నిర్ణీత సంఖ్యలు క్రింద ఇవ్వబడ్డాయి.

1. ఆవులు గేదెలు 30 కన్నా తక్కువగా ఉంటే వాటిపై జకాత్ లేదు.

| | |
|---|---|
| 30-39 | ఒక సంవత్సరం నిండిన దూడ (ఆడలేక మగ) |
| 40-59 | ఒక సంవత్సరం నిండిన రెండు మగ దూడలు |
| 60-70 | రెండు సంవత్సరాలు నిండిన ఒక మగ దూడ, ఒక సంవత్సరం నిండిన మగ దూడ |
| 80 | రెండు సంవత్సరాలు నిండిన రెండు మగ దూడలు |
| 90 | ఒక సంవత్సరం నిండిన మూడు మగ దూడలు |
| 100 | రెండు సంవత్సరాలు నిండిన ఒక మగ దూడ ఒక సంవత్సరం నిండిన రెండు మగ దూడలు |
| 110 | రెండు సంవత్సరాలు నిండిన రెండు మగ దూడలు ఒక సంవత్సరం నిండిన ఒక మగ దూడ |
| 120 | రెండు సంవత్సరాలు నిండిన మూడు మగ దూడలు లేదా ఒక సంవత్సరం నిండిన నాలుగు మగ దూడలు |

## గొర్రెలు, మేకల్లో జకాత్

| | |
|---|---|
| 1-39 | జకాత్ లేదు |
| 40-120 | ఒక మేక |
| 121-200 | రెండు మేకలు |
| 201-399 | మూడు మేకలు |
| 400-499 | నాలుగు మేకలు |
| 500-599 | ఐదు మేకలు |

ఆ తరువాత ప్రతి వందకు ఒక మేక





**నగదు, వెండి బంగారాలపై జకాత్:-**

1. ఖుర్ఆన్‌లో నగదును వెండి బంగారాలుగా పేర్కొనడం జరిగింది. అందువల్లే జకాత్ ఈరెంటిపై విధించడం జరిగింది.

అల్లాహ్ ఆదేశం :-

وَالَّذِيْنَ يَكْنِزُونَ الذَّهَبَ وَالْفِضَّةَ وَلاَ يُنفِقُونَهَا فِىْ سَبِيْلِ اللّٰهِ فَبَشِّرْهُم بِعَذَابٍ اَلِيْمٍ ( التوبة: ٣٤)

వల్లజీన యక్‌నిజూ నజ్జహబ వల్‌ఫిజ్జత వలా యున్‌ఫిఖూనహా ఫీ సబీలిల్లాహి ఫబష్షిర్‌హుమ్ బిఅజాబిన్ అలీమ్

వెండి బంగారాలను ప్రోగు చేసి వాటిని దైవ మార్గంలో ఖర్చు పెట్టని వారికి వ్యధాభరితమైన శిక్షయొక్క శుభవార్తను అందజేయండి. (అత్తౌబహ్ - 34)

ఒక హదీసులో ఇలా ఉంది :-( مسلم) مَا مِنْ صَاحِبِ ذَهَبٍ وَّ لاَ فِضَّةٍ لَّا يُؤَدِّىْ مِنْهَا حَقَّهَا

వెండి బంగారాలు గలవాడు ఆరెంటి జకాతు చెల్లించకపోతే (ముస్లిమ్)

సాధారణంగా ధనం అంటే వెండి, బంగారు నాణాలే.

2. నిర్ణీత వంతు :- వెండి బంగారాలలో నలభయ్యోవంతు అంటే 2 1/2 శాతం ప్రవక్త (స) ఆదేశం :- ( مسند احمد ص:١٤٥ ) فى الرقة ربع العشر

వెండిలో నలభయ్యవ వంతు.

3. అయిదు ఊఖియాలకంటే తక్కువగా ఉన్న బంగారంలో జకాత్ లేదు.

(వరఖ్ - దిర్‌హమ్‌ల నాణాలు) (బుఖారీ,ముస్లిమ్)

ఒక ఊఖియ నలభై దిర్‌హమ్‌లకు సమానం.

ఈ విధంగా 15 ఊఖియాలంటే 200 దిర్‌హమ్‌లకు సమానం, అంటే వెండి 200 దిర్‌హమ్‌లకంటే తక్కువగా ఉంటే అందులో జకాత్ లేదు.

4. 20 దీనార్ల కంటే తక్కువగా ఉన్న బంగారంలో జకాత్ లేదు. 20 దీనార్లు బంగారం ఉంటే 1/2 దీనార్ జకాత్‌గా చెల్లించాలి. అబూదావూద్‌లో అలీ (ర) ఉల్లేఖన ఇలా ఉంది.

ఒకవేళ మీ వద్ద 200 దిర్‌హములు ఒక సంవత్సరం నుండి ఉండి ఉంటే వాటిలో నుండి ఐదు దిర్ హములు జకాత్ చెల్లించండి. అయితే బంగారు దీనార్లు 20 కి చేరనంతవరకు మీపై జకాత్ విధి కాదు ఒక వేళ మీ వద్ద 20 దీనార్లు ఉండి వాటిపై ఒక సంవత్సరం గడిచిపోతే సగం దీనార్ జకాత్‌గా చెల్లించండి.

5. నేటి ప్రామాణిక తూనికల ప్రకారం వెండి 595 గ్రాములు, బంగారం 85 గ్రాములు, అందువల్ల 595 గ్రాములు వెండి కలిగి ఉన్న వ్యక్తి అది ఏ రూపంలో ఉన్నా దాని ప్రస్తుత రేటు ప్రకారం 2 1/2 శాతం జకాత్ చెల్లించాలి. అదే విధంగా 85 గ్రాముల బంగారం కలిగి ఉన్న వ్యక్తి 2 1/2 శాతం జకాత్ చెల్లించాలి.

6. కరెన్సి నోట్లు:- ప్రస్తుతం వెండి బంగారాల స్థానంలో కరెన్సీ నోట్లు ఉన్నాయి. క్రింది విధంగా జకాత్ చెల్లించాలి.

నిర్ణీత ధనం :- 85 గ్రాముల బంగారం ఖరీదు నోట్లలో ఉంటే దాని నుండి రెండున్నర శాతం జకాత్‌గా చెల్లించాలి. అదే విధంగా 595 గ్రాముల వెండి ఖరీదు నోట్లలో ఉంటే 2 1/2 శాతం జకాత్ చెల్లించాలి.

7. వెండి బంగారాల ఆభరణాలపై జకాత్ చెల్లించాలి. అనేక ప్రామాణిక హదీసుల్లో ఆభరణాలపై జకాత్ చెల్లించాలని పేర్కొనడం జరిగింది.

**నిధులపై జకాత్ :-** భూమిలో కప్పబడి ఉన్న నిధులను ఇస్లామీయ పరిభాషలో రికాజ్ అంటారు ఇందులో నుండి అయిదవవంతు జకాత్ చెల్లించాలి. ఒక హదీసులో ఇలా ఉంది:-

فِیُ الرِّکَازِ الخُمُسُ ( بخاری و مسلم) రికాజ్‌లో అయిదవవంతు

(బుఖారీ ముస్లిమ్)

పంటలన్నిటిలో జకాత్ తప్పనిసరిగా చెల్లించాలి. దానిపై టాక్స్ ఉన్నా లేకపోయినా సరే.

అల్లాహ్ ఆదేశం :-

يَآ اَيُّهَا الَّذِيۡنَ آمَنُواۡ اَنفِقُواۡ مِن طَيِّبَاتِ مَا كَسَبۡتُمۡ وَمِمَّا اَخۡرَجۡنَا لَكُم مِّنَ الاَرۡضِ ( البقرة : ٢٦٧

యాఅయ్యుహల్లజీన ఆమనూ అన్‌ఫిఖూ మిన్ తయ్యిబాతి మాకసబ్ తుమ్ వమిమ్మా అఖ్‌రజ్‌నా లకుమ్ మినల్ అర్ జి

ఓ విశ్వాసులారా! మీరు సంపాదించిన పరిశుద్ధధనం నుండి, మేము మీ కొరకు నేల నుండి ఉత్పత్తి చేసిన దానిలో నుండి ఖర్చు చేయండి. (అల్‌బఖరహ్ - 267)



# జకాత్‌ను పొందేవారు

ఖుర్ఆన్‌లోని సూరహ్ తౌబ 6 వ వాక్యం దృష్ట్యా ఈ క్రింద పేర్కొనబడిన వ్యక్తులు జకాత్ దానానికి అర్హులు.

**1. బిచ్చగాళ్ళు :-** అంటే తాము స్వయంగా తన ఆహారాన్ని సంపాదించలేరు. తమ అవసరాలకు ఇతరులపై ఆధారపడేవారు.

**2. నిరుపేదలు :-** కష్టపడినా తమ అవసరాలు తీరక్క ఇతరులపై ఆధారపడేవారు.

**3. జకాత్ సేవకులు :-** జకాత్ ధనాన్ని వసూలు చేయడంలో, ఒక చోట చేర్చటంలో ఒక సంస్థకు కట్టుబడి సేవ చేసే వారు ఉదా :- వసూలు చేసేవాడు, లెక్కలు వ్రాసేవాడు, కాపలా కాసేవాడు మొదలైనవారు.

**4. ప్రోత్సాహకాలు :-** క్రొత్తగా ఇస్లామ్ స్వీకరించినవారు, వీరిని ఇస్లామ్ పై నిలకడగా స్థిరంగా ఉండటానికి ప్రోత్సహిస్తూ సహాయం చేయుట జకాత్ ధనం నుండి వీరికి ఇవ్వవచ్చును.

**5. ఫిర్రిఖాబ్ :-** అంటే బానిసలను బానిసత్వపు సంకెళ్ళ నుండి విడిపించటానికి ఈ ధనాన్ని వినియోగించవచ్చును. ఈ కాలంలో బానిసత్వ ఆచారం లేనందువల్ల జరిమానా చెల్లించి ఖైదీలను విడిపించవచ్చు. వారికి జకాత్ సొమ్ము ఇచ్చి సహాయ పడవచ్చు. అంతేకాక వారి భార్యాపిల్లల బాగోగులకు కూడా ఖర్చు చేయవచ్చును. ఇంకా వారి కేసులకు కూడా ఖర్చు పెట్టవచ్చును.

**6. ఋణగ్రస్తులు :-** అప్పు తీసుకొని తీర్చలేక సతమతమవుతున్న వ్యక్తి.

**7. దైవ మార్గంలో :-** ఇస్లాం ఉన్నతి కోసం, ధర్మ రక్షణ కోసం, ఇంకా దైవమార్గంలో జిహాద్ చేసే వారి కోసం, ఇంకా ఇతర అన్ని రకాల సత్కార్యాల కోసం వినియోగించవచ్చు.

**8. ప్రయాణీకులు :-** అంటే ప్రయాణీకుడు, ప్రయాణీకుడు ధనవంతుడైనా ప్రయాణంలో తన ప్రయాణ అవసరాలకు నిస్సహాయతకు గురైతే బైతుల్ మాల్ నుండి అతనికి సహాయం చేయాలి.

పైన పేర్కొన వారందరిపై జకాత్ ధనాన్ని ఖర్చు పెట్టవచ్చును. లేదా వీరిలో ఎవరికి అధికంగా అవసరం ఉంటే వారిపై ఖర్చు చేయవచ్చును. ఇందులో అందరినీ దృష్టిలో ఉంచాలి.

## జకాత్‌కు చెందిన వివిధ సమస్యలు

1. జకాత్ ధనాన్ని ముస్లిమేతరులకు ఇవ్వడం ధర్మసమ్మతం కాదు.
2. భర్త తన భార్య కొరకు జకాత్ సొమ్మును ఖర్చు పెట్టలేడు ఎందుకంటే భార్య ఆహారపానీయాలకు, అవసరాలకు భార్త బాధ్యుడు (అబూదావూద్, తిర్‌మిజి)
3. భార్య తనపేద, అగత్య పరుడైన భర్త కొరకు తన జకాత్ ధనాన్ని ఖర్చు పెట్టగలదు. (ముస్లిమ్ 1/695)
4. ముహమ్మద్ (స) కుటుంబం వారిపై జకాత్ ధనం నిషేధించబడింది. (ముస్లిమ్ 1/751)
5. నమాజు సంస్కరణార్థం ఒక పట్టణం యొక్క జకాత్ ధనాన్ని మరో పట్టణానికి పంపవచ్చు. (అబూదావూద్ 2/276)
6. జకాత్ వసూలు చేసే వారిని దీవించాలి. అంటే అతనికోసం అల్లాహ్‌ను ప్రార్థించాలి. (అబూదావూద్ 2/246, 247, ముస్లిమ్ 1/757)

## సదఖతుల్ ఫిత్ర్

1. ప్రతి ఒక్క ముస్లింపై అంటే చిన్న, పెద్ద, స్త్రీ, పురుషులు, బానిస, స్వతంత్రుడు అందరిపై సదఖఫిత్ర్ విధించబడింది. (బుఖారీ ముస్లిమ్)

2. ఉపవాస దీక్షలో పొరపాట్లకు, అశ్లీలపదాలకు పరిహారంగా పనిచేస్తుంది ఇంకా నిరుపేదలకు, అనాథలకు, అగత్యపరులకు, వికలాంగులకు ఆహారం సమకూరుతుంది. (అబూదావూద్ హసన్ 1609)

3. గోధుమలు జొన్నలు, బియ్యం, కిష్‌మిష్, ఎండుఖర్జూరం, పనీర్ మొదలైన తినే పదార్థాలను ఒక సాఅ ఇవ్వాలి. (బుఖారీ, ముస్లిమ్) సాఅ అంటే నేటి ప్రామాణిక తూనక ప్రకారం 2,600 గ్రాము.

4. సదఖతుల్ ఫిత్ర్ షవ్వాల్ నెలవంక చూసినప్పటి నుండి పండుగ నమాజుకు బయలు దేరేవరకు ఇవ్వవచ్చును. పండుగ నమాజు తర్వాత సదఖతుల్ ఫిత్ర్‌గా స్వీకరించబడదు. (అబూదావూద్ సహిహ్ 1609)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌గారు పండుగకంటే రెండురోజుల ముందు సదఖతుల్ ఫిత్ర్ ఇచ్చేవారు. (అబూదావూద్ సహిహ్ 1610, బుఖారీ 1503)



5. జకాత్ అర్హులకు సదఖతుల్ ఫిత్ర్ కూడా ఇవ్వవచ్చును ఎందుకంటే పండుగనాడు బిచ్చమెత్తే అవసరం ఉండదు. (బైహఖీ)

6. కొందరు ప్రవక్త (స) అనుచరులు ఆహారధాన్యాలకు బదులు వాటి ఖరీదు సదఖతుల్ ఫిత్ర్‌గా ఇవ్వవచ్చని అభిప్రాయ పడుతున్నారు. (అబూదావూద్ జయిఫ్1622)

గమనిక: ప్రవక్తగారి హయాంలో దీనార్ దిర్‌హమ్‌లు ఉన్నప్పటికి ప్రవక్తగారు ఆహార ధాన్యాలే ఇచ్చేవారు. (అబ్దుర్రౌఫ్ ఉమరి)

## నఫిల్ (అదనపు) సదఖాలు

జకాత్, సదఖతుల్ ఫిత్ర్ తర్వాత అదనపు దాన ధర్మాలకు చాలా ప్రాముఖ్యత ఉంది.

1. దాన ధర్మాల వల్ల అల్లాహ్ ఆగ్రహం చల్లారుతుంది. (తిర్మిజి)

2. దాన ధర్మాల వల్ల చెడు చావు సంభవించదు. (తిర్మిజి)

3. దాన ధర్మాల వల్ల ఆయుష్షులో శుభం కలుగుతుంది. (తిర్మిజి)

4. దాన ధర్మాల వల్ల అహంకారం తొలగిపోతుంది. (తిర్మిజి)

5. దాన ధర్మాలు చేసే వారి శుభం కొరకు దైవదూతలు ప్రార్థిస్తారు. (ముస్లిం)

6. దాన ధర్మాలు చేసేవారు అందరికంటే ముందు స్వర్గం లోనికి ప్రవేశిస్తారు. (తబ్రానీ)

7. ప్రతి సత్కార్యం దానం వంటిదే. సుబ్‌హానల్లాహ్, అల్‌హమ్‌దులిల్లాహ్, అల్లాహు అక్బర్, లాయిలాహ ఇల్లల్లాహ్ పలకటం కూడా దానమే. మంచి మాటపలకటం, చెడు నుండి వారించడం, మార్గం నుండి హాని కలిగించే వస్తువును తొలగించుట దానమే, మూగవానికి వినిపించుట, గుడ్డి వారికి మార్గంపై నడిపించుట, అగత్యపరులకు సహాయం చేయుట, బలహీనులకు సహకరించుట, వాహనంపై ఎక్కించుట, వ్యాధిగ్రస్తుని పరామర్శించుట, ఆకలిగల వారిని అన్నం పెట్టుట, జనాజావెంట నడచుట, చెట్లను పెంచుట మొదలైనవన్నీ దానమే.

8. అదనపు దాన ధర్మాలను రహస్యంగా దాచి ఇచ్చేవాడు అల్లాహ్ సింహాసనం నీడలో స్థానం పొందుతాడు. (బుఖారీ)

9. దాన ధర్మాలు చేసి ఎత్తిపొడిచేవాడు తన దాన ధర్మాలను నాశనం చేసు కుంటాడు. (ఖుర్‌ఆన్)

10. చాలా కాలం కొనసాగే దాన ధర్మాలు:- మూడు రకాల ఆచరణలు మరణానంతరం కూడా పుణ్యం తెచ్చిపెడుతూ ఉంటాయి.

1. చాలా కాలం కొనసాగే దాన ధర్మాలు:- కాలువలు త్రవ్వించడం, వంతెనలు నిర్మించుట, మస్జిదులు నిర్మించుట, అనాథ శరణాలయాలు నిర్మించుట, బావులు త్రవ్వించుట మొదలైనవి.

2. విద్యాబోధన :- శిష్యులు, గ్రంథాలు వదలి వెళ్ళుట వాటి ద్వారా ప్రజలకు మార్గదర్శకత్వం లభిస్తుంది

3. ఉత్తమ సంతానం :- తమ తల్లిదండ్రుల కొరకు ప్రార్థిస్తుంది. (బుఖారీ)

# రోజా (ఉపవాసం)

1. రోజా ఇస్లాం యొక్క నాల్గవ మూలస్తంభం ఇది 2 వహిజ్రీలో విధి అయింది. రోజా అంటే ఆగిపోవుట అని అర్థం. ధార్మికంగా దీన్ని ఆరాధనగా పరిగణించడం జరిగింది. అంటే ఒక ముస్లిమ్ ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు అన్నపానీయాలకు, భార్యతో సంభోగానికి ఇంకా ఇతర విషయాలకు దూరంగా ఉంటాడు.

2. రోజా చాలా శ్రేష్టమైన ఆరాధన. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు:- ఎవరు ధర్మనిష్టతో, ఆత్మపరిశీలనతో పరలోక ప్రతి ఫలాపేక్షతో రమజాన్ రోజాలు పాటిస్తాడో, అతను పూర్వం చేసిన పాపాలను అల్లాహ్ మన్నించి వేస్తాడు. (ముస్నద్ అహ్మద్)

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు:- అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు మనిషి యొక్క ప్రతి కర్మ అతని కొరకే కేవలం రోజా తప్ప ఎందుకంటే రోజా నా కోసం దాని ప్రతి ఫలం కూడా నేనే ఇస్తాను. (ముస్లిమ్, ముస్నద్ అహ్మద్)

రోజా ప్రత్యేకతలను గురించి, విశిష్టతలను గురించి అనేక హదీసుల్లో పేర్కొనడం జరిగింది.వాటిని ఆ పుస్తకాల్లో చూసి చదవి తెలుసుకోవాలి.

**రోజా రకాలు :-** రోజా రెండు రకాలు, 1. విధి రోజాలు, అదనపు రోజాలు, విధి రోజాలు మూడు రకాలు, 1. రంజాన్ రోజాలు 2. పరిహార రోజాలు. 3. మొక్కుబడి రోజాలు

రమజాన్ రోజాలు:- రంజాన్ రోజాల విధి ఆదేశాలు ఖుర్ఆన్, హదీసుల్లో, అనేకం ఉన్నాయి. ఖుర్ఆన్ సాక్ష్యాధారాలు:-



అల్లాహ్ ఆదేశం:- **يَآ اَيُّهَا الَّذِيۡنَ آمَنُواْ كُتِبَ عَلَيۡكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيۡنَ مِن قَبۡلِكُمۡ لَعَلَّكُمۡ تَتَّقُونَ** ( البقرة: ۱۸۳ )

యాఅయ్యుహల్లజీన ఆమనూ కుతిబ అలైకుముస్సియాము కమా కుతిబ అలల్లజీన మిన్ ఖబ్లికుమ్ లఅల్లకుమ్ తత్తఖూన్

ఓ విశ్వాసులారా ! ఉపవాసాన్ని మీకు విధిగా నిర్ణయించడం జరిగింది. మీ పూర్వీకులకు విధించబడినట్లు. దీనివల్ల మీరు దైవభీతిపరులుగా మారే అవకాశం ఉంది. (అల్‌బఖరహ్ - 183)

**హదీసు సాక్ష్యాధారాలు :- ప్రవక్త (స) హితోపదేశం :-**

ఇస్లామ్ ఐదు ధర్మాలపై ఆధారపడి ఉంది. అల్లాహ్ తప్ప ఆరాధ్యులు లేరని, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం ఇచ్చుట.

2. నమాజ్‌ను స్థాపించాలి. 3. జకాత్ ఇవ్వాలి. 4. రమజాన్ రోజాలు పాటించాలి. 5. స్తోమత గల వారు హజ్ చేయాలి. (బుఖారీ, ముస్లిమ్)

**ముస్లిమ్ సమాజ్ ఏకాభిప్రాయం:-**

రమజాను రోజాలను విధిగా, ఇది ఇస్లామ్ యొక్క మూలస్తంభంగా దీన్ని తిరస్కరించినవాడు అవిశ్వాసిగా, ఇస్లామ్ పరిధినుండి తొలగింపబడిన వాడుగా ముస్లిమ్ సమాజమంతా ఏకాభిప్రాయం కలిగి ఉంది.

**నెలవంక దర్శనం :-** ఒక ముస్లిమ్ సత్యసంధుని సాక్ష్యం ద్వారా రంజాన్ రోజా విధి అవుతుంది. ఒకవేళ ఆకాశం మేఘాలమయంగా ఉంటే షాబాన్ ముప్పది రోజులు పూర్తి చేసుకోవాలి అయితే షవ్వాల్ నెల వంకను రంజాన్ ముప్పది రోజులు పూర్తయిన తర్వాత లేదా ఇద్దరు ముస్లిమ్ సత్యసంధుల సాక్ష్యం ద్వారా నిర్ధారించడం జరుగుతుంది.

**నెల వంక దుఆ:**

అల్లాహుమ్మ అహిల్లహు అలైన బిల్ అమిని వల్ ఈమాని వస్‌సలామతి
వల్ ఇస్లామీ రబ్బి వరబ్బుకల్లాహ్.

# రోజా విధులు

రోజాలో రెండు విధులున్నాయి :- 1. ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు రోజను భంగపరిచే విషయాలకు దూరంగా ఉండాలి. 2. సంకల్పం ప్రవక్త (స) ఉపదేశం:-

కర్మలు సంకల్పముపై ఆధారపడి ఉంటాయి. ప్రతి వ్యక్తికి తాను సంకల్పించు కున్నదే లభిస్తుంది. (బుఖారీ, ముస్లిమ్)

ఫజర్‌కి ముందే సంకల్పించుకోవాలి. హృదయంలో సంకల్పించుకోవాలి. నోటితో పలికే అవసరం ఎంతమాత్రం లేదు. యుక్త వయస్సుకు చేరి, బుద్ధికుశలతలు ఆరోగ్యం కలిగి ఉన్న స్థానికుడైన వ్యక్తిపై రోజా విధి అవుతుంది. స్త్రీలు ఈషరతులతో పాటు బహిష్టు, ప్రసవదశలనుండి కూడా పరిశుద్ధులై ఉండాలి.

రోజకి బదులు పరిహారం:- వృద్ధస్త్రీ, పురుషులకు, వైద్యం కాని రోగులకు రోజా తప్పనిసరికాదు. వీరు ప్రతి ఒక్క రోజుకు బదులు ఒక పేదవానికి అన్నం పెట్టాలి.

ఖజా (తప్పిన) రోజా :- ప్రయాణీకులు, వ్యాధిగ్రస్తులు, గర్భవతులు, పాలు పట్టే స్త్రీలు బహిష్టులో ఉన్న స్త్రీలు, ప్రసవదశలో ఉన్న స్త్రీలు మొదలైన వారు తప్పిపోయిన రోజాలను తరువాత పూర్తి చేసుకోవాలి. (బుఖారీ, ముస్లిమ్)

### రోజా పాటించకూడని (నిషిద్ధ) దినములు :-

1. ఈదైన్:- ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజ్‌హా పండుగ దినములలో రోజా పాటించడం నిషిద్ధం. (తిర్‌మిజి, అబూదావూద్)
2. అయ్యామెతష్‌రీఖ్:- అంటే జిల్‌హిజ్జహ్ 11,12,13 తేదీలలో రోజా పాటించడం నిషిద్ధం. అవి విధి రోజాలైనా, అదనపు రోజాలైనా సరే. ఎందుకంటే అవి విందుల, దైవ ధ్యానాల దినాలు. (ముస్నద్ అహ్మద్)
3. అనుమానాస్పద దినాలు :- ఈ దినాలలో రోజా పాటించడం నిషిద్ధం (తిర్‌మిజి)
4. సౌమెదహ్ర్, సౌమెవిసాల్:- నిరాటంకంగా రోజా పాటించడం నిషిద్ధం. ఒక రోజు రోజా పాటించడం మరో రోజు పాటించకపోవటమే ఉత్తమమైన పద్ధతి.
5. భార్య తన భర్త అనుమతి లేనిదే ఏ నఫిల్ రోజా పాటించరాదు. (బుఖారీ)



# నఫిల్ రోజాలు

1. షవ్వాల్‌ఆరు రోజాలు:- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు "రమజాన్ రోజాలన్నింటినీ పాటించిన తరువాత షవ్వాల్ ఆరు రోజాలను పాటించిన వారు సంవత్సరమంతా రోజాలు పాటించినట్టే.

2. అషూరహ్ రోజా:- ముహర్రమ్ పదవ తేదిన ఒక రోజు ముందు లేక వెనుక కలుపుకొని రోజాలు పాటించడం.

3. షాబాన్‌లో అధికంగా రోజాలు పాటించడం:- అయిషహ్ (ర) ఉల్లేఖన:- ప్రవక్త (స) రమజాన్ తర్వాత షాబాన్‌లో అధికంగా రోజాలు పాటించేవారు. (బుఖారీ)

4. వెన్నెల దినాల రోజాలు:-

అబూజర్ గిఫారీ (ర) ఉల్లేఖన :-

ప్రవక్త (స) మమ్మల్ని ప్రతి నెల మూడు వెన్నెల దినాలు 13,14,15 రోజాలు పాటించమని, ఇవి జీవితమంతా రోజాలు పాటించడానికి సమానమని ఉపదేశించారు. (నసాయి సహి 2404, తిర్మిజి సహి 732, 734)

5. జిల్‌హిజ్జహ్‌లోని మొదటి తొమ్మిది రోజాలు హజ్ చేయని వారు పాటించాలి. నఫిల్ రోజాలు పాటించి, ఎటువంటి కారణాల వల్లనయినా విరమించుకోవచ్చు. (ముస్నద్ అహ్మద్)

# రోజా నియమాలు

**1. సహ్‌రీ భుజించుట :-** ప్రవక్త (స) ఉపదేశం :- సహ్‌రీ భుజించండి, సహ్‌రీలో శుభం ఉంది. (బుఖారీ, ముస్లిమ్) అదే విధంగా సహ్‌రీని ఆలస్యంగా భుజించుట ప్రవక్త సాంప్రదాయం. (అబూదావూద్ సహి 2346, 2347)

**2. ఇఫ్తార్‌లో సమయాన్ని పాటించుట:-** ప్రవక్త (స) ఉపదేశం :- ప్రజలు ఇఫ్తార్‌లో సమయాన్ని పాటిస్తున్నంతకాలం శుభాలలో ఉంటారు.(అబూదావూద్ 2353, తిర్‌మిజి 699)

**3. ఇఫ్తార్ సమయంలో దుఆ చేయుట** :- ప్రవక్త (స) ఉపదేశం! ఇఫ్తార్ సమయంలో చేసే దుఆ తప్పకుండా స్వీకరించబడుతుంది.

**రోజా విరమించేటప్పుడు దుఆ పఠించాలి:-** బిస్మిల్లాహ్ అనే రోజా ఇఫ్తార్ చేయాలి.

اَللّٰهُمَّ لَکَ صُمْتُ وَعَلٰی رِزْقِکَ اَفْطَرْتُ (ابوداؤد ضعیف۲۳۵۸)

ఓ అల్లాహ్! నేను నీ కొరకే ఈ రోజా పాటించాను. నీవు ప్రసాదించిన ఆహారం ద్వారానే ఇఫ్తార్ చేశాను. (అబూదావూద్ జయిఫ్ 2358)

పై హదీసు జయీఫ్ వుండడం వల్ల బిస్మిల్లాహ్ అని రోజా విరమిస్తే చాలు. (ఎ.ఉమరి)

**రోజా ఇఫ్తార్ చేసిన తర్వాత ఈ దుఆ పఠించాలి:-**

**ذَهَبَ الظَّمَأُ وَ ابْتَلَّتِ الْعُرُوْقُ وَثَبَتَ الاَجْرُاِنْ شَاءَ اللّٰهُ**(ابوداؤد حسن:۲۳۵۷)

దాహం తీరింది. నరాలకు శక్తి చేకూరింది. అల్లాహ్ తలిస్తే ప్రతి ఫలం తప్పకుండా లభిస్తుంది. (బుఖారీ 5892, అబూదావూద్ హసన్ 2357)

4. రోజా వ్యతిరేక విషయాలకు దూరంగా ఉండాలి. ప్రవక్త (స) ఉపదేశం:-

రోజా అంటే కేవలం అన్న పానియాలను వదిలి ఉండటం మాత్రమే కాదు, రోజా అంటే అనవసరమైన, అశ్లీల విషయాలకు దూరంగా ఉండాలి. ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని తిడితే నేను రోజాతో, ఉన్నాను అని అనాలి. (ఇబ్నెఖుజైమ, ఇబ్నెహిబ్బాన్)

మరో ఆదేశం:- ఎవరు అసత్యం పలకడం, దాన్ని ఆచరించడం మానరో అటువంటి వారు ఆకలి దప్పులతో పడుండటం పట్ల అల్లాహ్‌కు ఏ మాత్రం అశక్తి లేదు. (బుఖారీ)

5. మిస్వాక్ చేయుట :- ప్రవక్త (స) రోజా స్థితిలో అత్యధికంగా మిస్వాక్ చేసేవారు. (అబూదావూద్ జయిఫ్ 2364, తిర్‌మిజి జయిఫ్ 725)

6. దాన ధర్మాలు, ఖుర్‌ఆన్ పఠనం :- ప్రవక్త (స) రమజాన్‌లో అత్యధికంగా దాన ధర్మాలు చేసేవారు, ఖుర్‌ఆన్ వినేవారు వినిపించేవారు. (బుఖారీ)

7. రమజాన్ చివరిదశలో అత్యధికంగా ఆరాధనలు ఆచరించుట :- ప్రవక్త (స) రమజాన్ చివరిదశలో అత్యధికంగా ఆరాధనలు సలిసేవారు. రాత్రిళ్ళు ప్రార్థనల కొరకు ఇంటి వారిని మేల్కొలిపేవారు. (బుఖారీ)

## రోజా స్థితిలో ధర్మసమ్మతమైన విషయాలు

1. భార్యను ముద్దు పెట్టుకొనుట (ముత్తఫకున్ అలైహి 1606, 1927)
2. తలపై నీళ్ళు వేసుకొనుట (అబూదావూద్ 2365 సహిహ్)
3. కళ్లకు సుర్మ పెట్టుట.(తిర్మిజి జయీఫుల్ అస్నాద్ 726, అబూదావూద్ హసన్ 2379)
4. ఉపవాసంలో శస్త్ర చికిత్స చేయించవచ్చు. (బుఖారీ, తిర్‌మిజి, ఇబ్నెమాజ)
5. నీరు పుక్కిలించుట. (బుఖారి ముస్లిం)
6. ఉమ్మి మ్రింగుట. (అబూదావూద్ 2/780)



7. ఉషోదయం వరకు అంటే ఫజ్ర్ అజాన్ వరకు అన్నపానీయాలు తినవచ్చు, త్రాగవచ్చు. ఇంకా భార్యతో సంభోగించవచ్చు. (అబూదావూద్)

8. రోజా స్థితిలో భార్యను కౌగలించుకొని నిద్రపోవచ్చు. (అబూదావూద్, సహిహ్ 2382,2387 తిర్మిజి 728 సహిహ్)

9. సఫిల్ రోజా పాటించి మధ్యలో విరమించనూవచ్చు. (ముస్నద్ అహ్మద్, తిర్మిజి 734)

## రోజాను భంగపరిచే విషయాలు

1. కోరితినుట, త్రాగుట:- మరచి, పొరపాటున తిన్నా త్రాగినా దాన్ని మరోసారి పూర్తిచేయడం గానీ, పరిహారం గానీ లేదు. (ముత్తఫకున్ అలైహి)

2. కోరి వాంతు చేసుకోనుట :- ఒక వేళ మీ ప్రమేయం లేకుండా వాంతు వస్తే రోజ భంగం కాదు, పరిహారమూ లేదు (అబూదావూద్ 2380 స తిర్‌మిజి)

3. బహిష్టు, ప్రసవ దశలు ప్రారంభమగుట:- బహిష్టు, ప్రసవ దశలు ప్రారంభమైతే రోజ భంగమౌతుంది. దాన్ని తప్పనిసరిగా పూర్తిచేయాలి.

4. మనీ (వీర్యం) వెలువడుట:- భార్యను కౌగిలించు కోవడం వల్ల నైనా లేదా స్వహస్తాల ద్వారా నైనా వీర్యం వెలువడితే రోజ భంగమవుతుంది. తప్పని సరిగా పూర్తి చేయాలి. అయితే ఊహించడం వల్ల లేదా చూడటం వల్ల మనీ వెలువడితే రోజ భంగం కాదు. దాన్ని పూర్తి చేసే అవసరము లేదు. 5. రోజ స్థితిలో రోజ లేను అని సంకల్పించటం:- దీనివల్ల రోజ భంగమవుతుంది ఏవస్తువూ తినకపోయినా సరే.

6. పొరపాటు వల్ల:- సూర్యాస్తమయం అయిపోయిందని, లేదా సహ్‌రీ సమయం ఇంకా మిగిలి ఉందని భావించి తిన్నా, త్రాగినా ఏకగ్రీవంగా రోజ భంగమవుతుంది. తప్పకుండా దాన్ని పూర్తి చేసుకోవాలి. అయితే హసన్ బస్రీ , దావూద్ బిన్ హజ్మ్, అతా మొదలైన వారందరి వద్ద భంగమవదు, పూర్తి చేసే అవసరమూ లేదు. ఎందుకంటే అల్లాహ్ ఆదేశం:- **وَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ فِيْمَا اَخْطَأْتُمْ بِهٖ وَلٰكِنْ مَّا تَعَمَّدَتْ قُلُوْبُكُمْ** (الاحزاب:۵)

వలైస అలైకుమ్ జునాహున్ ఫీమా అఖ్తఅతుమ్ బిహీ వలాకిన్ మా తఅమ్మదత్ ఖులూ బుకుమ్.

పొరపాటువల్ల మీరు ఏదైనా మాట అంటే దానికి మిమ్మల్ని విచారించటం జరుగదు. కాని మీరు బుద్ధిపూర్వకంగా పలికే వాటికి మిమ్మల్ని విచారించడం జరుగుతుంది. (అల్‌అహ్‌జాబ్ - 5)

ప్రవక్త (స) ఉపదేశం:- అల్లాహ్ (త) నా సమాజం యొక్క పొరపాటు వల్ల, ఏ మరుపాటు వల్ల జరిగే అపరాధాలను మన్నించాడు. (ఇబ్నెమాజ) రమజానులో ఉపవాసస్థితిలో కోరి భార్యతో సంభోగం చేసినవారు పరిహారం చెల్లించడం, దాన్ని పూర్తి చేసుకోవడం తప్పనిసరి. పరిహారం ఏమిటంటే ఒక బానిసను విడుదల చేయాలి. లేదా రెండు నెలలు ఉపవాసాలు నిరంతరంగా ఉండాలి. లేదా 60 మంది పేదలకు అన్నం పెట్టాలి. ఈ ఆదేశం స్త్రీ పురుషులిరువురికీ వర్తిస్తుంది. (ముత్తఫకున్ అలైహి)

7. పూర్తిచేసుకునే గడువు:- రమజాను రోజాలను పూర్తి చేసుకోవడానికి గడువంటూ లేదు. ఎప్పుడు సౌకర్యం ఉంటే అప్పుడు పూర్తి చేసుకోవాలి.

**మృతుని తరపున రోజాలు పూర్తి చేసుకోవాలి:-** మరణించిన వ్యక్తి తప్పిపోయిన రోజాలు పూర్తి చేయవలసి ఉండేది. కాని శక్తి ఉన్నప్పటికీ కొన్ని కారణాల వల్ల రోజాలు ఉండలేకపోయాడు ఇలాంటి వ్యక్తి తరపు నుండి అతని దగ్గరి బంధువు మృతుని తప్పిపోయిన రోజాలను పాటించి మృతున్ని ఆ బాధ్యతనుండి విముక్తి కలిగిస్తాడు.

ఆయిషహ్ (ర) ఉల్లేఖనం :- ప్రవక్త (స) ఉపదేశం:-

مَنْ مَّاتَ وَ عَلَيْهِ صِيَامٌ صَامَ عَنْهُ وَ لِيُّهُ ( رواه الشيخان )

మరణించిన వ్యక్తి రోజాలు పూర్తి చేయవలసి ఉంటే, అతని దగ్గరి బంధువు అతని తరపున మిగిలిన రోజాలు పాటించాలి.

ఒక వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి నా తల్లి మరణించింది ఆమెపై రోజాలు పూర్తి చేసే బాధ్యత ఉండేది. నేను ఆమె తరపున రోజాలు ఉండవచ్చా? అని ప్రశ్నించాడు. అప్పుడు ప్రవక్త (స) నీ తల్లి దండ్రులపై అప్పు ఉంటే నువ్వు తీర్చవా! అని ప్రశ్నించారు. దాన్ని ఆ వ్యక్తి తప్పకుండా అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) అల్లాహ్ అప్పును తీర్చడం అంతకంటే ముఖ్యం అని అన్నారు. (ముస్నద్ అహ్మద్)

**షబె ఖద్ర్ :-** రమజాను చివరి దశలోని 5 బేసి రాత్రులు ఇతర రాత్రులన్నిటి కన్నా ఉన్నతమైనవి. ఈ 5 రాత్రులలో మేల్కొని ఆరాధనలు, పశ్చాత్తాపం, క్షమాపణలు, వేడుకోలు మొదలైన వాటిని ఆచరించాలి. ప్రవక్త (స) ఉపదేశం :-

ఆత్మ పరిశీలనతో, ప్రతి ఫలాపేక్షతో నమాజు స్థాపిస్తాడో, అతడి వెనుకటి పాపాలన్నీ క్షమించబడతాయి. (బుఖారీ, ముస్లిమ్)

లైలతుల్ ఖద్ర్‌లో ఈదుఆ పఠించాలి:-

اَللّٰهُمّ اِنَّکَ عَفُوٌّ تُحِبُّ الْعَفْوَ فَاعْفُ عَنِّیْ ( ترمذی صحیح۳۵۱۳ )

ఓ అల్లాహ్! నీవు అమితంగా క్షమించే వాడివి. క్షమించడం అంటే నీకెంతోనిష్టం మరి నువ్వు నన్ను క్షమించు. (తిర్మిజ, సహిహ్ 3513)



# హజ్

హజ్ ఇస్లామ్ యొక్క ఐదవ మూలస్తంభం హజ్ 9వ హిజ్రీలో విధి అయింది. బైతుల్లాహ్ వరకు వెళ్ళే స్థోమత గల వారు జీవితంలో ఒకసారి తప్పనిసరిగా హజ్ చేయాలి.

1. సవ్యమైన హజ్‌కు ప్రతిఫలం స్వర్గం ఒక్కటే. (బుఖారీ) అంటే హాజీ ఇందులో పాపాలకు పాల్పడకుండా, విధులన్నీ సున్నత్‌ను అనుసరించి నిర్వర్తించాలి.
2. హజ్ సర్వపాపాలకు పరిహారం (బుఖారీ)
3. ఈమాన్, జిహాద్‌ల తర్వాత అన్నిటికంటే శ్రేష్టమైన కార్యం హజ్ మబ్‌రూర్ (బుఖారీ, ముస్లిమ్)
4. హాజీ తన గురించి, ఇతరుల గురించి చేసిన దుఆ తప్పకుండా స్వీకరించబడు తుంది. (ముస్తద్రక హాకిమ్)
5. రమజాన్‌లో చేసిన ఉమ్‌రహ్ హజ్‌కు సమానం. (బుఖారీ, ముస్లిమ్)

హజ్ చేయని వారికి హెచ్చరిక:- హజ్ విధిని తిరస్కరించే వారు అవిశ్వాసులు, ఇస్లామ్ పరిధి నుండి తొలగిపోయిన వారు, అదే విధంగా స్థోమత ఉండి కూడా హజ్ చేయని వారు యూదుడయి మరణించినా, క్రైస్తవుడై మరణించినా ఒక్కటే అని ప్రవక్త (స) ఆగ్రహాన్ని వెలుబుచ్చారు. (తిర్‌మిజి జయీఫ్ 812)

హజ్ విధి అవడానికి గల షరుతులు:- క్రింది విషయాలన్ని ఏకమైన వ్యక్తికి హజ్ విధి అవుతుంది. 1. ముస్లిమయి ఉండాలి. 2. యుక్తవయస్సుకు చేరి బుద్ధి, జ్ఞానం కలిగి ఉండాలి. 3. మార్గం సురక్షితమైనదిగా ఉండాలి. 4. ప్రయాణ సౌకర్యాలు, దారి ఖర్చులు, తిరిగి వచ్చేవరకు కుటుంబ ఖర్చులు కలిగి ఉండాలి. 5. స్త్రీ వెంట భర్త కాని ముహ్‌రిమ్ కాని తోడు ఉండాలి.

స్వాతంత్రం:- అంటే హాజీ పూర్తిగా స్వతంత్రుడై స్వేచ్ఛ కలిగి ఉండాలి. సేవకులపై, తప్పించుకున్న ఖైదీలపై హజ్ విధికాదు. హజ్ పేరు మీద చందాలు చేసి లేదా అప్పు తీసుకొని హజ్ చేయడం ధర్మసమ్మతం కాదు పైగా ఇది చాలా హీనమైన పని (బైహఖీ)

అల్లాహ్ ఆదేశం :- **'వత జ్జావదు'** హజ్ సామాగ్రిని సిద్ధం చేయండి.

## హజ్ రకాలు

హజ్ మూడు రకాలు 1. ఇఫ్‌రాద్, 2. ఖిరాన్, 3. తమత్తు ఉ.

**1. ఇఫ్‌రాద్ -** ఇందులో కేవలం హజ్ సంకల్పంతో ఇహ్‌రామ్ ధరించాలి. హజ్ విధులన్ని పూర్తి చేసి జిల్ హిజ్జహ్ 10 వ తేదీన మినాలో ఇహ్‌రామ్ తొలగించాలి.

**2. ఖిరాన్ -** ఇందులో హజ్ మరియు ఉమ్‌రహ్ సంకల్పంతో ఇహ్‌రామ్ ధరించాలి. ఇంకా పదవ తేదీన ఖుర్‌బానీ మరియు తవాఫ్ జియారత్ చేయనంతవరకు ఇహ్‌రామ్ తొలగించరాదు. అయితే ఖిరాన్ కొరకు ఖుర్‌బానీ జంతువు తప్పనిసరి.

**3. తమత్తుఉ** :- అంటే హాజీ మీ ఖాత్ నుండి కేవలం ఉమ్‌రహ్ సంకల్పంతో ఇహ్‌రామ్ ధరించి రావాలి. ఉమ్‌రహ్ చేసి ఇహ్‌రామ్ తొలగించాలి. జిల్ హిజ్జహ్ 8వ తేదీన రెండవసారి హజ్ కొరకు ఇహ్‌రామ్ ధరించాలి. హజ్ విధులన్నీ పూర్తి చేసి హజ్ చేయాలి దీన్ని హజ్ తమత్తుఉ అంటారు. అయితే హజ్ ఖిరాన్ అన్నిటికంటే ఉత్తమమైనది. హజ్ తమత్తుఉలో కూడా ఒంటే లేదా ఆవు లేదా గొర్రె లేదా మేకను జబహ్ చేయడం తప్పని సరి.

# హజ్ విధులు

## హజ్‌లో నాలుగు విధులున్నాయి:-

1. ఇహ్‌రామ్ 2. అరఫహ్‌లో విశ్రాంతి తీసుకోవటం, 3. తవాఫెఇఫాజ, 4. సఫామర్వాల మధ్య సయీ. వీటిలో ఏ ఒక్క దాన్ని ఆచరించకపోయినా హజ్ పూర్తి కాదు.

## హజ్‌లోని తప్పని సరి విధులు

### ఇందులో ఆరు విధులు ఉన్నాయి.

1. మీఖాత్ నుండి ఇహ్‌రామ్ ధరించాలి.
2. సూర్యాస్తమయం వరకు అరఫహ్‌లో విశ్రాంతి తీసుకోవాలి.
3. ముజ్ దలిఫహ్‌లో రాత్రి గడుపుట
4. అయ్యామె తష్‌రీఖ్ రాత్రులు మినాలో గడుపుట.
5. జమరాత్‌లను క్రమంగా కంకర రాళ్లతో కొట్టుట.
6. తల వెంట్రుకలు గీయించటం లేదా కత్తిరించడం

ఈ తప్పనిసరి విధుల్లోని అన్నింటి కంటే ముఖ్యమైనది. అరఫహ్‌లో విశ్రాంతి తీసుకొనుట. ఏ కారణం వల్లనైనా ఇది తప్పితే హజ్ కాదు. ప్రవక్త (స) ఉపదేశం :-



హజ్ అంటే అరఫహ్ అని అర్థం హజ్ అంటే అలరఫహ్‌లో హాజరవడం మాత్రమే జిల్‌హిజ్జహ్ 10 వ తేదీ ఉషోదయం ఆపకముందు వరకు అరఫహ్ చేరుకున్న వ్యక్తి హజ్‌ను పొందినట్టే. (ముస్నద్ అహ్మద్)

# ఉమ్‌రహ్

ఉమ్‌రహ్ అంటే హాజీ మీఖాత్ నుండి ఉమ్‌రహ్ సంకల్పంతో ఇహ్‌రామ్ ధరించి మక్కా రావాలి. బైతుల్లాహ్ తవాఫ్ చేయాలి. సఫామర్వాల మధ్య సయి చేయాలి. ఆ తరువాత వెంట్రుకలు కత్తిరించాలి. లేదా గీయించాలి. ఆ తరువాత ఇహ్‌రామ్ తొలగించాలి. దీన్నే ఉమ్‌రహ్ అంటారు. రమజాన్‌లో ఉమ్‌రహ్ చేస్తే హజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. (ముస్నద్ అహ్మద్)

స్త్రీల హజ్ :- పురుషుల్లా స్త్రీలపై కూడా హజ్ విధించబడింది. అయితే స్త్రీ వెంట ముహ్‌రిమ్ ఉండటం తప్పనిసరి. (బుఖారీ)

పిల్లల హజ్ :- యుక్తవయస్సుకు చేరని బాలురు, బాలికలు హజ్ చేయవచ్చును. అయితే పిల్లలపై హజ్ విధికాదు. యుక్త వయస్సుకు చేరిన తర్వాత హజ్ విధి అయితే హజ్ సంకల్పంతో హజ్ చేయాలి. (తబ్‌రానీ)

పిల్లల విధులు వారి సంరక్షకులు నిర్వర్తించాలి.

పిల్లల హజ్ పుణ్యం అతని సంరక్షుడికి లభిస్తుంది. (బుఖారీ)

## మృతుని తరపున హజ్ నిర్వర్తించడం

మృతుని జీవితంలో అతనిపై హజ్ విధి అయి, లేదా హజ్ చేస్తానని మొక్కుకొని అది పూర్తి చేయకముందే మరణించినట్లయితే అతని సమీప బంధువు అతని ప్రతి నిధిగా హజ్ నిర్వర్తించాలి. లేదా ఇతరుల ద్వారా నైనా హజ్ చేయించగలడు. దీనినే హజ్ బదల్ అని అంటారు. ఉభయస్థితుల్లోనూ హజ్ బదల్‌కు వెళ్ళే వ్యక్తి ముందు తన హజ్ చేసి ఉండాలి. (తిర్మిజి సహి 929, అబూదావూద్ 1811, బుఖారీ 869)

**వికలాంగుల తరపున హజ్:-**

హజ్‌కు వెళ్ళే స్థోమత ఉండి, అనారోగ్యం వల్ల, వృద్ధాప్యం వల్ల వెళ్ళలేని వారి తరపున ఇతరులు హజ్ చేయవచ్చును. దీన్ని కూడా హజ్ బదల్ అంటారు. హజ్ బదల్ చేసే వారు తప్పకుండా హాజీ అయి ఉండాలి. హజ్ బదల్ చేసే వ్యక్తి మొదటిసారి

లబ్బైక్‌లో తాను ఎవరి తరపున ఈ హజ్ చేస్తున్నాడో అతని పేరు పలుకుతాడు.

(అబూదావూద్ 1810, 1811 సహిహ్, తిర్‌మిజ 928 సహిహ్)

ఈ హదీసుద్వారా తెలిసిన మరో విషయం ఏమిటంటే పురుషులు స్త్రీల తరపున, స్త్రీలు పురుషులు తరపున హజ్ చేయవచ్చు.

(ఫజల్‌బిన్ అబ్బాస్, తిర్మిజీ 928, అబూదావూద్ 1809, ఇబ్నెమాజ 2909)

## ఉమ్‌రహ్ బదల్

హజ్ వలే మృతుని తరపున, వికలాంగుల తరపున కూడా ఉమ్‌రహ్ చేయవచ్చును.

అబూరజీన్ అల్ అఖీలీ ప్రవక్త (స) ను మా తండ్రి గారు బలహీనులు, వృద్ధులు, నేను ఆయన తరపున హజ్ మరియు ఉమ్‌రహ్ చేయవచ్చునా ? అని విన్నవించుకున్నారు అప్పుడు ప్రవక్త (స) మీ తండ్రి గారి తరపున హజ్ మరియు ఉమ్‌రహ్ చేయి.

(తిర్మిజి 930, ఇబ్నెమాజ 9206 సహిహ్, అబూదావూద్ 1810 సహిహ్)

**హజ్‌లో ఉద్యోగం లేదా వ్యాపారం:-**

హజ్ యాత్రలో హజీ ఉద్యోగం, వ్యాపారం ద్వారా ధర్మసమ్మతంగా ఉపాధి సంపాదించవచ్చును. కాని హజ్‌ను వ్యాపార సాధనంగా చేసుకోరాదు. అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఉల్లేఖన:- ప్రజలు హజ్ ప్రయాణంలో వ్యాపారం చేసేందుకు భయపడేవారు. అప్పుడు ఈ వాక్యం అవతరించబడింది.

لَيۡسَ عَلَيۡكُمۡ جُنَاحُ اَنۡ تَبۡتَغُوۡا فَضۡلَا مِنّ رَبِّكُمۡ ( بخاری ، ابوداود' ۱۷۳۱ )

అంటే హజ్ యాత్ర సందర్భంగా ఉపాధి సంపాదించడంలో ఎటువంటి అభ్యంతరం లేదు. (బుఖారీ, అబూదావూద్, సహి 1731)

# మీఖాత్

మీఖాత్ రెండు రకాలు, కాల మీఖాత్, స్థాన మీఖాత్

**కాల మీఖాత్:-** ఈ దినాల్లోనే హజ్ చేయాలి.

**స్థాన మీఖాత్:-** మీ ఖాత్ అంటే హజ్ మరియు ఉమ్‌రహ్‌లకు ఇహ్‌రామ్ ధరించే స్థానం హజ్ మరియు ఉమ్‌రహ్‌ల సంకల్పంతో వచ్చే ప్రజలు ఈ స్థానాల లోపలకు ఇహ్‌రామ్ ధరించకుండా ప్రవేశించరాదు. మక్కాకు వెలుపలి నుండి వచ్చే హాజీలందరి కొరకు ప్రవక్త (స) ఈ క్రింది స్థానాలను మీఖాత్‌గా నిర్ణయించారు.



**1. జుల్‌హులైఫహ్:-** దీన్ని ఈనాడు "బేర్ అలీ" అని కూడా అంటారు. ఇది మదీనాకు 5 మైళ్ల దూరం, మక్కాకు 450 కిలో మీటర్ల దూరంలో ఉంది. మదీనావైపు నుండి వచ్చే హాజీలందరూ ఇక్కడి నుండే ఇహ్‌రామ్ ధరిస్తారు.

**2. జుహ్‌ఫహ్:-** ఇది మక్కాకు 187 కిలో మీటర్ల దూరంలో పడమరకు ఉత్తరాన ఉంది. షామ్ మరియు ఈజిప్ట్ నుండి వచ్చే హాజీల మీఖాత్ ఇది. ఇప్పుడు సాధారణంగా జుహ్‌ఫహ్‌కు సమీపంగా ఉన్న రాబిగ్ నుండి ఇహిరామ్ ధరిస్తారు రాబిగ్ మక్కా మదీనాలకు మధ్యలో ఉంది.

**3. ఖర్నుల్ మనాజిల్ :-** ఇది మక్కాకు తూర్పున ఉన్న ఒక కొండ ప్రాంతం. ఇది అరఫాత్ నుండి కనబడుతుంది. ఇది తాయిఫ్‌వైపు ఉంది. ఇది మక్కాకు 94 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇప్పుడది "సైల్" అనే పేరుతో పిలువబడుతుంది.

గమనిక: భారతదేశపు హజ్‌యాత్రికులకు ఖర్నుల్ మనాజిల్ జిద్దాలో విమానం దిగే అరగంట ముందు మిఖాత్ వస్తుంది. (ఎ.ఉమరి)

**4. యలమ్‌లమ్:-** ఇది గుండ్రని కొండ ఇది సముద్రమట్టానికి 2000 అడుగుల ఎత్తులో ఉంది. ఇది మక్కాకు 54 కిలోమీటర్ల దూరంలో ఉంది. భారతదేశం, పాకిస్తాన్‌ల నుండి వచ్చే హాజీలకు ఇదే మీఖాత్. ఒకవేళ జిద్దహ్ మార్గం గుండా వచ్చే హాజీలు జిద్దహ్ నుండే ఇహ్‌రామ్ ధరించవచ్చును. ఈ రెండు దేశాల ధార్మిక వేత్తలు, విద్వాంసులు దీన్ని సమర్థించారు.

## ఇహ్‌రామ్

ఇది హజ్ యూనీఫారమ్ ఇహ్‌రామ్ హజ్‌లోని ఒక విధి ఇహ్‌రామ్ కొరకు సంపూర్ణ స్నానం చేయటం అభిలషనీయం. (దారుఖుతునీ, తిర్మిజి 830 సహిహ్)

కుట్టబడని, తెల్లని, రెండు దుప్పట్లను ఇహ్‌రామ్‌గా ధరించాలి. ఒక దుప్పటిని నడుముకు కట్టుకోవాలి. రెండవ దాన్ని కప్పుకోవాలి కాని తలపై ఏమీ కప్పరాదు.

(బుఖారీ)

**ఇహ్‌రామ్ నిషిద్ధాలు:-**

ఇహ్‌రామ్ స్థితిలో క్రింది విషయాలు నిషిద్ధం:

1. భార్యతో సంభోగించుట

2. అశ్లీల సంభాషణ

3. తగాదాలు, పోట్లాటలు

4. తలగీయించుట, వెంట్రుకలు కత్తిరించుట, పీకుట

5. నికాహ్ చేయుట, చేయించుట, నికాహ్ సందేశం పంపుట.(తిర్మిజి 840 సహిహ్)

6. పరిమళ ద్రవ్యాలు ఉపయోగించుట

7. కాషాయ రంగు వస్త్రాలను ధరించుట (తిర్మిజి 833 సహిహ్)

8. వేటాడుట, వేటగాడికి సహాయపడుట.

## పురుషులకు ప్రత్యేకమైనవి:-

ఇహ్రామ్ స్థితిలో కేవలం పురుషులకు ఈ క్రింది విషయాలు నిషిద్ధం.

1. తల కప్పుట 2. ముఖమంతా కప్పుకొనుట.

3. కుర్తా, పేంటు, తలపాగ ధరించుట (బుఖారి 137)

4. టోపీ ధరించుట. 5. సాక్సులు ధరించుట (బుఖారీ, ముస్లిమ్)

## స్త్రీలకు ప్రత్యేకమైనవి :-

1. ముఖంపై ఓనీ కప్పుకొనుట.(అబూదావూద్ 1827)

2. చేతులకు గ్లౌజులు ధరించుట. (బుఖారీ, ముస్లిమ్)

పరిహారం:- ముహ్రిమ్ నిషిద్ధ విషయాలకు పాల్పడితే తప్పనిసరిగా పరిహారం చెల్లించాలి. పరిహారం మూడు విధాలుగా చెల్లించవచ్చు.

1. మూడు రోజులు ఉపవాసం ఉండాలి.

2. లేదా మూడు సాఅల అన్నం ముగ్గురు పేదలకు తినిపించాలి.

3. లేదా ఒక మేకను జబహ్ చేసి అందరికీ పంచి పెట్టాలి.

ఇహ్రామ్ స్థితిలో భార్యతో సంభోగానికి పాల్పడితే దానికి ఎటువంటి పరిహారమూ లేదు అయితే హజ్ వ్యర్థం అవుతుంది.

**ఇహ్రామ్ సంకల్పం:-**

ఇహ్రామ్ వస్త్రాన్ని ధరించిన తరువాత మీ ఖాత్ చేరిన అనంతరం ఉమ్రహ్ లేదా హజ్ కొరకు సంకల్పం ఈ విధంగా చేయాలి.



ఉమ్రహ్ సంకల్పం : లబ్బైక్ ఉమ్రతన్ لَبَّيْكَ عُمْرَةً

హజ్ సంకల్పం : లబ్బైక్ హజ్జతన్ لَبَّيْكَ حَجَّةً

**తల్బియహ్:-**

ఇహ్రామ్ ధరించి, హజ్ లేదా ఉమ్రహ్ సంకల్పం చేసిన తరువాత హాజీ తల్బియహ్ పలుకుతూ ఉండాలి. దీన్ని తల్బియహ్ అంటారు. తల్బియహ్ పదాలు:-

لَبَّيْكَ اَللّٰهُمَّ لَبَّيْكَ لَبَّيْكَ لاَ شَرِيْكَ لَكَ لَبَّيْكَ اِنَّ الْحَمْدَ وَ
النِّعْمَةَ لَكَ وَالْمُلْكَ لاَ شَرِيْكَ لَكَ ( بخاری و مسلم)

నేను హాజరయ్యాను ఓ అల్లాహ్ నేను హాజరయ్యాను, నీకు సమానులెవ్వరూ లేరు. నేను హాజరయ్యాను. నిస్సందేహంగా సకలస్తోత్రాలు నీవే, సకల అనుగ్రహాలు ఇచ్చినది నీవే. సర్వాధికారాలు నీవే, నీకు సమానులు ఎవ్వరూ లేరు. (బుఖారీ, ముస్లిమ్)

**ముహ్రిమ్ కొరకు ధర్మ సమ్మతమైనవి:**

1. సంపూర్ణ స్నానం చేయుట 2. తల గోక్కోవడం 3. శస్త్ర చికిత్స 4. పూల పరిమళాన్ని ఆస్వాదించుట 5. గొడుగు లేదా షామియానాల ద్వారా నీడను పొందుట. 6. నడుముకు బెల్టుకట్టుట. 7. క్రూర జంతువును చంపుట. (బుఖారీ)

## తవాఫ్ మరియు సయీ

బైతుల్లాహ్ చుట్టు ఏడుసార్లు ప్రదక్షిణం చేయటాన్ని తవాఫ్ అంటారు. తవాఫ్ మూడు రకాలు:- 1. తవాఫె ఖుదుమ్, 2. తవాఫె ఇఫాజ, 3. తలాఫె విదా.

**1. తవాఫె ఖుదూమ్:-** మక్కాలో ప్రవేశించిన వెంటనే చేయాలి.

**2. తవాఫె ఇఫాజ :-** తవాఫె ఇఫాజను తవాఫె జియారత్ అని కూడా అంటారు. జిల్హిజ్జహ్ 10 వ తేదీన కంకర రాళ్ళను కొట్టిన తరువాత, ఖుర్బానీ ఇచ్చిన తరువాత, తలగీయించుకున్న తరువాత ఇహ్రామ్ తొలగించిన తరువాత చేయబడుతుంది.

**3. తవాఫె విదా:-** హాజీ హజ్ మరియు ఉమ్రహ్ విధులను పూర్తి చేసుకొని తన ఇంటికి వేను తిరగడానికి మక్కానుండి బయలు దేరే ముందు చేసే చివరి కార్యం తవాఫె విదా.

**తవాఫ్ పద్ధతి:-** హాజీ మీఖాత్ నుండి ఇహ్రామ్ ధరించి మొదటి సారి మక్కాలో ప్రవేశించి తవాఫె ఖుదూమ్ చేసినప్పుడు తన కుడి భుజాన్ని విప్పి ఉంచాలి. బైతుల్లాహ్

చుట్టూ చేసే మొదటి మూడు ప్రదక్షణాల్లో కొంత వేగంగా నడవాలి ఆ తరువాత ప్రదక్షణాల్లో ఇలా చేసే అవసరం లేదు. (తిర్మిజి 857, 859 సహీహ్)

తవాఫ్ హజ్రె అస్వద్ నుండి లేదా దాని ముందు నుండి ప్రారంభించాలి. అంటే హజ్రె అస్వద్ వద్దకు వచ్చి జనం అధికంగా లేకపోతే "అల్లాహు అక్బర్" అని పలికి దాన్ని ముద్దుపెట్టుకోవాలి. ఒకవేళ నోటితో ముద్దుపెట్టుకోవటం కష్టంగా ఉంటే అల్లాహు అక్బర్ అని పలికి హజరె అస్వద్‌ను చేతితో తాకి చేతిని ముద్దుపెట్టుకోవాలి. ఒకవేళ చేతితో ముట్టుకోవటం కూడా కష్టంగా ఉంటే అల్లాహు అక్బర్ అని పలికి దాని వైపు చేత్తో సైగ చేయాలి. ఇలా ఏడు ప్రదక్షణాల్లోనూ చేయాలి.

హజ్రె అస్వద్ వద్ద నుండి హతీమ్ గుండా బైతుల్లాహ్ చుట్టూ ఏడు ప్రదక్షణాలు చేయాలి. ప్రదక్షణ చేస్తూ రుక్నె యమానీ వద్దకు చేరినప్పుడు దాన్ని చేత్తో ముట్టుకోవాలి. ఇక్కడి నుండి హజరె అస్వద్ వరకు ఈ దుఆ పఠిస్తూ ఉండాలి.

رَبَّنَا آتِنَا فِیْ الدُّنْیَا حَسَنَةً وَفِیْ الآخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ النَّارِ (البقرة: ۲۰۱)

రబ్బనా అతినా ఫిద్దున్‌యా హసనతన్ వఫిల్ అఖిరతి హసనతన్ వఖినా అజాబన్నార్

ఓ అల్లాహ్! మాకు ఇహలోకంలోనూ మేలును, పరలోకంలోనూ మేలునూ ప్రసాదించు ఇంకా నరకశిక్ష నుండి మమ్మల్ని రక్షించు. (అల్ బఖరహ్ - 201)

తవాఫ్ చేస్తున్నప్పుడు పఠించే దుఆ :- తవాఫ్ చేస్తూ ఈ వచనాలను పలకడం ఉత్తమం. سُبْحَانَ اللّٰهِ وَالْحَمْدُ لِلّٰهِ وَلَا اِلٰهَ اِلَّا اللّٰهُ وَاللّٰهُ اَكْبَرُ وَلَاحَوْلَ وَلَاقُوَّةَ اِلَّابِاللّٰهِ (ابن ماجه ، كتاب المناسک ضعيف ۲۹۵۷ مشكوة: ۳۵۹۰)

అల్లాహ్ పరిశుద్ధుడు స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులెవ్వరూ లేరు. అల్లాహ్ అందరికంటే గొప్పవాడు అల్లాహ్‌కు తప్ప ఇతురులెవ్వరికీ ఎటువంటి శక్తి సామర్థ్యాలూ లేవు. (ఇబ్నెమాజ 2957 జయీఫ్)

ప్రదక్షణాలు ముగించినప్పుడు హజరె అస్వద్ వద్దకు చేరి మొదటిలా దాన్ని నోటితో ముద్దు పెట్టుకోవాలి లేదా చేత్తోతాకి చేతిని ముద్దు పెట్టుకోవాలి. లేదా దానికి ఎదురుగా నిలబడి సైగ చేయాలి. ప్రతి సారి ఇలా చేసినప్పుడు అల్లాహ్ అక్బర్ అని పలకాలి' ఈ విధంగా ఏడు ప్రదక్షణాలు చేస్తే తవాఫ్ పూర్తి అయినట్టే.

**మఖామెఇబ్రాహీమ్ దగ్గర రెండు రకాతుల నమాజ్:-**

తవాఫ్ తరువాత మఖామె ఇబ్రాహీమ్‌లో ఎక్కడ చోటు దొరికితే అక్కడ రెండు రకాతుల నమాజ్ ఆచరించాలి. అక్కడ వీలయినంతగా అల్లాహ్‌ను దుఆ చేయాలి.



# సఫా మర్వాల సయీ

తవాఫ్ తర్వాత సఫా కొండపై నుండి సయీ ప్రారంభించాలి. సయీ అంటే వేగంగా నడవటం అని అర్థం. సఫా కొండపైకి ఎక్కి బైతుల్లాహ్ వైపు తిరిగి మూడు సార్లు బిగ్గరగా అల్లాహు అక్బర్ అని పలికి ఈ దుఆ పఠించాలి.

لَا اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ يُحْيِ وَ
يُمِيْتُ وَهُوَ عَلٰى كُلِّ شَيْئٍ قَدِيْرٌ، لَا اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ
اَنجزَ وَعْدَهُ وَ نَصرَ عَبْدَهُ وَ هَزَمَ الاَحْزَابَ وَحْدَهُ ( ابن ماجه كتاب
المناسک صحيح: ۳۰۷۴)

అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవ్వరూ లేరు, ఆయనకు ఎవరూ సాటి లేరు. అధికారం ఆయనకే చెందుతుంది. స్తోత్రాలన్ని ఆయనకే చెందినవి. ఆయన సర్వశక్తి సామర్థ్యాలు కలవాడు. ఆయన తప్ప ఆరాధ్యులెవరూ లేరు. ఆయన ఒంటరివాడు, ఆయన తన వాగ్దానాన్ని పూర్తి చేశాడు ఆయన తన దాసునికి సహాయం చేశాడు, ఇంకా ఇతర సైన్యాలను, వర్గాలను పరాజయానికి గురిచేశాడు. (ముస్లిం ఇబ్నెమాజ సహీహ్ 3074)

దుఆ పఠించి మర్వా వైపు నడవాలి. మొదటి ఆకు పచ్చ చిహ్నం నుండి, రెండవ ఆకు పచ్చ చిహ్నం వరకు వేగంగా నడవాలి. మర్వా చేరి సఫాపై పఠించిన తక్‌బీర్‌ను, దుఆను పఠించాలి. సఫామర్వాల మధ్య పరుగు ఏడుసార్లు చేయాలి. అంటే సఫా నుండి ప్రారంభించి మర్వాపై ముగించాలి. ఉమ్‌రహ్ చేసే హాజీ దీని తరువాత వెంట్రుకలు కత్తిరించి లేదా, గీయించి ఇహ్‌రామ్ తొలగించాలి. ఈ విధంగా అతని ఉమ్‌రహ్ పూర్తయింది. ఇప్పుడు స్వేచ్ఛ లభించింది.

2. ఇహ్‌రామ్ ధరించే విధానం, ముహ్‌రిమ్‌కి గల నిషిద్ధాలు, అనుమతించబడిన విషయాలు మొదలైన వాటి గురించి క్లుప్తంగా వ్రాయండి.

3. తవాఫ్ మరియు సయీల పద్ధతుల గురించి వివరించండి.

# హజ్ పద్ధతి

హజ్ తమత్తుఉ యొక్క ఇహ్రామ్ జిల్ హిజ్జహ్ 8 వ తేదీన ఉదయం తన నివాస గృహం నుండి ధరించాలి. కాలకృత్యాలు సంపూర్ణ స్నానం చేసిన తరువాత ఇహ్రామ్ దుప్పటిని ధరించి హజ్ సంకల్పంతో బిగ్గరగా ఒకసారి لَبَّيْكَ حَجَّةً "లబ్బైక్ హజ్జతన్'' అని పలకాలి. ఇతరుల తరపున హజ్జె బదల్ చేయదలచుకుంటే لَبَّيْكَ حَجَّةً عَنْ فُلَانٍ "లబ్బైక్ హజ్జతన్ అన్ ఫులానిన్'' అని పలకాలి. అంటే ఫలానా వ్యక్తి తరపున నేను హజ్ చేస్తున్నాను. ఆ వ్యక్తి పేరును పేర్కొనాలి. కాలినడకన, లేదా వాహనంపై లబ్బైక్ అని పలుకుతూ మినా చేరాలి. మినాలో పగలంతా ఉండాలి. లబ్బైక్ పలుకుతూ ఉండాలి. మినాలో ప్రతి హాజి నాలుగు రకాతులు నమాజు తగ్గించి రెండు రకాతులు మాత్రమే చేయాలి. మినాలో అత్యధికంగా దైవధ్యానంలో ఉండాలి. ఖుర్ఆన్‌ను పఠిస్తూ ఉండాలి. లబ్బైక్ పలుకుతూ ఉండాలి.

అరఫాత్ మైదానంలో హాజరవుట:- జిల్‌హిజ్జహ్ 9 వ తేదీ ఉదయం మినా నుండి లబ్బైక్ అని పలుకుతూ అరఫాత్ వెళ్ళాలి. అరఫాఆత్‌లో హజరవటం హజ్ ముఖ్యవిధుల్లో ఒక విధి. అక్కడ హజ్ ఇమాము యొక్క ఖుత్బా వినాలి. మూముహికంగా జొహ్ర్, అస్ర్ నమాజులను ఒకదాని తరువాత ఒకటిగా, ఖస్ర్ చేసి ఆచరించాలి. ఆ తరువాత జబలె రహ్మత్‌కు ఎదురుగా లేదా తనటెంట్‌లో కూర్చొని సూర్యాస్తమయం వరకు ఉండి దుఆ చేయటం హజ్ ముఖ్య విధుల్లోని ఒక విధి. దీన్నే అరఫాత్‌లో హాజరవుట అని అంటారు.

ముజ్‌దలిఫాలో రాత్రి గడుపుట:- సూర్యాస్తమయం అయిన తర్వాత అరఫాత్ నుండి తిరిగి ముజ్‌దలిఫా రావాలి. ముజ్‌దలిఫా చేరిన వెంటనే అన్నిటికంటే ముందు మగ్‌రిబ్ మూడు రకాతులు, ఆ వెంటనే ఇషా నమాజును తగ్గించి రెండు రకాతులు, ఆ తరువాత విత్ర్ ఆచరించి అన్నపానీయాలు సేవించి నిద్రపోవాలి. ఉదయం మేల్కొని ఫజ్ర్ నమాజు సామూహికంగా ఆచరించి చాలా సేపటి వరకు దుఆ చేస్తూ ఉండాలి.

హెచ్చరిక :-చాలా మంది హాజీలు ముజ్‌దలిఫా రాత్రిని షబె ఖదర్‌లా బాతాకానీల్లో గడుపుతారు. ఇది ఇస్లామీయ సాంప్రదాయానికి విరుద్ధం. ఇక్కడ ఇషా నమాజు తర్వాత నిద్ర పోవడమే ఇస్లామీయ సాంప్రదాయం.

మినా వైపుకు ప్రయాణం షైతాన్ పై కంకర రాళ్లు విసరటం:- జిల్‌హిజ్జహ్ 10 వ తేదీన ఫజ్ర్ నమాజ్ తర్వాత వెలుగు వ్యాపించిన వెంటనే హాజీ ముజ్‌దలిఫా నుండి మినావైపు ప్రయాణమవ్వాలి. మీనా చేరి అన్నిటికంటే ముందు పెద్ద షైతాన్ అంటే జమ్‌ర కుబ్‌ర పై ఏడు కంకరరాళ్లను విసరాలి. వీటిని మార్గంలోనే ఏరు కోవాలి. ఇవి బఠానీ గింజల్లా ఉండాలి.



**కంకరరాళ్ళు విసిరే పద్ధతి, సమయం :-**జిల్ హిజ్జహ్ 10వ తేదీన ప్రొద్దెక్కిన తర్వాత కంకరరాళ్ళు విసరాలి. ఆ రోజు కేవలం పెద్ద షైతాన్ పైనే కంకరరాళ్ళు విసరాలి. కేవలం ఏడు కంకరరాళ్ళను మాత్రమే విసరాలి. కంకరరాళ్ళు విసిరిన ప్రతి సారి అల్లాహు అక్బర్ అని పలకాలి. అయితే రోగుల తరపున, బలహీనుల తరపున, పిల్లల తరపున, స్త్రీల తరపున ఇతరులు కంకరరాళ్ళను విసరవచ్చు. కంకరరాళ్ళు వేరువేరుగా ఏడుసార్లు విసరాలి. ఏడు కంకరరాళ్ళను ఒకేసారి విసరకూడదు. అదే విధంగా షైతాన్‌ను తిట్టకూడదు. కంకరరాళ్ళు బఠానీ గింజల్లా ఉండాలి. చెప్పులు, రాళ్ళు, ఇతర వస్తువులను విసరరాదు.

**హదీ జంతువును జబహ్ చేయుట:-** కంకర రాళ్ళు విసిరిన తర్వాత తమత్తుఉ, ఖిరాన్ చేసే హాజీలు తమ హదీ జంతువులను జబహ్ చేయాలి. ఇప్పుడు ఇస్లామిక్ బేంక్ జిద్దహ్ తరపున హదీ జంతువును జబహ్ చేసే ఏర్పాట్లు చేయబడ్డాయి. అందువల్ల ఇస్లామిక్ బేంక్‌కు హదీ జంతువు రుసుము చెల్లించిన హాజీలు కంకర రాళ్ళు విసిరివేసిన తర్వాత ఇహ్రామ్ తొలగించాలి.

# తలగీయించుట లేదా వెంట్రుకలు కత్తిరించుట

హలాల్ అయ్యే పద్ధతి ఏమిటంటే హాజీ తన తలను గీయించుకోవాలి, లేదా వెంట్రుకలను కత్తిరించుకోవాలి. ఆ తరువాత ఇహ్రామ్ వస్త్రాలకు బదులు సంపూర్ణ స్నానం చేసి సామాన్య దుస్తులను ధరించాలి. ఇప్పుడు హాజీ పూర్తి స్వేచ్ఛను పొందాడు ఇప్పుడు అతనికి స్త్రీ తప్ప నిషిద్ధమయిన విషయాలన్ని ధర్మ సమ్మతం అయ్యాయి.

**తవాఫె జియారత్ మరియు సయీ:-** జిల్‌హిజ్జహ్ 10 వ తేదీన మినాలోని మూడు కార్యాలు:- 1. కంకరరాళ్ళు విసరడం. 2. ఖుర్‌బానీ చేయటం 3. క్షవరం చేయించుకోవటం ముగిసిన వెంటనే గుసుల్ చేసి సాధారణ దుస్తులు ధరించి మక్కా వెళ్ళి బైతుల్లాహ్ తవాఫ్ చేయాలి. మరియు సఫా మర్వాల సయీ చేయాలి. ఇప్పుడు హజ్ విధులన్నీ పూర్తయ్యాయి.

**మినాలో రాత్రి గడుపుట :-** జిల్‌హిజ్జహ్ 10 నుండి 13 వ తేదీ వరకు మీనాలో గడపాలి. అయితే ఎవరైనా జిల్‌హిజ్జహ్ 12 వ తేదీన మినా నుండి తిరిగి వెళ్ళాలనుకుంటే వారు వెళ్ళవచ్చు.

## మూడు షైతానులు అంటే జమరాత్‌లపై కంకరరాళ్ళు విసురుట

జిల్‌హిజ్జహ్ 11,12,13 తేదీల్లో ప్రతి రోజూ సూర్యుడు వాలిన తరువాత మూడు జమరాత్‌లపై ఏడేసి కంకరరాళ్ళు విసరాలి. ముందు చిన్న జమరహ్ పై విసరాలి. తరువాత అంతకంటే పెద్ద జమరహ్‌పై విసరాలి. ఆ తరువాత అన్నిటికంటే పెద్ద జమరహ్‌పై విసరాలి. ఈ విధంగా 11,12 జిల్‌హిజ్జహ్ రెండు దినాలూ కంకర రాళ్ళు విసరడం తప్పనిసరి ఒక వేళ వీలయితే జిల్ హిజ్జహ్ 13 వ తేదీన కూడా కంకరరాళ్ళు విసిరితే మంచిది.

**తవాఫె విదా :-** హాజీ హజ్ విధులను పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వెళ్ళాలనుకుంటే మక్కా నుండి బయలు దేరే ముందు తవాఫె విదా చేయాలి ఇతర తవాపుల్లానే దీన్ని పూర్తి చేయాలి. అయితే తవాఫె విదాగా సంకల్పం చేసుకోవాలి.

**మస్జిదె నబవీని సందర్శించుట:-** మస్జిదెనబవీ సందర్శించటానికి హజ్ విధులకు ఎటువంటి సంబంధమూ లేదు. అయితే మస్జిద్ నబవీలో అత్యధిక ప్రతిఫలాపేక్షతో మదీనా మునవ్వరా వెళ్ళవచ్చు. మస్జిదె నబవీలో ఒక మన ప్రవక్త ముహమ్మద్ (స) సమాధి ఉంది అందువల్ల సాంప్రదాయబద్ధమైన దర్శనం చేసుకోవాలి. సమాధి ముందు నిలబడి దరూద్ పఠించాలి.



# నికాహ్ మరియు మంచి సమాజం

1. సృష్టిలోని ప్రతి వస్తువూ జంటగ ఉంది. అల్లాహ్ ఆదేశం

وَمِن كُلِّ شَىْءٍ خَلَقْنَا زَوْجَيْنِ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ( الذاريات:۴۹)

వమిన్ కుల్లి షయ్ఇన్ ఖలఖ్‌నా జౌజైని లఅల్లకుమ్ తజక్కరూన్.
(అజ్జారియాత్ - 49)

ప్రతి వస్తువునూ మేము జంటలుగా సృష్టించాము. తద్వారా మీరు గుణపాఠం నేర్చుకోవాలని. (అజ్జారియాత్ - 49)

يَآ اَيُّهَا النَّاسُ إِنَّا خَلَقْنَاكُم مِّن ذَكَرٍ وَاُنثَى وَجَعَلْنَاكُمْ شُعُوباً وَقَبَائِلَ
لِتَعَارَفُوا اِنَّ اَكْرَمَكُمْ عِندَ اللَّهِ اَتْقَاكُمْ( الحجرات: ۱۳ )

యా అయ్యుహన్నాసు ఇన్నా ఖలఖ్‌నాకుమ్ మిన్ జకరిన్ వ ఉన్‌సా వజఅల్‌నాకుమ్ షుఊ బన్ వ ఖబాయిల లితారఫూ ఇన్న అక్‌రమకుమ్ ఇందల్లాహి అత్‌ఖాకుమ్.

మానవులారా ! మేము మిమ్మల్ని స్త్రీ పురుషుల ఒక జంట ద్వారా సృష్టించాం. మీరు పరస్పరం పరిచయం చేసుకునేందుకు మిమ్మల్ని జాతులుగానూ, వర్గాలుగానూ విభజించాము వాస్తవంగా మీలో అందరికంటే అధికంగా భయభీతులుగలవాడే అల్లాహ్ దృష్టిలో గౌరవనీయుడు. (అల్‌హుజరాత్ - 13)

3. మానవ జంట సృష్టి అల్లాహ్ శక్తి సామర్థ్యాలకు నిదర్శనము.

وَمِنْ آيَاتِهِ اَنْ خَلَقَ لَكُم مِّنْ اَنفُسِكُمْ اَزْوَاجاً لِّتَسْكُنُوا اِلَيْهَا وَجَعَلَ
بَيْنَكُم مَّوَدَّةً وَرَحْمَةً اِنَّ فِىْ ذَلِكَ لَآيَاتٍ لِّقَوْمٍ يَتفَكَّرُونَ( الروم: ۲۱ )

వమిన్ ఆయాతిహీ అన్ ఖలఖ లకుమ్ మిన్ అన్‌ఫుసికుమ్ అజ్‌వాజన్ లితస్‌కునూ ఇలైహావజఅల బైనకుమ్‌మవద్దతన్ వరహ్మతన్ ఇన్నఫీ జాలిక లఆయాతిన్ లిఖౌమిన్ యతఫక్కరూన్

ఆయన సూచనలలో ఒక సూచన ఏమిటంటే, ఆయన మీ జాతిలో నుండే మీ కొరకు భార్యలను సృష్టించాడు మీరు వారి వద్ద మనశ్శాంతిని పొందటానికి మీ మధ్య ప్రేమనూ, అనురాగాన్ని కలుగజేశాడు నిస్సందేహంగా ఆలోచించే వారి కొరకు ఇందులో ఎన్నో సూచనలు ఉన్నాయి. (అర్రూమ్ - 21)

స్త్రీ పురుషులు ఒకరి కొరకు ఇంకొకరు తప్పని సరి.

هُنَّ لِبَاسٌ لَّكُمْ وَاَنتُمْ لِبَاسٌ لَّهُنَّ ( البقرة: ۱۸۷ )

హున్న లిబాసుల్లకుమ్ వ అన్‌తుమ్ లిబాసున్ లహున్న

వారు మీకు దుస్తులు, మీరు వారికి దుస్తులు (అల్‌బఖరహ్ - 187)

وَلَهُنَّ مِثْلُ الَّذِى عَلَيْهِنَّ بِالْمَعْرُوفِ وَلِلرِّجَالِ عَلَيْهِنَّ دَرَجَةٌ (البقرة: ٢٢٨)

వలహున్న మిస్‌లుల్లజీ అలైహిన్న బిల్‌మారూఫి వలిర్రిజాలి అలైహిన్న దరజతున్. ధర్మం ప్రకారం పురుషులకు మహిళలపై ఉన్నటువంటి హక్కులే మహిళలకు కూడా పురుషులపై ఉన్నాయి. (అల్ బఖరహ్ - 228)

**మానవత్వంలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానులే:-**

**اِنَّمَا النِسَّاءُ شَقَائِقُ الرِّجَال**( ابوداؤدصحیح۲۳۶، ترمذی:۱۱۳ )

6. స్త్రీలు పురుషుల వంటి వారే. (అబూదావూద్ తిర్‌మిజి 113)

# నికాహ్

నికాహ్ ప్రవక్తల సాంప్రదాయం:- భార్యా భర్తలుగా సాంప్రదాయబద్ధంగా జీవించడం మానవుని సహజ స్వభావం స్త్రీ పురుషులు ఒంటరిగా జీవించటం ఇస్లామ్ వ్యతిరేక పద్ధతి.

**నికాహ్ సగం ఈమాన్:-** ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. అల్లాహ్ ఉత్తమ ఇల్లాలిని ప్రసాదించిన వారికి సగధర్మంలో అతనికి సహాయం ఆయన చేశాడు. ఇప్పుడు ఆ వ్యక్తి సగ ధర్మం విషయాల్లో అల్లాహ్‌కు భయపడుతూ ఉండాలి. (బైహఖీ, హాకిమ్ 2/161)

యువకులకు పెళ్ళి ఆదేశం:- ప్రవక్త (స) తన అనుచర సంఘంలోని యువకులకు పెళ్ళి ఈడు రాగానే వివాహం చేసుకోమని ఆదేశించారు.

ప్రవక్త (స) ఆదేశం:- యువకులారా ! మీలో పెళ్ళి కోరిక, సామర్థ్యం ఉన్నవారు వెంటనే పెళ్ళి చేసుకోవాలి. ఎందుకంటే పెళ్ళి చూపులను క్రిందికి మరతుంది. మర్మాంగాలను కాపాడుతుంది. అయితే ఉత్సాహం, సామర్థ్యం లేని వారు అప్పుడప్పుడు రోజా పాటించాలి. రోజా దాన్ని కాపాడుతుంది. (బుఖారీ, ముస్లిమ్)

**ధార్మిక కన్యను ఎన్నుకోవాలి:-** ప్రవక్త (స) ప్రబోధన:- స్త్రీని నాలుగు ప్రాతిపదికలపై వివాహం చేసుకుంటారు. ఆమె ధనాన్ని చూచి, ఆమె అందచందాలు చూచి, ఆమె ధార్మికతను చూచి, మీరు ధార్మిక స్త్రీనే ప్రాముఖ్యత ఇవ్వండి మీకు మేలు కలుగుతుంది. (బుఖారీ, ముస్లిమ్)

**ఉత్తమ ఇల్లాలు ఇహలోక సంపదలలో కెల్లా ఉత్తమమైనది:-**
ప్రవక్త (స) ఇలా ప్రవచించారు:- ప్రపంచం జీవిత సామాగ్రి ప్రపంచంలో



అన్నింటికంటే ఉత్తమమైన సామాగ్రి ఉత్తమ ఇల్లాలు. (ముస్లిమ్1467)

**ఉత్తమ ఇల్లాలిగుణాలు:-** ప్రవక్త (స) ఇలా ప్రవచించారు! ఉత్తమ మహిళ ఎవరంటే భర్త తనవైపు చూస్తే అతన్ని సంతోషపెడుతుంది. భర్త ఆదేశిస్తే వెంటనే ఆదేశాన్ని పాలిస్తుంది. ఒకవేళ భర్త భార్యపట్ల ప్రమాణం చేస్తే దాన్ని తప్పకుండా నెరవేర్చుతుంది. ఒకవేళ భర్త ఇంటిబయట ఉంటే భార్య అతని ధనాన్ని, తన మానాన్నీ కాపాడుకుంటూ భర్త పట్ల కృతజ్ఞురాలిగా ఉంటుంది. (అబూదావూద్ నసయి హసన్ 3231)

**పిల్లల్ని కనే స్త్రీ ప్రశంసనీయురాలు:-** ఒక ప్రవక్త (స) అనుచరుడు గొడ్రాలితో వివాహం చేసుకుందామని సంకల్పించుకున్నాడు. నేను ఉన్నత వంశానికి చెందిన అందమైన స్త్రీకి వివాహ సందేశం పంపాను. కాని ఆమె గొడ్రాలని ప్రవక్త (స) ను విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స) ఆమెను వివాహమాడవద్దని వారించారు. ఇంకా ప్రేమించే స్త్రీలతో, ఎక్కువ పిల్లల్ని కనే స్త్రీలతో వివాహం చేయమన్నారు. ఎందుకంటే మీ అత్యధిక సంఖ్య పట్ల నేను ఇతర ఉమ్మత్‌ల (అనుచర సంఘాలపై) గర్వపడతాను అని సెలవిచ్చారు. (అబూదావూద్ సహిహ్ 2050, ఇబ్నెమాజ 1846)

**మంచి భర్త ఎన్నిక:-** ఆడపిల్లవారు తమ కుమార్తె కోసం మంచి భర్తను ఎంపిక చేయాలి. ధార్మికతను, ధర్మపరాయణతను దృష్టిలో ఉంచుకోవాలి. అవినీతిపరులకు, అత్యాచారులకు, బీద్ అతీలకు, తాగుబోతులకు తనకూతుర్ని ఇచ్చి పెళ్ళి చేసినవాడు తన కూతురితో సంబంధాలు త్రెంచుకున్నట్టే అల్లాహ్ ఆగ్రహాన్ని కొని తెచ్చుకున్నట్టే.

అయిషహ్ (ర) ఉల్లేఖన :- నికాహ్ ఒక విధంగా బానిసత్వమే ఎవరిబానిసత్వంలోనికి తమ పిల్లను ఇస్తున్నారో ఆలోచించి మరీ ఇవ్వాలి. (ఇహ్‌యా ఉల్ ఉలూమ్ /143)

పెళ్ళికి ముందు అమ్మాయిని చూచుట:- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. మీలో ఎవరైనా స్త్రీకి పెళ్ళి సందేశం పంపితే, సాధ్యమైనంతవరకు ఆమెను ఒక చూపు చూసుకోవాలి. (అబూదావూద్ సహి 2082 తిర్మిజి సహి 1087, అహ్‌మద్)

చూసుకోవటం అంటే ఒక చూపు చూడాలి. పెళ్ళికి ముందు పరస్పర కలయికలు ఉండరాదు. పెళ్ళికి ముందు ఒకసారి చూడటం పట్ల నిరాకరించనూరాదు. ఈ రెండు మార్గాలూ సరైనవి కావు.

# నికాహ్ కార్యక్రమం

## నికాహ్ ఈ క్రింది విషయాలతో పూర్తవుతుంది

1. తన ఇష్ట ప్రకారం స్వీకరించుట, 2. అనుమతి, 3. వకీలు, 4. సాక్ష్యం, 5. మహ్ర్ 6. ఇస్లామ్. ఈజాబ్ అంటే పెళ్ళి కూతురి సంరక్షుడు లేదా ఆమె వకీలు పెళ్ళి కొడుకుతో నేను నీ నికాహ్‌లోకి ఇచ్చాను. అని అంటే నీతో పెళ్ళి చేస్తున్నాను. అని పలకటం, ఖుబూల్ అంటే పెళ్ళి కొడుకు నేను స్వీకరించాను అని పలకడం.

ఇస్తీజాన్ అంటే పెళ్ళికి ముందు పెళ్ళి కూతురుతో అనుమతి తీసుకోవాలి. ఈ అనుమతి పెళ్ళి కూతురు అవును అంటే సరిపోతుంది. ఒకవేళ కన్య అయితే మౌనం పాటిస్తే అంగీకారంగా పరిగణించడం జరుగుతుంది.

విలాయత్ అంటే స్త్రీ తరపున ఒక బాధ్యుడు నికాహ్ కొరకు తప్పనిసరిగా ఉండాలి. ఎందుకంటే స్త్రీ తన నికాహ్ తాను చేసుకోలేదు.

ప్రవక్త (స) ఉపదేశం :- لاَ نِكَاحَ اِلَّا بِوَلِيٍّ ( ترمذی صحیح: ١١٠١ )

బాధ్యుడు లేకుండా నికాహ్ కాదు. (తిర్మిజి సహీహ్ 1101, ఇబ్నెమాజ సహీహ్1881)

ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది :-

اَیُّمَا اِمْرَاۃٍ نَکَحَتْ بِغَیْرِ اِذْنِ وَلِیِّهَا فَنِکَاحُهَا بَاطِلٌ فَنِکَاحُهَا بَاطِلٌ
فَنِکَاحُهَا بَاطِلٌ (ابوداؤد'صحیح٢٠٨٣ ترمذی صحیح:١١٠٢)

ఏ స్త్రీ అయినా తనవలీ అనుమతి లేనిదే నికాహ్ చేయించుకుంటే ఆ నికాహ్ రద్దవుతుంది. ప్రవక్త(స)గారు ఈ వాక్యాన్ని 3సార్లు పలికారు.

(అబూదావూద్ 2083, తిర్మిజ సహీ 1102, ఇబ్నెమాజ 1879 సహీహ్)

వలీగా కేవలం తండ్రి, సోదరుడు, పినతండ్రి, తాత మొదలైన వారు మాత్రమే అర్హులు.

వకాలత్ అంటే వలీ తన తరపున మరో వ్యక్తికి నికాహ్ కొరకు ప్రతినిధిగా పంపుతాడు. షహాదత్ అంటే నికాహ్ సమయంలో ఇద్దరు ధర్మబద్ధులైన ముస్లిములు సాక్ష్యులుగా ఉంటారు. వారిద్దరూ పెళ్ళికూతురు ఇష్టపడి అంగీకారం తెలిపినట్లు సాక్ష్యం ఇస్తారు.

వలీ లేకుండా ముస్లిమేతర న్యాయస్థానాల్లో సివిల్ మేరేజ్ వల్ల నికాహ్ ఉద్దేశ్యం నెరవేరదు. ఇలాంటి పెళ్ళి ధర్మవిరుద్ధం ఇస్లామ్ దృష్టిలో ఇది చెల్లదు.



# నికాహ్‌లో మహ్ర్ తప్పనిసరి

**మహ్ర్:-** మహ్ర్‌కి పరిమితి లేదు. భర్త తన స్తోమతకు తగ్గట్టు నిర్ణయించి చెల్లించాలి. అయితే భర్త స్తోమత ఉన్నా తక్కువ చెల్లించటం, స్త్రీ తన భర్త పేదవాడని తెలిసినా అధిక మహ్ర్ చెల్లించమని కోరడం రెండూ సరికాదు. తక్కువ ఖర్చుతో జరిగే పెళ్ళిళ్ళలోనే శుభం ఉంటుంది.

ఆయిషహ్ (ర) ఉల్లేఖన :- అదృష్టవంతురాలి మహ్ర్ తక్కువగా పెళ్ళి సులభంగా, ఆమె సద్గుణాలు కలిగి ఉంటుంది. దురదృష్టవంతురాలి మహ్ర్ అధికంగా ఉంటుంది. ఆమె పెళ్ళి కష్టంగా, ఆమె దుర్గుణాలు కలిగి ఉంటుంది. (షర్‌హుస్సున్నహ్ - 2/146)

**ఇస్లామ్** :- ఇస్లామ్ అంటే ముస్లిమ్ స్త్రీ నికాహ్ ముస్లిమ్ పురుషుని తోనే జరగాలి. వీరిలో ఏ ఒక్కరు ముస్లిమేతరులైనా నికాహ్ రద్దవుతుంది.

## కట్న కానుకలు

అంటే పెళ్ళి కూతురువారు పెళ్ళి కొరకు ఇంటి సామాన్లు కానుకలుగా ఇవ్వటం ఉదా:- ఇల్లు, ఫర్నీచర్, దుస్తులు, వాహనం, అలంకార సాధనాలు మొదలైనవి ఇవన్నీ సుఖ సాధనాలే ధర్మంలో కాని, నికాహ్‌తో గానీ వీటికి ఎటువంటి సంబంధమూ లేదు. వీటి అవసరమూ లేదు.

నియమానుసారంగా, ధార్మికంగా చూస్తే స్త్రీపై వీటి గురించి ఎటువంటి బాధ్యతా లేదు. ఈ బాధ్యతలన్నీ పురుషుడివి. అందువల్లే పురుషుడు స్త్రీ బాధ్యుడు, పురుషుడికి స్త్రీపై ప్రాధన్యత ఇవ్వడం జరిగింది. ఖర్చులన్నీ పురుషుడే భరించాలి. సూరహ్ నిసా - 34 ప్రకారం ఖర్చులన్ని భరించడం వల్లే పురుషునికి స్త్రీపై ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

అందువల్ల వరకట్నం పేరుతో స్త్రీ నుండి లేదా స్త్రీ సంరక్షకుల నుండి పెళ్లి కొడుకు ఏ వస్తువునూ కోరటం చాలా అవమానకరమైనది నిరాధారమైనది. ఇది పురుషుని పౌరుషానికి వ్యతిరేకమైనది కూడా.

## వరకట్నం

పెళ్ళి సందర్భంగా పెళ్ళి కూతురువారితో వరకట్నం పేరుతో ఒక ప్రత్యేక వస్తువును కోరటం, పెళ్ళి జరగటాన్ని, పెళ్ళి కూతురు నచ్చటాన్ని దాన్ని ఆధారంగా భావించడం, ఇవన్నీ అజ్ఞాన కాలపు అంధాచరణలు. దీనివల్ల పేదకుటుంబాల్లో చాలా మంది ఆడపిల్లలు పెళ్ళిళ్ళు జరగక ఆందోళనకు గురవుతున్నారు. ఫలితంగా ప్రజలు ఆడపిల్ల పుట్టటమే అపశకునంగా దురదృష్టంగా భావిస్తున్నారు.

వరకట్నం, కానుకలు ముస్లింలు ఇతరుల అంధానుసరణే దీన్ని అనుస రించడం గానీ అనుసరించమని వత్తిడి చేయడం గానీ రెండూ మహానేరాలూ పాపమును, ముస్లిము లందరూ కలసి వీటిని ఖండించాలి. నిర్మూలించాలి.

ప్రవక్త (స) ఉపదేశం :- తక్కువ ఖర్చుతో జరిగేదే శుభకరమైన నికాహ్. (అల్‌బైహఖీ)

## వలీమ

పెళ్ళి విందును వలీమ అంటారు. వలీమ ఇస్లామీయ ప్రముఖ సాంప్రదాయాల్లో ఒకటి. (ఇబ్నెమాజ 1914 సహిహ్)

ప్రవక్త (స) ఉపదేశం:- **'ఔలిమ్ వలవ్ బిషాతిన్'**

వలీమ చేయండి ఒక్క మేకదైనా సరే. (బుఖారి, ముస్లిమ్)

వలీమ విందును స్వీకరించాలి. అందులో పాల్గొనాలి. అయితే అక్కడ అధర్మ కార్యాలు జరుగకుండా చూడాలి. ఉదా:- ఆటపాటలు, నృత్యాలు, వీడియోగ్రాఫీలు, మద్యసేవనం మొదలైనవి. వలీమ విందుకు పేద, గొప్ప అందరినీ ఆహ్వానించాలి. కేవలం గొప్పవారికే ఆహ్వానించటం హీనమైన పని.

## వివాహ నిషిద్ధ స్త్రీలు

స్త్రీలందరూ పెళ్ళికి తగదు ధర్మసమ్మతమైన స్త్రీతోనే వివాహం చేసుకోవాలి. శాశ్వతంగా, లేదా తాత్కాలికంగా నిషిద్ధమైన స్త్రీలతో వివాహం చేసుకోరాదు కొన్ని సందర్భాల్లో నిషిద్ధం తొలగిపోయిన వెంటనే వివాహం చేసుకోవచ్చు.

శాశ్వత నిషిద్ధానికి మూడు కారణాలు ఉన్నాయి.

1. రక్త సంబంధం 2. వివాహ బంధుత్వం, 3. చనుపాల బంధుత్వం.

ఖుర్‌ఆన్‌లో శాశ్వత నిషిద్ధ స్త్రీలను గురించి వివరించబడింది.

حُرِّمَتْ عَلَيْكُمْ اُمَّهَاتُكُمْ وَبَنٰتُكُمْ وَاَخَوٰتُكُمْ وَ عَمّٰتُكُمْ وَ خٰلٰتُكُمْ
وَبَنٰتُ الاَخِ وَبَنَاتُ الاُخْتِ وَاُمَّهَاتُكُمُ اللاَّتِىْ آرْضَعْنَكُمْ
وَاَخَوَاتُكُم مِّنَ الرَّضَاعَةِ وَاُمَّهٰاتُ نِسَآئِكُمْ وَرَبَائِبُكُمُ اللاَّتِىْ فِىْ
حُجُورِكُم مِنَّ نِّسَآئِكُمُ اللاَّتِىْ دَخَلْتُم بِهِنَّ فَإِنْ لَّمْ تَكُونُواْ دَخَلْتُم بِهِنَّ
فَلاَ جُنَاحَ عَلَيْكُمْ وَحَلاَئِلُ اَبْنَائِكُمُ الَّذِيْنَ مِنْ اَصْلاَبِكُمْ وَاَنْ
تَجْمَعُواْ بَيْنَ الاُخْتَيْنِ إِلَّا مَا قَدْ سَلَفَ ( النساء: ٢٣)



హుర్రిమత్ అలైకుమ్ ఉమ్మహాతుకుమ్ 139 - వబనాతుకుమ్ - వ అఖవా తుకుమ్ - వఅమ్మాతుకుమ్ - వఖాలాతుకుమ్ - వ బనాతుల్ అఖి -వబనాతులుల్ ఉఖ్తి - వ ఉమ్మహాతుకుముల్లాతీ అర్‌జఅనకుమ్ - వ అఖవాతుకుమ్ మినర్రజాఅతి - వ ఉమ్మ హాతు నిసాయికుమ్ - వ ర బాయిబుకుముల్లాతీ - ఫీహుజూరికుమ్ మిన్ నిసాయికుముల్లాతీ దఖల్‌తుమ్ బిహిన్న - ఫయిన్ లమ్ తకూనూ దఖల్ తుమ్ బిహిన్న ఫలా జునాహ అలైకుమ్ - వహలాయిలు అబ్‌నాయికుముల్లజీన మిన్‌అస్‌లాబికుమ్ - వ అన్ తజ్‌మ ఊ బైనల్ ఉఖ్తైని ఇల్లా మా ఖద్ సలఫ. (అన్నిసా - 23)

1. మీపై మీ తల్లులు, మీ కూతుర్లు, మీ చెల్లెళ్ళు మీ మేనత్తలు, మీపిన్నమ్మలు, మీ అన్నదమ్ముల కూతుర్లు, మీ అక్కా చెల్లెళ్ళ కూతుర్లు, మీకు పాలుపట్టిన తల్లులు, మీ పాల చెల్లెళ్ళు, మీ భార్యల తల్లులు, మీ సంరక్షణలో ఉన్న మీ భార్య కూతురు, మీ కొడుకుల భార్యలు, ఇంకా ఇద్దరు చెల్లెళ్లను ఒకేసారి వివాహం చేసుకోవటం. (అన్నిసా - 23)

ఈ వాక్యం ద్వారా నిషిద్ధ స్త్రీలు:- తల్లులు, అక్కా చెల్లెళ్ళు, మేనత్తలు, పిన్నమ్మలు, సోదరుల కూతుర్లు, అక్కాచెల్లెళ్ళ కూతుర్లు వీరిలో ప్రతి ఒక్కరి గురించి క్షుణ్ణంగా తెలుసుకోవటం తప్పని సరి.

1. తల్లి - ఆమె తల్లులు, ఆమె అమ్మమ్మలు నాన్నమ్మలు. తండ్రి తల్లి ఆమె తల్లి అందరూ నిషిద్ధం.
2. కూతురు :- కూతురు కూతురి కూతుర్లు.
3. చెల్లెలు:- తండ్రి వైపు నుండైనా, తల్లివైపునుండైనా .
4. మేనత్త :- మేనత్త, తాతల చెల్లెళ్లు, తల్లిదండ్రులిరువురి వైపు నుండి, అదే విధంగా తల్లి మేనత్త కూడా నిషిద్ధం.
5. పిన్నమ్మ:- తల్లి చెల్లెలు, తల్లి దండ్రులిరువురి తరపు నుండి.
6. అన్నదమ్ముల సంతానం :- ఇందులో అన్నదమ్ములతో రక్త సంబంధం గల వాస్తవ ఆడ సంతానం.
7. అక్కా చెల్లెళ్ళ సంతానం :- పై విధంగా రక్త సంబంధం గల వాస్తవ ఆడసంతానం.

**వివాహబంధం వల్ల ఈ క్రింది స్త్రీలు నిషిద్ధం:-**

1. భార్య తల్లి :- అంటే అత్త, అత్త తల్లి, మామ తల్లి
2. భార్య కూతురు :- సంభోగం చేసిన భార్య కూతురితో నికాహ్ నిషిద్ధం ఇది ఇద్దరి సంతానానికి వర్తిస్తుంది.

3. కొడుకు భార్య:- కోడలు, మనవడి భార్య, మనవరాలి కొడుకు భార్య.
4. తండ్రి, తాతల భార్యలు:- వారు వారితో సంభోగం చేసినా చేయకపోయినా సరే నిషిద్ధం అల్లాహ్ ఆదేశం :-

وَلاَ تَنكِحُوا مَا نَكَحَ آبَاؤُكُم مِّنَ النِّسَاءِ ( النساء: ٢٢ )

వలా తన్‌కి హూ మా నకహ ఆబాఉకుమ్ మినన్నిసాయి

మీ తండ్రులు వివాహం చేసుకున్న స్త్రీలను మీరు వివాహం చేసుకోకండి. (అన్నిసా-22)

## బాల్యంలో పాలవల్ల నిషిద్ధమయ్యే స్త్రీలు

రక్త సంబంధం వల్ల నిషిద్ధం అయినట్లు, పాల వల్ల కూడా స్త్రీలు నిషిద్ధం అవుతారు. (ఇబ్నెమాజ 1937-38)

రక్త సంబంధం వల్ల నిషిద్ధం అయ్యే స్త్రీలను గురించి పైన పేర్కొనడం జరిగింది. తల్లి, కూతురు, చెల్లెలు, మేనత్త, పిన్నమ్మ, అన్నదమ్ముల కూతుర్లు, అక్కా చెల్లెళ్ల కూతుర్లు.

ఈ నియమాల ప్రకారం పాలు పట్టే స్త్రీకి తల్లి స్థానం ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా పాలు త్రాగే వానికి తల్లిగా ఆమె సంతానం, ఆమె సంబంధీకులు అందరూ నిషిద్ధం అవుతారు. ఉదాహరణకు పాలు పట్టిన స్త్రీ తల్లి, ఆమె భర్త తల్లి, ఆమె చెల్లెలు సొంతదైనా, సవతిదైనా, ఆమె భర్త చెల్లెలు, ఆమె మనవరాళ్ళు మొదలైనవారు.

పాలుపట్టే గడువు:- రెండు సంవత్సరాల వరకు దీని గడువు ఉంది. ఈ గడువు దాటిన తర్వాత త్రాగితే దాన్ని పరిగణించడం జరుగదు.

## తాత్కాలిక నిషిద్ధం

1. అక్కా చెల్లెళ్ళను ఒకే నికాహ్‌లో ఉంచుట. అయితే భార్య మరణానంతరం లేదా తలాఖ్ ఇచ్చి వేసిన తర్వాత ఆమె సోదరితో వివాహం చేసుకోవచ్చు.
2. ఇతరుల భార్యలతో నికాహ్ చేయడం నిషిద్ధం.
3. సంతాన గడువులో ఉన్న స్త్రీని వివాహం చేసుకోవటం నిషిద్ధం.
4. మూడవసారి తలాఖ్ ఇవ్వబడిన స్త్రీని మరొకరు పెళ్ళి చేసుకొని తలాఖ్ ఇవ్వనంతవరకు నిషిద్ధం.
5. ఇహ్‌రామ్ స్థితిలో నికాహ్ నిషిద్ధం ఇహ్‌రామ్ తొలగించిన తర్వాత నికాహ్ చేసుకోవచ్చు.



## లిఆన్ చేయబడిన స్త్రీతో నికాహ్

లిఆన్ చేయబడిన స్త్రీతో ఆమె భర్త రెండవసారి నికాహ్ చేయటం నిషిద్ధం. లిఆన్ అంటే ఒక వ్యక్తి తన భార్యపై వ్యభిచార నిందవేసి, అతని వద్ద నలుగురు సాక్ష్యులు లేని పక్ష్యంలో నాలుగు సార్లు అల్లాహ్ పై ప్రమాణం చేసి తన వాదాన్ని వివరిస్తాడు ఐదవసారి తాను తన వాదంలో అబద్ధం పలికితే నాపై అల్లాహ్ శాపం అవతరించుగాక అని పలుకుతాడు. లిఆన్ తర్వాత స్త్రీ ఆమె నికాహ్ నుండి తొలగిపోతుంది. ఇక ముందు ఆమెను పెళ్ళి చేసుకోవటం కూడా నిషిద్ధమే.

وَالَّذِيْنَ يَرْمُوْنَ اَزْوَاجَهُمْ وَلَمْ يَكُنْ لَّهُمْ شُهَدَاءُ إِلَّا اَنفُسُهُمْ فَشَهَادَةُ
اَحَدِهِمْ اَرْبَعُ شَهَادَاتٍ بِاللّٰهِ إِنَّهُ لَمِنَ الصَّادِقِيْنَ ☆ وَالْخَامِسَةُ اَنَّ
لَعْنَتَ اللّٰهِ عَلَيْهِ إِنْ كَانَ مِنَ الْكَاذِبِيْنَ☆ وَيَدْرَأُ عَنْهَا الْعَذَابَ اَنْ
تَشْهَدَ اَرْبَعَ شَهَادَاتٍ بِاللّٰهِ إِنَّهُ لَمِنَ الْكَاذِبِيْنَ ☆وَالْخَامِسَةَ اَنَّ
غَضَبَ اللّٰهِ عَلَيْهَا إِنْ كَانَ مِنَ الصَّادِقِيْنَ ( النور : ٩،٦)

వల్లజీన యర్ మూన అజ్‌వాజహుమ్ వలమ్‌యకుల్లహుమ్ షుహదా ఉ ఇల్లా అన్‌ఫుసుహుమ్ ఫషహా దతుఅహదిహిమ్ అర్‌బు షహాదాతిన్ బిల్లాహి - ఇన్నహూ లమిన స్సాదిఖీన వల్ ఖామిసత అన్నగ జబల్లాహి అలైహా ఇన్‌కాన మినల్ కాసిబీన్.వయద్‌రవు అన్‌హల్ అజాబ అంతష్షహద, అరబ షాహాదతీన్ బిల్లాహి ఇన్‌హు లమినల్ కాజిబీన్. వల్‌ఖామిసత అన్ గజబల్లాహి అలైహా ఇన్‌కాన మిన్నసాదిఖీన్. (అన్నూర్ 6-9)

ఎవరైనా తమ భార్యలపై నిందమోపినపుడు వారిద్దరూ తప్ప ఇతరులెవ్వరూ సాక్షులుగా వారి వద్దలేని పక్షంలో వారిలో ఒక వ్యక్తి నాలుగుసార్లు అల్లాహ్‌పై ప్రమాణం చేసి ఇది సత్యం అని సాక్ష్యం చెప్పాలి. ఐదోసారి, ఒకవేళ తాను అబద్ధం చెప్పి ఉంటే. తన పై అల్లాహ్ శాపం అవతరించుగాక! అని పలకాలి భార్యకు శిక్ష ఎలా తప్పుతుందంటే, ఆమె నాలుగుసార్లు అల్లాహ్‌పై ప్రమాణం చేసి, ఈ వ్యక్తి అబద్ధం పలుకుతున్నాడని సాక్ష్యం ఇవ్వాలి ఐదవసారి ఒకవేళ అతడు సత్యవంతుడే అయితే తనపై అల్లాహ్ ఆగ్రహం విరుచుకుపడుగాక! అని అనాలి. (అన్నూర్ 6-9)

## ముష్రిక్ స్త్రీతో నికాహ్

విశ్వాసి అవిశ్వాస స్త్రీతో, విశ్వాస స్త్రీ అవిశ్వాస పురుషునితో నికాహ్ చేయటం నిషిద్ధం ఇద్దరూ (ముస్లింలు) విశ్వాసులై ఉండాలి. అల్లాహ్ ఆదేశం:-

وَلاَ تَنكِحُواْ الْمُشْرِكَاتِ حَتَّىٰ يُؤْمِنَّ وَلاَمَةٌ مُّؤْمِنَةٌ خَيْرٌ مِّن مُّشْرِكَةٍ
وَلَوْ اَعْجَبَتْكُمْ وَلاَ تُنكِحُواْ الْمُشْرِكِيْنَ حَتَّى يُؤْمِنُواْ وَلَعَبْدٌ مُّؤْمِنٌ
خَيْرٌ مِّن مُّشْرِكٍ وَلَوْ أَعْجَبَكُم (البقرة: ٢٢١)

వలా తన్‌కి హుల్ ముష్‌రికాతి హత్తా యూమిన్న వల అమతున్ మూమినతున్

ఖైరున్ మిన్ ముష్రికతిన్ వలౌ ఆజబత్‌కుమ్, వలా తన్‌కిహుల్ ముష్‌రికీన హత్తా

యూమినూ వల అబ్‌దున్ మూమినున్ ఖైరున్ మిన్ ముష్‌రికిన్ వలౌ ఆజబకుమ్

అవిశ్వాస మహిళలు విశ్వసించనంతవరకు మీరు వారిని వివాహమాడరాదు. అవిశ్వాస స్త్రీ మీకు ఎంత నచ్చినా సరే, ఆమే కంటే విశ్వాసురాలైన బానిస స్త్రీ ఎంతో మేలు అదే విధంగా అవిశ్వాసపురుషులు విశ్వసించనంతవరకు మీరు మీ స్త్రీలను వారికిచ్చి వివాహం చేయకూడదు అవిశ్వాసపురుషుడు మీకు ఎంతనచ్చినా సరే, అతడి కంటే విశ్వాసి బానిస ఎంతో మేలు. (అల్‌బఖరహ్ - 221)

ఏకకాలంలో నలుగురు స్త్రీలతో వివాహం చేయటం :- న్యాయంగా ధర్మంగా బాధ్యతలు నిర్వర్తించే శక్తి, శారీరక శక్తి కలిగి ఉన్న ప్రతి ముస్లింకి ఇస్లామ్ ఏకకాలంలో నలుగురు స్త్రీలతో వివాహం చేసుకునే సౌకర్యం కల్పించింది అయితే నలుగురి కంటే అధిక భార్యలను ఉంచరాదు. అల్లాహ్ ఆదేశం:-

فَانكِحُواْ مَا طَابَ لَكُم مِّنَ النِّسَاء مَثْنَىٰ وَثُلاَثَ وَرُبَاعَ فَإِنْ خِفْتُمْ
اَلاَّ تَعْدِلُواْ فَوَاحِدَةً اَوْ مَا مَلَكَتْ اَيْمَانُكُمْ ذَلِكَ اَدْنَى اَلاَّ تَعُولُواْ (النساء:٣)

ఫన్‌కిహూ మాతాబ లకుమ్ మినన్నిసాయి మన్‌నా వసులాస వరుబాఅ ఫయిన్ ఖిఫ్‌తుమ్ అల్లా తాదిలూ ఫవాహిదతిన్ అవ్‌మా మలకత్ అయ్‌మానుకుమ్ జాలిక అద్‌నా అల్లా తఊలూ

మీకు నచ్చిన స్త్రీలలో ఇద్దర్ని గానీ, ముగ్గుర్ని గానీ నల్గుర్ని గానీ పెళ్ళి చేసుకోవచ్చు. అయితే వారి మధ్య మీరు న్యాయంగా వ్యవహరించలేమని భావిస్తే, ఒక్క స్త్రీనే వివాహం చేసుకోండి. లేదా మీ అధీనంలో ఉన్న బానిస స్త్రీలను వివాహమాడండి ఈ విధంగా ఆ భయం ఉండదు. (అన్నిసా - 3)



## భార్య భర్తల హక్కులు

ఇస్లామ్ భార్యాభర్తలపై పరస్పర హక్కులు నిర్వర్తించే బాధ్యతను అప్పగించింది. ఇద్దరూ తప్పనిసరిగా తమ బాధ్యతలను నిర్వర్తించాలి.

భార్య హక్కులు:- 1. ఆమె ఇష్టాఇష్టాలు లేకుండా ఆమెకు పెళ్ళి సంబంధాన్ని కుదర్చరాదు. ప్రవక్త (స) ఆదేశం :-

وَالْبِكْرُ تُسْتَاذَنُ فِيْ نَفْسِهَا وَ اِذْنُهَا صُمَاتُهَا (رواه الجماعة الالبخارى ١٤٢١' ابو داؤد ٢٠٩٨ ص)

వల్‌బిక్‌రు తున్‌తాజను ఫీ నఫ్‌సిహా విజ్‌నుహా సుమాతుహా
(బుఖారీ తప్ప అందరూ ఉల్లేఖించారు, ముస్లిం 1421, అబూదావూద్ సహీహ్ 2098)

కన్యతో వివాహం కొరకు ఆమె అనుమతి తీసుకోవాలి ఆమె మౌనమే ఆమె అనుమతి. అల్లాహ్ ఆదేశం :-

إِنَّ الْمُسْلِمِيْنَ وَالْمُسْلِمَاتِ وَالْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنَاتِ وَالْقَانِتِيْنَ
وَالْقَانِتَاتِ وَالصَّادِقِيْنَ وَالصَّادِقَاتِ وَالصَّابِرِيْنَ وَالصَّابِرَات
وَالْخَاشِعِيْنَ وَالْخَاشِعَاتِ وَالْمُتَصَدِّقِيْنَ وَالْمُتَصَدِّقَاتِ وَالصَّآئِمِيْنَ
وَالصَّائِمَاتِ وَالْحَافِظِيْنَ فُرُوجَهُمْ وَالْحَافِظَاتِ وَالذَّاكِرِيْنَ اللّٰهَ
كَثِيْرًا وَالذَّاكِرَاتِ اَعَدَّ اللّٰهُ لَهُم مَّغْفِرَةً وَاَجْرًا عَظِيْمًا(الاحزاب: ٣٥)

ఇన్నల్ ముస్లిమీన వల్ ముస్లిమాతి వల్ మూమినీన వల్ మూమినాతి - వల్‌ఖానితీన వల్ ఖాని తాతి వస్సాదిఖీన వస్సాదిఖాతి వస్సాబిరీన - వస్సాబిరాతి - వల్ ఖాషియీన - వల్ ఖాషి అతి - వల్ ముతసద్ది ఖీన - వల్ ముతసద్దిఖాతి - వస్సాయి మీన - వస్సాయి మాతి - వల్ హాఫిజీన ఫురూజహుమ్ - వల్‌హా ఫిజాతి - వజ్జా కిరీనల్లాహ - కసీరన్ - వజ్జాకి రాతి - అఅద్దల్లాహులహుమ్ - మగ్ ఫిరతన్ - వఅజ్‌రన్ అజీమా

నిస్సందేహంగా ముస్లిములూ, విశ్వాసులూ, విధేయూలు, నిజాయితీ పరులూ సహనశీలురూ, అల్లాహ్ ముందు వినమ్రత చూపేవారూ, దానధర్మాలు చేసేవారూ, ఉపవాసం పాటించే వారూ తమ మర్మాంగాలను కాపాడుకునే వారూ, అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే వారూ, అయిన స్త్రీ పురుషుల కొరకు అల్లాహ్ క్షమాభిక్షను, గొప్ప ప్రతి ఫలాన్ని సిద్ధపరిచి ఉంచాడు.

**ఈ వాక్యం వల్ల క్రింది విషయాలు విశదమవుతున్నాయి :-**

1. స్త్రీ, పురుషులిద్దరూ సమానులే.
2. గౌరవాభిమానాల్లో స్త్రీ, పురుషులిద్దరూ సమానులే.

3. ధార్మిక బాధ్యతల్లో ఇద్దరూ సమానులే.

4. శిక్షణా, సంస్కృతుల్లో ఇద్దరూ సమానులే.

5. విద్యాభ్యాసంలో ఇద్దరూ సమానులే.

ప్రవక్త (స) ఉపదేశం:-

طَلَبُ الْعِلْمِ فَرِيْضَةٌ عَلَى كُلِّ مُسْلِمٍ (ابن ماجه صحيح ٢٢٤، بيهقى)

విద్యాభ్యాసం ప్రతి ముస్లిం యొక్క విధి. (ఇబ్నెమాజ సహీహ్ 224 బైహఖీ)

6. నైతిక విలువల్లో కూడా ఇద్దరూ సమానులే

7. నేరాల శిక్షల్లో కూడా ఇద్దరూ సమానులే

8. బాధ్యతల్లో కూడా ఇద్దరూ సమానులే

అల్లాహ్ ఆదేశం:-

وَالْمُؤْمِنُوْنَ وَالْمُؤْمِنَاتُ بَعْضُهُمْ اَوْلِيَاءُ بَعْضٍ يَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنكَرِ وَيُقِيْمُوْنَ الصَّلٰوةَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَيُطِيْعُوْنَ اللّٰهَ وَرَسُوْلَهُ (التوبة: ٧١)

వల్ మూమి నూన - వల్ మూమినాతు - బాజుహుమ్ - అవ్లియా ఉ బాజిన్ - యామురూన బిల్మారూఫి - వయన్ హవ్న - అనిల్ మున్కరి - వయుఖీమూనస్సలాత - వయూతూనజ్జకాత - వయుతీ ఊనల్లాహ వరసూలహూ

విశ్వాస స్త్రీ పురుషులు పరస్పరం సహచరలు వారు మంచిని ఆదేశిస్తారు. చెడును నిరోధిస్తారు. నమాజును స్థాపిస్తారు జకాత్‌ను చెల్లిస్తారు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకూ విధేయత చూపుతారు. (అత్తౌబహ్ - 71)

**2. మంచి సమాజం :-**

స్త్రీ పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. అల్లాహ్ ఆదేశం :-

**వాషిరూహున్న బిల్ మారూఫి** وَعَاشِرُوهُنَّ بِالْمَعْرُوفِ (النساء: ١٩)

స్త్రీల పట్ల మంచిగా ప్రవర్తించండి. (అన్నిసా - 19)

ప్రవక్త (స) ఆదేశం :- మీ స్త్రీల పట్ల మంచిగా ప్రవర్తించండి. గుర్తుంచుకోండి మీ భార్యలపై మీ హక్కులు ఉన్నాయి. మీపై మీ భార్యల హక్కులు ఉన్నాయి. మీ భార్యల హక్కులు మీపై ఏమిటంటే వారి పట్ల మంచిగా ప్రవర్తించాలి భోజన సదుపాయాల్లో, వస్త్రాధారణలో లోటు రానివ్వకూడదు. వారిపై మీహక్కు ఏమిటంటే వారు మీ పడకపై



ఇతరులను పడుకోనివ్వరాదు. అంతేకాక మీ అనుమతి లేనిదే ఇతరులను మీ ఇంట్లోకి రానివ్వరాదు. (ఇబ్నెమాజ - 595)

మరో ఆదేశం :-

خَيْرُكُمْ خَيْرُكُمْ لِاَهْلِهٖ (ترمذى صحيح ٣٨٩٥، ابن ماجه ١٩٧٧)

**ఖైరుకుమ్ ఖైరుకుమ్ లిఅహ్లిహీ** (తిర్మిజి, ఇబ్నెమాజ)

తన భార్య పట్ల మంచిగా ప్రవర్తించిన వాడే మీలో ఉన్నతుడు. (తిర్మిజి 3895 ఇబ్నెమాజ1977సహీహ్)

**3. మహ్ర్ చెల్లించుట:-** మహ్ర్ ఎక్కువైనా తక్కువైనా అది భార్య ధార్మిక హక్కు దాన్ని చెల్లించడంలో ఆలస్యం చేయకూడదు.

అల్లాహ్ ఆదేశం :- فَآتُوهُنَّ أُجُورَهُنَّ فَرِيضَةً (النساء : ٢٤)

**ఫాతూహున్న ఉజూరహున్న ఫరీజతన్**

వారి మహ్ర్‌ను విధిగా చెల్లించండి (అన్నిసా - 24)

4. మీస్తోమతకు తగ్గట్టు ఖర్చు చేయాలి:-

భార్య కొరకు ఖర్చు పెట్టటం భర్త తప్పనిసరి బాధ్యత (ఇబ్నెమాజ)

అల్లాహ్ ఆదేశం :-

لِيُنفِقْ ذُو سَعَةٍ مِّن سَعَتِهِ وَمَن قُدِرَ عَلَيْهِ رِزْقُهُ فَلْيُنفِقْ مِمَّا آتَاهُ اللّٰهُ (الطلاق: ٧)

లియున్ఫిఖ్ జూసఅతిన్ మిన్ స అతిహీ, వమన్ ఖుదిర అలైహి రిజ్ఖుహు, ఫల్యున్ఫిఖ్ మిమ్మా ఆతాహుల్లాహు

సంపన్నవ్యక్తి తన స్తోమతనుబట్టి ఖర్చు పెట్టాలి పరిమిత ఉపాధి గల వ్యక్తి తన స్తోమతకు తగ్గట్టు ఖర్చు పెట్టాలి అల్లాహ్ ఇచ్చినంతే భారం మోపుతాడు అల్లాహ్ పేదరికం తరువాత సంపన్న స్థితిని ప్రసాదించకపోడు. (అత్తలాఖ్ - 7)

అబూదావూద్ ఉల్లేఖనలో ఇలా ఉంది:-

ప్రవక్త (స) ను ఒక వ్యక్తి భార్య యొక్క ప్రధానమైన హక్కు ఏమిటి అని ప్రశ్నించాడు. దానికి ప్రవక్త (స) నీవు ఏమితింటే ఆమెకు అదే పెట్టాలి నీవు ఏది ధరిస్తే ఆమెకు అదే ధరించాలి. ముఖంపై కొట్టరాదు ఆమెను తిట్టరాదు. ఇంటిలో తప్ప మరెక్కడా విడిచిపెట్టకు అని బోధించారు. (అబూదావూద్ సహీ 2142, ఇబ్నెమాజ 1850)

ఇంకా ఇలా ఉపదేశించారు:- గుర్తుంచుకోండి స్త్రీల హక్కులు మీ పై ఏమిటంటే వారిని అన్న పానీయాలు, వస్త్రాలు మంచిగా సమకూర్చండి . (తిర్మిజి)

5. పురుషవంతుని బాధ్యత :- స్త్రీల ఆత్మగౌరవాన్ని, పౌరుషాన్ని ఆత్మాభిమానాన్ని ఎల్లప్పుడు కాపాడాలి. తన ఇంట్లో ఏ విధమైన అశ్లీల, వ్యభిచార కార్యకలాపాలను సాగనివ్వరాదు. వినయ విధేయతలను గురించి, సిగ్గు, సౌశీల్యతను గురించి పరిశుద్ధతను గురించి ఎల్లప్పుడూ తన భార్యను బోధిస్తూ ఉండాలి. ఇవన్నీ ఒక ముస్లిం పురుషుడి బాధ్యత.

హజ్రత్ మాజ్ (ర) తన భార్యను ఇంటి బాల్కనీ నుండి బయటకి తొంగి చూస్తూ ఉండటం చూచి ఆమెను కొట్టి అక్కడి నుండి తరిమివేశారు. (బుఖారీ)

సఅద్ బిన్ ఉబాదహ్ ప్రవక్త (స)తో ఇలా అన్నారు. ఒకవేళ నేను నా భార్యను పర పురుషునితో మాట్లాడుతూ ఉండగా చూస్తే నరికి వేస్తాను అని అన్నారు. దానికి ప్రవక్త (స) మీకు సఅద్ పౌరుషంపై ఆశ్చర్యం వేస్తుంది కదూ అల్లాహ్ సాక్షి నేను సఅద్ కన్నా పౌరుషవంతుడ్ని అల్లాహ్ నా కంటే పౌరుషవంతుడు.

'తన ఇంట్లో అశ్లీలాన్ని సహించేవాడు పౌరుషం లేని మహానీచుడు' అని అన్నారు. (బుఖారీ)

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ''ముగ్గురు వ్యక్తులపై అల్లాహ్ (త) స్వర్గాన్ని నిషేధించాడు.

1. ఎల్లప్పుడు మద్యంలో మత్తుగా ఉండేవాడు.

2. తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపేవాడు.

3. తన ఇంట్లో అశ్లీలాన్ని భరించేవాడు. (నసాయి హసన్ 2562)

**6. భార్యవారవ హక్కు** :- భర్త ఆమె శారీరక హక్కును పూర్తి చేయాలి. ఆమెను అర్థరహితంగా వదలి పెట్టకూడదు.

అల్లాహ్ ఆదేశం فَإِذَا تَطَهَّرْنَ فَأْتُوهُنَّ مِنْ حَيْثُ أَمَرَكُمُ اللّٰهُ ( البقرہ: ۲۲۲ )

ఫిజా తతహ్హర్‌న ఫాతూ హున్న మిన్ హయ్‌సు అమరకుముల్లాహు

వారు పరిశుద్ధులు అయిన తర్వాత అల్లాహ్ ఆదేశించిన విధంగా మీరు వారివద్దకు పోవచ్చు. (అల్ బఖరహ్ - 222)

భార్యతో సంభోఘించటం భర్త దానం దానికి కూడా భర్తకు ప్రతిఫలం లభిస్తుంది. ప్రవక్త (స) ఆదేశం:-

మీ మర్మాంగాల వల్లనూ ప్రతి ఫలం లభిస్తుంది. (ముస్లిమ్)



# భర్త హక్కులు

1. భార్య ప్రతి మంచికార్యంలో భర్తకు సహకరించాలి. విధేయత చూపాలి. భర్తను నొప్పించడం గానీ, ఆగ్రహానికి గురిచేయడం గానీ చేయరాదు.

2. అయిషహ్ (ర) ఉల్లేఖన:- నేను ప్రవక్త (స) ను స్త్రీలపై అందరికంటే గొప్పహక్కు ఎవరిదని ప్రశ్నించాను దానికి ప్రవక్త (స) ఆమె భర్తది అని సమాధానం ఇచ్చారు. పురుషునిపై అందరికంటే గొప్పహక్కు ఎవరిది అని అడిగితే తల్లిది అని సమాధానం ఇచ్చారు. (ముస్నద్ హాకిమ్)

3. ఇలా ఉపదేశించారు:- నేనెవరికైనా సజ్దా ఆదేశం ఇస్తే భార్య భర్తకు సజ్దా చేయమని ఆదేశించేవాణ్ణి ఎందుకంటే భార్యపై ఉన్న అతని హక్కు అంతపెద్దది. (అబూదావూద్ 2140సహీహ్, తిర్మిజి, ఇబ్నెమాజ 1852 సహీహ్)

4. అల్లాహ్ (తఆలా) విధేయత చూపే భార్యల గురించి ఇలా ప్రశంసించాడు.

فَالصّٰلِحٰتُ قٰنِتٰتٌ حٰفِظٰتٌ لِّلْغَيْبِ بِمَا حَفِظَ اللّٰهُ ( النساء: ۳۴ )

ఫస్సాలిహాతు ఖానితాతున్, హాఫిజాతున్, లిల్‌గైబి బిమా హఫిజల్లాహు

సుగుణవంతులు విధేయత కలిగి ఉంటారు. భర్తలు లేనప్పుడు అల్లాహ్ రక్షణలో ఉంటూ వారి హక్కులను కాపాడుతారు. (అన్నిసా-34)

5. ప్రవక్త (స) సుగుణవతిని ఇలా ప్రశంసించారు:-

ఉత్తమ ఇల్లాలు భర్త తన వైపు చూస్తే సంతృప్తి పరుస్తుంది. ఆదేశిస్తే ఆదేశాన్ని పాలిస్తుంది. ఇంట్లో ఉంచి పనిమీద వెళితే మీ ధనం తన శీలం పట్ల అప్రమత్తంగా ఉంటుంది. (నసాయి,హసన్ 3231 బైహఖీ)

6. ఇస్లామ్ భర్త విధేయతను ధార్మిక బాధ్యతలా పరిగణించింది. ప్రవక్త (స) ఉపదేశం:-

అయిదు పూటలూ నమాజు ఆచరిస్తు, రమజాన్ ఉపవాసాలు పాటిస్తూ, తన శీలాన్ని కాపాడుకుంటూ భర్తకు విధేయత చూపుతూ ఉండే భార్య ఏ ద్వారం గుండానైనా స్వర్గంలో ప్రవేశించవచ్చు. (ముస్నద్ అహ్మద్)

7. మరో ఆదేశం :- భర్త తన పట్ల సంతృప్తికరంగా ఉన్న భార్య మరణిస్తే ఆమె స్వర్గంలో ప్రవేశిస్తుంది. (తిర్మిజి ఇబ్నెమాజ జయీఫ్ 1854, అజ్ జయీఫ 1426)

8. భర్త హక్కు ఏమిటంటే భార్య అతని అనుమతి లేనిదే నఫిల్ రోజా కూడా పాటించ రాదు. నఫిల్ హజ్ కొరకు బయలు దేరరాదు. ఇంటి నుండి బయటికి వెళ్లరాదు. (బుఖారీ, ముస్లిమ్)

9. ప్రవక్త (స) ప్రమాణం చేసి ఇలా ఉపదేశించారు:-

స్త్రీ తన భర్త హక్కు పూర్తి చేయనంతవరకు అల్లాహ్ హక్కు పూర్తి చేయలేదు. (ఇబ్నెహిబ్బాన్ 6/187)

## భర్త రెండవ హక్కు

భార్య తన భర్త అనుమతి లేనిదే ఇతరులను తన ఇంటి లోనికి రానివ్వరాదు హజ్జతుల్ విదా సందర్భంగా ప్రవక్త (స) తన ప్రసంగంలో ఇలా ఉపదేశించారు:-

స్త్రీల పట్ల మంచిగా ప్రవర్తించండి. ఎందుకంటే వారు మీ వద్ద ఒక విధంగా ఖైదీల్లా ఉన్నారు. మీకు వారిపై ఏ మాత్రం ఆధిక్యత లేదు. ఒకవేళ వారు విచ్చలవిడిగా అశ్లీల కార్యకలాపాలకు పాల్పడితే మీ పడకల నుండి వారిని వేరు చేయండి వారిని సున్నితంగా దండించండి. వారు మీ మాట వింటే వారిపై అత్యాచారానికి పాల్పడకండి మీ పట్ల వారిపై హక్కులు ఉన్నాయి. వారి పట్ల మీపై హక్కులు ఉన్నాయి. మీ హక్కు ఏమిటంటే మీరు ఇష్టపడని వ్యక్తిని మీ పడకపై కూర్చోనివ్వరాదు. మీ అనుమతిలేకుండా ఎవరినీ మీ ఇంట్లోకి రానివ్వరాదు వారి హక్కు మీపై ఏమిటంటే ఆహారంలో వస్త్రాల్లో వారికి లోటు రాకుండా చూడండి. (ఇబ్నెమాజ హసన్ 1851)

## భర్త మూడవ హక్కు

సేవ అంటే భార్య భర్త ఇంటి పనుల్ని తన బాధ్యతగా నిర్వర్తించాలి. అంటే భర్త సంపాదన కోసం బయట ఉంటే భార్య ఇంటి బాధ్యతల్ని నిర్వర్తించాలి. ఈ రెండు హదీసులు మంచి ఉదాహరణలు

1. ఫాతిమ అలీ (ర) ఇంటిపనులు చేయటం వల్ల చేతులు వాచి పోయాయని ప్రవక్త (స) ను ఫిర్యాదు చేశారు. ఆమె ప్రవక్త (స) ను ఒక పని మనిషి కోరారు. అప్పుడు ప్రవక్త (స) పనిమనిషి కంటే ఉత్తమమైన దాన్ని ఇస్తాను అని సెలవిచ్చారు. పడుకున్నప్పుడు 33 సార్లు సుబ్హానల్లాహ్, 33 సార్లు అల్హమ్ దులిల్లాహ్ 34 సార్లు అల్లాహు అక్బర్ అని పఠించమని ఉపదేశించారు.

2. హజ్రత్ అబూ బకర్ (ర) పెద్ద కుమార్తె జుబేర్ (ర) భార్య అయిన అస్మా (ర) ఆమె తన ఇంటి గురించి ఇలా వివరిస్తున్నారు. నేను జుబేర్ ఇంటి పనులన్ని చేసే దాన్ని, అంతే కాక ఆయన గుర్రాన్ని మేపేదాన్ని, దాన్ని సంరక్షించేదాన్ని, దాని కొరకు గడ్డి సమకూర్చే దాన్ని, నీరు త్రాగించే దాన్ని, ఇంటికి నీరుతోడే దాన్ని, పెండకలిపే దాన్ని, పొలం నుండి ఇంటి వరకు మూడు కోసుల దూరం నుండి టెంకాయలు తేచ్చేదాన్ని ప్రవక్త (స) తన కూతురు, మరదలు ఇద్దరి ఫిర్యాదులు విని మౌనం వహించారు. ఇది వారి కుటుంబ బాధ్యతని సూచించారు. (బుఖారీ, ముస్లిమ్)



భర్త ధనవంతుడై పనివాళ్ళను పెడితే అది అతని నైతిక బాధ్యత, భర్త పేదవాడైతే భార్య అతని ఇంటి బాధ్యతలను తన బాధ్యతగా నిర్వర్తించాలి ఖుర్ఆన్ తీర్పు కూడా ఇదే. وَلَهُنَّ مِثْلُ الَّذِىُ عَلَيُهِنَّ بِالُمَعْرُوفِ ( البقرة:٢٢٨ )

వలహున్న మిస్లుల్లజీ అలైహిన్న బిల్ మారూఫి

స్త్రీల హక్కు పురుషులపై ఉన్నట్టే పురుషులహక్కు స్త్రీలపై ఉంది. (అల్బఖరహ్ - 228)

**భర్త నాల్గవ హక్కు** :- భార్యను తన ఇంట్లోనే ఉంచాలి. భర్త వ్యాపారపరం ఆర్థికంగా, విద్యాపరంగా ఎక్కడ ఉన్నా భార్యను తనవెంటే ఉంచాలి. భర్త తనకు ఇష్టమైన చోట ఉంచదలచుకున్నప్పుడు నిరాకరించే హక్కు భార్యకు లేదు.

అల్లాహ్ ఆదేశం :- اَسُكِنُوهُنَّ مِنُ حَيُثُ سَكَنْتُم مِّن وُجُدِكُمُ وَلَا تُضَارُّوُهُنَّ(الطلاق:٦)

అస్కి నూహున్న మిన్ హైసు సకన్తుమ్ మిన్ వుజ్దికుమ్ వలా తుజార్రూహున్న మీరు నివసించే చోటనే వారినీ ఉంచండి. బినా మీకు ఎలాంటి చోటు లభించినా సరే, అయితే వారిని ఇబ్బంది పెట్టడానికి మాత్రం వేదించకండి. (అత్తలాఖ్ - 6)

# అల్‌హిజాబ్ (పర్దా)

1. ఔరతున్ అంటే ఇతరుల ముందు బహిర్గతం చేయరానిది.

2. ముహ్‌రిమ్ నుండి తప్ప ఇతురుల, దృష్టి నుండి తన అవయవాలను కప్పి ఉంచడం ప్రతి ముస్లిమ్ స్త్రీ యొక్క ధార్మిక బాధ్యత.

3. తప్పని సరి పరిస్థితుల్లో తప్ప ఒంటరిగా ఉన్నా తన అవయవాలను కప్పి ఉంచడం ప్రతి ముస్లిం యొక్క నైతిక బాధ్యత.

فَاللّٰهُ اَحَقُّ اَنْ يُّسْتَحْيَامِنْهُ (ترمذی حسن۲۷۶۹، ابوداؤد، ابن ماجه ۱۹۲۰)

ఫల్లాహు అహఖ్ఖు అయ్యుస్‌తహ్‌యా మిన్‌హు
సిగ్గుపడేందుకు అల్లాహ్‌యే అందరికంటే అర్హుడు.
(తిర్‌మిజి 2769, అబూదావూద్, ఇబ్నెమాజ1920)

4. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. నగ్నంగా ఉండకండి. ఎందుకంటే అందరికంటే గొప్పవాడు. మీ వెంట ఉన్నాడు. మీతో వేరు కాడు. అయితే కాలకృత్యాలు, భార్యతో సంభోగావస్థల్లో తప్ప (తిర్మిజి జఫీఫ్ 2800)

5. సాధారణంగా స్త్రీ తన అరచేతులు, ముఖం తప్ప శరీరాన్నంతా కప్పి ఉంచడం తప్పనిసరి కొన్ని సమయాల్లో ముఖాన్ని కూడా కప్పి ఉంచడం అనివార్యం.

6. అల్లాహ్ ఆదేశం:-

يَا اَيُّهَا النَّبِىُّ قُلْ لِّاَزْوَاجِكَ وَبَنَاتِكَ وَنِسَآءِ الْمُؤْمِنِيْنَ يُدْنِيْنَ عَلَيْهِنَّ مِنْ جَلَابِيْبِهِنَّ
ذٰلِكَ اَدْنٰىٓ اَنْ يُّعْرَفْنَ فَلَا يُؤْذَيْنَ وَكَانَ اللّٰهُ غَفُوْراً رَّحِيْماً (الاحزاب: ۵۹)

యా అయ్యుహన్న బియ్యు ఖుల్ లిఅజ్‌వాజిక, వబనాతిక, వనిసాయిల్ మూమినీన, యుద్‌నీన అలైహిన్న మిన్‌జలాబీబిహిన్న, జాలిక అద్‌నా అయ్యూరఫ్‌న ఫలా యూజైన వకానల్లాహు గవూరర్రహీమా

ఓ ప్రవక్తా ! నీ భార్యలకూ, నీ కుమార్తెలకూ, విశ్వాస స్త్రీలకూ తమ దుప్పట్ల కొంగులను తమపై వ్రేలాడదీసుకోమని ఆదేశించు. వారు గుర్తింపబడటానికి, వేధించబడ కుండా ఉండటానికి ఇది ఎంతో సముచితమైనది. ఎందుకంటే అల్లాహ్ క్షమించేవాడు. కరుణించేవాడూను. (అల్ అహ్‌జాబ్ - 59)



وَلْيَضْرِبْنَ بِخُمُرِهِنَّ عَلٰى جُيُوْبِهِنَّ وَلَا يُبْدِيْنَ زِيْنَتَهُنَّ
وَلَا يَضْرِبْنَ بِاَرْجُلِهِنَّ لِيُعْلَمَ مَا يُخْفِيْنَ مِن زِيْنَتِهِنَّ ( النور: ۳۱)

వల్‌యజ్ రిబ్‌న బిఖుమురిహిన్న అలా జుయూబిహిన్న వలాయుద్‌దీన జీనతహున్న వలా యజ్‌రిబ్‌న బిఅర్ జులిహిన్న లియోలమ మా యుఖ్‌ఫీని మిన్ జీనతిహిన్న

తమ వక్ష ! స్థలాలను ఓణీలతో కప్పుకోమని, వారు తమ అలంకరణను వీరి ముందు తప్ప మరెవరి ముందూ ప్రదర్శించకూడదని, తాము గుప్తంగా ఉంచిన తమ అలంకరణను ప్రజలకు తెలిసేలా తమకాళ్ళను నేలపై కొడుతూ నడవరాదని కూడా వారికి చెప్పు. (అన్‌నూర్-31)

7. పర్దా లేకుండా విచ్చలవిడిగా తిరిగే స్త్రీల గురించి ప్రవక్త (స) ఇలా ఆదేశించారు:-

صِنْفَانِ مِنْ اَهْلِ النَّارِ لَمْ اَرَهُمَا بَعْدُ نِسَاءَ كَاسِيَاتٍ عَارِيَاتٍ
مَائِلَاتٍ مُمِيْلَاتٍ عَلَى اَمْثَالِ الْبُخْتِ لَايَرِيْنَ الْجَنَّةَ ( مسلم)

రెండు కోవలకు చెందిన నరక వాసులను నేనింకా చూడలేదు. వారిలో ఒకరు దుస్తులు ధరించి ఉన్నా ధరించనట్టి, ఇతరులవైపు మొగ్గు చూపేవారు, ఇతరులను తమవైపు ఆకర్షించే స్త్రీలు, వీళ్ళ జడలు ఒంటె కుహరాల్లా ఉంటాయి. ఇటువంటి వారు స్వర్గం చూడలేరు. (ముస్లిమ్)

8. క్రింద పేర్కొన్న వారితో పర్దా చేయడం తప్పనిసరి కాదు.

1. భర్త 2. తండ్రి తాతలు కూడా ఈ పరిధిలోనికి వస్తారు. 3. మామ. 4. సవతి బిడ్డలు, 5. సోదరుడు, 6. అన్న దమ్ముల కొడుకులు, 7. బానిసలు, 8. యుక్తవయస్సుకు చేరని పిల్లలు, 9. బాల్యపాల సోదరుడు, 10. కామవాంఛ నశించిన వారు.

# తలాఖ్

తలాఖ్ అంటే విడిచిపెట్టుట. ధార్మికంగా తలాఖ్ అంటే నికాహ్ బంధాన్ని విప్పుట. తలాఖ్ అసహ్యాకరమైన కార్యం. ఇస్లామ్ మాత్రం భార్యా భర్తలిద్దరూ జీవితాంతం కలిసి ఉండాలనే కోరుకుంటుంది. దీనివల్ల సామాజిక వ్యవస్థ పటిష్టమవుతుంది ఇద్దరూ సుఖశాంతులతో విలసిల్లుతారు. తలాఖ్ ఈ పవిత్ర బంధాన్ని అంతం చేస్తుంది. అందువల్లే ఇస్లామ్ దాన్ని అసహ్యాకరమైనదిగా పరిగణించడం జరిగింది. ప్రవక్త (స) ఉపదేశం :-

ధర్మ సమ్మతైన విషయాల్లో అల్లాహ్ వద్ద అన్నిటికంటే అసహ్యకరైన విషయం తలాఖ్. (ఇబ్నెమాజ 2018, అబూదావూద్ జఈఫ్ 2177)

చివరి వైద్యం తలాఖ్:- భార్యాభర్తలిద్దరూ కలిసి జీవించలేని పక్షంలో, కుటుంబ జీవితం ముందుకు సాగని పరిస్థితిలో కేవలం భర్తకు మాత్రమే తలాఖ్ ఇచ్చే అధికారం ఉంది. ఎందుకంటే అతను డబ్బు ఖర్చు పెట్టి నికాహ్ చేశాడు గడువు కాలంలో ఖర్చు కూడా అతని పైనే ఉంది. స్త్రీలకంటే పురుషుల్లో సహనం, బుద్ధి, ఓర్పు మొదలైన సద్గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్లే తలాఖ్ హక్కు కేవలం పురుషులకే ఇవ్వబడింది.

క్రింద పేర్కొన తలాఖ్‌లను పరిగణించడం జరుగదు.

బలవంతంగా తలాఖ్:- అంటే బలవంతంగా భర్తను లొంగదీసి తలాఖ్ ఇప్పించబడితే.

అల్లాహ్ ఆదేశం :- لاَ إِكْرَاهَ فِيْ الدِّيْنِ( البقرة: ٢٥٦ )

***లా ఇక్‌రాహ ఫిద్దీన్*** ధర్మంలో ఎటువంటి బలవంతం లేదు.

స్పృహలేని వ్యక్తి తలాఖ్ :- అంటే స్పృహలేని స్థితిలో, మత్తులో భర్త తలాఖ్ ఇస్తే తలాఖ్‌గా పరిగణించడం జరుగదు అంతే కాదు ఏ విషయాన్నీ పరిగణించడం జరగదు.

ఆగ్రహం, ఆవేశంలో :- అంటే ఆగ్రహం కట్టలు త్రెంచుకున్నప్పుడు తన ప్రాణం, ధనం, గౌరవం ఏ విషయాన్ని గురించి కూడా సరైన విదంగా పరికించే శక్తి లేనప్పుడు ఇచ్చిన తలాఖ్‌ను తలాఖ్‌గా పరిగణించడం జరుగదు.

తలాఖ్ మూడు విధాలుగా అంటే నోటితో లేదా వ్రాసి లేదా సందేశం ద్వారా ఇవ్వడం ధర్మసమ్మతమే.



# తలాఖ్ సున్నీ, తలాఖ్ బిద్‌యీ

తలాఖ్ సున్నీ :- తలాఖ్ సున్నీ అంటే షరీఅత్ పద్ధతి ప్రకారం ఇవ్వబడిన తలాఖ్. భర్త తన భార్యకు పరిశుద్ధ దినాల్లో తలాఖ్ రజయి ఇస్తాడు. మళ్ళీ రెండవ పరిశుద్ధ దినాల్లో మరో తలాఖ్ ఇస్తాడు. ఇప్పుడు ఈ రెండు తలాఖుల తర్వాత భర్త తన నిర్ణయాన్ని మార్చుకొని భార్యగా స్వీకరించవచ్చు లేదా మూడవ తొహ్ర్‌లో మూడవ తలాఖ్ ఇచ్చి తను సంసారబంధం నుండి విడుదల చేసుకోవచ్చు. అల్లాహ్ ఆదేశం:-

الطَّلاَقُ مَرَّتَانِ فَإِمْسَاكٌ بِمَعْرُوفٍ اَوْ تَسْرِيْحٌ بِاحْسَانٍ (البقرة: ٢٢٩)

فَإِن طَلَّقَهَا فَلاَ تَحِلُّ لَهُ مِن بَعْدُ حَتَّىَ تَنكِحَ زَوْجاً غَيْرَه (البقرة: ٢٣٠)

అత్తలాఖు మర్రతాని ఫిమ్‌సాకున్ బి మారూఫిన్ అవ్ తస్‌రీహున్ బిఇహ్‌సానిన్, ఫఇన్ తల్లఖహా ఫలాతహిల్లు లహు మిన్‌బాదు హత్తా తన్‌కిహ జౌజన్ గైరహూ

విడాకులు రెండు సార్లు ఇవ్వవచ్చు తరువాత భార్యను సక్రమంగా తమ వద్ద ఉండనివ్వాలి. లేదా ఆమెను సహృదయంతో సాగనంపాలి. ఆ తరువాత విడాకులిస్తే, ఇక ఆ స్త్రీ అతనికి ఎంత మాత్రం ధర్మ సమ్మతం కాదు. అయితే ఆమె వివాహం వేరే పురుషునితో జరిగి అతడు ఆమెకు విడాకులిస్తే తప్ప. (అల్‌బఖరహ్ - 229-230)

**బిద్‌యీతలాఖ్:-** అంటే ధార్మిక నియమనిబంధనలకు వ్యతిరేకంగా ఇవ్వబడిన తలాఖ్. మూడు నెలల్లో మూడు సార్లు ఇవ్వటానికి బదులు ఒకేసారి మూడు తలాఖ్‌లు ఇచ్చి వేయడం. లేదా తొహ్ర్‌లో కాక బహిష్టు, ప్రసవదశల్లో, లేదా సంభోగించిన తొహ్ర్‌లో తలాఖ్ ఇవ్వటం వంటివి. ఇటువంటి తలాఖ్ ఎంతమాత్రం ధర్మసమ్మతం కాదు అంటే నిషిద్ధం. ఇటువంటి తలాఖ్ ఇచ్చేవాడు మహాపాపాత్ముడు. అయితే ఈ పరిస్థితుల్లోనూ తలాఖ్ ఇవ్వబడితే ఇమాముల వద్ద తలాఖ్‌గా పరిగణించడం జరుగుతుంది. కాని ప్రవక్త(స) అనుచరులు, తరువాత తరంవారు, ఇబ్నె తైమియాల వద్ద ఒకేసారి మూడు సార్లు తలాఖ్‌లు ఇచ్చినా ఒకటిగానే పరిగణించడం జరుగుతుంది మిగతా రెండు రద్దవుతాయి.

1. అబుస్సహ్‌బా (ర) అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్‌తో ఒకే సభలో మూడు తలాఖులు ప్రవక్త (స), అబూబకర్ (ర), ఉమర్ (ర) కాలాల్లో ఒకే తలాఖ్‌గా పరిగణించబడేవని మీకు తెలియదా? అని అన్నారు దానికి అతను అవును ఆవిషయం నాకు తెలుసు అని అన్నారు. (ముస్లిమ్)

2. ఇబ్నె అబ్బాస్ (ర) ద్వారా ఇక్రమ ఉల్లేఖన :- అయిన ఇలా అన్నారు. రుకాన తన భార్యకు ఒకే సభలో మూడు సార్లు తలాఖ్ ఇచ్చారు. ఇంకా ఆమె పట్ల విచారం

వ్యక్తం చేశారు. ప్రవక్త (స) అతనితో నువ్వు ఎలా తలాఖ్ ఇచ్చావు అని అన్నారు. దానికతను మూడు సార్లు అని అన్నాడు. ఒకే సభలోనా? అని అన్నారు. దాని కతను అవును ఒకే సభలో అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) అప్పుడైతే అది ఒకే తలాఖ్ అయింది నువ్వు కోరితే నీ అభిప్రాయం మార్చుకోగలవు అని అన్నారు. అతను నిర్ణయం మార్చుకొని తిరిగి భార్యను స్వీకరించాడు. (అహ్మద్ అబూదావూద్ హసన్ 2169)

## రజ్అత్

రజయీ తలాఖ్ ఇవ్వబడిన స్త్రీ మూడు నెలల వరకు ఇద్దత్ గడపాలి. ఈ గడువులో భర్తకు తన నిర్ణయం మార్చుకొని తన భార్యను తిరిగి స్వీకరించే అధికారం ఉంది.

రజ్అత్ భర్త యొక్క ధార్మిక హక్కు ఇందులో భార్య ఇష్టా ఇష్టాలతో గానీ, ఆమె సంరక్షకుని అనుమతితో గానీ పనిలేదు. కేవలం నోటితో నేను నిర్ణయం మార్చుకున్నాను అని అంటే సరిపోతుంది. ఒకవేళ ఈ గడువులో భర్త చనిపోతే భార్యకు వారసత్వ వాటా లభిస్తుంది.

నిర్ణయ మార్పు గడువు ఇద్దత్‌లో పలే జరగాలి. నిర్ణయం మార్చుకున్నా తలాఖ్‌ల సంఖ్య తగ్గుతుంది. మొదటిది అయితే ఒక తలాఖ్ తగ్గుతుంది రెండవ తలాఖ్ అయితే రెండు తలాఖ్‌లు తగ్గుతాయి.

## ఖుల

ఒకవేళ భార్యాభర్తలు కలిసి జీవించడం కష్టమైతే భర్త తన భార్యకు తలాఖ్ ఇవ్వగలడు. అదే విధంగా భార్య కొన్ని ముఖ్య కారణాల వల్ల భర్తను విడిచిపెట్టదలచితే ఆమెకూ ఆ అధికారం ఉంది. భర్త ఇచ్చిన ధనాన్ని తిరిగి ఇచ్చివేసి తలాఖ్ (ఖుల) పొందాలి. ఖుల అంటే వస్త్రాన్ని తొలగించుట అని అర్థం. భార్యాభర్తలు నికాహ్ దుస్తుల్లో ఉంటారు. ఇప్పుడు ఖుల ద్వారా ఆ దుస్తుల్ని తొలగించారు. అంటే భార్య సొమ్ము తిరిగి ఇచ్చివేసి స్వేచ్ఛను పొందింది.

ఒకవేళ భర్త ఖుల స్వీకరించడానికి విముఖత చూపితే ఖాజీ అతన్ని ఒప్పించాలి. ఖుల తుహ్ర్, హైజ్ రెండు స్థితుల్లోను తీసుకోవచ్చు. ధార్మిక విద్వాంసుల ప్రకారం ఖుల అంతిమ తలాఖ్ దీని గడువు ఒక బహిష్టుదశ అయితే భర్తకు దనాశ చూపి ఖుల తీసుకునే స్త్రీ కాపట్య స్త్రీ. (అహ్మద్, తిర్మిజి, నసాయి సహి 3461)



## జిహార్

ఒకవేళ ఎవరైనా తన భార్యను నీవు నా తల్లివీపులాంటివి అని అంటే అతను దాని పరిహారం చెల్లించనంత వరకు ఆమె భర్తకు నిషిద్ధ మవుతుంది. జిహార్ పరిహారం ఏమిటంటే రెండు నెలలు నిరంతరం ఉపవాసం ఉండాలి. లేదా బానిసను విడుదల చేయాలి లేదా 60 మంది పేదలకు అన్నం పెట్టాలి. జిహార్ తలాఖ్ వంటిది కాదు. ఇందులో భర్త పరిహారం చెల్లించనంతవరకు భార్య నిషిద్ధం అవుతుంది. జిహార్ చేసే వారిపై పరిహారం తప్పనిసరి ఇది చెల్లించకుండా భార్య ధర్మసమ్మతం కాదు.

జిహార్ నిషిద్ధ కార్యం. భార్యను తల్లి అనటం తల్లీ, భార్యల గౌరవానికే మాయనిమచ్చ వంటిది. ఖుర్ఆన్ దీన్ని గురించి, కఠినంగా వారిస్తూ అసభ్యకరమైన అసత్యంగా పేర్కొంది.

## ఫెస్క్

అంటే తలాఖ్ లేకుండానే నికాహ్ బంధం రద్దవుతుంది :-

1. నికాహ్ తరువాత భార్యా భర్తలు ఇద్దరూ ఒకే తల్లిపాలు త్రాగారని, సోదర సోదరీలని తెలిస్తే వారి నికాహ్ బంధం రద్దవుతుంది.

2. నికాహ్ తరువాత భార్యా భర్తల్లో ఏ ఒక్కరైనా ఇస్లాం నుండి తొలగిపోవడం

3. నికాహ్ తర్వాత భార్య వివాహితురాలని, ఆమె భర్త ఉన్నాడని, ఆమె మోసం చేసి, అబద్ధం పలికి పరపురుషునితో వివాహం చేసుకుందని లేదా సివిల్ మేరేజ్ చేసుకుందని తెలియడం వల్ల.

4. ఒకవేళ తల్లి దండ్రులు బాల్యంలో వివాహం చేసివేస్తే యుక్త వయస్సుకు చేరిన తర్వాత ఆ నికాహ్‌ను కొనసాగించే, రద్దు చేసే హక్కు వారికి ఉంది. అయితే బాల్య వివాహం తర్వాత భర్తతో ప్రత్యుత్తరాలు జరుపుతు ఉండి. తన సంతోషాన్ని పంచుకుంటూ, భర్తను రహస్యంగా కలుసుకుంటూ, అకస్మాత్తుగా ఇతర వ్యక్తి ప్రేమలో పడి అధర్మంగా పెళ్ళి చేసుకొని మొదటి వ్యక్తి తనకిష్టం లేదని సాక్ష్యం ఇచ్చి, వలీ లేకుండా తన పెళ్ళి తానే చేసుకొంటే ఈ పెళ్ళి రద్దవుతుంది. ఇటువంటి స్త్రీ వ్యభిచారిణి. షరీఅత్ ప్రకారం ఈమెను రాళ్లతో కొట్టి చంపాలి. ఆమె సంతానం అనాధ సంతానంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఆమె రెండు మహాపరాధాలకు పాల్పడింది. మొదటిది చేయబడిన నికాహ్‌ను తిరస్కరించింది. రెండవది వలీ లేకుండా తన పెళ్ళి తానే చేసుకుంది. ఈ రెండూ మహాపరాధాలే. వీటికి శిక్షించటం తప్పనిసరి.

# ఈలా

1. ఈలా అంటే ఒక రకమైన తలాఖ్ ఇందులో భర్త తన భార్యతో కొంత కాలం వరకు లైంగిక సంబంధాలను త్రెంచుకునే ప్రమాణం చేస్తాడు. ఆ తరువాత ఆ గడువు లోపల, లేదా గడువు తర్వాత లైంగిక సంబంధాలను ప్రారంభించి దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తాడు. తన ప్రమాణానికి బదులుగా పరిహారం చెల్లిస్తాడు. లేదా తలాఖ్ ఇచ్చి భార్యను వేరు పరుస్తాడు.

2. ఈలా అత్యధిక గడువు 4 మాసాలు, ఏ వ్యక్తి ఇంతకంటే ఎక్కువ రోజులు భార్యను వేధించడానికి ఈలా చేయలేడు.

అల్లాహ్ ఆదేశం :-

لِّلَّذِيْنَ يُؤْلُونَ مِنْ نِّسَآئِهِمْ تَرَبُّصُ اَرْبَعَةِ اَشْهُرٍ فَإِنْ فَآءُ وُا فَإِنَّ اللّٰهَ
غَفُورٌ رَّحِيْمٌ ☆وَإِنْ عَزَمُواْ الطَّلَاقَ فَإِنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ (البقرة:٢٢٧)

లిల్లజీన యూలూన మిన్ నిసాయి హిమ్ తరబ్బుసు అర్‌బఅతి అష్‌హురిన్, ఫఇన్ ఫాఊ ఫఇన్నల్లాహ గఫూరుర్రహీమ్, వఇన్ అజముత్తలాఖ ఫఇన్నల్లాహ సమీఉన్ అలీమ్.

తమ భార్యలను కలుసుకోము అని ప్రమాణం చేసే వారికి నాలుగు నెలల గడువు ఉంటుంది. ఒకవేళ వారు దాన్ని ఉపసంహరించుకుంటే అల్లాహ్ క్షమించే వాడూను. కరుణించేవాడు ఒకవేళ వారు విడాకులు ఇవ్వడానికే నిర్ణయించుకుంటే గుర్తుంచుకోండి. దేవుడు అన్నీ వింటున్నాడు ఆయనకు విషయాలన్ని తెలుసు. (అల్‌బఖరహ్ - 227)

ఒకవేళ ఎవరైనా నాలుగు నెలలు గడిచిన తర్వాత కూడా ఉపసంహరించుకోకుండా లేదా తలాఖ్ ఇవ్వకుండా ఉంటే ఖాజీ ఆ వ్యక్తిని రెంటిలో ఒకదాన్ని ఆచరించినట్లు వత్తిడి చేయగలడు. భర్త నిరాకరిస్తే ఖాజీ స్వయంగా తలాఖ్ ఆదేశం జారీచేసి భార్యకు స్వేచ్ఛ ప్రసాదించగలడు. ఈలా తర్వాత తలాఖ్ చివరితలాఖ్‌గా పరిగణించడం జరుగుతుంది. ఆ తరువాత భార్య ఇద్దత్ గడువు పూర్తి చేసుకుంటుంది.

ఈలా ఒక విధంగా స్త్రీని సంస్కరించడానికి, ఆమె పెంకితనానికి, అవిధేయతను హెచ్చరిక, శిక్షగా పనిచేస్తుంది. దీన్ని అత్యవసర పరిస్థితుల్లోనే ఉపయోగించాలి. ప్రవక్త (స) కూడా తన భార్యలతో ఒకనెల రోజులు ఈలా కొనసాగించారు. 29 రోజులు పూర్తవగానే ఈలాను ముగించారు. (బుఖారీ, ముస్లిమ్)



# లిఆన్

**లిఆన్:-** భర్త తన భార్యపై వ్యభిచార నిందవేసి, నలుగురు సాక్ష్యులను తీసుకు రాలేకపోతే, ఖాజీ ముందు నాలుగు సార్లు తాను సత్యం పలుకుతున్నానని ప్రమాణం చేస్తాడు ఐదవసారి ఒకవేళ నేను అసత్యం పలికితే నాపై అల్లాహ్ ఆగ్రహం అవతరించుగాక అని అంటాడు. అదే విధంగా భార్య కూడా ఖాజీ ముందు నాలుగు సార్లు సత్యం పలుకుతున్నానని సాక్ష్యం ఇస్తుంది. ఐదవసారి ఒకవేళ నేను అసత్యం పలికితే నాపై అల్లాహ్ ఆగ్రహం అవతరించుగాక అని అంటాడు. అదే విధంగా భార్య కూడా ఖాజీ ముందు నాలుగుసార్లు సత్యం పలుకుతున్నాని సాక్ష్యం ఇస్తుంది. ఐదవసారి ఒకవేళ నేను అసత్యం పలికితే నాపై అల్లాహ్ ఆగ్రహం అవతరించుగాక. అని అంటుంది.

ఈ సందర్భంగా ఖాజీ, మరియు ఇతరులు భార్యాభర్తలిద్దరినీ పలికితే సత్యమే పలకాలని హెచ్చరిస్తారు. ఎందుకంటే వారిద్దరిలో ఒకరు అసత్యవాది.

లిఆన్‌లో మొదట భర్త ప్రమాణం చేస్తాడు. ఆ తరువాత భార్య ప్రమాణం చేస్తుంది. లిఆన్ తర్వాత భార్యాభర్తలిద్దరూ శాశ్వతంగా పరస్పరం నిషిద్ధం అవుతారు ఇద్దరూ దాంపత్య జీవితం నుండి వేరైపోతారు ఇంకెన్నడూ కలవలేరు.

ఒకవేళ లిఆన్‌లో భర్త తన భార్య గర్భం ఆదర్శమైనదని వాదిస్తే, లిఆన్ తర్వాత బిడ్డ తల్లితోనే ఉంటుంది. తండ్రితో ఎటువంటి సంబంధము ఉండదు. కేవలం తల్లి వారసుడౌతాడు.

లిఆన్ సందర్భంగా ఇరువర్గాల్లో ఒకరు తాము అసత్యం పలికామని ఒప్పుకుంటే వారికి 80 కొరడాదెబ్బలు కొట్టాలి.

وَالَّذِيْنَ يَرْمُونَ اَزْوَاجَهُمْ وَلَمْ يَكُن لَّهُمْ شُهَدَاء إِلَّا اَنفُسُهُمْ فَشَهَادَةُ
اَحَدِهِمْ اَرْبَعُ شَهَادَاتٍ بِاللّٰهِ إِنَّهُ لَمِنَ الصَّادِقِيْنَ ☆ وَالْخَامِسَةُ اَنَّ
لَعْنَتَ اللّٰهِ عَلَيْهِ إِن كَانَ مِنَ الْكَاذِبِيْنَ☆ وَيَدْرَأُ عَنْهَا الْعَذَابَ اَنْ
تَشْهَدَ اَرْبَعَ شَهَادَاتٍ بِاللّٰهِ إِنَّهُ لَمِنَ الْكَاذِبِيْنَ ☆ وَالْخَامِسَةَ اَنَّ
غَضَبَ اللّٰهِ عَلَيْهَا إِن كَانَ مِنَ الصّٰادِقِيْنَ ( النور:آيت:٦.٩)

వల్లజీన యర్‌మూన అజ్‌వాజహుమ్ వలమ్ యకుల్లహుమ్ షుహదాఉ ఇల్లా అన్‌ఫుసుహుమ్ ఫషహాదతు అహదిహిమ్ అర్‌బఉ షహాదాతిన్ బిల్లాహి ఇన్నహూ లమినస్సాదీఖీన్, వల్ ఖామిసతు అన్న లా నతల్లాహి అలైహి ఇన్‌కాన మినల్ కాజిబీన్,

వయద్‌రూ అన్‌హల్‌అజా బ అన్ తష్‌హద అర్‌బఅ షహాదాతిన్ బిల్లాహి ఇన్నహూ లమినల్ కాజిబీన, వల్‌ఖామిసత అన్న గజబల్లాహి అలైహా ఇన్‌కాన మినస్సాధి ఖీన్ .

భార్యపై నిందమోపిన భర్తలు, దానికి తాము తప్ప మరెవరూ సాక్ష్యులుగా లేని పక్షంలో వారిలో ఒకరు నాలుగు సార్లు అల్లాహ్ మీద ప్రమాణం చేసిన తన ఆరోపణ నిజమని సాక్ష్యం పలకాలి. అయిదవసారి తన ఆరోపణ అసత్యమయితే తనపై అల్లాహ్ అభిశాపం పడుగాక అని పలకాలి. భార్య కూడా ఈ విధంగా పలకాలి. ఈ విధంగా ఆమెకు శిక్ష తప్పుతుంది. (అన్నూర్ - 6-9)

లిఆన్‌ను సామాజికంగా చూస్తే మహానీచమైన కార్యం, అయితే దీన్ని అత్యవసర పరిస్థితుల్లోనే ఉపయోగించాలి. భర్త భార్యపై నిందవేసి, భార్య తాను పరిశుద్ధురాలినని వాదిస్తే, ఇద్దరూ తమే సత్యవంతులమని వాదిస్తున్నప్పుడు దీని ప్రయోగించాలి.

# ఇద్దత్

ఇద్దత్ అంటే లెక్కపెట్టుట అని అర్థం. షరీఅత్తులో ఇద్దత్ అంటే భార్య తన భర్త మరణానంతరం, లేదా తలాఖ్ తీసుకున్న తర్వాత లెక్కపెడుతూ రోజులు గడుపుతుంది. ఇద్దత్ తప్పనిసరి అని ధార్మిక పండితులందరి అభిప్రాయం. ఇస్లామ్ దీన్ని స్త్రీకి తప్పనిసరి ఎందుకు చేసిందంటే:-

1. దీనివల్ల ఆమె గర్భం గురించి అపోహలు, అనుమానాలు ఉండవు. వంశం కలుషితం కాదు.

2. ఉపసంహరించుకునేటప్పుడు భార్యా భర్తలిరువురికీ మరల దాంపత్య జీవితాన్ని ప్రారంభించే అవకాశం లభిస్తుంది.

3. ఇద్దత్ వల్ల నికాహ్ ప్రాముఖ్యత, ప్రాధాన్యత విశదమవుతుంది. వలీ అనుమతి ఇవ్వనంత వరకు, ఇద్దరు సాక్షులు సాక్ష్యం ఇవ్వనంత వరకు నికాహ్ పూర్తికాదు అదే విధంగా తలాఖ్ తర్వాత స్త్రీ నిర్ణీత దినాలు గడిపే వరకు మరోక వ్యక్తితో పెళ్ళి చేసుకునే అనుమతి లేదు. ఎందుకంటే నికాహ్, తలాఖ్ చాలా ప్రధానమైన విషయాలు. దాంపత్య జీవితానికి కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి.

# ఇద్దత్ రకాలు

1. యుక్త వయస్సులో ఉండి, రుతుస్రావం సరిగా ఉన్న స్త్రీ 3 రుతుస్రావాలు గడపాలి. (అల్‌బఖరహ్ - 228)
2. రుతుస్రావం నిలిచిపోయిన అధిక వయస్కురాలు మూడు నెలలు గడుపుతుంది. (అత్తలాఖ్ - 4)





3. భర్త మరణించి, గర్భం దాల్చని స్త్రీ నాలుగు నెలలు 10 రోజులు గడుపుతుంది. (అల్‌బఖరహ్ - 234)
4. తలాఖ్ ఇవ్వబడిన, భర్త మరణించిన, గర్భవతి గర్భం తొలగిపోయే వరకు గడుపుతుంది.
5. నికాహ్ అయి సంభోగం కాకముందే తలాఖ్ అయిన స్త్రీకి ఇద్దత్ లేదు. (అల్‌అహ్‌జాబ్ - 49)
6. నికాహ్ అయిన తర్వాత సంభోగానికి ముందే భర్త మరణిస్తే ఆమె నాలుగు నెలల 10 రోజులు గడపాలి. ఇది కేవలం భర్త పట్ల ప్రేమ పూర్వకంగానే. (అల్‌బఖరహ్ - 234)

తలాఖ్ ఇద్దత్ గడుపుతున్న స్త్రీకి భర్త నివాసం, ఆహార సదుపాయం తప్పని సరిగా కల్పించాలి.

# హరామ్ నికాహ్

**ఈ క్రింది నికాహ్‌లు నిషిద్ధం:**

1. హలాల సంకల్పంతో నికాహ్ :- అంటే ఒక తలాఖ్ ఇవ్వబడిన స్త్రీని సంభోగించి, తలాఖ్ ఇచ్చి మొదటి భర్త కొరకు ధర్మ సమ్మతం చేయడానికి నికాహ్ చేయడం.

హలాల కొరకు నికాహ్ చేసుకునే వ్యక్తిని ప్రవక్త (స) శపించారు.

(తిర్‌మిజి సహీహ్ 1119, 1120,ఇబ్నెమాజ సహీహ్1934)

హలాల సంకల్పంతో నికాహ్ చేసుకునే వ్యక్తిని ప్రవక్త (స) ఆనాడు ఎద్దు అని పేర్కొన్నారు. (ఇబ్నెమాజ1936)

హలాల సంకల్పంతో నికాహ్‌లో పాల్గొనే స్త్రీ పురుషులను ఉమర్ (ర) వ్యభిచారి, వ్యభిచారిణిగా వర్ణించారు. (ఇబ్నుల్‌ముంజిర్)

2. నికాహ్ బదల్:- అంటే అమ్మాయికి బదులు అమ్మాయి అని అర్థం. తన కూతురు, లేదా చెల్లెలును వారికిచ్చి వారి కూతురు లేదా చెల్లెల్ని పెళ్ళిచేసుకోవడం అన్నమాట. ఇటువంటి నికాహ్‌ను షిగార్ అని అంటారు. ప్రవక్త (స) ఉపదేశం :-

لَا شِغَارَ فِىْ الاِسْلَامِ ( مسلم) ఇస్లామ్‌లో షిగార్ లేదు (ముస్లిమ్)

# నేరాలు శిక్షలు

క్రింద పేర్కొనబడిన నేరాలకు షరీ అత్ శిక్షలు నిర్ణయించింది. వీటిని అమలు పరచడంలో ఏ మాత్రం సంకోచానికి గురికారాదు. దీనివల్ల క్రమంగా నేరాలు, నేరగాళ్ళూ తగ్గుముఖం పడతారు.

1. మద్యపానం:- అరబీలో దీన్ని ఖమ్ర్ అంటారు. దీన్ని సేవించడం వల్ల బుద్ధీ జ్ఞానాలు నశిస్తాయి. ఖుర్ఆన్‌లో అల్లాహ్ (త) మద్యపానాన్ని రిజ్స్ (అపరిశుద్ధం) మరియు షైతాన్ క్రియ అని పేర్కొన్నారు.

తినే త్రాగే పదార్థాల్లో మత్తు పుట్టించే ప్రతి వస్తువు నిషేధించడం జరిగింది.

ప్రవక్త (స) ఉపదేశం :- كُلُّ مُسْكِرٍ خَمْرٌ وَ كُلُّ خَمْرٍ حَرَامٌ (مسلم)

ప్రతి మత్తుపదార్థమూ మద్యపానమే ప్రతి మద్యపానము నిషిద్ధం. (ముస్లిం 2003)

2. అధిక పరిమాణంలో మత్తెక్కించే ప్రతి మత్తు పదార్థం అల్ప పరిమాణంలోనూ నిషిద్ధమే. (ఇబ్నెమాజ 3390 సహిహ్, తిర్మిజి హసన్ 1865)

3. మద్యపాన వ్యాపారం:- ప్రవక్త (స) ఉపదేశం :-

اِنَّ اللّٰہَ حَرَّمَ الْخَمْرَ فَمَنْ اَدْرَکَتْہُ ھٰذِہِ الآیَۃَ وَ عِنْدَہُ مِنْھَا شَیْئٌ فَلاَ یَشْرَبُ وَلاَ یَبِعُ (مسلم)

అల్లాహ్ (త) మద్యపానాన్ని నిషేధించాడు. ఈ ఖుర్ఆన్ ఆదేశం ఎవరికి అందినా వారు మద్యపానం త్రాగరాదు, అమ్మరాదు. (ముస్లిమ్)

4. మద్యపానాన్ని కానుకగా ఇవ్వటం కూడా నిషిద్ధమే.

ఒకవ్యక్తి ప్రవక్త (స)కు మద్య పానాన్ని కానుకగా ఇవ్వదలచుకున్నాడు, దానికి ప్రవక్త (స) అల్లాహ్ (త) మద్యపానాన్ని నిషేధించాడు అని అన్నారు. అప్పుడు ఆ వ్యక్తి అయితే అమ్మివేయాలా? అని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స) దాన్ని సేవించడమే నిషిద్ధం అయినప్పుడు దాన్ని అమ్మి వేయడం నిషిద్ధం కాదా? అని అన్నారు. అప్పుడు ఆ వ్యక్తి అయితే యూదులకు కానుకగా ఇచ్చేస్తాను అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) దాన్ని కానుకగా ఇవ్వటం కూడా నిషిద్ధమే అని అన్నారు. అప్పుడా వ్యక్తి మరేం చేయాలి అని అన్నాడు. దానికి ప్రవక్త (స) మదీనా వీధుల్లో పారబోయి అని సెలవిచ్చారు. (ముస్నద్ హమీదీ 2/448) 5. మద్యపాన సభలను ఖండించాలి.



ఉమర్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఉపదేశం:-

అల్లాహ్‌నూ, ప్రవక్తనూ, తీర్పు దినాన్ని విశ్వసించే వ్యక్తి మద్యపానం ఉన్న ఏ విందులోనూ పాల్గొనరాదు. (ముస్నద్ అహ్మద్, తిర్మిజి హసన్ 2801)

6. మద్యపానాన్ని మందుగా ఉపయోగించుట కూడా నిషిద్ధమే, ప్రవక్త (స) ఉపదేశం:- నిషేధించిన వస్తువులో అల్లాహ్ (త) స్వస్థత ఉంచలేదు. (బుఖారీ)

7. మద్యపానం వినాశకారిణి.

అనస్ (ర) ఉల్లేఖన:-

لَعَنَ رَسُولَ اللّٰہَ صَلَّی اللّٰہُ عَلَیہ وسلّمَ فِی الْخَمْرِ عَشْرَۃٌ عَاصِرَھَا
و مُعْتَصَرَھَا وَ شَارِبَھَا وَ حَامِلَھَا وَالْمَحْمُولَۃُ اِلَیْہِ وَ سَاقِیَھَاوَ بَائِعَھَا
وَاٰکِلُ ثَمَنَھَا وَالْمُشْتَرِیْ لَھَاوَالْمُشْتَرَۃَ لَہُ ( ترمذی حسن١٢٩٥ '
ابن ماجہ صحیح ٣٣٨١)

ప్రవక్త (స) మద్యపాన విషయంలో పదిమందిని శపించారు. మద్యపానం పిండేవాడిని, దాన్ని పిండించేవాడిని, దాన్ని త్రాగే వాడిని, దాన్ని ఎత్తేవాడిని, చేర్చబడే వాడిని, దాన్ని త్రాగించేవాడిని దాన్ని అమ్మేవాడిని, దాని లాభం తినేవాడిని దాన్ని కొనుగోలు చేసేవాడిని, కొనుగోలు చేయబడేవాడిని. (ఇబ్నెమాజ 3381 సహిహ్, తిర్మిజి 1295)

8. మత్తు పదార్థాలు:- 1. గంజాయి, 2. మద్యపానం 3. కొకీన్, 4. నల్లమందు

ఇవన్నీ మత్తు పదార్థాల్లో ప్రఖ్యాతి గాంచినవి, ఇవన్నీ మత్తు పదార్థాలే, ఇవన్నీ నిషిద్ధం. వీటి వ్యాపారం నిషిద్ధం, వీటి వ్యవసాయం నిషిద్ధం. నేరస్తులను సమర్థించడం కూడా నిషిద్ధమే.

9. మద్యపానం త్రాగేవారికి శిక్ష:- మద్యపానం సేవించిన ఆరోగ్యంగా ఉన్న యువకునికి 80 కొరడా దెబ్బలు, ముసలి మరియు బలహీనులకు 40 కొరడా దెబ్బలు కొట్టాలి. (బుఖారీ)

# వ్యభిచారం (జినా)

1. వ్యభిచారం ఒక చట్టపరమైన నేరం
2. వ్యభిచారం హత్యలకు కల్లోలాలకు పునాది వంటిది.
3. వ్యభిచారం కుటుంబ వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తుంది.
4. వ్యభిచారం ఒక పాశవిక క్రియ కొన్ని నిమిషాల పురుష సుఖాన్ని పొంది జీవితాంతం చింతించవలసి వస్తుంది.
5. వ్యభిచారానికి కారణాలు:- పరస్త్రీల కలయిక, పాటలు డ్యాన్సులు, అశ్లీల చిత్రాలు ఉద్రేకంతో కూడిన చూపులు.
6. ఇందులో స్త్రీ పురుషులిరువురు వ్యభిచార నేరాన్ని ఒప్పుకున్న పక్షంలోనే వారికి శిక్ష పడుతుంది.
7. ఎట్టి పరిస్థితిల్లోనూ వ్యభిచారం క్షమించరాని నేరం దానికి శిక్ష తప్పని సరి.
8. ఈ నీచ కార్యాన్ని చూచిన నలుగురు సాక్షులుండాలి.
9. వ్యభిచార స్త్రీ పురుషులిరువురూ యుక్త వయస్సు గలవారైతే వారికి 100 కొరడా దెబ్బలు కొట్టాలి. అల్లాహ్ ఆదేశం:-

الزَّانِيَةُ وَالزَّانِىُ فَاجْلِدُوا كُلَّ وَاحِدٍ مِّنْهُمَا مِائَةَ جَلْدَةٍ ( النور: ٢)

అజ్జానియతు నిజ్జానీ ఫజ్‌ల ఇదూ కుల్ల వాహిదిన్ మిన్‌హుమా మిఅతజల్‌దతిన్. వ్యభిచారి, వ్యబిచారిణి వీరిద్దరిలో ప్రతి ఒక్కరికీ వందేసి కొరడా దెబ్బలు కొట్టండి. (అన్నూర్-2)

11.ప్రవక్త (స) ఉపదేశం :-

اَلبِكْرُ بِالْبِكْرِ جَلْدُ مِائَةٍ وَنَفَى سَنَة وَالثِّيبُ بِالثَّيِبِ جَلْد مِائَةً وَالرَّجْمُ (مسلم)

వ్యభిచారానికి వొడిగట్టిన యుక్త వయస్కులకు 100 కొరడా దెబ్బలు, 1 సంవత్సరం పట్టణ బహిష్కరణ, వివాహితులకు 100 కొరడా దెబ్బలు, రాళ్లతో కొట్టి చంపాలి. (ముస్లిమ్)

12. వారు తమ తప్పును ఒప్పుకొనంతవరకు నాలుగు సార్లు బుద్ధి పూర్వకంగా తమ అపరాధాన్ని ఒప్పుకోనంతవరకు వారిని శిక్షించడం జరుగదు.

13. వీరిని బహిరంగంగా శిక్షించాలి.



అల్లాహ్ ఆదేశం:- وَلْيَشْهَدْ عَذَابَهُمَا طَائِفَةٌ مِّنَ الْمُؤْمِنِينَ (النور: ٢)

వల్‌యష్‌హద్ అజాబహుమా తాయిఫతున్ మినల్ మూమినీన

వారిని శిక్షించేటప్పుడు కొందరు విశ్వాసులు దగ్గర ఉండాలి. (అన్నూర్ - 2)

# స్వలింగ సంపర్కము (లివాతత్)

1. స్వలింగ సంపర్కం నీచకార్యాల్లో ప్రధానమైనది.

2. స్వలింగ సంపర్కం ప్రకృతికి నైతికతకు శత్రువు.

3. అందువల్లే అల్లాహ్ దీనికి కఠినమైన శిక్షను నిర్ణయించాడు. ఈ నీచ కార్యానికి పాల్పడిన జాతిని నాశనం చేసి ప్రపంచానికి గొప్ప గుణపాఠం నేర్పాడు.

4. ప్రవక్త (స) ఆదేశం:- مَنْ وَجَدْ تُمُوْهُ يَعْمَلُ عَمِلَ قَوْمِ لُوْطٍ فَاقْتُلُوْا الفَاعِلَ وَ الْمَفْعُوْلَ
(ابوداؤد ۴۴۶۲ ، ابن ماجه صحيح ۲۵۶۱)

ఈ నీచ కార్యానికి పాల్పడిన చేస్తున్న, చేయించుకుంటున్న ఇద్దరినీ నరికి వేయండి. (అబూదావూద్ 4462, ఇబ్నెమాజ సహీహ్2561)

5. ప్రవక్త (స) ఈ నీచ కార్యానికి పాల్పడిన వారిని మూడు సార్లు శపించారు.

لَعَنَ اللّٰهُ مَنْ عَمِلَ عَمِلَ قَوْمِ لُوْطٍ لَعَنَ اللّٰهُ مَنْ عَمِلَ عَمَلَ قَوْمِ لَوْطٍ (النسائى)

లూత్‌జాతి క్రియకు పాల్పడిన వాడిని అల్లాహ్ నాశనం చేయుగాక, లూత్‌జాతి క్రియకు పాల్పడిన వాడిని అల్లాహ్ నాశనం చేయుగాక, లూత్ జాతికి క్రియకు పాల్పడిన వాడిని అల్లాహ్ నాశనం చేయుగాక. (నసాయి)

మల్‌ఊనున్ మన్ అమీల అమల ఖౌమిలూతిన్ (తిర్మిజి 1456)

# ఖజఫ్ (వ్యభిచార నిందమోపుట)

1. ఒకవేళ ఎవరైనా పురుషునిపై లేదా స్త్రీ పై వ్యభిచారనిందమోపితే, దాన్ని నిరూపించడం అతని బాధ్యత అంటే అతను నలుగురు ప్రత్యేక సాక్ష్యులను తీసుకురావాలి.

2.ఈ నిందారోపణను నిరూపించలేని పరిస్థితిలో నిందమోపిన వాడికి 80కొరడా దెబ్బలు కొట్టాలి. అల్లాహ్ ఆదేశం:-

وَالَّذِيْنَ يَرْمُونَ الْمُحْصَنَاتِ ثُمَّ لَمْ يَأْتُوا بِأَرْبَعَةِ شُهَدَاء فَاجْلِدُوهُمْ
ثَمَانِيْنَ جَلْدَةً وَلَا تَقْبَلُوا لَهُمْ شَهَادَةً أَبَداً وَأُوْلَئِكَ هُمُ الْفَاسِقُونَ ☆
إِلَّا الَّذِيْنَ تَابُوا مِن بَعْدِ ذَلِكَ وَأَصْلَحُوا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيْمٌ (النور: ۴،۵)

వల్ల జీన యర్మూనల్ ముహ్ సనాతి సుమ్మలమ్ యాతూ బిఆర్బఅతి షుహదాఅ ఫజ్లిదూ హుమ్ సమానీన జల్దతన్ వలా తఖ్బలూ లహుమ్ షహాదతన్ అబదన్, వులాయిక హుముల్ ఫాసిఖూన్, ఇల్లల్ల జీన తాబూమిన్ బాది జాలిక వ అస్లహూ, ఫఇన్నల్లాహ గఫూరు ర్రహీమ్.

శీలవంతులపై అపనిందమోపి, దానికి నలుగురు సాక్ష్యులను తీసుకురాలేని పక్షంలో ఎనభై కొరడా దెబ్బలు కొట్టండి. ఇటువంటి వ్యక్తులు చెప్పె సాక్ష్యాన్నీ ఇక ఎన్నడు స్వీకరించకండి. వారు దుర్జనులు, అయితే ఈ నిర్వాకం తరువాత పశ్చాత్తాపంతో దైవాన్ని వేడుకొని తమ నడవడికను మార్చుకున్న వారు తప్ప నిస్సందేహంగా అల్లాహ్ క్షమాశీలీ దయామయుడు.

ఈ విషయంలో ఖుర్ఆన్ మరికాస్త వివరంగా స్పష్టపరిచింది.

إِنَّ الَّذِيْنَ يَرْمُونَ الْمُحْصَنٰتِ الْغٰافِلاتِ الْمُؤْمِنٰاتِ لُعِنُوا فِيْ الدُّنْيَا
وَالْآخِرَةِ وَلَهُمْ عَذَابٌ عَظِيْم ☆ يَوْمَ تَشْهَدُ عَلَيْهِمْ اَلْسِنَتُهُمْ وَ
اَيْدِيْهِمْ وَاَرْجُلُهُم بِمَا كَانُوا يَعْمَلُونَ ☆ يَوْمَئِذٍ يُوَفِّيْهِمُ اللّٰهُ دِيْنَهُمُ
الْحَقَّ وَيَعْلَمُونَ اَنَّ اللّٰهَ هُوَ الْحَقُّ الْمُبِيْنُ (النور: ٢٣. ٢٥)

ఇన్నల్లజీన యర్మూనల్ ముహ్సనాతిల్ గాఫిలాతిల్ మూమినాతి లయినూ ఫిద్దున్యా వల్ ఆఖిరతి వలహుమ్ అజాబున్ అజీమ్. యౌమ తష్హదు అలైహిమ్ అల్సినతుహుమ్ వఅయ్ దీహిమ్ వఅర్జులుహుమ్ బిమాకానూ యమలూన యౌమయిజిన్ యువఫ్ఫీహిముల్లాహు దీనహుముల్ హఖ్ఖ వయాలమూన అన్నల్లాహ హువల్ హఖ్ఖుల్ ముబీన్.

శీలవంతులపై, లేనిపోని అపనిందలు మోపే వారు ఇటు ప్రపంచంలోనూ, అటు పరలోకంలోనూ శాపగ్రస్థులౌతారు. వారి కోసం మహాకఠినమైన శిక్ష కాచుకొని ఉంది. ఇలా అపనిందలు మోపేవారు తమ నోళ్ళు కాళ్ళు, చేతులూ తమ అకృత్యాలను గురించి సాక్ష్యమిచ్చే రోజు ఒకటి వస్తుందన్న సంగతి మరచిపోకూడదు. ఆ రోజు దేవుడు వారి అర్హతను బట్టి వారికి పూర్తి ప్రతి ఫలం ప్రసాదిస్తాడు. అప్పుడు తెలుస్తుంది వారికి దేవుడే సత్యమని, దేవుడే నిజాన్ని నిజం చేసి చూపే వాడని. (అన్నూర్ 23-25)

4. ప్రవక్త (స) ఆదేశం :- اِجْتَنِبُوْ السَّبْعَ الْمُوبِقَاتِ قَذْفُ الْمُحْصَنٰتِ الْمُؤْمِنَاتِ الغَافِلَاتِ (بخاری و مسلم)

ఏడు నాశనం చేసే విషయాలకు దూరంగా ఉండండి. ఈ సందర్భంగా శీలవంతులపై, అమాయకులపై అపనిందలు మోపరాదని, హెచ్చరించారు.



# ముర్తద్ (ఇస్లామ్ పరిధి నుండి తొలగిపోవుట)

యుక్త వయస్సుకు చేరిన, బుద్ధి గల వ్యక్తి ఇస్లామ్ నుండి తొలగిపోవుట:- ఎందుకంటే ఇస్లామ్ ఒక పరిపూర్ణమైన ధర్మం, ఇందులో మానవుల కొరకు సాఫల్య విజయాలు లభించే పరిపూర్ణ వ్యవస్థ ఉంది. ఇస్లాం మానవుల ధన, మాన, ప్రాణాలకు రక్షణ, కల్పిస్తుంది. ఇటువంటి ధర్మాన్ని విడిచి పెట్టే వ్యక్తి ఇస్లామ్ దృష్టిలో మహానేరస్తుడు. దీనికి తగిన శిక్ష కూడా నిర్ణయించబడింది. ఇస్లామ్‌ను త్యజించిన వాని వెనుకటి సత్కార్యాలన్ని వ్యర్థమవుతాయి. ఇస్లామీయ ప్రభుత్వం దీనికి పాల్పడిన వ్యక్తికి మరణశిక్ష విధిస్తుంది.

బుఖారీలో అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఉల్లేఖన:-

مَنْ بَدَّلَ دِيْنَهَ فَاُقْلُتوهُ ( بخاری ابن عباس، ابن ماجه ص٢٥٣٥ )

తన ధర్మాన్ని మార్చేవాడిని మరణశిక్ష విధించండి.

మరో ఉల్లేఖనం:-

لَا يَحِلُّ دَمُ اِمْرَىٍ مُسْلِمٍ اِلَّا بِاِحْدَى ثَلَاثٍ كُفْرٍ بَعْدَ اِيْمَانٍ وَ زِناً بَعْدَ
اِحْصَانٍ وَ قَتْلَ نَفْسٍ بِغَيْرٍ نَفْسٍ (بخاری مسلم ابو داؤد ص: ۴٥٠٢)

ఒక ముస్లిమ్ ప్రాణం కేవలం మూడు విషయాల వల్ల ధర్మ సమ్మతం అవుతుంది

1. విశ్వసించిన తర్వాత అవిశ్వాసాన్ని ఎన్నుకొనుట, 2. వివాహం చేసుకున్న తరువాత కూడా వ్యభిచారానికి పాల్పడుట. 3. అకారణంగా ఇతరుల్ని హత్య చేయుట. (బుఖారి, ముస్లిం)

ప్రతి వ్యక్తి ప్రాథమిక హక్కులు ఉన్న ప్రజాస్వామ్య దేశంలో ఇస్లామ్ త్యజించిన వ్యక్తికి నిర్ణీత శిక్ష వేయటం చట్టపరంగా సాధ్యం కాదు.

# అల్‌హిరాబహ్ (ఉగ్రవాదం)

అంటే కొందరు సాయుధులు సామూహికంగా లేదా ఒంటరిగా కల్లోల్లాన్ని, ఉపద్రవాన్ని సృష్టించి ప్రజల ధనాన్ని, ప్రాణాలను, మానాలను దోచుకుంటారు. ఆస్తులను నాశనం చేస్తారు. ఇటువంటి వారు మహానేరస్తులు, మాహాపాపాత్ములు కూడా, వీరికి సరైన శిక్ష నిర్ణయించడం జరిగింది.

అల్లాహ్ ఆదేశం:-

إِنَّمَا جَزَاؤ الَّذِيَنَ يُحَارِبُونَ اللّٰهَ وَرَسُو لَهُ وَيَسْعَوْنَ فِيْ الاَرْضِ
فَسَاداً اَن يُقَتَّلُوآ اَوْ يُصَلَّبُوْاْ اَوْ تُقَطَّعَ أَيْدِيْهِمْ وَارْجُلُهُم مِّنْ خِلافٍ اَوْ
يُنفَوْاْ مِنَ الاَرْضِ ذَلِكَ لَهُمْ خِزْيٌ فِيْ الدُّنْيَا وَلَهُمْ فِيْ الآخِرَةِ عَذَابٌ
عَظِيْمٌ ( المائدة: ٣٣)

ఇన్నమా జజాఉల్లజీన యుహారిబూనల్లాహ వరసూలహు వయస్ ఔన్ ఫిల్అర్ జి ఫసాదన్ అయ్యుఖత్తలూ అవ్ యుసల్లబూ అవ్ తుఖత్తఅ అయ్ దీహిమ్ వఅర్‌జులుహుమ్ మిన్ ఖిలాఫిన్ అవ్ యున్‌ఫవ్ మినల్‌అర్‌జి, జాలిక లహుమ్ ఖిజ్‌యున్ ఫిద్దున్‌యా వలహుమ్ ఫిల్‌ఆఖిరతి అజాబున్ అజీమ్.

అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకూ వ్యతిరేకంగా పోరాడేవారికి, ధరణిపై కలహాలు రేకెత్తిస్తూ తిరిగే వారికి మరణశిక్షవేసి హతమార్చాలి. లేదా ఉరితీయాలి, లేదా ఒకచేయి దానికి అభిముఖంగా ఒకకాలు నరికి వేయాలి. లేదా దేశ బహిష్కరణ చేయాలి. ఇవి ఇహలోకంలో వారికి లభించే అవమానం, పరాభవం పరలోకంలో ఇంతకంటే కఠినమైన శిక్ష ఉంది. (అల్‌మాయిదహ్ - 33) ఖుర్‌ఆన్ వెలుగులో వీరి శిక్ష ఇలా ఉంది.

1. నరికి వేత, 2. ఉరిశిక్ష, 3. కాళ్ళు చేతులు నరికి వేయుట. 4. దేశ బహిష్కరణ అంటే సమయం సందర్భం, నేరస్తుల పరిస్థితి, నేరం మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ శిక్షల్లో దేన్నయినా అనుసరించవచ్చు.

ఇమామ్ షాఫయీగారు వీటి శిక్షలను గురించి ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:-

1. ధనం దోచుకొని హత్యచేసి ఉంటే ఉరిశిక్ష వేయాలి.

2. ధనం దోచుకోకుండా హత్యచేసి ఉంటే తలనరికి వేయాలి.

3. హత్యచేయకుండా ధనం దోచుకుంటే కాళ్ళూ చేతులు నరికి వేయాలి.

4. హత్యలూ, దోపిడీలు చేయలేదు కాని కల్లోలాన్ని రేకెత్తించి భయాందోళనలకు గురిచేస్తే పట్టణం నుండి బహిష్కరించాలి.



# దొంగతనము

ధనం మానవ జీవితానికి వెన్నెముక వంటిది. దీన్ని కాపాడే, రక్షించే బాధ్యత ఇస్లామ్ తీసుకుంది. ప్రజలు పరస్పరం దొంగతనం, దోపిడీ, ద్రోహం, వడ్డీ, మోసం, తూనికల్లో మోసం, లంచం ద్వారా నాశనం చేయకుండా ఉండడానికే ఇస్లామ్ ఇలాంటి చట్టాల్ని చేసింది. ఇస్లామ్ ఆ ధర్మ సంపాదనను నిషేధించింది.

يَا اَيُّهَا الَّذِيْنَ آمَنُوا لاَ تَاْكُلُواْ اَمْوَالَكُم بَيْنَكُم بِالْبَاطِلِ (البقرة:١٨٨)

**యా అయ్యుహల్లజీన ఆమనూ లా తాకులూ ఆమ్‌వాలకుమ్ బైనకుమ్ బిల్‌బాతిలి**
**ఓ విశ్వాసులారా ! మీరు పరస్పరం ధనాన్ని అక్రమంగా దోచుకోకండి.**
(అల్‌బఖరహ్ - 188)

1. డబ్బు సంపాదించే అ ధర్మ మార్గాల్లో దొంగ తనం అన్నిటికంటే నీచమయినది. అందువల్లే అల్లాహ్ (త) దీనికి చాలా కఠినమైన శిక్షను నిర్ణయించాడు.

ఎవరైనా ఇతరుల ధనం దొంగిలిస్తే, అది నిద్రావస్థలోనైనా, ఇంట్లో కన్నం వేసైనా, లేదా తాళం విరగ్గొట్టి అయినా సరే శిక్షకు అర్హుడు.

2. తల్లిదండ్రులు కొడుకు ధనం దొంగలిస్తే వారి చేతులు నరకబడవు.

ప్రవక్త (స) ఆదేశం:- اَنْتَ وَمَالُكَ لِاَ بِيْكَ( ابن ماجه، احمدصحيح: ٢٢٩١)

నీవూ, నీ ధనం నీ తండ్రికి చెందినవే. (ఇబ్నెమాజ సహిహ్ 2291)

3. కరవు కాటకాలు :- నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందుల వల్ల తన భార్యా బిడ్డలను రక్షించుకోడానికి దొంగతనం చేస్తే అతని శిక్షకు గురిచేయడం జరుగదు.

4. దీనార్‌లో నాల్గవ వంతు లేదా మూడు దిర్‌హమ్‌ల కంటే తక్కువ ధనం దొంగలిస్తే చేతులు నరకబడవు. నేడు చలామణిలో ఉన్న 10,15 రూపాయలు

5. సాక్ష్యాధారాలు లభించి, దొంగతన తప్పు ఒప్పుకున్న తరువాత అతని కుడి చేతిని మణికట్టు వరకు నరికివేయడం జరుగుతుంది.

6. గుణపాఠం కోసం చేతిని దొంగమెడలో వ్రేలాడకట్టడం జరుగుతుంది.
(అబూదావూద్ జయీఫ్ 4416, ఇబ్నెమాజ 2537)

# హత్య

1. అన్యాయంగా ఇతరుల్ని హత్య చేయడం నిషిద్ధం అల్లాహ్ ఆదేశం :-

لاَ تَقْتُلُواْ النَّفْسَ الَّتِىْ حَرَّمَ اللّٰهُ إِلَّا بِالْحَقِّ ( الاسراء: ٣٣)

లాతఖ్ తులున్నఫ్సల్లతీ హ(రమల్లాహు ఇల్లా బిల్ హఖ్ఖి

ధర్మ సమ్మతంగా తప్ప అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణినీ హతమార్చకండి. (బనీ ఇస్రాయీల్ - 33)

2. విశ్వాసిని హత్య చేసినవాడు నరకంలో శాశ్వతంగా ఉంటాడు.

وَمَنْ يَّقْتُلْ مُؤْمِناً مُّتَعَمِّدًا فَجَزَآؤُهُ جَهَنَّمُ خَالِدًا فِيْهَا وَغَضِبَ اللّٰهُ عَلَيْهِ وَلَعَنَهُ وَاَعَدَّ لَهُ عَذَاباً عَظِيْماً ( النساء:٩٣)

వమయ్యఖ్తుల్ మూమినన్ ముత అమ్మిదన్ ఫజజా ఉహూ జహన్నము ఖాలిదన్ ఫీహా వగజిబల్లాహు అలైహి వలఅనహూ వ అఅద్ద లహూ అజాబన్ అజీమా.

బుద్ధిపూర్వకంగా విశ్వాసిని హతమార్చిన వారికి నరకమే తగిన శిక్ష అతడు శాశ్వతంగా అందులోనే పడి ఉంటాడు. అతనిపై అల్లాహ్ ఆగ్రహం, అభిశాపం విరుచుకుపడతాయి. అతడి కోసం అలాహ్ (త) వ్యధాభరితమైన శిక్ష సిద్ధపరచి ఉంచాడు. (అన్నిసా - 93)

ఈ వాక్యంలో అత్యాచారి కొరకు నాలుగు శిక్షలు పేర్కొనడం జరిగింది.

1. అత్యాచారి శాశ్వతంగా నరకంలో ఉంటాడు.

2. అతడిపై అల్లాహ్ ఆగ్రహం ఎల్లప్పుడు కురుస్తూ ఉంటుంది.

3. అతడిపై అల్లాహ్ శాపం పడుతూ ఉంటుంది.

4. రకరకాల కఠిన శిక్షలకు గురవుతాడు.

5. ఆత్మహత్య చేసుకున్నవాడు నిషిద్ధ చావు చస్తాడు. ఏ ఆయుధంతో ఆత్మహత్య చేసుకుంటాడో, అతడికి అలాంటి శిక్షకే గురిచేయడం జరుగుతుంది. (బుఖారి5778, ముస్లిం109)

ప్రవక్త (స) ఉపదేశం :-(مسند طیالسی٦٦)من قتل نفسه بشئ عذب به يوم القيمة

ఎవరు ఏ ఆయుధంతో ఆత్మహత్య చేసుకుంటే, ఆ ఆయుధం ద్వారానే శిక్షించ బడుతూ ఉంటారు. (నసాయి 1965 సహిహ్)



**4. హత్యలు మూడు రకాలు:-**

బుద్ధిపూర్వకమైన హత్య:- అంటే ఉద్దేశ్య పూర్వకంగా హత్య చేయటం

పొరపాటు వల్ల జరిగే హత్య :- అంటే పొరపాటున అజ్ఞానం వల్ల హత్య చేయడం

ఊహకందనివిధంగా హత్య:- అంటే సాధారణంగా అలాంటి ఆయుధాల వల్ల హత్య జరుగదు అయినా మరణం సంభవిస్తుంది. ఉదా:- గుద్దులు, త్రోసివేయుట, రాళ్ళతో కొట్టుట, మొదలైనవి. ఇటువంటి హత్య ఉద్దేశ్యపూర్వకంగా జరుగదు.

పరలోకంలో ఉద్దేశ్యపూర్వకంగా చేసే హత్యకు శిక్ష:-

1. శాశ్వతంగా నరకంలో ఉంటాడు.

2. దైవాగ్రహానికి, శాపానికి గురవుతాడు.

3. వ్యధాభరితమైన శిక్ష (అన్నిసా - 93)

**5. ఉద్దేశ్యపూర్వకంగా హత్య చేసేవాడు వీటికి అర్హు డు:-**

1. హత్యాపాపం, నరకంలో శాశ్వత నివాసం, అల్లాహ్ ఆగ్రహం, శాపం, కఠినశిక్ష

2. ఆస్తి వాగ్మూలాలకు అనర్హుడు. (అబూదావూద్)

3. పరిహారం, ఒకవేళ హత్య చేయబడిన వ్యక్తి కుటుంబీకులు పరిహారం తీసుకోవటానికి సిద్ధమైతే, హంతకుడు ఒక బానిసను విడుదల చేయాలి. లేదా వారికి పరిహారం చెల్లించి క్షమాపణ కోరాలి.

4. హత్య లేదా క్షమాపణ :- హత్య చేయబడిన వ్యక్తి కుటుంబం వారికి హంతకుని ప్రాణం కోరే, లేదా పూర్తిగా క్షమించే హక్కు ఉంది.

ప్రవక్త (స) ఆదేశం :- హత్య చేయబడిన వ్యక్తి బంధువులకు రెండు విషయాల అధికారం ఉంది. పరిహారం లేదా ప్రతీకారం. (బుఖారీ)

6. తన ధన మాన ప్రాణాలను రక్షించుకోవటంలో ఎవరినైనా హత్య చేస్తే అతనిపై ఎటువంటి పరిహారమూ లేదు. ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి ఓ అల్లాహ్ ప్రవక్తా! ఎవరైనా నా ధనాన్ని దోచుకోవాలనుకుంటే? దోచుకోనివ్వకు అని ప్రవక్త (స) సమాధానం ఇచ్చారు. ఆ వ్యక్తి నేనతన్ని వారిస్తే నన్ను చంపాలనుకుంటే ? అతనితో పోరాడు అని అన్నారు. ఆ వ్యక్తి ఒక వేళ అతను నన్ను చంపెస్తే? నువ్వు అమర వీరుడవు అని ప్రవక్త (స) అన్నారు. అప్పుడా వ్యక్తి ఒకవేళ నేనతన్ని చంపివేస్తే? అని అన్నాడు. వాడు నరకంలోకి వెళ్తాడు అని సమాధానం ఇచ్చారు మహా ప్రవక్త (స). (ముస్లిమ్)

# వ్యాపారం

1. ధర్మ సంపాదన:- ఇస్లామ్ ధర్మసమ్మతంగా సంపాదించాలని ప్రోత్సహించింది ప్రవక్త (స) ఆదేశం:- ان اللّٰہ تعالیٰ یحب ان یری عبده فی طلب الحلال (الطبرانی)

ధర్మ సంపాదనలో నిమగ్నమయి ఉన్న వ్యక్తిని చూచి అల్లాహ్ సంతోషిస్తాడు.

2. మరో ఆదేశం:- طلب الحلال واجب علیٰ کل مسلم( طبرانی)

ధర్మంగా సంపాదించడం ప్రతి ముస్లిమ్ యొక్క విధి.

3. ప్రవక్త (స) ను ఇలా ప్రశ్నించడం జరిగింది.

ای الکسب اطیب؟ قال عمل الرجل بیده وکل بیع مبرور (مسنداحمد)

అన్నిటికంటే పరిశుద్ధమైన సంపాదన ఏది ? తన చేతి సంపాదన, ధర్మబద్ధమైన వ్యాపారం. (అంటే నిషిద్ధం, మోసం లేని వ్యాపారం). (ముస్నద్ అహ్మద్)

## వ్యాపారంలో గుర్తుంచుకోవలసిన విషయాలు

1. పరిశుద్ధ సామాగ్రి: అమ్మే లేదా కొనే సరుకు ధర్మ సమ్మతమైనదిగా ఉండాలి. మద్య పానం, చచ్చిన జంతువు, పంది, విగ్రహాలు, గంజాయి, నల్లమందు, సంగీత పరికరాలు మొదలైన వ్యాపారాలు నిషిద్ధం. దుమ్ములు, చర్మం పేడ, ప్రాణుల మలం, చెత్త మొదలైనవి పొలాల్లో వినియోగించబడతాయి వీటి వ్యాపారం ధర్మ సమ్మతం.

2. సామాగ్రి లాభదాయకమైనదై ఉండాలి. హాని చేకూర్చే వస్తువుల వ్యాపారం నిషిద్ధం. పాము, కుక్కలు, పురుగులు, ఎలుకలు, ఇవన్నీ ఔషధంగానైతే ధర్మసమ్మతం.

3. అమ్మబడుతున్న వస్తువు అమ్మే వానిదై ఉండాలి. లేదా అనుమతి లభించి ఉండాలి. ఇతరుల వస్తువును అనుమతి లేకుండా అమ్మరాదు.

4. తన ఆధీనంలో ఉన్న వస్తువులే అమ్మాలి. తన అధీనంలో లేని వస్తువు అమ్మడం ధర్మ విరుద్ధం. చెట్టుపై పిచ్చుకలు, నదిలోని చేపలు, రాబోయే సంవత్సరం పంట ఎందుకంటే ఇవన్నీ అనుమానాస్పదమైనవి.

## వ్యాపార విశిష్టత

అల్లాహ్ ఆదేశం:- یَا اَیُّھَا الَّذِیْنَ آمَنُوا کُلُوا مِن طَیِّبَاتِ مَا رَزَقْنَاکُمْ (البقرة: ۱۷۲)

యా అయ్యుహల్ల జీన ఆమనూ కులూ మిన్‌తయ్యిబాతి మా రజఖ్‌నాకుమ్

ఓ విశ్వాసులారా ! మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధ ఆహారాన్ని తినండి. (అల్‌బఖరహ్-172) తన చేతి సంపాదనకంటే ఉత్తమ సంపాదన మరేదీ లేదు (బుఖారీ)



**వ్యాపార నియమాలు :**

1. వ్యాపారం లిఖితపూర్వకంగా, సాక్ష్యులతో సహా జరిగితే చాలా మంచిది అల్లాహ్ ఆదేశం :- وَاَشْھِدُوْآ اِذَا تَبَایَعْتُمْ وَلاَ یُضَآرَّ کَاتِبٌ وَّلاَ شَھِیْدٌ (البقرة: ۲۸۲)

వ అష్‌హిదూ ఇజా తబాయాతుమ్ వలాయుజార్ర కాతి బున్ వలా షహీదున్

మీరు వ్యాపార లావాదేవీలు జరిపినపుడు సాక్ష్యులను పెట్టుకోండి, సాక్ష్యులను, గుమస్తాను హాని తలపెట్టకూడదు. (అల్‌బఖరహ్ - 282)

2. ఎవరైనా ఒకవేళ ఒక వస్తువును ఇద్దరికి అమ్మితే అది మొదటి వ్యక్తికే చెందుతుంది.

3. ఒకరితో బేరం కుదిరిన తర్వాత, ఇతరులకు అమ్మరాదు. అమ్మివేసిన వస్తువును ఇతరులు బేరమాడరాదు.

4. అమ్మేవాడికి, కొనేవాడికీ మధ్య దలారుల్లా వ్యవహరించి ఒప్పందం కుదర్చడం ధర్మ సమ్మతమే, దలారి కమీషన్ లేదా వేతనం ఇరుపక్షాల ఇష్టాఇష్టాలపై ఉంది.

5. బలవంతంగా అమ్మడం, కొనడం ఎంతమాత్రం ధర్మ సమ్మతం కాదు అల్లాహ్ ఆదేశం:- اِلَّا اَن تَکُونَ تِجَارَةً عَن تَرَاضٍ مِّنکُمْ (النساء: ۲۹)

ఇల్లా అన్‌తకూన తిజారతన్ అన్‌తరాజిన్ మిన్‌కుమ్

కాని ఈ వ్యవహారాన్ని పరస్పర అంగీకారం ద్వారా పరిష్కరించబడుతుంది. (అన్నిసా-29)

ప్రవక్త (స) ఆదేశం:- انما البیع عن تراض( احمد)

వ్యాపారం ఇష్టా ఇష్టాలపై ఆధారపడి ఉంది. (అహ్మద్, ఇబ్నెమాజ 2185 సహిహ్)

6. అయితే ఏదైనా మంచి పనికోసం బలవంతంగా ఒక వస్తువును, అమ్మవచ్చు కొనవచ్చు ఉదా:- మస్జిద్, రహదారి, శ్మశాన వాటిక కొరకు పొరుగువారి ఇల్లు కొనవచ్చును.

7. నిస్సహాయ స్థితిలోని వ్యాపారం, ఎవరైనా తన రుణం, లేదా వ్యాధి లేదా, ప్రయాణం లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో తన ఇల్లు తక్కువ ఖరీదుకు అమ్మగోరితే ఇది ధర్మసమ్మతమే.

అయితే కొనే వారు ఇలాంటి వ్యక్తి నిస్సహాయతల వల్ల లాభం పొందే ప్రయత్నం చేయకూడదు. సాధ్యమైనంతవరకు పూర్తి ధరనిచ్చి కొనాలి.

అల్లాహ్ ఆదేశం :- وَلاَ تَنسَوُاْ الْفَضْلَ بَيْنَكُمْ (البقرة: ٢٣٧)

వలా తన్సుల్ ఫజ్‌ల బైనకుమ్

పరస్పరం సత్కార్యాల్లో సహాయ సహకారాల్లో పాల్గొనడం మరువకండి. (అల్‌బఖరహ్ - 237)

**8. కొలతల్లో తూనికల్లో నమ్మకంగా వ్యవహరించాలి.** కొంత అధికంగా ఇవ్వడం అమ్మేవాని విధి.

అల్లాహ్ ఆదేశం: وَاَوْفُواْ الْكَيْلَ وَالْمِيْزَانَ بِالْقِسْطِ (الانعام: ١٥٢)

వ అవ్‌ఫుల్ కైల వల్ మీజాన బిల్ ఖిస్తి

కొలతల్లో, తూనికల్లో న్యాయంగా వ్యవహరించండి. (అల్‌అన్‌ఆమ్ - 152)

**9. లావాదేవీల్లో ఇరువర్గాలూ సౌకర్యకరంగా వ్యవహరించాలి.**

ప్రవక్త (స) ఉపదేశం: رحم الله رجلاً سمحا اذا باع و اذا اشترى و اذا قتضىٰ (بخارى)

కొనేటప్పుడు, అమ్మేటప్పుడు, అడిగేటప్పుడు దయాగుణంతో విశాల హృదయంతో వ్యవహరించే వ్యక్తిని అల్లాహ్ కరుణించుగాక.

**10. దొంగసరుకు కొనుట నిషిద్ధం.** ఉద్దేశ్యపూర్వకంగా దొంగసరుకు కొనడం నిషిద్ధం, దీనికి రెండు కారాణాలు ఉన్నాయి.

1. దొంగసరుకు దాని యజమాని నుండి కాక దొంగ నుండి కొంటాడు.

2. దొంగ సరకు కొనడం అత్యాచారాన్ని, పాపకార్యాన్నీ ప్రోత్సహించడమే.

ప్రవక్త (స) ఉపదేశం :-

مَنْ اشْتَرىٰ سَرْقَةً وَّهُوَ يَعْلَمُ اَنَّهَا سَرْقَةٌ فَقَدِ اشْتَرَكَ فِىْ اِثْمِهَا وَ عَارِهَا (بيهقى مصنف ابن شيبه)

ఉదేశ్య పూర్వకంగా దొంగ సరుకును కొన్నవాడు దొంగతనంలో,పాపంలో నేరంలో భాగస్వామి అయ్యాడు. (బైహఖీ, ముసన్నఫ్ ఇబ్నె షైబా)

11. మద్యపానాన్ని తయారు చేయడానికి ద్రాక్ష, యుద్ధం కొరకు కల్లోలాలకు ఆయుధాలు అమ్మడం నిషిద్ధం. ఎందుకంటే ఇది పాపంలో, అత్యాచారంలో సహకరించడమే.



అల్లాహ్ ఆదేశం :- وَتَعَاوَنُواْ عَلَى الْبِرِّ وَالتَّقْوَىٰ وَلاَ تَعَاوَنُواْ عَلَى الإِثْمِ وَالْعُدْوَان (المائده: ٢)

వత ఆవనూ అలల్‌బిర్రి వత్తఖ్వా, వలా తావనూ అలల్‌ఇస్‌మి వల్‌ఉద్‌ఆవన్.

సత్కార్యాల్లో, భక్తికార్యాల్లో సహకరించండి పాపకార్యాల్లో అత్యాచారాల్లో సహకరించకండి. (అల్‌మాయిదహ్-2)

12. ప్రమాణాలు చేసి సరుకును అమ్మడం నిషేధించబడింది.

ప్రవక్త ఉపదేశం ایاکم و کثرۃ الحلف فی البیع فانہ ینفق ثم یمحق (مسلم، ابن ماجہ ص: ٢٢٠٩)

వ్యాపారంలో అధికంగా ప్రమాణాలు చేయకండి దానివల్ల సరుకు చాలా అమ్ముడవుతుంది. కాని శుభం తరిగి పోతుంది. (ముస్లిమ్, ఇబ్నెమాజ 2209 సహిహ్)

13. మస్జిద్‌లో వ్యాపారం చేయకూడదు.

ప్రవక్త (స) ఉపదేశం :- اِذَا رَاَيْتُمْ مَنْ يَبِيْعُ اَوْ يُبْتَاعُ فِى الْمَسْجِدِ فَقُوْلُوْا لاَ اَرْبَحَ اللّٰهُ تِجَارَتَكَ (ترمذى صحيح ١٣٢١، دارمى)

ఎవరైనా మస్జిద్‌లో వ్యాపారం చేస్తూ ఉండగా మీరు చూస్తే అల్లాహ్ మీ వ్యాపారంలో శుభం ప్రసాదించకూడదు గాక అని అనండి. (తిర్మిజి సహి 1321)

14. చెట్టుపై ఉన్న పళ్ళు నిండుకాయగా మారకముందే అమ్ముట నిషిద్ధం.

ప్రవక్త (స) ఉపదేశం:- نَهَى عَنْ بَيْعِ الثِّمَارِ حَتَّى يَبْدُوْ صِلاَحُهَا نَهَى الْبَائِعَ وَالْمُبْتَاعَ (بخارى)

ప్రవక్త (స) పళ్ళను నిండు కాయలుగా మారకముందే అమ్మకూడదని, కొనకూడదని వారించారు. (బుఖారీ)

15. ధరలను పెంచే ఉద్దేశ్యంతో సరుకును గొదాముల్లో దాచి ఉంచడం నిషిద్ధం.

ప్రవక్త (స) ఉపదేశం:- مَنْ اِحْتَكَرَ فَهُوَ خَاطِئٌ (مسلم ١٦٠٥، ابوداؤد ٣٤٤٧ ترمذى صحيح: ١٢٦٧)

సరుకును ఆపి ఉంచినవాడు పాపాత్ముడు.

(అబూదావూద్ 3447, 3443 ఇబ్నెమాజ 2154, ముస్లిమ్ 1605)

మరో ఉపదేశం :- الجَالِبُ مَرْزُوْقٌ وَالمُحْتَكِر مَلْعُوْنٌ (ابن ماجه)

సరుకును బజారులోకి తెచ్చి అమ్మేవాడు శుభం గలవాడు, ఆపేవాడు శాపగ్రస్తుడు.

(ఇబ్నెమాజ జయిఫ్ 2153)

# వడ్డీ

1. వడ్డీ అంటే అసలు అర్థం లాభం. ఇంగ్లీషులో దీన్ని ఇంట్రెస్ట్ అని అంటారు. ఇస్లామీయ పరిభాషలో అర్రిబా అంటారు. అసలు పెరుగుట. వడ్డీ కేవలం రుణంలోనే ఉంటుంది. వడ్డీ కేవలం రుణ లావాదేవీల్లోనే ఉంటుంది.

لاَ رِبَا اِلَّا فِیْ النَّسِیْئة ( نسائی: ۴۵۸۰)

వడ్డీ కేవలం రుణ లావాదేవీల్లోనే ఉంటుంది. (నసాయి4580, ఇబ్నెమాజ సహీహ్ 2257)

ఒక విధంగా ఇలా కూడా భావించడం జరుగుతుంది.

ఖుల్లు ఖర్జిన్ జర్రమన్ఫఅతన్ ఫహువ రిబన్ كُلُّ قَرْضٍ جَرَّمَنْفَعَةً فَهُوَ رِباً
లాభం ఉన్న ప్రతి రుణం వడ్డీ అవుతుంది. (అల్ ఇర్వ 1398 జయీఫ్, జయీపుల్ జామిపుస్ జగిర్ 4244)

ఒక వ్యక్తి రఫీకి 10 రూ.లు అప్పు ఇచ్చాడు. తిరిగి తీసుకునేటప్పుడు 11 రూ.లు వసూలు చేశాడు అధికంగా ఉన్న ఈ ఒక రూపాయి వడ్డీ అవుతుంది. 10 రూ.లు అసలు అవుతుంది.

**2. వడ్డీ రెండు రకాలు :-**

1. రుణ వడ్డీ 2. నగదు వడ్డీ

1. రుణ వడ్డీ:- పైన పేర్కొన్న విధంగా వడ్డీ వ్యాపారి రుణగడువుకు ప్రతి ఫలం వడ్డీ రూపంలో వసూలు చేస్తాడు.

2. నగదు వడ్డీ ఏమిటంటే ఒక వ్యక్తి నగదుకు బదులు నగదు అమ్ముతాడు. అయితే అధికంగా తీసుకుంటాడు.

ఉదా:- ఒక కిలో గోధుమలు ఇచ్చి ఒక కిలో 250 గ్రాములు గోధుమలు వసూలు చేస్తాడు. లేదా రూపాయి ఇచ్చి రూపాయి పావలా వసూలు చేస్తాడు.

3. ప్రవక్త (స) ఆదేశం :-

لَا تَبِیْعُوْا الدِّرْهَمَ بِالدِّرْهَمَیْنِ فَاِنِّیْ اَخَافُ عَلَیْکُمُ الرِّبَا ( احمد، طبرانی)

ఒక దిర్ హమ్‌ను రెండు దిర్హమ్‌లకు బదులుగా అమ్మకండి. ఎందుకంటే మీ పట్ల నేను వడ్డీ గురించి భయపడుతున్నాను. (అహ్మద్, తబ్రానీ)

4. నగదు వడ్డీ ఆరు వస్తువుల్లో ఉంటుంది. బంగారం, వెండి, గోధుమలు, జొన్నలు, ఖర్జూరం, ఉప్పు. వీటిని ఒక దానికి బదులుగా మరొక దాన్ని లాభం తీసుకొని



అమ్మడం నిషిద్ధం. బంగారానికి బదులు, బంగారం, వెండికి బదులు వెండి లాభానికి అమ్మడం నిషిద్ధం.

5. వడ్డీ నిషేధం :- వడ్డీ మహాపాపం. ఇస్లామ్ దీనిని కఠినంగా నిర్మూలించింది.

అల్లాహ్ ఆదేశం :-

అహల్లల్లాహుల్‌బై అవ హర్రమర్రిబా اَحَلَّ اللّٰهُ الْبَیْعَ وَحَرَّمَ الرِّبَا (البقرة: ٢٧٥)

అల్లాహ్ (త) వ్యాపారాన్ని ధర్మ సమ్మతం చేశాడు. వడ్డీని నిషేధించాడు. (అల్‌బఖరహ్-275)

یٰۤاَیُّهَا الَّذِیْنَ آمَنُوْا لَا تَاْکُلُوْا الرِّبٰوۤا اَضْعَافاً مُّضٰاعَفَةً وَاتَّقُوْا اللّٰهَ
لَعَلَّکُمْ تُفْلِحُونَ☆ وَاتَّقُوْا النَّارَ الَّتِیْۤ اُعِدَّتْ لِلْکَافِرِیْنَ☆ وَاَطِیْعُوْا
اللّٰهَ وَالرَّسُولَ لَعَلَّکُمْ تُرْحَمُوْنَ (ال عمران: ١٣٠ – ١٣٢)

యా అయ్యుహల్లజీన ఆమనూ లాతాకులుర్రిబా అజ్ఆఫన్ ముజాఅఫతన్ వత్తఖుల్లాహ లఅల్లకుమ్ తుఫ్లిహూన్, వత్తఖున్నారల్లతీ ఉయిద్దత్ లిల్‌కాఫిరీన్, వ అతీఉల్లాహ వర్రసూల లఅల్లకుమ్ తుర్‌హమూన్.

ఓ విశ్వాసులారా ! రెట్టింపు వడ్డీని తినకండి. అల్లాహ్‌కు భయపడండి మీరు సాఫల్యం పొందే అవకాశం ఉంది. అవిశ్వాసుల కొరకు తయారు చేయబడిన ఆ అగ్ని నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి. అల్లాహ్‌కు, ప్రవక్తకూ విధేయత చూపండి. మిమ్మల్ని కరుణించే అవకాశం ఉంది. (ఆలీ ఇమ్రాన్ - 130-123)

ప్రవక్త (స) ఉపదేశం :-

اِجْتَنِبُوْا السَّبْعَ الْمُوْبِقَاتِ قَالُوْا وَمَا هُنَّ یَا رَسُوْلَ اللّٰه قَالَ اَلْشِرْکُ
بِاللّٰهِ، وَالْسِّحْرُ وَ قَتْلُ النَّفْسَ اَلَّتِیْ حَرَّمَ اللّٰهُ اِلَّا بِالْحَقِّ وَاَکْلُ الرِّبَا
وَاَکْلُ مَالَ الْیَتِیْمِ وَ التَّوَلِّیْ یَوْمَ الزَّحْفِ وَقَذْفُ الْمُحْصَنَاتِ
الْغَافِلَاتِ الْمُوْمِنَاتِ ( بخاری و مسلم)

ఏడు వినాశనకారుల నుంచి తప్పించుకోండి. దానికి ప్రజలు అవి ఏమిటి ? అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స) అల్లాహ్‌కు సాటి కల్పించుట, మంత్ర విద్య ప్రదర్శించుట, అన్యాయంగా హత్య చేయుట, వడ్డీ తినుట, అనాధుల సొమ్ము హరించుట, యుద్ధ మైదానం నుండి వెనుతిరిగి పారిపోవుట, శీలవంతులయిన విశ్వాస స్త్రీలపై అపనిందలు మోపుట.

మరో ఆదేశం :- لَعَنَ اللّٰهُ آكُلُ الرِّبَا وَ مُوْكِلَهُ ، وَ شَاهِدَيْهِ وَكَاتِبَهُ ( بخارى و مسلم)

వడ్డీ తినే వానిని, తినిపించే వానిని, దాని సాక్ష్యులను దాన్ని వ్రాసే వానిని అల్లాహ్ నాశనం చేయుగాక మరో ఆదేశం:-

اَلرِّبَا تِسْعَةٌ وَ تِسْعُوْنَ بَابًا اَدْنَاهَا كَانَ يَاتِىُ الرَّجُلُ بِاُمِهِ (ابن ماجه ۲۲۷۴' دار قطنى)

వడ్డీకి 99 తరగతులున్నాయి. అన్నిటికంటే చిన్నది తన తల్లితో సంభోగం చేయడం (ఇబ్నెమాజ 2274 సహిహ్)

.

# మొక్కుబడి

1. తనపై విధిగా లేని దాన్ని విధిగా చేసుకోవటం. ఉదా :- ఒకవేళ నా వ్యాధి నయం అయితే నేను మూడు రోజులు ఉపవాసం ఉంటాను, నా ఫలానా సమస్య తీరితే ఇంత ధనం దాన ధర్మాలు చేస్తాను. అని మొక్కు కోవటం.

2. మొక్కు బడిని ఖుర్ఆన్ హదీసుల ద్వారా సమ్మతించడం జరిగింది. అల్లాహ్ ఆదేశం :- وَمَآ اَنفَقْتُم مِّن نَّفَقَةٍ اَوْ نَذَرْتُم مِّن نَّذْرٍ فَإِنَّ اللّٰهَ يَعْلَمُهُ (البقرة: ۲۷۰)

వమా అన్ఫక్తుమ్ మిన్ నఫఖతిన్ అవ్ నజర్తుమ్ మిన్ నజ్రిన్
ఫఇన్నల్లాహ యాలముహూ

మీరు అల్లాహ్ మార్గంలో యేమి ఖర్చు చేసినా, మొక్కు బడి మొక్కుకున్నా అది అల్లాహ్‌కు తెలుస్తుంది. (అల్‌బఖరహ్ - 270)

ప్రవక్త (స) ఉపదేశం:-

ఎవరైనా నేను అల్లాహ్‌కు విధేయత చూపుతాను అని మొక్కుకుంటే అతను అల్లాహ్‌కు విధేయత చూపాలి. అవిధేయతకు పాల్పడరాదు. (బుఖారీ)

3. దైవ విధేయత పట్ల మొక్కు కోవటం మంచిదే కాని దాన్ని పూర్తి చేయడం తప్పనిసరి. దైవ అవిధేయత పట్ల ఎప్పుడూ మొక్కుబడి చేసుకోకూడదు దాన్ని పూర్తి చేయడం కూడా తప్పనిసరికాదు. ఉదా: సమాధులను దర్శించే మొక్కుబడి, ఇతరుల్ని హత్య చేసే మొక్కుబడి, ఏదైనా పాపకార్యం చేస్తాననే మొక్కుబడి మొదలైనవి.

4. వ్యర్థమైన మొక్కుబడి:- ఫలానా గుఱ్ఱంపై స్వారీ చేస్తానని మొక్కు కోవడం లేదా వచ్చే వేసవిలో కొండ ప్రాంతాలకు వెళ్తానని మొక్కు కోవటం,ఇలాంటి మొక్కు బడులను పూర్తి చేయడం తప్పని సరి కాదు.

ఒకసారి ప్రవక్త (స) ఖుత్బా ఇస్తున్నారు. ఆయన దృష్టి ఒక వ్యక్తిపై పడింది. అతను ఎండలో నిల్చొని ఉన్నాడు. ఎండలో ఎందుకు నిల్చున్నావని అతన్ని అడిగారు,





దానికి ఆ వ్యక్తి మీరు ఖుత్బా ఇస్తున్నంత సేపు ఎండలో నిల్చుంటానని మొక్కుకున్నాను. అని అన్నాడు. దానికి ప్రవక్త (స) ఇది మొక్కుబడి కాదని, పుణ్యం ప్రతి ఫలం లభించే కార్యాల్లో మొక్కుకోవాలి. అని ఉపదేశించారు.

ఒక స్త్రీ మహాప్రవక్త గారితో ఈ విధంగా విన్నవించుకుంది: ‘‘ప్రవక్తగారు మీరు ఫలానా యుద్ధంలో క్షేమంగా తిరిగి వస్తే, మీ తలపై దఫ్ వాయిస్తానని మొక్కుకున్నాను.’’ అప్పుడు ప్రవక్తగారు అన్నారు- ‘‘నీ మొక్కుబడి తీర్చుకో’’. అప్పుడు ఆ స్త్రీ ప్రవక్తగారి తలపై దఫ్ వాయించింది. (అబూదావూద్, హసన్ 3312)

**షరతులతో కూడిన మొక్కుబడి :** షరతులతో కూడిన మొక్కుబడిలో షరతు పూర్తయితే మొక్కుబడి చెల్లించాలి. ఒకవేళ ఎవరైనా నా కొడుకు స్వస్థత పొందితే 10 మంది పేదలకు అన్నం పెడతానని మొక్కుకుంటే, స్వస్థత పొందిన వెంటనే మొక్కుబడి చెల్లించాలి.

**సాధారణమైన మొక్కుబడి :-** అంటే షరతుల్లేకుండా మొక్కుకొనుట దీన్ని పూర్తి చేయటం తప్పనిసరి నేను అల్లాహ్ కోసం ఖుర్ఆన్ పూర్తి చేస్తానని మొక్కుకుంటే, స్వస్థత పొందిన వెంటనే మొక్కుబడి చెల్లించాలి.

**సాధారణమైన మొక్కుబడి :-** అంటే షరతుల్లేకుండా మొక్కుకొనుట దీన్ని పూర్తి చేయటం తప్పనిసరి నేను అల్లాహ్ కోసం ఖుర్ఆన్ పూర్తి చేస్తానని మొక్కుకుంటే ఆ మొక్కుబడి చెల్లించాలి. ఎందుకంటే ఖుర్ఆన్ పఠించడం అల్లాహ్ ఆరాధన, దాన్ని పూర్తి చేయడం తప్పనిసరి.

**సృష్టితాలమొక్కుబడి నిషిద్ధం:-** ఒకవేళ ఎవరైనా ఓ అబ్దుల్ ఖాదర్ జీలానీ నా కొడుకు స్వస్థత పొందితే 10 మంది పేదలకు అన్నం పెడతాను అని అనటం. ఇటువంటి మొక్కుబడిని పూర్తి చేయడం నిషిద్ధం ఎందుకంటే ఇది సృష్టితాల మొక్కుబడి సృష్టితాలకు, శవాలకు ఎటువంటి శక్తులూ లేవు.

**మొక్కుబడి పరిహారం:-** ఒక వ్యక్తి మొక్కుకొని దాన్ని పూర్తి చేయలేకపోతే దాని పరిహారం చెల్లించాలి. పరిహారం మూడు రోజులు ఉపవాసం ఉండాలి. లేదా 10 మందికి అన్నం పెట్టాలి. (ముస్లిమ్)

మొక్కుబడి ఉపవాసాలు:- ఒకవేళ ఎవరైనా మొక్కుబడి ఉపవాసాలు పాటించకముందే మరణిస్తే వారసులు ఆ ఉపవాసాలను పాటించి మొక్కుబడి పూర్తిచేయాలి.

ఒక స్త్రీ వచ్చి ‘‘మా తల్లిపై మొక్కుబడి రోజాలు ఉండేవి. వాటిని పూర్తి చేయక ముందే మరణించారు. అప్పుడు ప్రవక్త (స) ఆమె వారసులు వాటిని పూర్తి చేయాలి అని అన్నారు. (ముత్తఫకున్ అలైహి)

# ప్రమాణం చేయుట

1. కొన్ని వచనాల ద్వారా ఒక విషయాన్ని బలపరచడాన్ని ప్రమాణం అంటారు.

2. అల్లాహ్‌పై, ఆయన గుణాలపై మాత్రమే ప్రమాణం చేయాలి. అల్లాహ్ ప్రమాణం, అల్లాహ్ గొప్పతనం ప్రమాణం, ఖుర్అన్ ప్రమాణం ప్రవక్త (స) ప్రమాణాన్ని బలపరుస్తూ ఇలా అంటారు. ఎవరిచేతిలో మహమ్మద్ ప్రాణం ఉందో ఆయన సాక్షి.

3. అల్లాహ్ తప్ప ఇతరులపై ప్రమాణం, చేయరాదు. (అబూదావూద్ సహి 3251)

ఉదా: తండ్రిపై ప్రమాణం, ప్రవక్తపై ప్రమాణం, కాబాపై ప్రమాణం, ఈ విధంగా ప్రమాణం చేయటం నిషిద్ధం.

ప్రవక్త (స) ఉపదేశం :-

అల్లాహ్‌యేతరులపై ప్రమాణం చేసిన వాడు అల్లాహ్‌కు సాటి కల్పించాడు.
(తిర్మిజి, సహిహ్ 1535)

4. ప్రమాణం పూర్తి చేసినవాడు ప్రతి ఫలం పొందుతాడు. పూర్తి చేయనివాడు పాపాత్ముడు దాని పరిహారం చెల్లించాలి.

**ప్రమాణాలు మూడు రకాలు :-**

1. వ్యర్థ ప్రమాణాలు 2. పూర్తి చేసే ప్రమాణాలు 3. యమీన్ గమూన్

**1. వ్యర్థ ప్రమాణాలు :-** ఎటువంటి ఉద్దేశం లేకుండా పలకడం తప్పకుండా చేస్తాను. ''అల్లాహ్ ప్రమాణం నువ్వు అలా చేయాలి'' ఇవన్నీ వ్యర్థ ప్రమాణాలే. వీటిపట్ల పరిహారం గానీ, విచారణగాని ఉండదు. అల్లాహ్ ఆదేశం :-

لاَ يُؤَاخِذُكُمُ اللّٰهُ بِاللَّغْوِ فِيُ اَيۡمَانِكُمۡ (المائده: ٨٩)

లా యు అఖిజుకుముల్లాహు బిల్లగ్వి ఫీఅయ్ మానికుమ్
మీ వ్యర్థ ప్రమాణాలపై మిమ్మల్ని విచారించడం జరుగదు.
(అల్‌మాయిదహ్ - 89)

సత్య ప్రమాణం:- ఇటువంటి ప్రమాణాలను పూర్తి చేయాలి. లేకుంటే ప్రమాణం చేసిన వాడు పాపాత్ముడవుతాడు.

**ధృడమైన ప్రమాణం భంగం చేస్తే పరిహారం:-**



لاَ يُؤَاخِذُكُمُ اللّٰهُ بِاللَّغْوِ فِيُ اَيۡمَانِكُمۡ وَلٰكِن يُؤَاخِذُكُم بِمَا عَقَّدتُّمُ
الاَيۡمَانَ فَكَفَّارَتُهٗ اِطۡعَامُ عَشَرَةِ مَسٰكِيۡنَ مِنۡ اَوۡسَطِ مَا تُطۡعِمُوۡنَ
اَهۡلِيۡكُمۡ اَوۡ كِسۡوَتُهُمۡ اَوۡ تَحۡرِيۡرُ رَقَبَةٍ فَمَنۡ لَّمۡ يَجِدۡ فَصِيَامُ ثَلاثَةِ اَيَّامٍ
ذٰلِكَ كَفَّارَةُ اَيۡمَانِكُمۡ اِذَا حَلَفۡتُمۡ وَاحۡفَظُوۡآ اَيۡمَانَكُمۡ كَذٰلِكَ يُبَيِّنُ
اللّٰهُ لَكُمۡ اٰيَاتِهٖ لَعَلَّكُمۡ تَشۡكُرُوۡن (المائدة: ٨٩)

లా యుఅఖిజుకుముల్లాహు బిల్లగ్వి ఫీ అయ్‌మానికుమ్ వలాకిన్‌యుఅఖిజుకుమ్ బిమా అఖత్తుముల్ అయ్‌మాన, ఫకఫ్ ఫారతుహా ఇత్‌ఆము అషరతి మసాకీన మిన్ అవ్‌సతి మా తుత్‌యిమూన అహ్‌లీకుమ్ అవ్ కిన్‌వతుహుమ్ అవ్ తహ్‌రీరు రఖబతిన్. ఫలల్లమ్ యజిద్ ఫసియాము సలాసతి అయ్యామిన్ జాలిక కప్ఫారతు అయ్‌మానికుమ్ ఇజా హలఫ్‌తుమ్ వహ్‌ఫజూ అయ్‌మానకుమ్, కజాలిక యుబయ్యి మల్లాహులకుమ్ అయాతిహీ లఅల్లకుమ్ తష్‌కురూన్. (అల్‌మాయిదహ్ 89)

మీ వ్యర్థ ప్రమాణాల గురించి అల్లాహ్ మిమ్మల్ని పట్టుకోడు. కాని మీరు చేసే బుద్ధిపూర్వకమైన ప్రమాణాలను గురించి అల్లాహ్ మిమ్మల్ని తప్పకుండా విచారిస్తాడు. దాని పరిహారం ఏమిటంటే మీరు మీ భార్యా బిడ్డలకు తినిపించే భోజనం పదిమంది పేదలకు పెట్టాలి లేదా వారికి వస్త్రాలు ఇవ్వాలి లేదా ఒక బానిసను విడిచి పెట్టాలి. ఈ స్తోమత లేని వారు మూడు రోజులు ఉపవాసం ఉండాలి. మీరు ప్రమాణం చేసి భంగ పరిస్తే, మీ ప్రమాణాలకు పరిహారం ఇది. మీరు మీ ప్రమాణాలను కాపాడుకోండి. ఈ విధంగా అల్లాహ్ మిమ్మల్ని ఆదేశిస్తున్నాడు. మీరు కృతజ్ఞతలు తెలుపుకుంటారని.
(అల్‌మాయిదహ్ - 89)

**అంటే గట్టిప్రమాణం భంగపరిస్తే పరిహారం ఇది:-**

1. పదిమంది పేదలకు అన్నం పెట్టడం లేదా వారికి వస్త్రాలు ఇవ్వటం లేదా ఒక బానిసను విడిచిపెట్టడం. వీటి శక్తి లేని వారు మూడు రోజులు ఉపవాసం పాటించాలి.

2. అసత్య ప్రమాణం:- దీని ద్వారా ఇతరుల హక్కులను కొల్లగొట్టడం, మోసగించడం, ద్రోహం చేయటం మొదలైనవి. ఇటువంటి ప్రమాణం మహాపాపం. దీన్నుండి పశ్చాత్తాపం చెందటం తప్పనిసరి. అసత్య ప్రమాణం ద్వారా దోచుకున్న ధనాన్ని తిరిగి ఇవ్వటం తప్పనిసరి.

అల్లాహ్ ఆదేశం:-

وَلَوْ شَاء اللّٰهُ لَجَعَلَكُمْ اُمَّةً وَّاحِدَةً وَلٰكِن يُضِلُّ مَنْ يَشَاءُ وَيَهْدِىْ مَن يَشَاءُ وَلَتُسْاَلُنَّ عَمَّا كُنتُمْ تَعْمَلُونَ ☆ وَلاَ تَتَّخِذُوْآ اَيْمَانَكُمْ دَخَلاً بَيْنَكُمْ فَتَزِلَّ قَدَمٌ بَعْدَ ثُبُوتِهَا وَتَذُوْقُواْ الْسُّوْٓءَ بِمَا صَدَدْتُّمْ عَنْ سَبِيْلِ اللّٰهِ وَلَكُمْ عَذَابٌ عَظِيْمٌ ( النحل: ٩٤ )

వవ్‌లౌషా అల్లాహు లజఅలకుమ్ ఉమ్మతవ్‌వాహిదతన్ వలాకిన్ యుజిల్లు మయ్యషాఉ వయహ్‌దీ మయ్యషాఉ వలతుస్ అలున్న అమ్మా కున్‌తుమ్ తామలూన వలా తత్తఖిజూ అయ్‌మానకుమ్ దఖలన్ బైనకుమ్ ఫతజిల్ల ఖదమున్ బాద సుబూతిహా వతజూఖుస్సూఅ బిమా సదత్తుమ్ అన్‌సబీలిల్లాహి వలకుమ్ అజాబున్ అజీమ్.

ఒకవేళ అల్లాహ్ తలచి ఉంటే ఆయన మీ అందరినీ ఒకే సమాజంగా చేసి ఉండే వాడు. కాని ఆయన తన ఇష్ట ప్రకారం కొందరిని అపమార్గానికి గురిచేస్తాడు. తాను కోరిన వారికి సన్మార్గం చూపుతాడు తప్పకుండా మీ కర్మలను గురించి మిమ్మల్ని విచారించటం జరుగుతుంది. మీరు మీ ప్రమాణాలను పరస్పరం మోసగించటానికి సాధనాలుగా ఉపయోగించకండి. ఇలా చేస్తే స్థిరపడిన పాదాలు తరువాత చలిస్తాయి, మీరు అల్లాహ్ మార్గం నుండి ప్రజలు నిరోధించిన అపరాధానికి దుష్ఫలితం చూస్తారేమో శిక్షను అనుభవిస్తారేమో? (అన్నహ్ - 94)

ప్రవక్త (స) ఉపదేశం:-

అయుదు విషయాల్లో పరిహారం లేదు:- అల్లాహ్‌కు సాటి కల్పించుట, అన్యాయంగా హత్య చేయుట, విశ్వాసిపై అపనిందవేయుట, యుద్ధమైదానం నుండి పారిపోవుట, ధనం దోచుకోవడానికి అసత్య ప్రమాణం చేయుట. (ముస్నద్ అహ్మద్)



# అవ్‌లియా అల్లాహ్

## (అల్లాహ్ భక్తులు వారి మహిమలు)

వాస్తవంగా అల్లాహ్ దాసుల్లోని కొందరు అల్లాహ్ పట్ల విశ్వాసం, దైవభీతికారణంగా అల్లాహ్ ప్రియభక్తులుగా ఉన్నత స్థానాలు పొందుతారు. వీరు అల్లాహ్‌ను ప్రేమిస్తారు. అల్లాహ్ వారిని ప్రేమిస్తాడు. ఇటువంటి సజ్జనులను వలయ్యుల్లాహ్ అంటారు అంటే అల్లాహ్ స్నేహితులు అని అర్థం.

అల్లాహ్ (త) వారి విశ్వాసం, సత్కార్యాలు, భయభీతుల రిత్యా వారి ప్రార్థనలో, వేడుకల్లో దివ్య ప్రభావం ప్రసాదిస్తాడు. కర్మల్లో శుభాలు కలుగజేస్తాడు. అందువల్ల వారి వల్ల ప్రకృతికి వ్యతిరేకంగా సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఇవి సామాన్య మానవుల శక్తికి అతీతమైనవి.

ఉదా:- శబ్దం మైళ్ళు కొలది వినబడుట, ఖాది సియ్యాహ్ యుద్ధ సందర్భంగా, మదీనా మెంబరు నుండి ఉమర్ (ర) బిగ్గరగా ఇలా హెచ్చరించారు. సారియ కొండవైపు వెళ్ళండి. ఆ శబ్దం యుద్ధంలో వినిపించింది మొదలైనవి. కొద్ది అన్నంలో అనేక మంది తినుట. కాలానికి వ్యతిరేకంగా పళ్ళు లభించుట, పసివాడు మాట్లాడుట. (బుఖారీ, ముస్లిమ్)

మహా పురుషుల మహిమలు సత్యమైనవే కాని వారు ఏకదైవారాధకులు నిర్మలమైన మనస్సుతో అల్లాహ్ విధేయులు, దైవభీతి పరులు, ఆదేశ పాలకులు అయి ఉండాలి, వీరు తప్ప విగ్రహారాధకులు, బిద్అతీలు, దుర్మార్గులు, షైతాను ఆయుధాల్లా పనిచేస్తారు. అల్లాహ్ భక్తులకు విశ్వాసం, సత్కార్యాలు, దైవభీతి తప్పనిసరి.

అల్లాహ్ ఆదేశం :- اَلا إِنَّ اَوْلِيَاءَ اللّٰهِ لاَ خَوْفٌ عَلَيْهِمْ وَلاَ هُمْ يَحْزَنُونَ☆الَّذِيْنَ آمَنُواْ وَكَانُواْ يَتَّقُونَ☆لَهُمُ الْبُشْرَى فِى الْحَيٰوةِ الدُّنْيَا وَفِى الآخِرَةِ (يونس : ٦٣)

అలా ఇన్న అవ్‌లియాఅల్లాహిలా ఖౌఫున్ అలైహిమ్ వలాహుమ్ యహ్‌జనూన్, అల్లజీన అమనూ వకానూ యత్తఖూన లహుముల్ బుష్‌రా ఫిల్‌హయాతిద్దున్‌యా వఫిల్ ఆఖిరతి.

అల్లాహ్ మిత్రులకు, విశ్వసించి భయభక్తులు గలవారికి ఏ విధమైన భయం గానీ, విచారం గానీ ఉండదు ఇహపరాల్లో వారికి శుభాలే ఉన్నాయి. (యూనుస్ - 63)

# హక్కులు

మానవ సమాజాన్ని నష్టాల నుండి కాపాడి, లాభం చేకూర్చడానికి హక్కు అంటారు. తల్లిదండ్రులు సంతానం, ఉపాధ్యాయులు, శిష్యులు, భార్యాభర్తలు, పాలకుడు, పాలితులు, యజమాని, సేవకుడు, ధనవంతుడు, పేదవాడు సమాజంలోని అన్నవర్గాల పైన కొన్ని హక్కులు ఉన్నాయి. వాటిని గౌరవించడం, నిర్వర్తించడం అందరి విధి. ఇస్లామ్ వీటిని గురించి నొక్కి చెప్పడం జరిగింది.

1. వీటిలో అందరికంటే ముందు, అన్నిటికంటే పెద్ద హక్కు సృష్టికర్త హక్కు సృష్టితాలపై ఉన్నది. అంటే అల్లాహ్ దాసులు అల్లాహ్‌నే ఆరాధించాలి. ఎవరినీ ఆయనకు సాటి కల్పించరాదు. అల్లాహ్ ఆదేశం:-

వాబుదుల్లాహ వలా తుష్‌రికూ బిహీ షైఅన్ ( النساء: ٦ ) وَاعۡبُدُوا اللّٰهَ وَلَا تُشۡرِكُوۡا بِهٖ شَيۡـًٔا

మీరందరూ అల్లాహ్ దాస్యం చేయండి. ఆయనకు ఎవరినీ భాగస్వాములుగా చేయకండి. (అన్నిసా- 6)

2. ఆ తరువాత సృష్టితాల్లోని సృష్టతాలపై అన్నిటికంటే మొదటి హక్కు తల్లిదండ్రులది సంతానంపై ఉన్నది.

వబిల్ వాలిదైని ఇహ్‌సానా ( النساء: ٣٦ ) وَبِالۡوَالِدَيۡنِ اِحۡسَانًا

తల్లిదండ్రుల పట్ల మంచిగా ప్రవర్తించండి. (అన్నిసా - 6)

తల్లిదండ్రుల హక్కుల్ని సరైన విధంగా నిర్వర్తించడం చాలా కష్టం, కాని ఈ క్రింది విషయాల ద్వారా వారి హక్కులను నిర్వర్తించడం సంతాన బాధ్యత:-

1. తల్లిదండ్రుల్లో ఇద్దరు గానీ, ఒక్కరు గానీ వృద్ధాప్యంలో ఉంటే వారిని ఎంత మాత్రం చీదరించుకోకూడదు.

2. వారిపై ఆగ్రహించరాదు.

3. వారితో వినయ విధేయతలతో మాట్లాడాలి.

4. విధేయత, సేవా భావంతో వారిని గౌరవించాలి.

5. ఎల్లప్పుడు వారి గురించి అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉండాలి. (బనీ ఇస్రాయీల్ - 23)

6. తల్లి దండ్రుల్లో తల్లి హక్కులు అధికంగా ఉన్నాయి. (ముత్తఫకున్ అలైహి)

7. తల్లిపాదాల క్రింద స్వర్గం ఉంది. (అహ్మద్ నసాయి)

8. తండ్రి సంతోషిస్తే అల్లాహ్ కూడా సంతోషిస్తాడు. (తిర్‌మిజీ 1899)

9. తల్లిదండ్రుల సేవవల్ల ప్రార్థనలు స్వీకరించబడతాయి. కష్టాలు దూరమైతాయి.

10. షిర్క్ తర్వాత అన్నిటికంటే పెద్దపాపం తల్లిదండ్రుల అవిధేయత



## తల్లి దండ్రులపై సంతాన హక్కులు

ఇస్లామ్‌లో సంతాన హక్కులు కూడా తల్లిదండ్రులపై ఉన్నాయి. సంతానం తల్లిదండ్రులను గౌరవించాలి. అదే విధంగా తల్లిదండ్రులు కూడా తమ సంతానం పట్ల ప్రేమ, వాత్సల్యంతో ప్రవర్తించాలి. ప్రవక్త (స) ఉపదేశం :-

مَنۡ لَّمۡ يَرۡحَمۡ صَغِيۡرَ نَا وَلَمۡ يُوَقِّرۡ كَبِيۡرَنَا فَلَيۡسَ مِنَّا(ترمذی صحیح١٩١٩)

చిన్నలపై ప్రేమ చూపని వారు, పెద్దలను గౌరవించని వారు ముస్లిములు కారు. (తిర్‌మిజి సహి 1919)

తల్లిదండ్రులపై సంతాన హక్కులు ఈ విధంగా ఉన్నాయి.

1. తల్లిదండ్రులు పిల్లలు పుట్టకుండా వారించరాదు. అంటే సంరక్షణ, ఆకలిదప్పు, కామకోరికల కారణంగా గర్భస్రావం చేయించుకోరాదు.

అల్లాహ్ ఆదేశం :-

వలా తఖుతులూ అవ్‌లాదకుమ్ ఖష్‌యత ఇమ్‌లాఖిన్ وَلَا تَقۡتُلُوۡۤا اَوۡلَادَكُمۡ خَشۡيَةَ اِمۡلَاقٍ

పేదరికం వల్ల సంతానాన్ని హత్య చేయకండి. (అల్‌ఇస్రా-4)

2. సంరక్షణ :- బాల్యం నుండి యుక్త వయస్సు వరకు తల్లిదండ్రులు తమ సంతానాన్ని శారీరకంగా, మానసికంగా సంరక్షించాలి. సంతానాన్ని యోగ్యులుగా ఆరోగ్యవంతులుగా, విశ్వాసులుగా, స్వర్గ వారసులుగా తీర్చిదిద్దాలి.

3. బిడ్డ పుడితే చెవిలో అజాన్ ఇవ్వాలి. (తిర్మిజి హసన్ 1514)

4. మగబిడ్డపుడితే ఏడవరోజు 2 మేకలను అఖీఖహ్‌గా జబహ్ చేయాలి. ఆడ బిడ్డపుడితే ఒకమేక జబహ్ చేయాలి.(అబూదావూద్-2836-2838, తిర్‌మిజి సహిహ్ 1513, నసయి 4220)

5. అఖీకహ్‌లో బిడ్డకు పేరు పెట్టాలి. తల గీయించాలి.(తిర్‌మిజ 1515,1522, అబూదావూద్ 2838)

6. తల వెంట్రుకలకు సమానంగా వెండి దానం చేయాలి. (తిర్‌మిజి హసన్ 1519)

7. అల్లాహ్‌కు అన్నిటికంటే అబ్దుల్లాహ్, అబ్దుర్రహ్మాన్ పేర్లంటే ఇష్టం. (తిర్‌మిజ 2833, ముస్లిమ్)

8. తండ్రి సంతానానికి బహుకరించే అత్యుత్తమ కానుకల్లో అన్నిటికంటే గొప్పది మంచి శిక్షణ. (తిర్‌మిజి జఫీఫ్ 1551, 1552)

9. బిడ్డకు ఏడు సంవత్సరాలు పూర్తయితే నమాజు గురించి ఆదేశించాలి.

పది సంవత్సరాలు నిండి, నమాజు చదవకపోతే దండించాలి, వారి పడకలను వేరు చేయాలి. (అబూదావూద్ హసన్ 494, 495)

10. సంతానాన్ని గౌరవించండి, మంచి శిక్షణ ఇవ్వండి. (ఇబ్నెమాజ్)

## బంధువుల హక్కులు

తల్లిదండ్రుల తర్వాత బంధువుల హక్కులు ఉన్నాయి. వాటిని నిర్వర్తించడం విధిగా చేయబడింది. అల్లాహ్ ఆదేశం:-

వాతి జల్ఖుర్బా హఖ్ఖహూ وَاٰتِ ذَا الْقُرْبٰى حَقَّهٗ ( بنى اسرائيل: ٣)

మరియు బంధువులకు వారి హక్కు చెల్లించండి. (బనీ ఇస్రాయీల్ -3)

వాస్తవం ఏమిటంటే తల్లిదండ్రుల తర్వాత బంధువులే సహాయానికి, మేలుకు అర్హులు. అల్లాహ్ ఆదేశం:- قُلْ مَا اَنفَقْتُم مِّنْ خَيْرٍ فَلِلْوَالِدَيْنِ وَالاَقْرَبِيْنَ ( البقرة: ٢١٥)

ఖుల్ మా అన్ఫఖ్తుమ్ మిన్ ఖైరిన్ ఫలిల్ వాలిదైని వల్ అఖ్రబీన

లాభం చేకూర్చేది మీరు ఏది దానం చేసినా అది తల్లిదండ్రులకు, బంధువులకు చెందాలి. (అల్బఖర్హ్ - 215)

మరో ఆదేశం:- وَاعْبُدُوا اللّٰهَ وَلَا تُشْرِكُوا بِهٖ شَيْئًا وَّبِالْوَالِدَيْنِ اِحْسَانًا وَبِذِى الْقُرْبٰى (النساء: ٣٦)

వాబుదుల్లాహ వలాతుష్రికూ బిహీ షయ్అన్ వబిల్వాలిదైని ఇహ్సానన్ వజిల్ఖుర్బా

అల్లాహ్నే ఆరాధించండి, ఆయనకు సాటి కల్పించకండి తల్లిదండ్రుల పట్ల గౌరవంగా ప్రవర్తించండి. బంధువులకు మేలు చేయండి. (అన్నిసా - 6)

బంధువుల పట్ల మంచిగా వ్యవహరించటాన్ని ఇస్లామ్ "సిలరహ్మ్" అని పేర్కొంది. అంటే గర్భసంచి బంధం ఇది రక్తం, జననం ద్వారా ఏర్పడుతుంది. ఇది రహ్మాన్ అనే పదం నుండి పుట్టింది. అంటే అల్లాహ్ తన గుణాలు రహ్మత్తో ఈ బంధాన్ని కలిపాడు,

అల్లాహ్ ఆదేశం :- وَاتَّقُوا اللّٰهَ الَّذِىْ تَسَاءَلُوْنَ بِهٖ وَالاَرْحَامَ ( النساء: ١ )

వత్తఖుల్లాహల్లజీ తసాఅలూన బిహీ వల్అర్హామ్.

అంటే అల్లాహ్ పేరుతో మీరు పరస్పరం అర్థిస్తాడు. అ అల్లాహ్ మరియు బంధువులను గుర్తుంచుకోండి. (అన్నిసా - 1)

అందువల్లే అల్లాహ్ గర్భసంచితో ఇలా ఆదేశించాడు. నిన్ను కలిపిన వారిని నేను కలుపుతాను. నిన్ను త్రెంచిన వారిని నేను త్రెంచుతాను. (బుఖారీ)

మరో హదీసులో ఇలా ఉంది:- బంధుత్వ హక్కు అల్లాహ్ సింహాసనాన్ని పట్టుకొని ఇలా అంటుంది:- ఓ అల్లాహ్! నన్ను కలిపిన వారిని నువ్వు కలుపు, నన్ను త్రెంచిన వారిని నువ్వు త్రెంచు. (బుఖారీ)



బంధువుల హక్కు చెల్లించే వారి సంపాదనలో శుభం ఏర్పడుతుంది.(బుఖారీ)

బంధుత్వ హక్కు ఉన్నత స్థానం ఏమిటంటే బంధువు సంబంధాలు త్రెంచుకుంటున్నప్పటికీ వారికి మేలు చేకూర్చుతూ ఉండాలి.

## పొరుగు వారి హక్కులు

బంధువుల వంటివే పొరుగు వారి హక్కులు కూడా, వాటిని నిర్వర్తించి అల్లాహ్, తీర్పు దినం పట్ల విశ్వాసాన్ని ఆచరణ రూపంగా నిరూపించాలి.

అల్లాహ్ (త) అనేక రకాలపొరుగు వారిని గురించి ఒకేచోట ప్రస్తావించాడు.

وَالْجَارِ ذِى الْقُرْبٰى وَالْجَارِ الْجُنُبِ وَالصَّاحِبِ بِالْجَنْبِ (النساء: ٣٦)

వయస్ వల్జారి జిల్ఖుర్బా, వల్ జారిల్ జున్బి, వస్సాహిబి బిల్జన్బి.

పొరుగునున్న బంధువుకు, పొరుగువానికి, సమీపంగా ఉన్న పొరుగు వారికి మేలు చేయండి. పొరుగు వారు బంధువులైతే రెండింతల మేలుకు అర్హులు. పొరుగు వారిని గౌరవించడం విశ్వాసభాగం. (అన్నిసా - 36)

ప్రవక్త (స) ఉపదేశం :- అల్లాహ్ సాక్షి అతను విశ్వాసి కాడు, అల్లాహ్ సాక్షి అతను విశ్వాసి కాడు. అనుచరులు ఎవరు అల్లాహ్ ప్రవక్త ? అని విన్న వించుకున్నారు. దానికి ప్రవక్త(స) ఎవరి పొరుగు వారికి వాడి హింసల నుండి రక్షణ లేదో అని అన్నారు. (బుఖారీ)

మరో ఆదేశం:- అల్లాహ్నూ, అంతిమ దినాన్ని విశ్వసించేవారు తన పొరుగు వారిని గౌరవించాలి. (బుఖరీ)

మరో ఆదేశం :- అల్లాహ్నూ, తీర్పు దినాన్నీ విశ్వసించే వారు తమ పొరుగువారిని హింసించకూడదు. (బుఖారీ)

అయిషహ్ (ర) ఉల్లేఖన:- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. జిబ్రయీల్ (అ) క్రమం తప్పకుండా పొరుగువారి గురించే హెచ్చరించేవారు. చివరికి వాళ్ళకు కూడా వారసత్వంలో వాటా ఇవ్వబడుతుందేమోనని నేను ఊహించాను. (ముస్లిమ్)

పొరుగు వారి హక్కుల్లో ముస్లిమ్ ముస్లిమేతరులు అనే తారతమ్యం లేదు. అందరూ సమానులే. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) ఒక మేకను కోసారు. ఆయన పొరుగులో ఒక యూదుడుండే వాడు తన ఇంటి వారిని మీరు వారికి మాంసం పంపించారా? అని ప్రశ్నించారు. ఎందుకంటే ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను. జిబ్రయీల్ (అ) క్రమం తప్పకుండా పొరుగు వారికి మేలు చేయమని హెచ్చరిస్తూ ఉండేవారు. చివరికి వాళ్ళకు కూడా వారసత్వంలో వాటా ఇవ్వబడుతుందేమోనని నేను ఊహించాను".

(అబూదావూద్ సహీహ్ 5152)

# అతిథి మర్యాదలు

మిమ్మల్ని కలవడానికి వచ్చిన వ్యక్తి మీ అతిథి మీపై అతని విశ్వాస హక్కులున్నాయి.

ప్రవక్త (స) ఉపదేశం:- مَنْ كَانَ يُؤمِنُ بِاللّٰهِ وَ الْيَوْمِ الْاٰخِرِ فَلْيُكْرِمُ ضَيْفَهٗ ( بخارى)

అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించే వారు తన అతిథిని సత్కరించాలి. (బుఖారీ)

అతిథి హాక్కు ఒక దినం ఒక రాత్రి, అయితే అతిథ్యం మూడు రోజులవరకు ఉంది. ఆ తరువాత అతిథ్యం దానంగా పరిగణించబడుతుంది. (బుఖారీ)

ప్రవక్త (స) ఉపదేశం :- అల్లాహ్‌నూ, అంతిమదినాన్ని విశ్వసించే వారు తన అతిధిని సత్కరించాలి. అతనికి బహుకరించాలి దానికి అనుచరులు బహుకరించడం అంటే ఏమిటని ప్రశ్నించారు. అప్పుడు ప్రవక్త (స) ఒక రోజు ఒక రాతి, మూడు దినాలు, మూడు రాత్రులు అంతకంటే అధికంగా అయితే దానంగా పరిగణించబడుతుంది. అని అన్నారు.

(బుఖారీ, ముస్లిమ్)

# అనాధల హక్కులు

యుక్త వయస్సునకు రాక ముందే తండ్రి చనిపోయినవాడు అనాధ అనబడతాడు ఇస్లామ్ అనాధలకు ఈ క్రింది హక్కులు నిర్ణయించింది.

1. అనాధలు మన సోదరులు, అన్ని విధాలా వారికి మేలు చేయాలి:-

అల్లాహ్ ఆదేశం :- وَيَسْأَلُوْنَکَ عَنِ الْيَتَامٰى قُلْ اصْلَاحٌ لَّهُمْ خَيْرٌ وَإِنْ تُخَالِطُوهُمْ فَإِخْوَانُكُمْ (البقرة:٢٢٠)

వయస్ అలూనక అనిల్‌యతామా ఖుల్ ఇస్‌లాహున్ లహుమ్ ఖైరున్ - వఇన్-తుఖాలితూ హుమ్ - ఫఇఖ్‌వానుకుమ్

వారు మిమ్మల్ని అనాధల గురించి ప్రశ్నిస్తున్నారు. వారికి మేలు చేయడం పుణ్య కార్యం, ఇంకా ఒకవేళ వారిని మీలో కలుపుకుంటే వారు మీ సోదరులు "అని పలకండి.

(అల్‌బఖరహ్ - 220)

2. అనాధల ఆస్తిని రక్షించాలి. దాన్ని వృధా కానివ్వరాదు:-

అల్లాహ్ ఆదేశం :- وَلَا تَقْرَبُوْا مَالَ الْيَتِيْمِ اِلَّا بِالَّتِىْ هِىَ اَحْسَنُ حَتّٰى يَبْلُغَ اَشُدَّهٗ (الاسراء:٣٤)

వలా తఖ్‌రబూ మాలల్‌యతీమి ఇల్లా బిల్లతీ హియ అహ్‌సను హత్తా యబ్‌లుగా అషుద్దహూ



అనాధల సొమ్ముదరిదాపులకు పొకండి అయితే మంచిని చేకూర్చే ఉద్దేశంతో తప్ప అతడు యుక్త వయస్సుకు చేరనంత వరకు. (అల్ ఇస్రా-34)

మరో ఆదేశం :- اِنَّ الَّذِيْنَ يَاْكُلُوْنَ اَمْوَالَ الْيَتَامٰى ظُلْماً اِنَّمَا يَاْكُلُوْنَ فِىْ بُطُوْنِهِمْ نَارًا(النساء:١٠)

ఇన్నల్ల జీన యాకులూన అమ్‌వాలల్ యతామా జుల్ మన్ ఇన్నమా యాకులూన ఫీబుతూని హిమ్ నారన్.

అనాధల సొమ్మును అన్యాయంగా దోచుకునే వారు తమ కడుపులలో అగ్నిని నింపుతున్నారు. అతని త్వరలో వారు నరకంలో ప్రవేశిస్తారు. (అన్నిసా - 10)

3. అనాధలను గౌరవించాలి వారిపై ఆగ్రహించరాదు.

అల్లాహ్ ఆదేశం :-ఫ అమ్మల్ యతీమ ఫలా తఖ్‌హర్ فَاَمَّا الْيَتِيْمَ فَلَا تَقْهَرْ(الضحىٰ:٩)

మీరు కూడా అనాధలను హింసించకండి. (అల్‌ఫజ్‌ర్ - 17)

మరో ఆదేశం :- وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا وَذِىْ الْقُرْبىٰ وَالْيَتَامىٰ وَالْمَسَاكِيْن (البقرة:٨٣)

వబిల్ వాలిదైని ఇహ్‌సానన్ - వజ విల్ ఖుర్‌బా వల్‌యతామా వల్ మసాకీని.

తల్లిదండ్రుల పట్ల, బంధువుల పట్ల, అనాధల పట్ల, పేదల పట్ల మంచిగా ప్రవర్తించండి. (అల్‌బఖరహ్ - 83)

# ముస్లిముల పరస్పర హక్కులు

1. ముస్లిములందరూ విస్వాస బంధంలో సోదరులు :-

ఇన్నమల్ మూమినూన ఇఖ్‌వతున్ اِنَّمَا الْمُؤْمِنُوْنَ اِخْوَةٌ (الحجرات:١٠)

విశ్వాసులందరూ పరస్పరం సోదరులు. (అల్ హుజురాత్ -10)

ప్రవక్త (స) ఆదేశం :- ముస్లిములందరూ కలసి ఒక శరీరం వంటివారు. కంటిలో నొప్పిఉంటే ఆ నొప్పిని శరీరమంతా గ్రహిస్తుంది. అదే విధంగా తలలో నొప్పి ఉన్నా శరీరమంతా ఆ నొప్పి నిగ్రహిస్తుంది.

2. ధనప్రాణాలను కాపాడాలి :- ప్రతి ముస్లిమ్ ముస్లిమ్‌కు సోదరుడు అతన్ని హింసించరాదు. నిస్సహాయంగా వదలి పెట్టరాదు. అతన్ని అవమాన పరచరాదు. తన ముస్లిమ్ సోదరుడిని అవమాన పరచడం మహాపాపం. ప్రతి ముస్లిమ్‌పై మరొక ముస్లిమ్ ధన, మాన, ప్రాణాలు నిషిద్ధం. (బుఖారీ)

3. సంబంధాలు త్రెంచుకోరాదు. ప్రవక్త (స) ఉపదేశం :-

ఏ ముస్లిమ్‌కి తన ముస్లిమ్ సోదరునితో మూడు రోజుల కంటే అధికంగా సంబంధాలు త్రెంచుకోవటం తగదు. కలిస్తే ఇద్దరూ పరస్పరం ముఖాలు త్రిప్పుకుంటారు. వారిద్దరిలో ముందు సలామ్ చేసే వాడే ఉత్తముడు. (బుఖారీ)

4. ఇస్లామియ సామాన్య హక్కులు :- ప్రవక్త (స) ఉపదేశం :- ప్రతి ముస్లిమ్‌పై మరొక ముస్లిమ్ కొరకు ఐదు హక్కులు ఉన్నాయి.

1. సలామ్‌కు ప్రతి సలామ్ చేయాలి.

2. తుమ్ముకు సమాధానం ఇవ్వాలి. అంటే తుమ్మితే అల్‌హమ్ దులిల్లాహ్ అనాలి. వినేవారు యర్‌హముకల్లాహ్ అనాలి. ఆ తరువాత యహ్‌దీకుమాల్లహు వ యుస్‌లిహు బాలకుమ్ అని పలకాలి.

3. ఆహ్వానిస్తే ఆహ్వానం స్వీకరించాలి.

4. అనారోగ్యానికి గురైతే పరామర్శించాలి.

5. మరణిస్తే జనాజాలో పాల్గొనాలి. (అబూదావూద్, ఇబ్నెమాజ 1435)

## మానవ హక్కులు

మానవులందరూ అల్లాహ్ సృష్టితాలు కావటం వల్ల మానవులందరూ పరస్పరం సోదరులు ఇది మానవ సోదరత్వం ఇస్లామ్ మానవులకు కొన్ని హక్కులను కల్పించింది. వారి హక్కుల్ని ఆదేశాలుగా భావించి నిర్వర్తించాలి.

1. న్యాయం, ధర్మం :- మానవులందరి పట్ల న్యాయంగా, ధర్మంగా వ్యవహరించాలి. జాతి, మత, శతృత్వాలు వీటికి ఆటంకాలు కాకూడదు. అల్లాహ్ ఆదేశం :-

وَلا يَجرِمَنَّكُمْ شَنَآنُ قَوْمٍ عَلَٰى اَلَّا تَعْدِلُوا اِعْدِلُوا هُوَ اَقْرَبُ لِلتَّقْوَى (المائدة: ٨)

వలాయజ్‌రిమన్నకుమ్ షనాను ఖౌమిన్ అలా అల్లా తాదిలూ ఈదిలూ హువ అఖ్‌రబు లిత్తఖ్వా

ఒక వర్గంలో ఉన్న శతృత్వం కారణంగా మీరు ఆవేశానికి లోనయి న్యాయాన్ని త్యజించకండి. న్యాయంగా వ్యవహరించండి ఇది దైవభక్తికి అతి చేరువైనది. (అల్‌మాయిదహ్-8)

2. అన్నదమ్ముల్లా ఉండండి. ప్రవక్త (స) ఉపదేశం :- పరస్పరం కాపట్యాన్ని కలిగి ఉండకండి. పరస్పరం మంచిగా ప్రవర్తించండి.పరస్పరం ముఖాలు త్రిప్పుకోకండి. అందరూ కలిసి అల్లాహ్ దాసులుగా, అన్నదమ్ముల్లా ఉండండి. (బుఖారీ)



3. అందరి పట్ల దయతో, ప్రేమతో వ్యవహరించండి. ప్రవక్త (స) ఉపదేశం :- భూవాసులపై దయచూపండి. ఆకాశాల్లో ఉన్న వాడు మీపై దయచూపుతాడు. (తిర్‌మిజి సహీహ్ 1924)

4. శ్రేయోభిలాషి :- ఎటువంటి పక్షపాతం లేకుండా మానవులందరి పట్ల శ్రేయోభిలాషిగా ఉండాలి. ఇది ఇస్లామ్ ఉత్తమ శిక్షణ, ప్రవక్త (స) ఉపదేశం :- తన గురించి ఇష్టపడిన దాన్ని తన సోదరునికి కూడా ఇష్టపడని వాడు ముస్లిమ్‌కాడు. (బుఖారీ, ముస్లిమ్)

## సుగుణాలు

ఇస్లామ్ మానవులందరికీ సద్గుణాలను బోధించింది.

ప్రవక్త (స) ఉపదేశం :- بُعِثْتُ لِاُتَمِّمَ مَكَارِمَ الْاَخْلَاقِ ( بيهقى)

నేను సద్గుణాలను పరిపూర్తి చేయడానికే పంపబడ్డాను.

ఏ మంచి కార్యాల వల్ల మానవత్వం పరిపూర్ణమవుతుందో ఆ గుణాలు వాటి ద్వారా మానవుడు ఉన్నత స్థానం పొందే అర్హత పొందుతాడు. వాటివల్ల ఇతర మానవులకు శాంతి, భద్రతలు ప్రాప్తం అవుతాయి. ప్రపంచంలో క్షేమము, ప్రేమ, సుఖ సంతోషాలు, న్యాయం, ధర్మం విలసిల్లుతాయి. సద్గుణాల్లో ఇవి చాలా ముఖ్యమైనవి :-

1. సత్యం :- సత్యం పలుకుట, సత్యంపై నిలకడగా ఉండుట, సత్యవంతుల సహవాసం, నోటితో సత్యం పలకాలి. సత్యాన్ని విశ్వసించాలి. ఆచరణ ద్వారా సత్యాన్ని బహిర్గతం చేయాలి.

2. సత్యం పలుకుట :- అసత్యానికి వ్యతిరేకంగా లాభనష్టాలు అపనిందలు మొదలైన వాటిని పట్టించుకోకుండా నోటిద్వారా హృదయం ద్వారా సత్యాన్ని సమర్థించాలి.

اَفْضَلُ الْجِهَادِ كَلِمَةُ حَقٍّ عِنْدَ سُلْطَانٍ جَائِرٍ (ابوداؤد ۴۳۴۴ ترمذی ۲۱۷۴)

క్రూర పాలకుని ముందు సత్యాన్ని పలకడమే అన్నిటికంటే గొప్పజిహాద్.

(అబూదావూద్ 4344 సహీహ్, ఇబ్నెమాజ 4012, తిర్మిజి సహీహ్ 2174)

మరో ఆదేశం :- قُلِ الْحَقَّ وَاِنْ كَانَ مُرًّا ( بيهقى)

ఎంత చేదైనా సత్యాన్నే పలకండి.

3. క్షమాపణ, మన్నింపు :- శత్రువుతో ప్రతీకారం తీర్చుకునే శక్తి ఉన్నా క్షమించుట.

4. వినయ విధేయతలు :- సకల ఐశ్వర్యాలు ఉన్నా విషయం, దీనత్వాన్ని కలిగి ఉండాలి.

5. సత్యశీలత,పరిశుద్ధత :- అవకాశం లభించినా మనోకాంక్షలకు, కామ కోరికలకు దూరంగా ఉండాలి. మానానికి మచ్చరాకుండా కాపాడుకోవాలి.

6. ఇహ్సాన్ :- అసభ్య ప్రవర్తనకు బదులుగా మంచి ప్రవర్తన, హింసకు బదులుగా దయా హృదయంతో వ్యవహరించాలి.

7. ధైర్యం :- సత్యం కోసం దృఢనిశ్చయం, దైర్య సాహసాలను ఆచరణ రూపంగా నిరూపించాలి. ధన ప్రాణాలను ధారపోసి సత్యం కోసం పోరాడాలి.

**పర ప్రాధాన్యత :-**

అంటే తన అవసరాలకంటే ఇతరుల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వటం. అల్లాహ్ (త) స్వర్గవాసుల ఈ గుణం గురించి ఇలా పేర్కొన్నాడు.

**وَيُؤْثِرُونَ عَلَى اَنفُسِهِمْ وَلَوْ كَانَ بِهِمْ خَصَاصَةٌ (الحشر: ٩)**

వ యూసిరూన అలాఅన్‌ఫుసిహిమ్ వలౌకాన బిహిమ్ ఖసాసహ్

వారు స్వయంగా అగత్యం కలవారైనప్పటికీ, తమకంటే ఇతరులకే అధిక ప్రాధాన్యత ఇస్తారు. (అల్‌హష్ర్ - 9)

ఈ విధంగా సద్గుణాలను అవలంభించుట ద్వారా మానవతను పరిపూర్ణం చేయాలి.

# న్యాయం ధర్మం

లావాదేవీల్లో, పరిష్కారాల్లో, సమస్యల్లో తూనికల్లో న్యాయంగా ధర్మంగా వ్యవహరించాలి. అల్లాహ్ ఆదేశం :-

ఈ దిలూ హువ అఖ్‌రబు లిత్తఖ్‌వా **اِعْدِلُوا هُوَ اَقْرَبُ لِلتَّقْوَىٰ ( المائدة: ٨)**
న్యాయంగా వ్యవహరించండి ఇది దైవభీతికి సన్నిహితమైనది.
(అల్‌మాయిదహ్ - 8)



# అమానతు

ధన, మాన, ప్రాణాల హక్కులను నిర్వర్తించడాన్ని అమానత్ అంటారు. అల్లాహ్ (త) ఇహపరాల్లో సాఫల్యం పొందే వారి సద్గుణాలను ఈ విధంగా పేర్కొన్నాడు.

**وَالَّذِيْنَ هُمْ لِاَمَانَاتِهِمْ وَعَهْدِهِمْ رَاعُونَ (المومنون: ٨)**

వల్లజీనహుమ్ లిఅమానాతిహిమ్ వఅహ్‌దిహిమ్ రాఊన్

వారు తమ అమానతులకు, తమ వాగ్దానాలకు కట్టుబడి ఉంటారు.
(అల్‌మూమినూన్ - 8)

విశ్వాసం, అమానతూ రెండూ పరస్పరం తప్పనిసరి, అంటే అమానతు దారు కానివాడు విశ్వాసి కాడు. ప్రవక్త (స) ఉపదేశం :-
అమానతుదారు కానివాడు విశ్వాసికాడు.(అహ్మద్) **لَا اِيْمَانَ لِمَنْ لَا اَمَانَةَ لَهُ ( احمد)**

ఇతరులకు సలహా ఇవ్వడం కూడా అమానతే, మరో ఆదేశం

**اَلْمُسْتَشَارُ مُؤْتَمَنٌ** (ابوداؤد صحیح ۵۱۲۸، ترمذی صحیح: ۲۸۲۲)
సలహా తీసుకోబడినవాడూ అమానతుదారే.
(అబూదావూద్ సహీహ్ 5128, తిర్మిజి 2822)

అదే విధంగా రహస్యం కూడా అమానతే, దాన్ని కూడా పరిరక్షించాలి. సబలలో విషయాలు కూడా అమానతే వీటిని అనుమతి లేకుండా బహిర్గతం చేయరాదు.

ప్రవక్త (స) ఉపదేశం:- **اَلْمَجَالِسُ بِالاَمَانَةِ ( ابو داؤد ضعيف: ٤٨٦٩)**

సభల విషయాలు కూడా అమానతే. (అబూదావూద్ జయీఫ్ 4869)

# ఇస్లామీయ జీవిత విధానం

1. శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి. ఒకవేళ అపరిశుద్ధులైతే సంపూర్ణ స్నానం చేసి పరిసుద్ధత పొందాలి.

2. దుస్తులు పరిశుభ్రంగా ఉంచాలి. నీవు నీ దుస్తులను పరిశుబ్రంగా ఉంచు.
(అల్‌ముద్దస్సిర్ - 4)

3. మిశ్వాక్ చేయాలి. పరిశుభ్రపరచుకోవాలి. (ముస్లిం)

4. ప్రజలు వచ్చే పోయే మార్గాల్లో మల మూత్ర విసర్జన చేయరాదు.

5. అకారణంగా నిలబడి మూత్ర విసర్జన చేయరాదు.

6. మలమూత్ర విసర్జన తర్వాత పరిశుద్ధత పొందాలి.

7. కనీసం వారానికి ఒక సారి శుక్రవారం అయిన్నా సంపూర్ణ స్నానం చేయాలి.

8. భోజనానికి ముందు భోజనం తరువాత చేతులు శుభ్రపరుచుకోవాలి.

9. భోజనానికి ముందు బిస్మిల్లాహ్ పలకాలి.

10. అందరూ కలిసి భోజనం చేయాలి. (బుఖారీ)

11. నీళ్ళు ఆగి, ఆగి మూడు శ్వాసల్లో త్రాగాలి.

12. గ్లాసులో శ్వాస వదలకూడదు.

13. నీళ్ళు కూర్చొని త్రాగాలి.

14.ఆహారం తిన్నా, త్రాగినా, తరువాత అల్‌హమ్‌దులిల్లాహ్ అని పలకాలి.

15. సభల్లో నుండి భుజాలను దాటుకుంటూ ముందుకు పోరాదు. ఎక్కడ స్థలం దొరికితే అక్కడ కూర్చోవాలి. (అబూదావూద్ సహిహ్ 1118)

16. సభల్లో ఇతరుల్ని లేపి వారి స్థలంలో కూర్చోరాదు.
(తిర్మిజి సహిహ్ 2749, అబూదావూద్ 4828 హసన్)

17. ఒకవేళ సభలో అన్ని వైపుల ప్రజలు, కూర్చొని ఉంటే మధ్యలో కూర్చోరాదు.
(అబూదావూద్ 4826 జయీఫ్, తిర్మిజి జయీఫ్ 2753)

18. ప్రజలు నడిచే మార్గాల్లో కూర్చోరాదు. కూర్చోవడం తప్పని సరి అయితే దాని హక్కును చెల్లించాలి. మార్గం హక్కు అంటే దృష్టి క్రిందకి మరల్చి ఉండాలి.. హానికర వస్తువులను మార్గం నుండి తొలగించాలి. సలామ్‌కు ప్రతి సలామ్ చేయాలి. మంచిని ఆదేశించాలి. చెడు నుండి వారించాలి. దారి తప్పిన వారికి మార్గం చూపించాలి. కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయాలి. (అబూదావూద్ సహిహ్ 4815, 4817)

19. మంచివారితో సహవాసం చేయాలి. (బుఖారీ)

20. ఇతరుల ప్రత్యేక కుర్చీల్లో, ఆసనాలపై అనుమతి లేకుండా కూర్చోరాదు.
(తిర్మిజి హసన్ 2772)

21. సభల్లో కూర్చొని పరస్పరం గుసగుసలు చేయరాదు.
(అబూదావూద్ సహి 4852)



22. ప్రజలను కలిసేటప్పుడు సంతోషాన్ని, ఉత్సాహాన్ని వ్యక్తం చేయాలి.
(తిర్‌మిజి సహి 1970)

23. కలిసినప్పుడు "అస్సలాము అలైకుమ్" అని పలకాలి. (సిహా)

24. సలామ్‌కు అంతకంటే మంచిగా ప్రతి సలామ్ చేయాలి. (నిసా - 86)

25. కలిసేటప్పుడు సలామ్ తర్వాత కరచాలనం చేయాలి.
(అబూదావూద్ సహిహ్ 5212)

26. ఇతరుల ఇంట్లో అనుమతి లేకుండా ప్రవేశించరాదు. (తిర్‌మిజి) (నూర్ 4)

27. మార్గాల్లో అహంకారంగా నడువరాదు. అణుకువతో నడవాలి.
(బనీఇస్రాయీల్)

28. సాధ్యం అయితే ప్రయాణం ఒంటరిగా కాదు, సామూహికంగా చేయాలి.
(అబూదావూద్)

29. రాత్రి తొందరగా పడుకోవాలి. ఉదయం తొందరగా లేవాలి.
(అబూదావూద్)

30. తిన్నగా పడుకోవాలి. (ఇబ్నెమాజ సహిహ్ 3723)

31. కుడి ప్రక్కవైపు, ఖిబ్లావైపు తిరిగి దుఆ పఠించి పడుకోవాలి.
(అబూదావూద్ సహిహ్ 5045)

**32. పడుకునేటప్పుడు పఠించే దుఆ:- (بخارى) اَللّٰهُمَّ بِاسْمِكَ اَمُوْتُ وَاَحْيٰى**

అల్లాహుమ్మ బిస్మిక అమూతు వ అహ్‌యా

ఓ అల్లాహ్ ! నేను నీ నామంతో చస్తాను, నీ నామంతో బ్రతుకుతాను. (బుఖారీ)

**నిద్రలేచిన తర్వాత పఠించే దుఆ :-**

**اَلْحَمْدُ لِلّٰهِ الَّذِىْ اَحْيَانَا بَعْدَ مَآ اَمَاتَنَا وَاِلَيْهِ النُّشُوْرُ . (بخارى)**

అల్‌హమ్‌దులిల్లా హిల్లజీ అహ్‌యానా బాదమా అమాతనా వఇలైహిన్నుషూర్.

సర్వస్తోత్రాలూ అల్లాహ్ కొరకే ఆయన మనల్ని చంపిన తర్వాత మళ్ళీ సజీవం చేశాడు. ఆయన వైపుకే అందరూ పోవాలి. (బుఖారీ)

# ప్రత్యేక సత్కార్యాలు

సింహాసనం నీడలో స్థానం పొందే అదృష్టవంతులు.

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ఏడు రకాల వ్యక్తులను అల్లాహ్ (త) తన సింహాసనం నీడలో స్థానం కల్పిస్తాడు. ఆ రోజు ఆ నీడ తప్ప మరే నీడా ఉండదు.

1. న్యాయంగా ధర్మంగా పరిపాలించే పాలకుడు.
2. యవ్వనాన్ని అల్లాహ్ ఆరాధనలో గడిపిన యువకుడు.
3. హృదయం మస్జిదుల్లోనే లీనమైన వ్యక్తి
4. అల్లాహ్ కొరకే ప్రేమించే, వేరయ్యే ఇద్దరు వ్యక్తులు
5. ధనవంతురాలైన, అందమైన స్త్రీ తనవైపు ఆకర్షించినా నేను అల్లాహ్‌కు భయపడుతున్నాను అని చెప్పిన వ్యక్తి.
6. కుడి చేత్తో ఎడమచేతికి తెలియకుండా దానం చేసిన వ్యక్తి.
7. ఒంటరిగా అల్లాహ్‌ను ప్రార్థించగా దైవ భీతివల్ల కళ్ళ నుండి అశ్రువులు రాలిన వ్యక్తి. (బుఖారీ ముస్లిమ్)

**ఉదయం పూట చేసే దుఆ:** ﴿اَللّٰهُمَّ بِكَ اَصْبَحْنَا وَبِكَ اَمْسَيْنَا وَبِكَ نَحْيَا وَبِكَ نَمُوْتُ وَاِلَيْكَ الْمَصِيْرُ﴾

*"అల్లాహుమ్మ బిక అస్‌బహ్‌నా వ బిక అమ్‌సైనా వ బిక నహ్‌యా వ బిక నమూతు వ ఇలైకల్ మసీర్."*

**సాయంత్రం పూట చేసే దుఆ:** ﴿اَللّٰهُمَّ بِكَ اَمْسَيْنَا وَبِكَ اَصْبَحْنَاوَبِكَ نَحْيَا وَبِكَ نَمُوْتُ وَاِلَيْكَ النُّشُوْرُ﴾

*"అల్లాహుమ్మ బిక అమ్‌సైనా వ బిక అస్‌బహ్‌నా వ బిక నహ్‌యా వ బిక నమూతు వ ఇలైకన్నుషూర్." (అబూ దావూద్-సహీహ్-4236,5068)*

పడుకునేటప్పుడు పఠించే దుఆ:- (بخارى) اَللّٰهُمَّ بِاسْمِكَ اَمُوْتُ وَاَحْيىٰ

ఓ అల్లాహ్! నేను నీ పేరుతోనే చస్తాను, బతుకుతాను.

మేల్కొన్న తర్వాత పఠించే దుఆ:-

(بخارى) . اَلْحَمْدُ لِلّٰهِ الَّذِىْ اَحْيَانَا بَعْدَ مَآ اَمَاتَنَا وَاِلَيْهِ النُّشُوْرُ

స్తోత్రాలన్ని అల్లాహ్ కొరకే, ఆయన మిమ్మల్ని చంపిన తర్వాత సజీవం చేశాడు. అందరికీ ఆయన వైపునకే వెళ్లవలసి ఉంది. (బుఖారీ)



## మరుగు దొడ్డిలో ప్రవేశించినప్పుడు పఠించే దుఆ

జైద్‌బిన్ అర్ఖమ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. మల మూత్ర విసర్జనా సమయాల్లో షైతానులు ఉంటారు. అందువల్ల మీలో ఎవరైనా మరుగుదొడ్డిలో ప్రవేశించినప్పుడు బిస్మిల్లాహ్ తరువాత ఈదుఆను పఠించాలి.

اَللّٰهُمَّ اِنِّى اَعُوْذُ بِكَ مِنَ الْخُبُثِ وَ الْخَبَائِثِ.(احمد ١ / ٢٦٩،

ابو داؤد صحيح:٦، ابن ماجه٢٩٦ ص، ترمذى ٥ص)

అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్ ఖుబుసి వల్ ఖబాయిస్.

ఓ అల్లాహ్ ! పరిశుద్ధ షైతాను స్త్రీ పురుషుల నుండి నేను నీ శరణు కోరుతున్నాను. (అహ్మద్ అబూదావూద్ ఇబ్నెమాజ)

## మరుగు దొడ్డి నుండి బయటికి వచ్చినపుడు పఠించే దుఆ

అయిషహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) మరుగుదొడ్డి నుండి బయటకు వచ్చిన తర్వాత ఈ దుఆ పఠించేవారు. (ترمذى صحيح٧، ابن ماجه صحيح: ٣٠٠) غُفْرَانَكَ

గుఫ్‌రానక ఓ అల్లాహ్ ! నేను నీ క్షమాపణను అర్థిస్తున్నాను. (తిర్‌మిజి సహి ఇబ్నెమాజ 300)

**కొత్త బట్టలు ధరించేటప్పుడు చేసే దుఆ:** ﴿اَللّٰهُمَّ لَكَ الْحَمْدُ اَنْتَ كَسَوْتَنِيْهِ اَسْئَلُكَ خَيْرَهٗ وَخَيْرَ مَا صُنِعَ لَهٗ وَاَعُوْذُ بِكَ مِنْ شَرِّهٖ وَشَرِّ مَا صُنِعَ لَهٗ﴾ابو داؤد، ترمذى)

'అల్లాహుమ్మ లకల్ హమ్దు అంత కసౌతనీహి అస్‌అలుక ఖైరహూ వ ఖైర మా సునిఅ లహూ వ అఊజుబిక మిన్‌షర్రిహీ వషర్రి మాసునిఅ లహూ." (అబూదావూద్ 4020, తిర్మిజి 1446)

**ఇంటి నుండి బయలుదేరినప్పుడు చేసే దుఆ:** ﴿بِسْمِ اللّٰهِ تَوَكَّلْتُ عَلَى اللّٰهِ لَا حَوْلَ وَلَا قُوَّةَ اِلَّا بِاللّٰهِ﴾

"బిస్మిల్లాహి తవక్కల్తు అలల్లాహి లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్." (అబూదావూద్ 4249

**మస్జిద్‌లో ప్రవేశించినప్పుడు పఠించే దుఆ:-**

మస్జిద్‌లో ప్రవేశించినపుడు ప్రవక్త (స) పై దరూద్, సలామ్ పఠించాలి కుడికాలు మస్జిద్‌లో పెడుతూ ఈ దుఆ పఠించాలి.

అల్లాహుమ్మఫ్‌తహ్‌లీ అబ్‌వాబ రహ్‌మతిక (مسلم) . اَللّٰهُمَّ افْتَحْ لِىْ اَبْوَابَ رَحْمَتِكَ

ఓ అల్లాహ్ ! నా కొరకునీ కారుణ్య ద్వారాలు తెరువు. (ముస్లిమ్)

మస్జిద్ నుండి బయలుదేరినప్పుడు పఠించే దుఆ:-

మస్జిద్ నుండి బయలు దేరినప్పుడు ఎడమకాలు బయటపెట్టి ఈ దుఆ పఠించాలి.

అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక మిన్ ఫజ్‌లిక (مسلم) اَللّٰهُمَّ اِنِّىْ اَسْئَلُكَ مِنْ فَضْلِكَ

ఓ అల్లాహ్ ! నేను నీ అనుగ్రహాన్నీ అర్థిస్తున్నాను. (ముస్లిమ్)

**భోజనం చేసే ముందు బిస్మిల్లాహ్ :-** بِسۡمِ اللّٰهِ

ఉమర్‌బిన్ అబీసల్మా ఉల్లేఖన :- ప్రవక్త (స) నాతో ఇలా అన్నారు. ఓ అబ్బాయి! అల్లాహ్‌ను స్మరించు, కుడిచేత్తో తిను, నీ ముందు ఉన్న దాని నుండి తిను. (ముత్తఫకున్ అలైహి)

అయిషహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. మీలో ఎవరైనా భోజనం చేసే ముందు బిస్మిల్లాహ్ పలకాలి. ఒకవేళ ప్రారంభంలో బిస్మిల్లాహ్ మరచిపోతే ఇలా పలకాలి. بِسۡمِ اللّٰهِ اَوَّلَهُ وَ اٰخِرَهُ (ترمذی صحیح: ۱۸۵۸)

అల్లాహ్ పేరుతో ప్రారంభం నుండి చివరివరకు. (తిర్‌మిజి సహి 1858)

**భోజనం చేసిన తర్వాత పఠించే దుఆ :-**

అబూ అయ్యూబ్ అన్సారీ ఉల్లేఖన :- ప్రవక్త (స) ఏ వస్తువు తిన్నా ముందు ఇలా పఠిస్తారు. اَلۡحَمۡدُ لِلّٰهِ الَّذِیۡ اَطۡعَمَ وَ سَقَاوَ سَوَّغَهٗ وَ جَعَلَ لَهٗ مَخۡرَجاً (ابو داؤد صحیح ۳۸۵۱ و ابن حبان)

అల్‌హమ్‌దులిల్లాహిల్లజీ అత్‌అమ వ సఖా వ సవ్వగహూ వజ అల లహూ మఖ్‌రజన్.

స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే ఆయన మమ్మల్ని తినిపించాడు, త్రాపించాడు. ఇంకా దాన్ని మ్రింగే శక్తినిచ్చాడు. దాన్ని విసర్జించే సౌకర్యం కల్పించాడు. (అబూదావూద్ 3851 ఇబ్నెహిబ్బాన్)

## అతిథ్యం ఇచ్చిన వారి కొరకు దుఆ

అనస్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) సఅద్‌బిన్ ఉబాదహ్ వద్దకు వెళ్ళారు. అతను రొట్టి,ఆలివ్ నూనె ఏర్పాటు చేశారు. ప్రవక్త (స) భుజించిన అనంతరం అతని కొరకు ప్రార్థించారు.

اَفۡطَرَ عِنۡدَكُمُ الصَّائِمُوۡنَ وَ اَكَلَ طَعَامَكُمُ الاَبۡرَارُ وَ صَلَّتۡ عَلَیۡكُمُ الۡمَلٰئِكَةُ (احمد، بیهقی، ابو داؤد ۳۸۵۴)

అఫ్‌తర ఇందుకు ముస్సాయిమూనవ అకల తఆమకుముల్‌అబ్‌రాదు వసల్లత్ అలైకుముల్ మలాయికతు.

ఉపవాసకులు మీ వద్ద విరమించారు సజ్జనులు మీ ఆహారం తిన్నారు. దైవ దూతలు మీ కారుణ్యం కొరకు ప్రార్థించారు.(అహ్‌మద్, బైహఖీ అబూదావూద్ 3854)



## భార్యతో సంభోగించినపుడు పఠించే దుఆ

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. మీలో ఎవరైనా తనభార్యతో సంభోగించే ముందు ఈ దుఆ పఠించాలి.

بِسۡمِ اللّٰهِ اللّٰهُمَّ جَنِّبۡنَا الشَّیۡطَانَ وَ جَنِّبِ الشَّیۡطَانَ مَارَزَقۡتَنَا (بخاری و مسلم)

బిస్మిల్లాహి అల్లాహుమ్మ జన్నిబ్ నష్షైతాన వజన్నిబిష్షైతాన మా రజఖ్ తనా

అల్లాహ్ పేరుతో సంభోఘిస్తున్నాను ఓ అల్లాహ్ ! మిమ్మల్ని షైతాన్ నుండి కాపాడు. నీవు మాకు ప్రసాదించే దాని నుండి షైతానును దూరంగా ఉంచు. (బుఖారీ, ముస్లిమ్)

**ప్రయాణం సంకల్పించుకున్నప్పుడు చేసే దుఆ:** ﴿اَسۡتَوۡدِعُكُمُ اللّٰهَ الَّذِیۡ لَا تَضِیۡعُ وَدَائِعُهٗ﴾ అస్తౌదిఉకుమ్‌ల్ లాహల్‌జి లాతజ్జివు వదాఇఉహు. (ఇబ్నెమాజా 2825)

## వాహనం ఎక్కేటప్పుడు పఠించే దుఆ

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ప్రయాణం కొరకు వాహనంపై ఎక్కినప్పుడు మూడు సార్లు అల్లాహు అక్బర్ అని పలికి ఈ దుఆ పఠించేవారు.

سُبۡحَانَ الَّذِیۡ سَخَّرَ لَنَا هٰذَا وَ مَا كُنَّا لَهٗ مُقۡرِنِیۡنَ وَاِنَّا اِلٰی رَبِّنَا
لَمُنۡقَلِبُوۡنَ اللّٰهُمَّ اِنَّا نَسۡئَلُكَ فِیۡ سَفَرِنَا هَذَا الۡبِرَّ وَ التَّقۡوٰی وَ مِنَ
الۡعَمِلَ مَا تَرۡضٰی اللّٰهُمَّ هَوِّنۡ عَلَیۡنَا سَفَرَنَا هٰذَا وَ اطۡوِعَنَّا بُعۡدَهٗ اَنۡتَ
الصَّاحِبُ فِی السَّفَرِ وَ الۡخَلِیۡفَةُ فِیۡ الۡاَهۡلِ اللّٰهُمَّ اِنِّیۡ اَعُوۡذُبِكَ مِنۡ
وَّ عُثَاءِ السَّفَرِ وَ كَابَةِ لُمَنۡظَرِ وَ سُوۡءِ الۡمُنۡقَلَبِ فِی الۡمَالِ وَ الۡاَهۡلِ (رواه مسلم)

సుబ్‌హానల్లజీ సఖ్ఖరలనా హాజా వమాకున్నా లహూ ముఖ్‌రినీన - వఇన్నా ఇలా రబ్బినాలమున్ ఖలిబూన్. అల్లాహుమ్మ ఇన్నానస్ అలుక ఫీ సఫరినా హాజల్ బిర్ర వత్తఖ్‌వా వమినల్ అమలి మాతర్ జా. అల్లాహుమ్మ హవ్విన్ అలైనా సఫరనా హాజా వత్‌వి అన్నా బోదహూ అన్‌తస్సాహిబు ఫిస్సఫరి వల్‌ఖలీఫతు ఫిల్‌అహ్‌లి. అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మిన్ వాసాయిస్సఫరి వక అబతిల్ మన్‌జరి వ సూయిల్ మున్‌ఖలబి ఫిల్‌మాలి వల్ అహ్‌లి.

పరిశుద్ధుడైన దైవం దీన్ని మా అధీనంలో ఇచ్చాడు లేకపోతే మేము దీన్ని అధీన పరచుకోలేక పోయే వారము. నిస్సందేహంగా మేము మా ప్రభువు వైపునకు మరల వలసినవారమే ఓ అల్లాహ్ ! మేము ఈ ప్రయాణంలో సత్కార్యాలు చేసే, భయభక్తులతో మెలిగే సద్బుద్ధిని అర్థిస్తున్నాను. నీ ప్రసన్నత లభించే కార్యాల బుద్ధిని కోరుకుంటున్నాము. ఓ అల్లాహ్ ! ఈ ప్రయాణాన్ని మాకు సులభతరం చెయ్యి దీని దూరాలను మాకు దగ్గర

చెయ్యి ఓ అల్లాహ్ ! నీవే ఈ ప్రయాణంలో మా సన్నిహితుడివి. నీవే మా ఇంటి వారిని కనిపెట్టుకొని ఉండే వాడివి. ఓ అల్లాహ్ ! ప్రయాణంలోని కష్టాల నుండి, అయిష్టకరమైన దృశ్యాల నుండి నా సంపద పట్ల వినాశనం నుండి, నా కుటుంబానికి హాని కలగడం నుండి నేను నీ శరణు కోరుతున్నాను.

## ఆయతుల్ కుర్సీ

ఆయతుల్ కుర్సీ పఠించి పడుకునే వారి వద్దకు రాత్రంతా షైతాన్ రాలేడు.(ముస్లిమ్)

اَللّٰهُ لاَ اِلٰـهَ اِلَّا هُوَ الْحَىُّ الْقَيُّومُ لاَ تَاْخُذُهُ سِنَةٌ وَلاَ نَوْمٌ لَهُ مَا فِى
السَّمَاوَاتِ وَمَا فِى الاَرْضِ مَن ذَا الَّذِى يَشْفَعُ عِنْدَهُ اِلَّا بِاِذْنِهِ يَعْلَمُ
مَا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ وَلاَ يُحِيطُونَ بِشَىْءٍ مِنْ عِلْمِهِ اِلَّا بِمَا
شَآء وَسِعَ كُرْسِيُّهُ السَّمَاوَاتِ وَالاَرْضَ وَلاَ يَؤُودُهُ حِفْظُهُمَا وَهُوَ
الْعَلِىُّ الْعَظِيْمُ (البقرة: ٢٥٥)

అల్లాహు లాయిలాహ ఇల్లా- హువల్‌హయ్యుల్ ఖయ్యూమ్ - లాతా ఖుజహూ - సినతున్ వలా నౌమున్ - లహూ మాఫిస్సమావాతి - వమాఫిల్ అర్జి, మన్ జల్లజీ యష్ఫఉ ఇన్‌దహూ ఇల్లా బిఇజ్‌నిహీ యాలము మాబైన అయ్‌దీహిమ్ వమాఖల్ ఫహుమ్ - వలాయుహీతూన బిషయ్‌యిన్ మిన్ ఇల్మిహీ ఇల్లా బిమాషా అహ్ - వసి అ కుర్‌సియ్యుహస్స మావాతి వల్‌అర్జ - వలాయూ దుహు - హిఫ్‌జుహుమా వహువల్ అలియ్యుల్ అజీమ్.

అల్లాహ్ ఆయన తప్ప మరో ఆరాధ్యదైవం లేడు. ఆయన నిత్య సజీవుడు, కునుకు పాటు, నిద్ర ఆయన్ను అందుకోలేవు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తం ఆయనదే. ఆయన అనుమతి లేకుండా ఆయన సన్నిధిలో సిఫారసు చేసేవారెవరు ? వారి ముందు ఉన్నది వెనుక ఉన్నది అంతా ఆయనకు తెలుసు! ఆయన అనుమతిస్తే తప్ప ఆయనకున్న జ్ఞాన సంపదలోని ఏ విషయం కూడా ఎవరికీ తెలియదు. ఆయన సింహాసనం భూమ్యా కాశాలను పరివేష్టించి ఉంది. వాటి రక్షణ ఆయన ఏ మాత్రం అలసటకు గురిచేయలేవు. ఆయనే సర్వాధికారి, సర్వోన్నతుడు. (అల్‌బఖరహ్ - 255)

## అనుగ్రహ పరిపూర్తి దుఆ

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِى بِنِعْمَتِهِ تَتِمُّ الصّٰالِحاتُ ( ابن ماجه، حسن ٣٨٠٣)

అల్‌హమ్‌దులిల్లాహిల్లజీ బినీమతిహీ తతమ్ముస్సాలిహాతు

అల్లాహ్‌కు కృతజ్ఞతలు ఆయన అనుగ్రహాలతోనే సత్కార్యాలు పరిపూర్ణమవుతాయి. (ఇబ్నెమాజ 3803 హసన్)